ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

## *Ôèý°ÐéÆæÿ…, Ðèþ*Ça 31, 2001*

వాల్యూం -- V నంబరు -- 6

**శకసంవత్సరము - 1923, చైత్రం -10**

***SATURDAY, THE 31st MARCH, 2001***

VOL-- V No. 6
10 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : ముప్పయవ రోజు )

## శని వారము, మార్చి 31, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. ప్రకటన
   నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు (జాబితాలో చేర్చబడనవి) సమాదానములు సభాసమక్షంలో ఉంచుట గురించి
5. హోమ్ మంత్రి స్టేట్మెంట్

కర్నూలు జిల్లా దేవరకొండ మండలంలోని కావ(ట్రాళ్ల (గ్రామంలో ముఠాతగాదాలలో ఆరుగురు వ్యక్తుల మరణం మరియు అనంతపురం జిల్లాలో సూట్‌కేస్ బాంబు జప్తు గురించి

6. ప్రభుత్వ తీర్మానము
   ముఠా తగాదాలను ఖండిస్తూ
7. ప్రకటనలు
   1. 2001, ఆంధ్ర ప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్లు బిల్లుపై సెలక్టు కమిటి నియామకం గురించి
   2. 2001, ఆంధ్ర ప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లుపై సెలక్టు కమటి నియామకం గురించి
8. సభా కార్యక్రమము
9. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
10. ప్రభుత్వ బిల్లులు
11. సమితుల నివేదికల సమర్పణ
    1. విషేశాదికారముల సమితి
    2. అంచనాల సమితి
    3. విద్యుత్ చార్జీలపై సభా సంఘం
12. సభా కార్యక్రమము
13. ప్రకటనలు
    1. 4వ సమావేశపు గణాంక వివరముల గురించి
    2. శాసన సభలో పార్టీల పరిస్థితి గురించి

---

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) : అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడే ఏడెనిమిది మందిని చంపిన సంఘటనలు మూడు జరిగాయి. ఇది మూడవది. అసెంబ్లీ సమావేశాలసమయంలోనే ఒక పథకం ప్రకారం ప్రభుత్వం శక్తియుక్తులతో కాంగ్రెసు కార్యకర్తలను చంపుతున్నారు. రోజూ జనాభా తగ్గింది, కంట్రోల్‌లోకి వచ్చిందంటే నిజంగానే తగ్గిందనుకున్నాము. ఈ విధంగా కాంగ్రెసు వారిని చంపుతూ తగ్గించారని లేటుగా తెలిసింది. కర్నూలులో ఏడుగురిని అతి దారుణంగా చంపారు. దయచేసి ఒక్క అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అయినా అలౌ చేయండి. త్రాగడానికి నీళ్లు లేవు కాని రక్తం ఏరులై ప్రవహిస్తుంది. కాంగ్రెసు కార్యకర్తల గొంతులు కోస్తున్నారు.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : ముఖ్యమంత్రిగారు ఉక్కుపాదం అన్నారు. విద్యాధర్ రావుగారు ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దీనికి కూడా ఒక చట్టం తీసుకురండి.

(అంతరాయం)

SRI D. NAGENDER: After Question hour, let him give the statement. After Question hour, ask him to give the statement.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, మేమెందుకు అసెంబ్లీకి రావాలి? చర్చకు రాకుంటే, ఎందుకు రావాలి? చెప్పండి.

శ్రీ డి. నాగేందర్ః ఇంత నిర్లక్షిణ్యంగా చేస్తూ ఉంటే ఎలా? ప్రభుత్వం ఈ రకంగా వధిస్తూ ఉంది.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) ః మరల ఇటువంటివి జరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, హోమ్ మినిస్టరుగారు ఈ రాష్ట్రంలో ఉన్నారా? ఇంత అసమర్థమైన ప్రభుత్వం ముందెన్నడూ లేదు. నిర్వీర్యం అయిపోయింది. ఏ విధంగా కావాలంటే ఆ విధంగా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు.

మేడమ్ స్పీకర్ః అప్రాప్రియేషన్ బిల్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తారులెండి.

SRI T.DEVENDER GOUD: As far as I am concerned, we are prepared to give statement. Whenever the Chair permits, I will give statement.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందల) ః అధ్యక్షా, ఇదెంత బాధకరంగా ఉందంటే అంత బాధాకరంగా ఉంది. ఈ అసెంబ్లీ సమయంలో ఇది మూడవసారి. ప్రతిసారి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం, మీరు డిజెలా చేయడం, వారు స్టేట్‌మెంట్ ఇస్తామనడం, ఆ స్టేట్‌మెంట్ మీద చర్చ జరగడం, దీనికి అర్థం పర్థం లేని పరిస్థితి ఉంది. అప్రాప్రియేషన్ బిల్లు తరువాత అనడం సొల్యూషన్ కాదు.

మేడమ్ స్పీకర్ః వాట్ టు డు?

DR.Y.S.RAJASEKHAR REDDY: With all humility at my command, I request that after Question hour, the issue can be taken up. We have to raise above the party lines. Let the Minister give statement immediately after Question Hour. మా బాధాతప్త హృదయాలను వినండి. స్టేట్‌మెంట్ అర్థగంటలో ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ః 9.30వరకు క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేయండి.

శ్రీ వై.రామకృష్ణుడుః క్వశ్చన్ అవర్ 9.30కు కం ప్లీట్ చేసిన తరువాత వన్ వరకు అంటే 10.30 వరకు తీసుకోండి. 10.30కు అప్రాప్రియేషన్ బిల్ తీసుకోండి.

మేడమ్ స్పీకర్ః 9.30 వరకు క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః 9.30కు క్వశ్చన్ అవర్ అవ్వకుంటే క్వశ్చన్స్ గిలెటన్ చేయండి.

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః దీని పైన స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేస్తాము. మీరు కూడా టైమ్ లిమిటేషన్ పెడుతున్నారు.

మేడమ్ స్పీకర్ః 9.30కి స్టేట్‌మెంట్ ఇచ్చినట్లయితే 10.30కు అప్రాప్రియేషన్ బిల్ తీసుకుంటాము. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding brutal killing of seven people who were opposing the Telugu Desam Party at Kapatralla village, Devanakonda Mandal, Kurnool District on 30th March, 2001 by Telugu Desam Party workers and also indiscriminate use of suit case bombs at Dharmavaram, Anantapur District by T.D.P. workers and the police are silent spectators has been disallowed.

MADAM SPEAKER : Now, let us go to question hour.

ఉ. 8.40

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### చార్మినార్ వద్ద గల ప్రభుత్వ యునాని షఫియాఖానా నిర్వహణ

ప్రశ్న నెం . 251 (2788-ఎఫ్)

SARAVASRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) , ASADUDDIN OWAISI (Charminar) , SYED SAJJAD (Karwan) AND MUMTAZ AHMED KHAN (Yakutpura) : Will the Minister for Health, Medical & Family Welfare be pleased to state:

a) whether it is a fact that there is no proper maintenance of the Government Unani Shifa Khana, Charminar, Hyderabad'

b) whether it is also a fact that the funds provided for medicines is not being used properly and patients are not given good medicines; and

c) if so, the steps taken by the Government to streamline the administration in this regard?

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE, ( DR .S.ARUNA):

a) No Sir.
b) No Sir.
c) Does not arise.

SRI AKBARUDDIN OWAISI: Madam Speaker, for all the three questions raised, the Hon'ble Minister has said no, no and does not arise respectively. I would like to remind the Hon'ble Minister that she herself visited the hospital during the last year and she was the Guest of Honour and the Chief Guest at the Annual Day Function of the Unani College. Madam, several representations were given to the Hon'ble Minsiter on that day and if what the Hon'ble Minister says is right, then I would like to request the Hon'ble Minsiter through you Madam Speaker that G.O.Ms.No.7 was issued for shifting of Ayurvedic College which has got its own building lying vacant at Erragadda. I want to know the reasons for not shifting the Ayurvedic college from Nizamia Tibbi College, Charminar to its own building at Erragadda. Secondly, there is no Intensive Care Unit at Nizamia General Hospital and there is no E.C.G. machine at Nizamia Tibbi College and also a request was made to the Hon'ble Minister for introduction of Ultrasonograph and CT Scan Units. But these things are kept in pending. Thirdly, Madam Speaker, the lift was erected way back at the time when Nizam was in power in Hyderabad and there is no proper maintenance. Because of not maintaining the lift properly, a woman had delivered a baby in the lift which was stuck in between and there is also no generator in the hospital. This incident has happened one and a half month back. Madam Speaker, if you could see the hospital, it is a real blend of art and architecture. But unfortunately, there is not even a single paise has been spent for the maintenance of hospital. However the students had gone on strike for 30 days and they requested funds for maintenance of building and equipment and to increase the standard of the hospital. But still nothing has been done. Madam Speaker, Gynaecology section is on the first floor. The plight of the gynaeic patients namiginable. There is no lift. Also there is no generator. So, I would request the Hon'ble Minisr to take steps to shift the gynaeic ward from first floor to ground floor.

محترمہ ایس اروناصاحبہ- Respected Madum حیدر آباد میں چارمینار کا نظامیہ طبّی سرکاری دواخانہ 180 پلنگوں کے ساتھ سندر اور اچھی طرح سے چلایا جارہا ہے- اسمیں 20 پلنگ ہونگے جن کو ریسرچ کے لئے دیا گیا ہے- اس دواخانے میں جنرل میڈیسن ، امتھلمالوجی، Gynaecology ، Pediatric اور دوسرے Specialisations ہیں- مریضوں کو یونانی علاج کے لئے اور خاص طور پر آپریشن تھیٹر، فریو تھراپی، ٹرٹش باتھ اور دیگر سہولتیں دی گئیں ہیں- انکے کے علاوہ ڈینٹل سرجری ، آپٹیکل سرجری اور میٹرنٹی وغیرہ سہولیات کا بھی دواخانے میں انتظام کیا گیا ہے- اس دواخانے میں ادویات کے لئے جو بھی پیسہ ہوتا ہے اس کو صحیح طریقے سے خرچ کیا جارہا ہے-

Ayurvedic College will be shifted to this building that is occupied by the Municipal Corporation of Hyderabad whenever it is vacated. Definitely we are going to shift this Ayurvedic College to the building that is occupied by the Municipal Corporation of Hyderabad.

میڈم اسپیکر میں آپ کے ذریعہ ایم ایل اے صاحب کے علم میں یہ بات لاتی ہوں کہ اس دواخانہ میں مریضوں کے لئے لفٹ کا بھی انتظام کیا گیا ہے- اسکے علاوہ اس دواخانہ میں RAM کے ذریعہ سے بھی بہت کچھ کام لیا جارہا ہے-

**جناب اکبرالدین اویسی-** میڈم اسپیکر صاحبہ مجھے بے حد مسّرت وخوشی ہوئی کے منسٹر صاحبہ نے اردو میں جواب دیا- میں انکو مبارکباد دیتا ہوں اور سمجھوں گا کے ایوان میں پہلی مرتبہ آج اردو کے ساتھ کسی حد تک کچھ انصاف ہو سکا- اور امید کرتا ہوں کے دوسرے منسٹرس بھی ہمارے منسٹر فار میڈیکل اینڈ ہلتھ سے کچھ سیکھیں گے اور وہ بھی اردو میں جواب دیں گے- اشوك گجپتی راجو صاحب بھی اگر اردو میں جواب دیں تو اردو کے ساتھ اوراچھا انصاف ہوگا- میڈم اسپیکر منسٹر صاحبہ نے جواب میں کہاکہ اچھی طریقہ سے دواخانہ چلایا جارہا ہے، تو میں منسٹر صاحبہ کے علم میں یہ بات لانا چاہتا ہوں دواخانے کے پچھلے حصّے میں کافی کچرا پڑا ہوا ہے اور کچرے کی انبار ہے - اور یہ کہوں گا کہ حکومت کی لاپرواہی کے نتیجے میں یونانی کالج اور طبّی کالج Medical Council of India کی طرف سے Un-Recognised ہونے کی طرف ہے کیونکہ وہاں Beds Strength ہاسپٹل میں کم ہے اور Beds Strength کم ہونے کی وجہہ سے De-recognisation ہونے کا اندیشہ ہے- اور اس ہاسپٹل میں اسٹوڈنٹس کے لئے لائبریری نہیں ہے اور ہائی ٹیک کی بات کرتے ہیں- ایک کمپیوٹر لیب بھی اس ہاسپٹل میں نہیں ہے- میں منسٹر صاحبہ سے یہ درخواست کرتا ہوں کے وہاں کمپیوٹر لیب قائم کریں- میں ابھی میڈم اسپیکر کے ذریعہ سے گیانکالوجی ڈپارٹمنٹ کو Ground floor پر لانے کے لئے کہا تھا- اور لفٹ کے بارے میں بھی کہا تھا یہ لفٹ نظام سرکار کے زمانے کی لگائی ھوئی ہے جو کبھی چلتی ہے اور کبھی رک جاتی ہے- اور جنریٹر کے بارے میں بھی کہا تھا - میری آپ کے ذریعہ منسٹر صاحبہ اور حکومت سے مطالبہ ہیکہ فوراً کچھ فنڈس جاری کریں اور نئے Equipments خریدنے کا اعلان کریں تو انصاف ہو گا - یہ چارسو سالہ قدیم دواخانہ جہاں پر جڑی بوٹیوں سے بنائی ہوئی ادوایات کا استعمال ہوتا ہے آج حکومت کی لاپرواہی کی وجہ سے یہ طریقہ علاج تباہی کی طرف جا رہا ہے - میں درخواست کرتا ہوں کے آپ اس تعلق سے جواب دیں -

---

DR. S.ARUNA: Respected Madam Speaker, we will definitely examine the matter and try to improve this medical institution. Also there is a Hospital Advisory Committee which will also take care of it and will try to pool up funds from abroad. Madam Speaker, an amount of Rs.22 lakhs was given for the construction of the building. So, that amount can be utilised for repairs and we will definitely renovate the building. There is no doubt about it. I had visited that place last year. Definitely we will try to improve the building and also the hygienic conditions.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, when the students had gone on a hunger strike, Mr.Janardhan Reddy was the Minister for Health. He had also issued a G.O. Students were called and the Government G.O. clearly says that Sardar Mahal where the MCH Office is over there, there Unani and Ayurvedic hospitals will be shifted. I would like to know as to how much time is required for shifting the same. More than one and a half year has passed. I would like to know as to whether the Government is sincere in the implementation of the G.O. Secondly Madam Speaker, there is every need for construction of new lift because the present one is very old. It may stop working at any moment. Thirdly, Madam Speaker, there is also shortage of doctors in the hosptial. I would like to know as to the steps they are going to take in this regard. Then, what is the Budgetary requirement and what is the Budget that is provided?

DR. S. ARUNA: Madam Speaker, Rs.22 lakhs has been given for computerisation of Nizamia Hospital and the actual position is that recently one anaesthist was posted. She is working there. The Budget allocation for Unani Hospital is Rs.20 crores. Each dispensary will be supplied with drugs worth Rs.7,000/- to Rs.10,000/-. There are 193 dispensaries. Each dispensary has a medical officer, compounder and a sweeper.

ఉ.8.50

## ములుగులో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయుట

ప్రశ్న నెం. 252 (2789-ఒ)

శ్రీ పి. వీరయ్య (ములుగు) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ములుగులో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, టెండర్లను ఎప్పుడు పిలుస్తారు?
ఇ) ఆ ఆసుపత్రిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డా. ఎస్. అరుణ:

అ) అవునండీ
ఆ) 2001 ఏప్రిల్‌లో టెండర్లను పిలవడం జరిగింది.
ఇ) 31.13.2001 నాటికి పూర్తి చెయ్యగలమని ఆశించడమైంది.

శ్రీ పి. వీరయ్య: అధ్యక్షా, ములుగు నియోజక వర్గంలో అతి పెద్ద హాస్పటల్ అయిన 50 బెడెడ్ హాస్పటల్‌ను నిర్మించడానికి గత 2 సంవత్సరాల క్రితం కూడా టెండర్స్ పిలుస్తామని చెప్పి, పిలవకుండా ఆపారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో టెండర్స్ పిలవడం జరుగుతుందని అనుకుంటున్నారు. పిలుస్తారా, లేదా? ఈ సంవత్సరం 2001 డిసెంబరు 31 నాటికి పూర్తి చేస్తామని అంటున్నారు, చేస్తారా, లేదా? ఇది వాస్తవమేనా? మొత్తం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. ఏజెన్సీ ప్రాంతం. 7 మండలాలలో ఉన్నా కూడా ములుగు నియోజక వర్గానికి ఈ హాస్పటల్ రాలేదు. దీనిని అతి త్వరలో పూర్తి చెయ్యాలని మీ ద్వారా మంత్రిగారిని

కోరుతున్నాను. టెండర్స్‌లో అవకతవకల వల్ల గతంలో జరిగినట్లుగా ఆపకుండా, తొందరలో హాస్పటల్ నిర్మాణం చెయ్యాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణః ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో 160 హాస్పటల్స్ ప్రపంచ బ్యాంక్ అసిస్టెన్స్‌తో కట్టాము. ఆ తరువాత 52 హాస్పటల్స్ అప్‌గ్రేడ్ చేసి, వీటిలో కలపాలని దాఖలు చేశారు. అందులో 10 హాస్పటల్స్ కన్‌స్ట్రక్ట్ చెయ్యడానికి ప్రపంచ బ్యాంక్ ఎలవ్ చేశారు. మిగతా 42 హాస్పటల్స్‌లో ములుగు ఒకటి. గత ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ బ్యాంకు టీమ్ వచ్చినప్పుడు ములుగు అప్‌గ్రెడేషన్ గురించి మాట్లాడారు. దీని కోసం క్రొత్తది కాకుండా మరమత్తులు, పునర్నిర్మాణం కోసం అంగీకరించింది. రు. 40 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ పనులు చెయ్యడానికి ఏప్రిల్ 2001లో టెండర్స్ పిలుస్తాము. 31.12.01 నాటికి పునఃనిర్మాణ పనులు పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) : ములుగులో 50 పడకల హాస్పటల్ గురించి మంత్రిగారు చెప్పరు. మా వర్ధన్న పేటలో 50 పడకల హాస్పటల్ కోసం ప్రపోజల్స్ ఉన్నాయి. గతంలో కాకతీయ మెడికల్ కాలేజి క్రింద తీసుకుంటామని అన్నారు.

డా. ఎస్. అరుణః ఇది ములుగుకు సంబంధించిన ప్రశ్న. వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తరువాత చెబుతాను.

## జాతీయ రహదారులపై ఉన్న ఆసుపత్రులలో రక్త సేకరణ కేంద్రాలు

ప్రశ్న నెం. 253 (2788 ఎన్)

సర్వశ్రీ కె. రేవతీపతి (టెక్కలి) , ఆర్. సాయినాధ్ గౌడ్ (గుత్తి) , కె. గణపతి రావు (ఉనుకూరు) , జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) జాతీయ రహదాయలపై రోడ్డు ప్రమాద మరణాలు చాలా అధికంగా ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, జాతీయ రహదారులపై వున్నట్టి అనంతపుంం జిల్లాలోని గుత్తి కమ్యూనిటీ ఆసుపత్రి, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి ఏరియా ఆసుపత్రి వంటి ఆసుపత్రులలో బ్లడ్ బ్యాంకులను ప్రారంభించడానికి ఏదయినా ప్రతిపాదన ఉన్నదా?

డా. ఎస్. అరుణ :

అ) అవునండీ
ఆ) అనంతపురం జిల్లా, గుత్తిలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో బ్లడ్ బ్యాంకును ప్రారంభించడానికి ప్రతిపాదన ఏదీ లేదు. శ్రీ కాకుళం జిల్లా, టెక్కలిలోని ఏరియా ఆసుపత్రికి బ్లడ్ బ్యాంకును మంజూరు చేయడమయింది. లైసెన్సు పొందడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది. లైసెన్సు పొందిన తరువాత ఇది పని చెయ్యడం ప్రారంభిస్తుంది.

డా. కె. రేవతీపతిః బ్లడ్ బ్యాంకులకు సంబంధించి మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్‌లో గల హాస్పటల్స్ ఎన్ని? ఎన్ని హాస్పటల్స్‌కు ఇంత వరకూ బ్లడ్ బ్యాంక్స్ ప్రారంభించారు? లేని చోట ఎప్పటి లోగా ప్రారంభిస్తారు? ప్రతి 200 కి.మి దూరంలో

రోజుకు ఒక యాక్సిడెంట్ అవుతోంది. 1000 జనాభా ఉంటే 1:5 ప్రకారం డెత్ రేట్ ఉంటోంది. బ్లడ్ బ్యాంక్స్ అవసరం. బ్లడ్ బ్యాంక్సను ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు? ప్రయివెట్ బ్లడ్ బ్యాంక్సను శాంక్షన్ చేస్తారా? బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్‌కు గ్లాస్ బాటిల్స్‌లో కలెక్ట్ చేస్తున్నారు. దాని వల్ల డోనార్‌కు, రెసిపియెంట్‌కు ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. గ్లాస్‌వి బ్యాన్ చేసి, ప్లాస్టిక్ బాటిల్స్ ప్రవేశపెట్టే ఆలోచన ఉందా? అదే విధంగా ప్రొఫెషనల్ డోనర్స్ వల్ల ఎయిడ్స్, ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది కనుక టోటల్‌గా వాటిని బ్యాన్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

డా. ఎస్. అరుణః నేషనల్ హైవేస్ ఎన్.హెచ్ 5, 7, 9 ల మీద ఉన్నటువంటి హాస్పటల్స్ ఎ.బి.వి.పి క్రింద అడిగారు. ఎన్.హెచ్ 5 మీద సూర్యాపేట, టెక్కలి, అనకాపల్లి, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఒంగోలు, ఏలూరు, నెల్లూరు, గుడూరు, తణుకు, కావలి, ఎన్.హెచ్. 7 మీద అదిలాబాదు, నిర్మల్, కామారెడ్డి, అనంతపూర్, నల్గొండ, జహీరాబాద్, సంగారెడ్డి, నాంపల్లి, కింగ్‌కోఠి, గోల్కొండ, సూర్యాపేట, మలక్‌పేట ఉన్నాయి. నేషనల్ హైవేస్ మీద బ్లడ్ బ్యాంకులు గల హాస్పటల్స్ అదిలాబాదు, అనంతపూర్, శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, గూడూరు, సంగారెడ్డి, మలక్‌పేటలు ఉన్నాయి. త్వరలో బ్లడ్ బ్యాంకులు ప్రారంభించే ప్రాంతాలు టెక్కలి, అనకాపల్లి, నాంపల్లి, కింగ్‌కోఠి, గోల్కొండ, తాడేపల్లిగూడెం. 1999 నుంచీ చూస్తే, రోడ్ యాక్సిడెంట్స్ ఇయర్ బై ఇయర్ ఇంక్రీజ్ అవుతున్నాయి. కొన్ని ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల హాస్పటల్స్ నిర్మాణం చూస్తే డెత్ రేట్ 1999 నుంచి 2000 వరకూ 450 డెత్స్ తగ్గాయి. అధికార గణాంక వివరాల ద్వారా తెలుస్తోంది. ఈ హాస్పటల్స్‌లో బ్లడ్ బ్యాంక్స్ పెట్టడానికి ఎ.పి.వి.పి 20 హాస్పటల్స్‌కు బ్లడ్ బ్యాంక్స్ శాంక్షన్ చేశారు, ప్రీవియెస్ ఇయర్‌లో. రన్నింగ్‌లో ఉన్నాయి. ఇంకా ఇక్కడ 31 ఇవ్వడానికి ప్లేసెస్ నిర్ణయించాము. పాలకొండ, టెక్కలి, నర్సీపట్నం, పార్వతీపురం, రామచంద్రాపురం, రంపచోడవరం, తాడేపల్లిగూడెం, నూజివీడు, అనకాపల్లి, మార్కాపురం, మదనపల్లి, శ్రీకాళహస్తి, పులివెందుల, నూజివీడు, కదిరి, గద్వాల, గోల్కొండ, గుంతకల్, నారాయణపేట, తాండూరు, కింగ్‌కోఠి, నాంపల్లి, మంచిర్యాల, సిద్ధిపేట, బాన్స్‌వాడ, బోధన్, జగిత్యాల, మహబూబ్‌నగర్‌లు. టీచింగ్ హాస్పటల్స్ లేని చోట అవసరం ఉన్నట్లయితే, వారు అప్లయ్ చేసుకుంటే బ్లడ్ బ్యాంకులు పెట్టుకోడానికి సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి, ఇచ్చే అవకాశం ఉంది. కిట్స్‌ని రీప్లేస్ చేస్తాము. గ్లాస్ బాటిల్స్ రీప్లేస్ చేసి ఎయిడ్స్ కంట్రోల్ కోసం డిస్పోజబుల్ కిట్స్ ఇస్తున్నాము. హెచ్.ఐ.వి ఎటువంటి పరిస్థితిలో వచ్చే అవకాశం లేదు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రొఫెషనల్ డోనర్స్ నుండి బ్లడ్ తీసుకోవడం లేదు. అటువంటివి ఉంటే పనిష్ చేద్దాము. బ్లడ్ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తారు.

శ్రీ ఆర్. సాయినాథ్ గౌడ్ః అధ్యక్షా, నాది గుత్తి. గుత్తి టౌన్‌లో రెండు హైవేస్ పోతాయి. సంవత్సరానికి సుమారు 200 నుంచి 300 వరకూ యాక్సిడెంట్స్‌లో చనిపోతున్నారు. రీసెంట్‌గా 6 నెలల క్రితం కోటిన్నర రూపాయలు ఖర్చు చేసి హాస్పటల్ పెట్టారు. 10,12 మంది డాక్టర్స్ పని చేస్తున్నారు. యాక్సిడెంట్స్ అయితే బ్లడ్ లాస్ అవుతంది. బ్లడ్ ఇస్తే కానీ బ్రతికే తక్కువగా ఉంటుంది. మంత్రిగారు చెప్పిన వాటిలో మాది లేదు. బ్లడ్ బ్యాంక్ అవసరం ఉంది. గుర్తించాలని కోరుతున్నాను. బిల్డింగ్ ఉంది. అన్ని ఫెసిలిటీస్ ఉన్నాయి. మంత్రిగారికి రిప్రజంటేషన్ ఇచ్చాము. రాబోయే కాలంలో అయినా మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణః నాకు రిప్రజంటేషన్ ఇచ్చారు. కాకపోతే అవి 100 బెడెడ్ హాస్పటల్స్‌కు ఇచ్చారు. ఫెసిలిటీస్ ఉంటే అప్లికేషన్ పెట్టుకోవచ్చు. రికమెండ్ చేసి, జాయింట్ ఇన్స్‌పెక్షన్‌లో మంజూరయితే, బ్లడ్ బ్యాంక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.
ఉ. 9.10

## హనుమకొండనుండి ఖమ్మంవరకు రోడ్డును వేయుట

ప్రశ్న నెం. 254 (2789-ఎఫ్)

డా. ఎన్. సుధాకర్ రావు (చెన్నూరు) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. హనుమకొండ నుండి ఖమ్మం వరకు రోడ్డు వేయుటకు, వరంగల్ జిల్లా, చెన్నూరు నియోజక వర్గంలో నాంచారి మదూర్ నుండి తొర్రూరు వైపు రోడ్డును వెడల్పు చేయుటకు సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ. అయితే, వాహనాల రాకపోకలను సుగమం చేయుటకు గాను వలిగొండ క్రాస్ రోడ్డు నుండి మాదిపల్లి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు డివైడర్లను, తొర్రూరు వద్ద మిగిలిన రోడ్లు కిరువైపులా సైడ్‌డ్రైన్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?
ఇ. అయితే, ఎప్పుడు ఆ పనులను చేపట్టి పూర్తి చేస్తారు?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు)

అ. అవునండీ.
ఆ. రోడ్డు డివైడర్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదు. అయినప్పటికీ ప్రక్క డ్రెయిన్స్‌ను ఏర్పాటు చెయ్యడమవుతుంది.
ఇ. హ నుమకొండ-తల్లడ వయా ఖమ్మం ఎసిసి 18.3.2000 తేదీన ప్రారంభించడమయింది. ఈ ప్రాజెక్టును 2002, అక్టోబరు నాటికి పూర్తి చేయవలసి వున్నది.

డా. ఎన్. సుధాకర రావు: అధ్యక్షా, ఈ రోడ్డు తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు విస్తరణ క్రింద రోడ్లను చక్కగా బాగుచెయ్యడంలో, విస్తరించడంలో ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చొరవకు, మంత్రిగారి చొరవకు వారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా రోడ్డు డివైడర్ గురించి మంత్రిగారు చెప్పారు. తీసుకోవడం లేదని అన్నారు. ఇది చాలా అవసరం తొర్రూరు వ్యాపార కూడలి. ఇది నా నియోజక వర్గంలో సెంటర్ పాయింట్. హెవీ ట్రాఫిక్ ఉంది కనుక అవసరం. యాక్సిడెంట్స్ అవుతున్నాయి. డ్రెయిన్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు. హనుమకొండ-ఖమ్మం రోడ్డులో మాటేడు వద్ద యాక్సిడెంట్‌లో ఇద్దరు చిన్నపిల్లలు చనిపోయారు. మంత్రిగారిని సబ్‌వే కట్టాలని అడిగాము. లేకపోతే స్పీడ్ బ్రేకర్ అయినా ఏర్పాటు చెయ్యాలి ఆ గ్రామం వద్ద. ఆ రోడ్డును సబ్ కాంట్రాక్టర్లకు ఇస్తున్నట్లు తెలిసింది. అగ్రిమెంటులో ఆ రకంగా ఇచ్చేందుకు ఉందా? ఎంత మంది సబ్ కాంట్రాక్టర్స్ తల్లాడ వరకూ చేస్తున్నారు? క్వాలిటీ కూడా మెయిన్‌టెయిన్ చెయ్యవలసిన అవసరం ఉంది. ప్రభుత్వానికి ట్రాన్స్‌పరెంట్‌గా చెయ్యాలనేది ఉంది. ఈ సబ్ కాంట్రాక్టర్స్‌ను పెట్టడం వల్ల క్వాలిటీలో తేడా వచ్చే అవకాశం ఉంది కనుక ఏం చర్యలుతీసుకుంటారు?

శ్రీ కె. హరీశ్వర రెడ్డి (పరిగి) : అధ్యక్షా, నియోజక వర్గాల హెడ్ క్వార్టర్స్ కానీ మునిసిపాలిటీల నుంచి కానీ హైవేస్ పోతున్నాయి. అక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉంది కనుక రోడ్ డివైడర్స్ చాలా ముఖ్యం. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రోడ్లను వేస్తున్నారు. పెద్ద పెద్ద పట్టణాలలోను, నియోజక వర్గాల హెడ్ క్వార్టర్స్, తాలూకా హెడ్ క్వార్టర్స్ నుంచి రోడ్లు పోతాయి. డివైడర్స్ లేకపోవడం వల్ల 11 గ్రామాలలో ఇబ్బంది ఉంది, యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. దీని విషయం ప్రభుత్వం గమనించాలి. ఇది రాష్ట్రం మొత్తం మీద గల సమస్య. మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి.

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, నాణ్యత కూడా చూడాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నాణ్యత బాగా ఉండడం లేదు. గతంలో చెబితే కన్సల్టెన్సీని మార్చారు. కానీ అదే పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. వర్ధన్న పేటలో రాయపర్తి మెయిన్ సెంటర్. రోడ్ డివైడర్స్ వేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ధర్మారావు (హనుమకొండ) : ఖమ్మం-హనుమకొండ క్రాస్ రోడ్స్ స్టేట్ హైవేస్ క్రింద తీసుకున్న పరిస్థితి. తిమ్మాపూర్ క్రాస్ రోడ్స్ వరకూ పూర్తయింది. అక్కడ నుంచి ఎక్స్‌టెన్షన్ టేకప్ చేశారు. ఈ వర్క్ కేవలం రాత్రి 8 గంటల నుండి ఉదయం 7 గంటల వరకూ నడుస్తోంది. కాంట్రాక్ట్ తీసుకున్నది గాయత్రి కంపెనీ. దానికి మీరు కండిషన్స్ పెట్టారా? రాత్రి మాత్రమే చెయ్యాలని కండిషన్ పెట్టారా? నాణ్యత విషయంలో కూడా ప్రశ్నించవలసిన అవసరం ఉంది. రాత్రి మాత్రమే చెయ్యాలని నిబంధన పెడితే, దానిని సడలించే అవకాశం ఉందా?

శ్రీ బి. సారయ్య (వరంగల్) : ఆర్ అండ్ ఒ బి స్టార్ట్ అయింది. బ్లాక్ టాప్ కావాల్సి ఉంది. మా జిల్లా మంత్రులకు మేము విజ్ఞప్తి చేశాము. ఈ బడ్జెట్‌లో ఉందా, లేదా అనేది చెప్పాలి.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు (మధిర) : మేడమ్, తల్లడ నుంచి దేవరపల్లి రెండు బిట్స్‌గా, ఖమ్మం జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా వరకూ పోతోంది. ఖమ్మం జిల్లాలో దాదాపు 140 కి.మి ఈ రోడ్డు పోతోంది. చాలా సార్లు మంత్రిగారు ఇన్స్‌పెక్ట్ చేశారు. అక్కడ గల ఆలోచన ఏమంటే టైంబౌండ్ ప్రోగ్రాంగా పనులు జరగడం లేదని ఉంది. చాలా డిలే అవుతోంది. పీనలైజ్ చేసే సెక్షన్స్ కూడా దీనిలో ఉన్నాయని అన్నారు. టైం ప్రకారం పని జరుగుతోందా, లేదా? కాకపోతే ఎంత మందిని పీనలైజ్ చేశారు? ఎంత వరకూ పని జరిగింది? క్వాలిటీ విషయంలో చాలా అనుమానాలు ఉన్నాయి? దీని విషయంలో లోకల్ ఆఫీసర్స్ ఎవరూ అందుబాటులో లేరు. వారికి సంబంధం లేని వ్యవహారం.

శ్రీ కె. విజయరామారావు: మేడమ్, గౌరవ సభ్యులు ముఖ్యంగా రోడ్ డివైడర్స్ గురించి చెప్పారు. క్వాలిటీ గురించి చెప్పారు. టైం ప్రకారం జరుగుతోందా లేదా అని అడిగారు. సబ్ కాంట్రాక్టర్స్ గురించి అడిగారు. సుధాకర రావుగారు అడిగారు. వలిగొండ క్రాస్ రోడ్ నుంచి నెల్లికుదురు వరకు క్రాస్‌రోడ్స్ వరకూ అంటే తొర్రూరు ఊరిలో డివైడర్ గురించి అడిగారు. ఈ ప్రాజెక్టులో అన్ని రోడ్స్ కూడా 10 మీటర్ల వెడల్పుతో నిర్మాణం చెయ్యబడుతున్నాయి. ఆ 10 మీటర్లు మాత్రమే కాకుండా ఎక్కడయితే ఒక రకమైన పెద్ద ఊరు వస్తే, అక్కడ 12 మీటర్ల వరకూ వెడల్పు చెయ్యడం జరుగుతోంది. అదే కాకుండా మామూలుగా సైడ్ డ్రెయిన్స్ స్థానిక సంస్థల వారి బాధ్యత అయినప్పటికీ, ఈ రోడ్డు హైస్పీడ్‌తో వెళ్లే వెహికిల్స్‌కు ఉపయోగం ఉంటుంది. స్థానిక సంస్థలకు ఇబ్బంది ఉండే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సైడ్ డ్రెయిన్స్ నిర్మాణం చెయ్యడాన్ని ఈ ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టడం జరిగింది. దీని విషయంలో స్థానిక ప్రజలను కన్సల్ట్ చేసి చేశాము. అదే కాకురా డివైడర్ అవసరం ఉంటే, పెద్ద పెద్ద టౌన్స్‌లో, ఈ ప్రాజెక్టును టేకప్ చేసిన చాలా టౌన్స‌లో డివైడర్స్ కూడా ఏర్పాటు చెయ్యడం జరిగింది. తొర్రూరు ఏరియాలో డివైడర్ గురించి పరిశీలించి వాటి అవసరాన్ని బట్టి ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. హరీశ్వర రావుగారు, దయాకర రావుగారు అడిగారు. వర్ధన్నపేట, పెద్ద పెద్ద టౌన్స్ నుంచి హైవేస్ పోతున్న టౌన్స్‌లో ఎక్కడెక్కడ డివైడర్స్ అవసరం ఉంటుందో అక్కడ నిర్మాణం చెయ్యడం జరుగుతుంది. అదే విధంగా స్పీడ్ బ్రేకర్స్ గురించి చెప్పారు. ఒక విధంగా నేషనల్ హైవేస్ మీద ఎలవ్ చెయ్యడం లేదు. కాని రాష్ట్ర రహదారుల పైన ప్రత్యేకంగా అనేక రకాల ట్రాఫిక్ ఉంటుంది. సర్వీస్ రోడ్సు ఇంకా లేవు. స్పెషల్లీ డిజైన్డ్ స్పీడ్ బ్రేకర్స్‌ను మన స్టేట్ హైవే ప్రాజెక్టులో ఏర్పాటు చేయడం అయింది. పూర్తి అయిన స్టేట్ హైవే ప్రాజెక్ట్సు కరీంనగర్-రాయపట్నం, కరీంనగర్-వరంగల్ కాని, మంగపట్నం నుండి తాడిపత్రికి వెళ్లే రోడ్డు, కడప నుంచి మంగపట్నం రోడ్డు లో కాని స్పీడ్ బ్రోకర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని స్పెషల్‌గా డిజైన్ చేయించాము. ఈ రోడ్డు పని పూర్తి అయినప్పుడు ఎక్కడ అవసరం అయితే అక్కడ స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయబడతాయి. నాణ్యత గురించి కొండబాల కోటేశ్వర రావుగారు చెప్పారు. ఇంకా కొంతమంది సభ్యులు ఈ విషయం గురించి చెప్పారు. క్వాలిటీ విషయంలో మూడు దశలలో చెక్ ఉంటుంది. ముందు సబ్‌బేస్ వేసేటప్పుడు క్వారీ సెలెక్ట్ చేసేటప్పుడు , తరువాత మెటీరియల్ తీసుకువచ్చి వేసినప్పుడు, మరల రోడ్డు మీద వేసే ముందు ఇసుక ఒక దానిలో ఒకటి కలిపేటప్పుడు మూడు రకాలుగా టెస్ట్ చేస్తారు. ఈ టెస్ట్‌ని కాంట్రాక్టర్సు లాబరేటరీస్‌లో

ను, కన్‌సల్టెంట్స్, ఆర్ అండ్ బి శాఖ వారు కూడా చెక్ చేస్తారు. కాబట్టి ఎవ్రీ స్టేజ్‌లో దేర్ ఈజ్ ఎ చెక్. చెక్ చేయడమే కాకుండా, ఆ చెక్ ఎవరు చేశారో వీటి యొక్క రికార్డు ప్రతి నెలా వస్తూ ఉంటుంది. ఏ టైమ్‌లో అయినా సరే ఎవరైనా సరే, ఏ మెటీరియల్, ఏ క్వాలిటీతో ఉందో ఈ రికార్డులను చూసి ఈజీగా చెక్ చేయవచ్చు. పొరపాటు ఉంటే వారి ఖర్చు తోటే సరిచేయించడం జరుగుతుంది. కొన్ని చోట్ల అలా జరిగింది. ఆ విధంగా ఎప్పటికప్పుడు ఈ నాణ్యతను సరిగా లేకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడైతే రోడ్లు బాగలేవో, అక్కడ ఆ రోడ్డును తీసివేసి మరల వేయించడం జరిగింది. ఆ సమయంలో కన్‌సల్టెంట్సును మార్చడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. జిఎమ్‌ఆర్ గాయత్రి గురించి చెప్పారు. నేను వాళ్లు చేసే కార్యక్రమాలు కొంచెం చెబుతున్నాను. అక్కడ ఇప్పటికే వారికి కూడా నోటీసు ఇవ్వడం జరిగింది. మొదటి దశ చర్య ప్రారంభించాము. రెండవ దశ కాకుండానే సరిచేసినట్లయితే సరేసరి లేకపోతే లిక్విడేటెడ్ డ్యామేజెస్ వేయడం జరుగుతుందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. క్వాలిటీలో కాని, టైమ్ ఫ్రేమ్‌లో కాని, నాణ్యత లోపించినా సరే కాంట్రాక్టు ప్రకారం ప్రభుత్వానికి అధికారం ఉంది. ఆ విధంగా కండిషన్సు ఇంపోజ్ చేయడానికి ఏ మాత్రం వెనుదీసే ప్రసక్తి లేదని తెలియచేస్తున్నాను. మంచి రోడ్లను ఈ రాష్ట్రానికి అందిస్తామని తెలియచేస్తున్నాము.

ఉ. 9.10

## కుందూ నదిపై కాజ్‌-వే నిర్మాణం

ప్రశ్న నెం . 255 (2786-డి)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) : గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. కడప జిల్లా, రాజుపాలెం మండలం, వేలపాలి గ్రామం వద్దగల కుందునదిపై ఒక కాజువేను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే ఆ కాజ్‌వేను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

✓ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి) :

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. వరద రాజులు రెడ్డి: అధ్యక్షా, ఈ కుందూ నది మీద పదుల సంఖ్యలో మనుష్యులు చనిపోయారు. వందల సంఖ్యలో పశువులు చనిపోయాయి. ఈ ప్రపోజల్ పది, పదిహేను సంవత్సరాల నుంచి ఉంది మంత్రిగారు ఈ రోజు లేదు అంటున్నారు. చాలాసార్లు రిప్రజెంట్ చేశాము. ఎస్టిమేట్సు వేయడం జరిగింది. అక్కడ మనుష్యులు చనిపోయినా పట్టించుకోవడం లేదు. దగ్గరలోని మండలానికి వెళ్లాలంటే కూడా బ్రిడ్జి అవసరము. ఎంత కాలం నుంచో అడుగుతున్నాము. అయినా ఈ ప్రశ్నకు తావు లేదంటే ఎలా? ఈ బ్రిడ్జి కన్‌స్ట్రక్ట్ చేయడానికి నిర్ణయం తీసుకోండి. వందల సంఖ్యలో ఎద్దులు, బండ్లు కొట్టుకుపోయాయి. కుందూ నది చాలా ఉధృతంగా వస్తుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే ఆమోదించి, చర్యలు చేపట్టాలని, ఆ విధంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి: గౌరవ సభ్యులు వరద రాజులు రెడ్డిగారు వెలపల్లి వద్ద బ్రిడ్జి గురించి అడుగుతున్నారు. ఆ బ్రిడ్జికి అప్ స్ట్రీమ్‌సైడ్‌లో కమ్మడోలు దగ్గర ఒక వాగు, డౌన్ స్ట్రీమ్ సైడ్‌లో టంగటూరు దగ్గర ఒక వాగు ఉంది. ఆ బ్రిడ్జి కట్టవలసిన చోట

చాలా విడ్త్ ఉంది.  రెండు కిలోమీటర్సు ఆ ప్రక్క, ఈ ప్రక్క ఉంది.  కాబట్టి అక్కడంత పెద్ద అసౌకర్యం లేదు.  అక్కడున్న వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరం ఉన్నట్లు బావించినట్లయితే తరువాత తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డిః అధ్యక్షా క్రింద ఒక కిలోమీటరు, పైన ఒక కిలోమీటరు అంటున్నారు.  కాని క్రింద ఐదు కిలోమీటర్లు, పైన ఆరు కిలోమీటర్లు కంటే తక్కువ లేదు.  వారు చెప్పింది నిజమైతే నేను రిజైన్ చేస్తాను.  అధికారులు ఇచ్చిన ఫాల్స్ ఇన్ఫర్మేషన్‌ను నమ్మి వారు ఈ విధంగా చెప్పడం బాగాలేదు.  మమ్ములను నమ్మండి.  పర్సనల్‌గా విజిట్ చేసి నిర్ణయం తీసుకోండి.  అది పూర్వం బ్రిటిష్ కాలం నాడు కట్టిన బ్రిడ్జి .  ఏడెనిమిది గ్రామాలకు సంబందించిన బ్రిడ్జి .  ఐదారు కిలోమీటర్లు దూరంలో ఉన్నాయి.  ఎక్కడికైనా వెళ్లాలంటే చాలా కష్టంగా ఉంది.  నేను చాలా కాలం నుంచి ప్రయత్నం చేస్తున్నాను.  పదహారు సంవత్సరాల నుంచి నేను శాసనసభ్యుడిని.  తప్పకుండా ఒప్పుకోండి.  మీరు చెప్పినట్లుగా ఒక్క కిలోమీటరు దూరం కనుక ఉంటే ఐ విల్ రిజైన్.  మీ అధికారులు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం కట్టవలసిన పరిస్థితి లేదనడం  బాగాలేదు.

శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒక ప్రక్క ఐదు కిలోమిటర్లు, ఇంకొక ప్రక్క ఆరు కిలోమీటర్లు  ఉంటే తిరిగి పరిశీలిస్తాము.  అవసరం ఉంటే........

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిఃఅధ్యక్షా, ఈ బ్రిడ్జికి  అటు ఒక కిలోమీటరు, ఇటు ఒక కిలోమీటరు బ్రిడ్జెస్ ఉన్నాయని మంత్రిగారు అంటున్నారు.  నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నపుడు కూడా ఈ బ్రిడ్జి గురించి గ్రామస్తులు నా దృష్టికి తీసుకురావడం జరిగింది.  మంత్రిగారు చెప్పింది పూర్తిగా సత్యదూరమైన విషయం .  మీ అధికారులు చెప్పిన విషయమే నమ్మకంగా ఉంటే శాసనసభ్యులు చెప్పిన ఛాలెంజ్‌ను  యాక్సెప్ట్ చేయండి.  అటు ఒక కిలోమీటరు, ఇటు ఒక కిలోమీటరు మీరు చెప్పిన మేరకు ఉంటే, బ్రిడ్జి  అడిగే ఆలోచన డ్రాప్ చేసుకుంటాము. అంతేకాకుండా  ఆయన రిజైన్ చేస్తాడు.  ఒకవేళ అటు 5 కిలోమీటర్లు, ఇటు 5 కిలోమీటర్లు బ్రిడ్జి లేకపోతే, ఆయన రాజీనామా చేస్తానన్నాడని, మిమ్ములను రాజీనామ చేయమని మేము అనడం లేదు .  కాని రెండు నెలల లోపల టెండర్సు పిలిపించే ఏర్పాటు చేయండి.

శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డిః ఈ విషయంలో  వారు కిలోమీటరు కంటే ఎక్కువ ఉంది అంటున్నారు.  వారు అడుగుతున్నారు. కాబట్టి తిరిగి పునఃపరిశీలించి తప్పనిసరిగా  అవసరమైతే నేను వెళతాను చూస్తాను, చూసి నిర్ణయం తీసుకుంటాను.

## గుంటూరు జిల్లాలో జూదం

ప్రశ్న నెం. 256 (  2787–ఆర్)

డా . జి.ఉమ (తెనాలి) ః  గౌరవనీయులైన హోమ్ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ.గుంటూరు జిల్లాలోని పట్టణాలలో పందాలు వేయడం, జూదాలు ఆడటబం వంటివి విశృంఖలంగా జరుగుతున్నమాట వాస్తవమేనా?
ఆ. అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

- హోం శాఖా మంత్రి  (శ్రీ  టి.దేవేందర్ గౌడ్)

అ. లేదండి.

ఆ. సంబంధిత సబ్ డివిజినల్ పోలీసు అధికారులకు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లకు వారి పరిధిలో జూదాలను అనుమతించవద్దని ఆదేశాలను జారీ చేయడం జరిగింది. జూదాల గురించి సమాచారం అందినపుడు ఆకస్మిక దాడులను నిర్వహించడం జరుగుతున్నది.

ఉ.9.20

డా. జి. ఉమ : అధ్యక్షా, సమాజానికి కావలసిన శక్తియుక్తులు కల్గిన యువత, ప్రజానీకం ఈ రోజున వ్యాపారం పేరుతో పట్టణాలకు రావడం, అలాగే బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్ ఊబిలోకి కూరుకొనిపోయి లక్షల రూపాయల ఆస్థిని నష్టపోతున్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఈ రోజున మా జిల్లాలో క్రికెట్ పోటీలు మొదలుకొని ఎన్నికల వరకు అలాగే కోడి పందాల్లో పాల్గొంటూ లక్షలాది రూపాయల ఆస్థులను నష్టపోతున్నారు. అంతేకాకుండా అవి ఘర్షణలకు కూడ దారితీస్తున్నాయి. ఇటువంటి వాటిని ఈ రోజున నిరోధించేందుకు అటు ప్రభుత్వ యంత్రాంగం కాని ఇటు పోలీసు శాఖ కాని సమన్వయంగా చర్యలు తీసుకొంటే బాగుంటుంది. పోలీసు రేయిడ్స్‌లో ఇప్పటివరకు ఎంతమంది మీద చర్య తీసుకోవడం జరిగింది? అలాగే చట్టంలో ఇంకా కొన్ని మార్పులు తీసుకొని వచ్చి కఠినమైన శిక్షను విధించే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా అని మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) : అధ్యక్షా, కోడి పందాలు, గొర్రెపోతు పందాలు ఆడుతున్నారనే నెపంతో అమాయక ప్రజల్ని పోలీసులు వేధిస్తున్నారు. నెల రోజుల క్రితం గజపతినగరం నియోజకవర్గంలో కోడి పందాల విషయంలో ఎస్.ఐ. గారు కాల్పులు జరిపి ఒక అమాయక మనిషిని చంపడం జరిగింది. ఈ పందాలు పట్టణాల్లోనే కాకుండా, మండల హెడ్ క్వార్టర్స్‌లో కూడ ఆఫీసర్స్ క్లబ్స్, రిక్రేయేషన్ క్లబ్బులు పేరిట లైసెన్సులు తీసుకొని జూదం ఆడటం జరుగుతున్నది . కాబట్టి క్లబ్బులకు లైసెన్సులు ఇచ్చే విషయంలో మార్పులు తీసుకొనివస్తారా? కోడి పందాలు, గొర్రెపోతు పందాలు కాసే వాళ్లను కఠినంగా శిక్షించి విషయంలో మామూలుగా కేసు పెట్టి వదలివేయకుండా చట్టంలో మార్పులు తీసుకొనివస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట) : మేడమ్ స్పీకర్, గ్యాంబ్లింగ్ అనేటువంటిది గ్రామాల్లో జరుగుతున్నప్పుడు క్రింది స్థాయిలో పోలీసులు ఎక్సర్‌సైజ్ చేసే విధానం మీద చాల ఆరోపణలున్నాయి. నేను మీ ద్వారా గౌ.మంత్రిగారిని కోరేదేమిటంటే, ఈ యొక్క చట్టాన్ని ఇంకా కొద్దిగా మీరు థరోగా వెళ్లి చూడాలి. పోలీసులకు ఇది ఒక ఆదాయమార్గంగా మారిపోయే ప్రమాదం ఉంది. 13 కార్డ్సు ఆటను చట్టం అనుమతిస్తుంది. అయితే ఇళ్లల్లో కాలక్షేపానికి కుటుంబ సభ్యులు ఆడుకొంటున్నా, ఒకవేళ అక్కడి పోలీసులకు ఈ కుటుంబం అంటే పడకపోతే, బయట చెట్టు క్రింద ఆడుతున్నట్లుగా లేక కోత ముక్క ఆడుతున్నట్టుగా కేసులు బుక్ చేస్తునారు. దాని వల్ల గౌరవం గల కుటుంబాలను పోలీసులు ఇన్‌సల్ట్ చేస్తున్నారు. ఇటువంటివి ఇప్పటికే మీ దృష్టికి కుడా వచ్చి ఉండవచ్చు . కాబట్టి చట్టంలో ఉన్న లొసుగుల్ని తొలగించి, చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, పోలీసుల ఎక్సర్‌సైజ్ విధానాంలో మార్పులు తీసుకొనివచ్చేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారు, గౌరవశాసనసభ్యులు గ్యాంబ్లింగ్, దాని యొక్క తీవ్రత గురించి చెప్పారు. గ్యాంబ్లింగ్ జరుగుతున్నట్లుగా ఇన్‌ఫర్మేషన్ రాగానే పోలీసులు అక్కడకు వెళ్లుతూ ఉంటారు. They are booking the cases. ఒకసారి చూసినట్లయితే, గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ఆడుతున్న వారి మీద గత సంవత్సరం 35,748 కేసుల్ని పోలీసులు నమోదు చేయగా, అంతకు ముందు సంవత్సరం సుమారు 25 వేల కేసుల్ని బుక్ చేయడమయింది. రోజు రోజుకు పెరుగుతున్న ఈ నేరాల్ని ఖచ్చితంగా నిలుపుదల చేయడానికి చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నాం . అయితే ఈ చట్టాన్ని అమలుచేయడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. కోర్టు జడ్జిమెంట్స్ కూడ ఉన్నాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడ ఉంది. మీరు చెప్పినట్లుగా 13

కార్డ్సు మొదలైన విషయాల్లో 'Running a game is a skill as per the judgment of the Supreme Court' . ఆ విధంగా కొన్ని సమస్యలు ఉన్నాయి. ఈ విధంగా చట్టంలోని లొసుగుల్ని ఆధారంగా చేసుకొని కొంత మంది అక్కడక్కడ ఈ విధంగా మీరు చెప్పినవట్లుగా గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ఆడే వారిని పట్టుకొనే విషయంలో డిస్‌క్రీషనరీ పవర్స్‌ను పోలీసులు మిస్‌యూజ్ చేస్తూ ఉండవచ్చు . మిస్ యూజ్ ఆఫ్ పవర్ గురించి వెంటనే మనం తెలియచేస్తే, లోకల్‌గా ఉండేటటువంటి సీనియర్ ఆఫీసర్స్ దానిని సరి చేయడం జరుగుతుంది. ఏదయినాసరే, గ్యాంబ్లింగ్ మాత్రం ఎక్కడ కూడ ఆడకుండా పోలీసులకు క్లియర్ కట్‌గా ఆదేశాలున్నాయి. ఆ విధంగా చట్టపరంగా నేరస్థుల్ని ఎవరైనా సరే, వారి మీద కేసులు పెట్టి ఆ నేరాన్ని అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం .

## వరంగల్, గుంటూరు నగర పాలక సంస్థలలో డి.ఎఫ్.ఐ.డి . అమలు

ప్రశ్న నం . 257 (2792–బి) ః

సర్వ శ్రీ ఎం .ధర్మారావు, బి.సారయ్య, ఎన్ .ఎం .జియావుద్దీన్ (గుంటూరు–1) ః గౌ.మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) వరంగల్ మునిసిపల్, గుంటూరు మునిసిపలు కార్పోరేషన్లకు డి.ఎఫ్.ఐ.డి. పథకాలను మంజూరు చేసిన మాట నిజమేనా?
(ఆ) అయితే , పథకాలను అమలు చేయడంలో జాప్యానికి గల కారణాలు ఏమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎన్.ఎం డి.ఫరూక్) :

(అ) అవునండి
(ఆ) లేదండి. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఎటువంటి జాప్యం లేదు.

శ్రీ ఎం .ధర్మారావు : అధ్యక్షా, బ్రిటన్‌కు చెందిన డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో వరంగల్ మునిసిపల్ కార్పోరేషన్‌ను కూడ చేర్చినందుకు ప్రభుత్వానికి నా యొక్క ధన్యవాదాలు . ఈ స్కీమ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 745 కోట్ల రూ.లను రాష్ట్రంలోని 32 క్లాస్–1 పట్టణాలను అభివృద్ధి చేయడానికి ఇవ్వడం జరిగింది. అయితే ఈ నిధుల్ని ఇన్‌టైమ్‌లోఖర్చు పెట్టాలనే నిబంధన ఉంది. అది వాస్తవమేనా? వాస్తవమయినట్లయితే రాబోయే అయిదు సంవత్సరాల్లో ఈ నిధుల్ని సక్రమంగా ఉపయోగించుకోవడానికి మీరేమైన ప్రణాళికలు రూపొందించారా? వరంగల్ మునిసిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి మేము ఒక మ్యాప్ తయారుచేసి ఇచ్చాం . అయినా ఈ స్కీమ్ అమలులో జాప్యం జరుగుతున్నది. శాసనసభ్యులం, పార్లమెంట్ సభ్యులు అందరం తొమ్మిది రోజుల పాటు హోమ్ వర్క్ చేసి మ్యాప్ తయారుచేసి పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానిని ఇంప్లిమెంట్ చేయకపోవడంతో ఆ నిధులు మురిగిపోయే ప్రమాదం ఉంది.

శ్రీ బి. సారయ్య : అధ్యక్షా, గౌ.ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చినపుడు వరంగల్ జిల్లా అభివృద్ధికి వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌కు నిధుల్ని ఇస్తామని ప్రకటించారు. ఆ నిధులు ఇవ్వకపోయినా డిఐఎఫ్‌డి పథకం క్రింద విడుదల చేయవలసిన నిధుల్ని అయినా విడుదల చేసి, సరైన పద్ధతిలో కేటాయించి ఖర్చు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్ .ఎం. జియావుద్దీన్ : ఈనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుగారి కృషి ఫలితంగా బ్రిటన్ ప్రభుత్వం మన రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలాలో మురికివాడల అభివృద్ధి కోసం డిఐఎఫ్‌డి గ్రాంటు 745 కోట్ల రూ.లను కేటాయించి, అందులో భాగంగా 32 క్లాస్-1 పట్టణాలను గుర్తించడం జరిగింది. అందులో నాలుగు కార్పోరేషన్లు ఉన్నాయి. వాటిలో ఫేజ్-1 లో గుంటురు మున్సిపల్ కార్పోరేషన్ కూడ ఉంది. మొదటి విడతగా 45 కోట్ల రూ.లు శాంక్షన్ చేయడం జరిగింది. గుంటూరులోని 109 స్లమ్ ఏరియాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది......

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ : అధ్యక్షా, ముగురు గౌ.శాసనసభ్యులు ఈ స్కీమ్ గురించి మాట్లాడుతూ, ప్రభుత్వానికి కూడ ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ పథకాన్ని చాల ప్రిస్టీజియస్‌గా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి ఎక్కువ నిధుల్ని తీసుకొని రావడం జరిగింది. 745 కోట్ల రూ.లను గ్రాంటు రూపంలో బ్రిటన్ ప్రభుత్వం మనకు ఇస్తున్నది. ఇందులో భాగంగా 32 పట్టణాలను అభివృద్ధి చేయాలి. అందులో వరంగల్ మరియు గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్లను చేర్చడం జరిగింది. అయితే ఈ క్వశ్చన్ ముఖ్యంగా వరంగల్, గుంటూరు గురించే వేయడం జరిగింది. అక్కడ ఈ పథకం అమలులో జాప్యం ఎందుకు జరుగుతున్నదని అడిగారు. అదే విధంగా ధర్మారావుగారు మాట్లాడుతూ మ్యాప్ తయారుచేసి ఇచ్చినా ఏమి జరగలేదన్నారు. వరంగల్, గుంటూరులకు సంబంధించి జరిగిన మీటింగ్‌లో నేను కూడ పాల్గొన్నాను. ఇందులో ఎక్కడా జాప్యం జరగలేదు. బ్రిటన్‌కు చెందిన కన్సల్‌టెంట్స్ ఉంటారు. మనం తయారుచేసిన మ్యాప్‌ను వాళ్లు చూసి స్యాటిసిఫై అయితేనే నిధులు ఇవ్వడం జరుగుతుంది. మొదటి విడతగా, చిత్తూరు, కుత్బుల్లాపూర్, రాజమండ్రి పట్టణాలను తీసుకోవడం జరిగింది.

ఉ. 9.30

పట్టణంలో ఈ నిధులకు ప్రణాళిక అవసరం వుంది. ప్లాన్ అవసరం వుంది. ప్లాన్ అప్రూవ్ అయింది. అప్రూవ్ చేయబడిన తరువాత మనకు డబ్బులు వస్తాయి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా యివ్వవలసిన నిధులు గ్రాంట్స్ యివ్వడం జరిగింది. మ్యాచింగ్ గ్రాంట్స్ కూడా యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: All the remaining questions are deemed to have been answered.

(అనుబంధం - 1)

## నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

(అనుబందం - 2)

## ప్రకటన

## నక్షత్రపు గుర్తు గల మరియు నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలకు (జాబితాలో చేర్చబడని) సమాధానములు సభా సమక్షములో ఉంచుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 131 Starred Questions, 50 Un-starred Questions not included in the lists till 31-03-2001 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.*

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

## హోమ్ మంత్రి స్టేట్‌మెంటు

### కర్నూలు జిల్లా దేవరకొండ మండలంలోని కాపట్రాళ్ల గ్రామంలో ముఠా తగాదాలలో ఆరుగురు వ్యక్తుల మరణం మరియు అనంతపురం జిల్లాలో సూట్‌కేస్ బాంబు జప్తు గురించి

SRI T. DEVENDER GOUD: There is long standing faction between P. Venkatappa Naidu and Late Varam Kistappa, Ex-Sarpanch in Kapatralla (V) since the year 1970 which has been marked up as the incidents and attacks on both sides.

On March 30, 2001 P. Venkatappa Naidu currently single Window President of Kapatralla (V) attacked by 9 persons while he was strolling in front of his house. The assailants who reportedly were led by one Seshu S/o. Krishnudu native of Devanakonda Mandal attacked Venkatappa Naidu with two country-made bombs resulting in splinter injuries to his legs. Although the Gunman provided to Venkatappa Naidu fired against the assailants they escaped from the scene. In the meanwhile 30 to 40 followers of Venkatappa Naidu of Jillela Budakala (V) who came to know about the attack on Venkatappa Naidu boarded a lorry and a tractor, chased and killed (1) Seshu, (2) Chandranna, (3) Chinna Raja, (4) Krishna Murthy, (5) Pedda Raju and (6) Sanjeevudu with hunting sickles. Another person Hari Babu who received head injuries is in critical condition in Kurnool Hospital. The other two were identified as Neeli Suryanarayana alias Suri and Madhu alias Babu.

Cases have been booked and 18 persons were arrested so far. The case is under investigation.

On information that Kuntimaddi Subramanyam and Kesava Reddy of Dharmavaram are in possession of Suitcase Bomb, Anantapur police raided the garden of Subramanyam, seized the suitcase bomb and arrested Subramanyam & Kesava Reddy. The case is under investigation.

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :– అమ్మా, స్పీకరు గారూ, చాలా బాధాతప్త హృదయంతో మాట్లాడుతున్నాను. అసలు మాకు అర్థం కావడం లేదు. అసెంబ్లీలో ఈ విధమైన సంఘటనల గూర్చి మాట్లాడవలసి రావడం యిది మూడవ సారి . కేవలం గడచిన ఇరవై, పాతిక రోజులలో ఇది మూడవ సారి . మాచర్లలో కాంగ్రెసు పార్టీకి సంబంధించిన కార్యకర్తలు ఏడుగురు చనిపోయారు. తాడిపత్రిలో ఇద్దరు చనిపోయారు. నిన్న పత్తికొండ తాలూకాలో మరో ఏడుగురు చనిపోయారు. దయచేసి మీరు గమనించండి. అక్కడేమో ఎటాక్ జరగడం, కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వారిని వాళ్లు చంపడం, మేము అసెంబ్లీలోకి రావడం అడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం, వాయిదా తీర్మానాన్ని యిచ్చి, సభలో మాట్లాడుతూ వాయిదా తీర్మానాన్ని అంగీకరించమని అడగడం, మీరు వాయిదా తీర్మానాన్ని చదివి దానిని డిజ్ఎలౌ చేసినట్లు చెప్పడం, మేము దానిపై ఇన్‌సిస్ట్

* Printed as Book No. 6-A, Vol.. No.V

చేయడం, మంత్రి గారు స్టేట్‌మెంట్ యివ్వడానికి సిద్ధంగా వున్నామనడం, క్వశ్చన్ అవర్ పూర్తి అవుతూనే చర్చకు తీసుకోవడం, మేము సిబిఐ ఎంక్వయిరీ వేయాలని , ఇండిపెండెంట్ ఎంక్వయిరీ అడగటం, ఆ ఎంక్వయిరీ కుదరదని చెప్పటం జరిగింది. చట్టం తన పరిధిలో తన ప్రయత్నం చేసుకుంటూ పోతుంది, ఈ రాష్ట్రంలో పోలీసులు తప్పనిసరిగా దోషులను శిక్షిస్తారు, వారిపై చర్య తీసుకుంటాము, అరెస్టు చేస్తామని చెప్పటం, ఈ తెలుగు దేశం ప్రభుత్వంలో ఖచ్చితంగా ధర్మం నాలుగు కాళ్లపై నిలబడేట్లు చూస్తున్నాము, వ్యక్తిగతంగా ఆంధ్ర ప్రజలకు ఇవన్నీ చేస్తున్నాం అని హోమ్ శాఖ మంత్రి గారు చాలా గట్టిగా , తీయగా చెప్పడం, మా చెవులు వేలాడేసుకుని మేము వెళ్లిపోవడం జరిగింది. అధ్యక్షా, దీన్ని గూర్చి చెప్పవలసిందిగా కోరుతున్నాను. అసలీ రెజల్యూషన్ ఎందుకు? దానిని ప్రతిసారీ ఏదో గ్రామ్‌ఫోను రికార్డులా మేము మాట్లాడి, మాట్లాడి, మాట్లాడి గ్రామ్‌ఫోనులా అరిగిపోవడం ఎందుకు? దయచేసి చెప్పమని కోరుతున్నాను. What sort of message are we sending to the people of the state? మనవి చేస్తున్నాను. బీహారులో ఒక్కొక్క రోజు ఒకచోట దాడి జరిగింది అంటే, 8, 10, 15 మంది చనిపోవడం జరుగుతోంది. మొత్తం భారత దేశంలోనే వెనుక బడ్డ రాష్ట్రంగా బీహారు వుండటం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి సక్రమంగా లేకపోవడం జరుగుతోంది. అక్కడ ఎట్టి అభివృద్ధి కూడా లేకుండా ఆటోమేటిక్‌గా కుంటుపడిపోవడం జరిగింది. అందుమూలంగా అక్కడికి రావడానికి పారిశ్రామిక వేత్తలు ఇష్టపడడం లేదు, అక్కడ వున్న పరిస్థితులు మరీ మరీ క్షీణించడం జరిగింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ has got a dubious distinction of having the highest police custodial deaths. ఉత్తరప్రదేశ్ మనకంకటే దాదాపు 2 రెట్లు పెద్దగా వుంది. ఆ రాష్ట్రానికంటే కూడా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రెట్లు ఎక్కువగా కస్టోడియల్ డె త్స్ వున్నాయి. పోరాడే వాళ్లను పోలీసులు పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. నట్టనడి బజారులో చంపుతున్నారు. ఇక దీనికి తోడు ఫ్యాక్షన్స్, ముఠా తగాదాలు, కక్షలు – ఇవన్నీ దయచేసి గమనించమని కోరుతున్నాను. మేమేమో అసెంబ్లీలో చర్చచేసి వుంటే 2, 3 సమావేశాలు నడిపితే అసెంబ్లీ జరిగితే ఆఖరికి మాచర్లలో ఒక ఇన్స్‌పెక్టరు లాగా , వారి ఉద్దేశ్యముల్లా ఎవరో ఒకరిపై అక్కౌంటబిలిటీని ఫిక్స్ చేయడం మాత్రమే. మాచెర్లలో జరిగిన హత్యలకు ఒక ఇన్స్‌పెక్టర్ కారణం, ఒక పద్ధతి ప్రకారం కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వారిని డిజారమ్ చేస్తున్నారు. వాళ్ల దగ్గర కనీసం ఒక్క కర్రముక్క కూడా లేకుండా చేస్తున్నారు . వారిని వెతుకుతున్నారు. తప్పనిసరిగా ఇటువంటి పరిస్థితులకు ఎవరు కారణం ? ఏదో ఒక ఫ్యాక్షన్‌కు సంబంధించిన వారు కోర్టులకు పోవలసిన అవసరం వుంటుంది. వాళ్లు కోర్టుకు పోతారు ఫలానా రోజు నాటికి అని అందరికీ తెలుసు.

ఉ 9 . 40

ఆ కోర్టుకు వెళ్లబోయే ముందు వారిని వారి ఇండ్లదగ్గర పోలీసులు సోదా చేస్తారు.. వారి దగ్గర ఏమీ ఆయుధాలు లేకుండా వారి జీపులలో కోర్టుకు వెళ్లే ఏర్పాటు జరుగుతుంది . దారిలో వారిని ఎటాక్ చేయడం జరుగుతుంది . తాడిపత్రిలో పొలాల్లో నిద్రించేవారిపై దాడి జరిగినట్లు వారిపైన జరుగుతుంది . ఇంతకుముందు ఇటువంటివి లేవని కాదు . మేము చిన్నప్పుడు వింటుండేవాళ్లం . పాణ్యంలో మాజీ శాసనసభ్యుడు రామ్‌భూపాల్ రెడ్డి అనేవారి నలుగురు తండ్రులను, వారి తండ్రి, పెదతండ్రి, పినతండ్రులు నలుగురిని వారితోపాటు బస్సులో మరొక ముగ్గురిని–– ఇది దాదాపు 30 సంవత్సరాల క్రితం జరిగింది –– ఇలా అందరినీ హత్య చేసారు, ఒకేసారి ఏడుమంది చచ్చారు . అది పెద్ద ఇష్యూగా చెప్పుకునే వాళ్లం ఆ కాలంలో . అటువంటి ఇష్యూలు ఈకాలంలో ప్రతిరోజు జరుగుతున్నాయి . మొన్న ఈ మధ్యకాలంలో కమలాపురం తాలుకాలో , ఆ గ్రామం పేరు గుర్తులేదు గానీ ఆ గ్రామానికి సంబంధించిన వాళ్లు కోర్టుకు పోతుంటే ప్రొద్దుటూరు ప్రాంతంలో వారిని 6 మందిని చంపడం జరిగింది . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం ఈ విధంగా గడిచిన 5,6 సంవత్సరాల లో 200 మంది చనిపోతే, గడిచిన 20 రోజుల్లో మటుకు 200 సంఖ్యకు మళ్లీ 18 పెరిగింది . తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లకు ఏ విధమైన పోలీసు వత్తాసు ఉందనే విషయం దయచేసి గమనించాలని కోరుతున్నాను . ప్రభుత్వం ఏ విధంగా వాళ్లను వెనకేసుకుని వస్తుందనే విషయం కూడా గమనించాలని కోరుతున్నాను . నాకు తెలిసినంతవరకు దేశంలోని ఏ ఒక్క రాష్ట్రంలోనూ ఈవిధంగా

జరగడంలేదు . కొన్ని వందలమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన కేసులు ఎత్తివేశారు . ఆఖరుకు రేప్‌కేసులు, హత్యకేసులు తెలుగుదేశం నాయకులపైన, శాసనసభ్యులపైన ఎత్తివేయడం జరిగింది . ఇది న్యాయమా ? చట్టం ఇద్దరికీ సమానమే అనే పరిస్థితి ఉందా లేదా దయచేసి చెప్పాలని కోరుతున్నాను .

ఈరోజు పేపర్లో పత్తికొండకు సంబంధించిన హత్యకేసు గురించి విన్నాము . నిన్న పేపర్లో సూట్‌కేసు బాంబు గురించి విన్నాము . ఈరోజు సూట్‌కేసు బాంబు విషయం మళ్లీ పేపర్లో వచ్చింది . నేను అడుగుతున్నాను . కప్పట్రాల , పత్తికొండ సంబంధించిన మర్డర్స్ వెంకటప్ప నాయుడు అనే ఒక ఫ్యాక్షన్ నాయకుడు, ముఠానాయకుడికి చుట్టుప్రక్కల గ్రామాలలో చాలా మంచి పేరు ఉందట . నాకు తెలిసి వెంకటప్ప నాయుడు, మాకు ఎవరిపైన వ్యక్తిగతమైన ద్వేషం ఉండాల్సిన పనిలేదు . నేను కెఇ కృష్ణమూర్తి బాగా దగ్గరి స్నేహితులుగా ఉన్నప్పుడు ఇతను కృష్ణమూర్తికి బాగా స్నేహితుడు అని నాకు తెలుసు . 1, 2 సార్లు నా దగ్గరకు వచ్చి చూచాడేమో నాకు గుర్తు లేదు . (శ్రీ కె.ఇ. ప్రభాకర్‌ను ఉద్దేశించి) మీరు క్లారిఫై చేస్తామంటే అవసరం ఉంటే చేయండి లేకపోతే పెద్ద అవసరం లేదు . ... మీరు మరోలా భావించవద్దు . మీకు సంబంధం ఉందని నేను అనడంలేదు . కె.ఇ . కృష్ణమూర్తి నాకు ఫ్రెండయితే నువ్వు తక్కువ ఫ్రెండ్‌వి కాదు . నాకు తెలిసి విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఇంతకుముందు తెలుగుదేశం పార్టీలో వున్న మనిషి కాంగ్రెస్‌పార్టీలో చేరాడు . ఆయనకు కావలసింది అధికారంలో ఎవరుంటే వారితో పాటు ఉండాలి . అధికారంలో వున్నవారి పంచలు కాయాలి . వారితో పనులు చేయించుకోవాలి . వారి ప్రాపకం ఉంటే పోలీసు ఎస్కార్ట్ ఖచ్చితంగా వస్తుందనే విషయం తెలిసిన వాడు . ఈ మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేవరకు 1994 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్‌కు చేసి ఉంటాడని అనుకుంటాను . I definitely believe it. తెలుగుదేశం పార్టికి చెందినవారు మాత్రమే తప్పులు చేస్తున్నారు అని నేను అనడంలేదు . తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులను ఫ్యాక్షన్ నాయకులు వాడుకుంటున్నారు . అంతకుముందు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మమ్ములను వాడుకున్నారు . ఇప్పుడు తెలుగుదేశం పార్టీవారిని వాడుకుంటున్నారు . Let us rise above party lines. I am just trying to appeal to you all. I am not trying to pin-point one political party in this matter. Being political party leaders, let us rise above it.

అధ్యక్షా, ఈ మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీలో పునఃప్రవేశించిన వెంకటప్ప నాయుడు నాకు తెలిసి చుట్టుప్రక్కల 7, 8 గ్రామాల్లో ప్రతిగ్రామంలోనూ ఫ్యాక్షన్ కొమ్ముకాయడం, ఆ ఫ్యాక్షన్‌ను బలోపేతం చేయడం, అవతల ఫ్యాక్షన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడం, అందుకు సంబంధించి వాళ్లను వూర్లు వదిలించడం – ఇది ఈయనగారి నిత్యకృత్యం, వాళ్లకు వ్యతిరేకులైన వాళ్లు వూళ్లు వదిలితే వాళ్లు బ్రతికేది కేవలం భూముల మీద, కాని ఆ భూములలో వ్యవసాయం చేసుకోడానికి వీలుండదు . బ్రతకడానికి అవకాశం ఉండదు . ఎక్కడో ఒకచోట పొట్టచేత బట్టుకుని అడుక్కుని తినడం, కూలి చేసుకునే పరిస్థితిలో ఎంతకాలం ఉండగలుగుతారు అని అడుగుతున్నాను . మగవాళ్లు వూళ్లు వదిలితే, వారి ఆడవాళ్లు విధవల్లాగా పొలాల్లో పనిచేసి మగవాళ్లలాగా కష్టపడే దిక్కుమాలిన పరిస్థితి ఉంది ఆడవాళ్లకు . వాళ్లు ఆ విధంగా బ్రతుకుతుంటే వాళ్ల బాధలు చూడలేక వూళ్లు వదిలిపోయిన మగవాళ్లు మళ్లీ వుళ్లోకి వస్తే ఎవరయినా మళ్లీ వచ్చినారనే విషయం తెలిసి వెంటనే మళ్లీ వూళ్ల నుండి తరిమివేయడం, లేకపోతే చంపివేయడం నిత్యకృత్యంగా జరుగుతుందనే పరిస్థితి మీదృష్టికి తెస్తున్నాను . కప్పట్రాల గ్రామానికి సంబంధించి వార్తాపత్రికలలో వెంకటప్ప నాయుడుగారి అనుచరులు, అప్పుడు దగ్గరున్న పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం, స్టేట్‌మెంట్ ప్రకారం ఏమి తెలుస్తుంది అధ్యక్షా, వెంకటప్ప నాయుడు గారికి పోలీసు ఎస్కార్ట్ ఉంది . తన ఇంటిముందు పచార్లు చేస్తుంటే, అటు ఒక వంద గజాలు ఇటు వంద గజాలు తిరుగుతుంటే అతనిలోపాటు పోలీసు ఎస్కార్ట్ లేదట , వారు ఇంటిపైన ఉన్నారట . దాదాపు 20 మంది మనుషులు బాంబులతో ఇంతకుముందే శేషు అనే అతను గ్రామానికి వచ్చిన మరుసటిరోజు ఉదయం 20 మంది కలిసి బాంబులతో వచ్చారట . వెంకటప్ప నాయుడుపైన బాంబులు వేశారట .

అతనిమీద బాంబులు వేస్తే పేలి మీద పడలేదు . 10, 15 అడుగుల ముందు కేవలం అతని కాళ్ల ముందు పడి కాళ్లకు మటుకు దెబ్బలు తగిలాయిట . 20 మంది బక్కెట్స్‌తో బాంబులు తెచ్చి బాంబులు వేస్తే వంటిపైన ఒక్క బాంబు తగలలేదు . పైనుండి పోలీసు కాల్చివేశారు . మెత్తం ఆ 20 మంది పరిగెత్తి పారిపోయారట. వాళ్లు కొండల వెంట పరుగెత్తి పారిపోతుంటే, ఆ గ్రామానికి సంబంధించిన మరొక 50 మంది వెంటపడి కొడవళ్లతో, బరిశెలతో నరికారట . కాశీమజిలీ కథలు కూడా ఇంతకంటే గొప్పగా ఉంటాయని నేను అనుకోను . 20 మంది బాంబులు వేయడానికి వస్తే 50 సంవత్సరాల మనిషిపైన, ఈ మధ్యకాలంలో గుండె ఆపరేషన్ జరిగింది – అతనిపైన బాంబులు వేస్తే 20 మంది వేసిన బాంబులు ఒక్కటి కూడా తగలలేదు కేవలం కాళ్లకు తప్ప . 20 మందిలో ఒక్కరిదగ్గర కూడా వేట కొడవళ్లు గాని, మచ్చు కత్తులుగానీ లేవు పోలీసుల కథనం ప్రకారం . కేవలం బాంబులు మటుకే ఉన్నాయి . అవన్నీ ఇతని ముందర పడ్డాయి . పైనుండి పోలీసులు కాల్చారు , వచ్చినవారు పరిగెత్తారు . అధ్యక్షా, ఇంతకంటే కాంకాక్టెడ్ స్టోరీ ఇంకొకటి ఉండదు . నూటికి నూరుపాళ్లు కంకాక్టెడ్ స్టోరీ . అనుమానం లేదు .
ఉ. 9.50

నాకు అదర్ సైడ్ వెర్షన్ చెబుతున్నది ఏమిటంటే, శేషు అనే అతనిని దాదాపు 5, 6 సంవత్సరాల క్రితం ఆ గ్రామాన్ని విడిచిపెట్టించారు. ఆ గ్రామాన్ని విడిచిపెట్టిన తరువాత, ఏదో విధంగా ఆ గ్రామానికి రావాలని అతను ప్రయత్నం చేసాడు. వీలైతే వెంకటప్ప నాయుడుకు సరెండర్ కూడా కావాలని అనుకున్నాడు. ఆ ఊరికి వచ్చాడు. వెంకటప్ప నాయుడికి సరెండర్ కావడానికి సిద్ధ పడ్డాడు. కాని శత్రు శేషమూ, రుణ శేషమూ వుంచకూడదనే అలనాటి చాణక్య నీతికి ఏ మాత్రం తక్కువ కాకుండా, శత్రు శేషమూ, రుణ శేషమూ వుంచకుండా ఒక పద్ధతి ప్రకారం చేసిన హత్యలు తప్ప మరొకటి కానే కాదని మనవి చేస్తున్నాను.

ఈ విధంగా ఇన్ని అన్యాయాలు జరగడానికి కారణమేమిటి? ఇప్పుడు నేనంటున్నాను, ఒక వర్గానికి ఇటువంటి పరిస్థితులు ఇంత దారుణంగా దాపురించడానికి కారణాలు ఏమిటి? ఒక వర్గం మేము ఇక్కడ బ్రతకడమే కష్టమను, మేము బ్రతకాలంటే పోలీసులు, తెలుగుదేశం పార్టీ వారూ కలిసి మా మీద కక్ష కట్టారు, మేము బ్రతుకుతూ కూడా భార్యాబిడ్డల కష్టాలు చూడలేకుండా వున్నామని ఒక బ్యాక్ టు వరల్డ్ డిప్రెషన్‌లోకి పోయే పరిస్థితి. ఒక పిల్లిని కూడా రూమ్‌లో వేసి కొడితే ఎటువంటి పరిస్థితి వుంటుందో, అటువంటి పరిస్థితి కొంతమందిలో వుంటోంది. మరి కొంత మందిలో, అధికారంలో వున్న అధికార పక్షం మాకు అనుకూలంగా వుంటోంది, ఆ అధికార పక్షం మేము ఏమి చేసినా కూడా మాకు కొమ్ము కాస్తుంది, మేము ఎన్ని హత్యలు చేసినా, మాకు ఏ విధమైన ఇబ్బంది రాదు, మేము ఎన్ని విధాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు చేసినా కూడా మమ్మల్ని అడిగేవాడు లేడు, మాకు కావలసిన విధంగా మేము బయట తిరగడానికి పోలీసుల రక్షణ కూడా మాకు వుంటుంది, మమ్మల్ని ఎవడూ ఏమీ చేయలేడు కాబట్టి శాశ్వతంగా మేము శత్రు శేషం లేకుండా చేసుకోవాలనే ఒక మానసిక తత్వం మరొక ఫాక్షన్‌లో డవలప్ కావడం.
ఇది మంచిదా అని అడుగుతున్నాను. ఎట్లా వుంటుందంటే, ఒక పర్టిక్యులర్ ప్రాంతంలోని పోలీసు అధికారులు, ఆ ప్రాంతానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకుల కొమ్ము ఏ విధంగా కాస్తారంటే, వారు చెప్పినట్లల్లా చేయడమే కాదు, ఎన్ని రకాలైన దుర్మార్గాలు , దౌర్జన్యాలు చేసినా, అక్కడ స్థానిక తెలుగుదేశం నాయకులకు ఏమీ పట్టదు. వారు, వారికి సంబంధించిన ఫాక్షనిజాన్ని పెంచిపోషించినంత వరకూ ఇబ్బంది వుండదని అనుకుంటారు.

ఈ సందర్భంగా ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఢోన్‌లో ఒక డి.ఎస్.పి. వుండేవాడు. ఇప్పుడు వున్నాడో, లేదో నాకు తెలియదు. ఆ డి.ఎస్.పి. పేరు మురళి అనుకుంటాను. దాదాపు 6 సంవత్సరాల క్రితం అక్కడకు డి.ఎస్.పి.గా వచ్చాడు. రెండు సంవత్సరాల క్రితం ఆ డి.ఎస్.పి.కి ఎ.ఎస్.పి.గా ప్రమోషన్ వచ్చింది, అక్కడ డోన్‌లో వుండగానే. డి.ఎస్.పి. పోస్టును ఎ.ఎస్.పి.గా అప్‌గ్రేడ్ చేసి మళ్లీ అదే ఊర్లోనే 4 సంవత్సరాల సర్వీస్ డి.ఎస్.పి.గా చేసిన తరువాత కూడా అక్కడే వేయడం జరిగింది. మేమందరమూ ఆ విషయాన్ని గురించి ఇంతకు ముందు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఈ మధ్య కాలంలోనే ఆ

ఎ.ఎస్.పి. ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. కొండాపురంలో వెంకటేశ్వర రెడ్డి అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్, గడచిన 4, 5 సంవత్సరాలుగా కొండాపురంలోనే వున్నాడు. అక్కడ వారి బంధువులు కూడా వున్నారు, వారి కొమ్ము కాస్తున్నాడు, కాంగ్రెస్ పార్టీ వారిని హింసిస్తున్నాడు అని ఎన్నిసార్లు చెప్పినా అతనికి ట్రాన్స్‌ఫర్ లేదు. 6 మాసాల క్రితం మాత్రమే, ఇప్పటికే 4, 5 సంవత్సరాలైంది, మరీ అన్యాయంగా వుంటుందేమో అని అతనిని ఇంతకంటే మేలైన బద్వేలుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు, ఆ రోజు ఆ జిల్లాలో వున్న మంత్రి.

ఈ విధమైన పరిస్థితులలో పోలీసు అధికారులు వుంటే, న్యాయం ఏ విధంగా ముందుకు పోగలుగుతుందో ఆలోచన చేయమని కోరుతున్నాను. మొత్తం మీద వ్యవహారాలు ఎంత భయంకరంగా వున్నాయంటే, స్వయంగా నేను చూసాను. పోలీసులు ఏ మేరకు మమ్మల్ని ఇబ్బంది పెట్టగలుగుతారనే విషయం 1996 వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నాకు స్వయంగా అనుభవమైంది. ఆ రోజు అక్కడ వున్న ఎస్.పి., తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి వాగ్దానం చేసారట. ఇది ఇ యర్ సే– 'అట'– నాకూ తెలియదు. ఎట్టి పరిస్థితులలోనూ నిన్ను పార్లమెంటుకు పంపుతాను అని చెప్పారట. అప్పటికి అది నాకు మూడవ పార్లమెంట్ ఎన్నిక. అప్పటికే ఆ పోలీసు అధికారితో నాకు కొన్ని విషయాలలో చిన్న చిన్న అభిప్రాయ భేదాలు వుండేవి.
ఆ పోలీసు అధికారి కొంతమందిని తీసుకెళ్లి సంఘవిద్రోహక శక్తులని చెప్పి కాల్చివేస్తే, సంఘ విద్రోహక శక్తులైనా కాల్చివేయడానికి నీకు అధికారం లేదని ఖచ్చితంగా చెబితే ఆ విషయంలో నాకు అభిప్రాయ భేదాలు వుండేవి ఆ పోలీసు అధికారితో. ఆయన పేరు నాకు సరిగ్గా గుర్తు లేదు. ఆ పోలీసు అధికారి ఎన్నికలు వచ్చేసరికి, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అభ్యర్థికి వాగ్దానం చేసారట. ఏ విధంగానైనా రాజశేఖర రెడ్డిని ఓడిస్తాను, నిన్ను పార్లమెంటుకు పంపిస్తానని. ఎన్నికలు మొదలయ్యేసరికి నా మీద కేసులు పెట్టడమే కాదు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిని చాలా మందిని చాలా రకాలైన హింసలకు గురి చేస్తే, ఆ ఎన్నికలలో మూడు సార్లు నేను హైకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది, ఒకే ఒక చిన్న డైరక్షన్ కోసం.

అరెస్టయిన ఏ వ్యక్తినైనా రిమాండ్‌కు పంపించమని, జుడిషియల్ కస్టడీకి పంపించమని 3 సార్లు హైకోర్టును ఆశ్రయిస్తే, ఆ 3 సార్లూ హైకోర్టు ఆ విధంగా డైరక్షన్ ఇస్తే, దానిని వారు లెక్క చేయకపోతే, చాలా రకాలుగా కష్టపడ్డాను ఆ ఎలక్షన్లలో. ఆఖరికి నాకు సంబంధించిన ఒక ముఖ్య నాయకుడు ఈ ఎస్.పి. రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు, ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడనివ్వకుండా కనీసం కొంత కాకపోతే కొంతైనా న్యాయాన్ని పరిరక్షించండని చెప్పడానికి ప్రయత్నం చేసి, ఇతని కంటె పై ఆఫీసర్ అయిన డి.ఐ.జి. ఆఫ్ పోలీస్‌కు డబ్బు కూడా ముట్టచెప్పారు. డబ్బు ముట్టచెప్పినా, ఎన్నికలలో కనీసం 20, 30 పోలీసు స్టేషన్లలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిని ప్రతి స్టేషన్‌లో 20 మందిని, 40 మందిని, 60 మందిని అరెస్టు చేస్తే, ఆ అరెస్ట్ చేయబడిన వారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు అయితే, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు బూత్‌లలో రిగ్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వడమే కాదు, ఆఖరికి ఇదే ఎస్.పి. కొన్ని పోలింగ్ బూత్‌లలో కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏజంట్లు మాత్రమే వుంటున్నారు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఏజంట్లు లేరు కాబట్టి అక్కడ ఎన్నిక జరగదని చెప్పి, ఎన్నికే జరపలేదు, బూత్‌లు మూసివేసారు. ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీయే లేదు.

అటువంటి పరిస్థితులలో ఇదే డి.ఐ.జి. తాను తీసుకున్న డబ్బు కూడా -- మా పార్టీకి సంబంధించిన నాయకుడొకరు డబ్బు ఇచ్చాడని అన్నానే, నేను చేయవలసిన మేలు చేయలేకపోయానని సగం డబ్బును ఆయన వెనుకకు ఇవ్వడం జరిగింది. శాంతిభద్రతలకు సంబంధించి ఈ విధమైన పరిస్థితులు వున్నాయని మనవి చేస్తున్నాను.

చాలాసార్లు నేను కూడా ఫాక్షన్‌ను పెంచిపోషిస్తున్నావనే పద్ధతిలో చెప్పడం జరిగింది. నేను చాలాసార్లు గట్టిగా చెప్పడం జరిగింది. అటువంటి పరిస్థితులను నేను రానివ్వను, నన్ను ఒక ఫాక్షన్ నాయకుడిగా ముద్ర వేయడానికి అవకాశం ఇవ్వనని సవినయంగా చెప్పడం జరిగింది. మరొక చిన్న ఉదాహరణ చెబుతాను. బిదనంచర్ల అనే గ్రామం నా నియోజకవర్గంలో వుంది.

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డిగారూ, చాలా సమయమైంది, కన్‌క్లూడ్ చేయండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః ఈ పర్టిక్యులర్ డిస్కషన్‌లో I do not want to cast any political aspersions on any one. నాకు సమాధానాలు కావాలి, సొల్యూషన్స్ రావాలని నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారి పైన కాని, హోమ్ మంత్రిగారి పైన కాని, తెలుగుదేశం పార్టీ వారిపైన కాని– వారికి వ్యతిరేకంగా నేను మాట్లాడడం లేదు. ఫాక్షన్ నాయకులు మమ్మల్ని కాని, మిమ్మల్ని కాని ఏ విధంగా వాడుకుంటున్నారు, ఫాక్షన్ నాయకులు సిస్టమ్‌ను ఏ విధంగా వాడుకుంటున్నారనేది చెప్పడం తప్ప మరొకటి కాదు.

బిదనంచర్లలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక మండల నాయకుడు వున్నాడు. బ్రహ్మానంద రెడ్డో, బ్రహ్మం రెడ్డో, పేరు సరిగ్గా నాకు తెలియదు. అది నా అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒక గ్రామం. అతనికి ఒక పోలీసు ఎస్కార్ట్ కూడా వుంది. గడచిన 5, 6 సంవత్సరాలుగా ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేసారు, నిర్వీర్యం చేసారు. కనీసం ఇద్దరు ముగ్గురిని చంపడం జరిగింది. ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఏజంట్లు లేకుండా చేసారు. కాని 1999 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఆయనతోపాటు వున్న ఆయన అనుచరుడు ఒకడు కాంగ్రెస్ పార్టీకి ఏజంట్‌గా నిలబడ్డాడు. అతని పేరు శేఖర్ రెడ్డి అనుకుంటాను.

ఉ.10.00

ఆయన నిలబడితే మొన్నీమధ్య నాలుగైదు నెలల క్రితం పంచాయితీబోర్డ్ ఎన్నికలు వస్తున్నాయి. ఈ సమయంలో అతని అనుచరుడు ఎవరయితే బయటకుపోయి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా నిలబడ్డాడో, అతను ఎన్నికల్లో సర్పంచ్‌గా నిలబడితే, తనకు ఓట్లు పడవనే ఉద్దేశ్యంతో ఇంటికి పిలిచి రు.5,000/–లు అప్పుతీసుకున్నవాడిని మరుసటి రోజేచంపితే, కోల్డ్ బ్లడెడ్ మర్డర్ విషయం నేను పోలీసులకు చెప్పడం జరిగింది. మర్డర్ జరిగిన వారం రోజుల తరువాత ఆ ఊరికి వెళ్లి చెప్పాను. దయచేసి రిటాలియేషన్ లాంటి ఆలోచనలు చేయవద్దు. ఆ తరువాత నేను పోలీసు అధికారులతో మాట్లాడాను. పోలీసు అధికారులు అప్పుడున్న పరిస్థితుల్లో కొంచెం నిష్పక్షపాతంగా వ్యవహరించారనే నమ్మకం నాకు కలిగింది. వారికీ కలిగించాను. దయచేసి పొరపాటు చేయకుండా రిటాలియేట్ చేసే ఆలోచనలుచేయకుండా ఉండాలి. ఎవరయితే, ఈకేసులో నంబర్.1 విట్‌నెస్ ఉన్నారో, చనిపోయిన అతని సొంత అన్నయ్య, అతనికి పోలీస్ ఎస్కార్ట్ ప్రొవైడ్ చేయమనీ, కనీసం 40 సార్లయినా డివిజినల్ ఏసిపికి, డిస్ట్రిక్ట్ అడిషనల్ ఎస్‌పికి, డిస్ట్రిక్ట్ ఎస్‌పికి, ఇక్కడున్న ఇంటలిజెన్స్ ఐజికి నలుగురికి 40 సార్లు చెప్పడం జరిగింది. వారం రోజుల క్రితం ఊరికి వెళ్లాను. నిందితులు బెయిల్ తీసుకొని మళ్లీ బయట పడుతున్నారు, వారికి పోలీస్ ఎస్కార్ట్ ప్రొవైడ్ చేయమంటే, ఇంతవరకూ ప్రొవైడ్ చేయలేదన్నారు. వారు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఈ పోలీస్ ఎస్కార్ట్ విషయం ఎలా ఉంటుందనేది సభకు తెలియచేయాలనుకున్నాను తప్ప మరొకటి కాదు.

ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కొంత మంది ఫ్యాక్షనిస్టులు, వారు కార్యకర్తలని నేను అనడం లేదు. కొంత మంది ఫాక్షనిస్టులు పూర్తిగా హత్యలను చట్టబద్ధంగా చేస్తున్నారు. హత్యలను లీగలైజ్ చేస్తున్నారు. మంత్రిగారు ఇంతకుముందు ఫాక్షనిజం మీద ఉక్కుపాదం పెడతామని అంటూ ఉంటే, ఉక్కుపాదం ఫాక్షనిజం మీద కాదుఅని నిన్న ముఖ్యమంత్రిగారు అన్నది పేపర్లో వచ్చింది. ఉక్కుపాదం ఫాక్షనిస్టులు మొత్తం మీద పెట్టడం లేదు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫాక్షనిస్టుల మీద పెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఫాక్షనిస్టులకు ఊతమిస్తున్నారు. ఇది తప్పు, ఇద్దరిని సమానంగా చూడమని అంటున్నాను. వీరిని సమానంగా చూస్తే, ఒక పద్ధతిలో చూస్తే, మర్డర్ చేసిన వారిని మేము

వదలము, ఖచ్చితంగా వారికి శిక్షపడేటట్లు చేస్తామనే విధంగా వ్యవహరిస్తే బాగుంటుంది. మర్డర్ చేసిన వారిమీద థర్డ్ డిగ్రి మెషర్స్ తీసుకుంటే నాకు అభ్యంతరం లేదు. ఇద్దరిని సమానంగా చూడమని కోరుతున్నాను.

కర్నూలు జిల్లాలో పరిస్థితి చెబుతాను. ఇప్పుడు డి.ఎస్.పి అక్కడ ఉన్నారో లేదో తెలయదు, సెలవు పెట్టారని విన్నాను. ఆయన పేరు సీతారామాంజనేయులు. దాదాపు సంవత్సరం క్రిందట అక్కడికి వెళితే, వారు అక్కడికి వెళ్లిన మొదటి రెండు నెలల్లో ఇంపార్షియల్‌గా అటు, ఇటూ రెండు వర్గాలపైన సమానంగా చర్యలు తీసుకుంటున్నారని నేను అప్పుడు కర్నూలుకు వెళ్లినప్పుడు అంటే, ఈ విషయం విని చాలా సంతోషపడ్డాను. ఆ విధంగా చర్యలు తీసుకుంటే ఫా క్షనిస్టుల సంఖ్య తగ్గుతుంది. రౌడీయిజం తగ్గుతుంది. ఇద్దరిపైన సమానంగా చర్యలు తీసుకుంటే, కొంత చట్టం పరిమితులు దాటిన పోలీసు అధికారులను మనం ఏమీ అనరాదని చెప్పాను. అంతేకాకుండా, ఇద్దరిని సమానంగా చూస్తున్నప్పుడు, ఇద్దరిపైన సమానంగా చర్యలు తీసుకునేటప్పుడు కాంగ్రెసా, తెలుగుదేశమా ఫలానా పార్టీనాఅని అనుకోకుండా, ఒక పద్ధతిలో వ్యవహరించినప్పుడు ఇది మంచిదిని చెప్పడం జరిగింది. కాని మరల రెండు, మూడు మాసాల తరువాత కేవలం ఒకరి కొమ్ముకాస్తూ వారికి పూర్తిగా మద్ధతుపలికే పరిస్థితి వచ్చేసరికి, ఏడెనిమిది సంఘు వ్యతిరేకశక్తుల పేరిట, ఫాక్షనిస్టుల పేరిట నడిబజారులో చంపేంతవరకూ చేస్తే, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దానిని ఖచ్చితంగా వ్యతిరేకించవలసి వచ్చింది.

నేను ఇంతకుముందే చాలా సార్లు చెప్పాను. ఫాక్షనిస్టులకు పోలీసు ఎస్కార్ట్ ఇచ్చే విషయంలో చాలా పలపక్షం జరుగుతోంది. అలా ఆశ్రిత పక్షపాతం జరుగుతూ ఉంటే, ఈ కార్యక్రమాన్ని ఖచ్చితమయిన పద్ధతిలో వారిని నిర్వహించవలసిందిగా కోరుతున్నాను. జిల్లాలలో కమిటీలను వేయమనండి. ఆయా జిల్లాల్లో కమిటి వేసి ఇప్పుడున్న పోలీస్ ఎస్కార్ట్ ఎవరెవరికి ఉంది. అవసరమా, లేదా, ఫాక్షనిస్ట్ అయినప్పుడు ఇద్దరికి సమానంగా ఇవ్వమనండి, లేదంటే ఇద్దరికీ తీయమనండి. లేదా మర్డర్ కేసులో సాక్షులుగా ఉన్నవారికి ఇవ్వమనండి. మర్డర్ చేసిన వారికి తీయమనండి. తప్పకుండా శిక్షపడేటట్లు కష్టపడమనండి. వారికి సంబంధించిన పోలీస్ అధికారులకు అకౌంటబిలిటి ఫిక్స్ చేయమనండి. ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ అధికారి పరిధిలో ఇటువంటి తప్పిదాలు, ఘోరాలు జరిగితే దయచేసి అకౌంటబిలిటి అనేది ఫిక్స్ చేయకపోతే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. అలా ఇబ్బందులు పడుతున్నాము. కొన్ని కొన్ని విషయాలలో కొంత మంది చరిత్రకు సంబంధించిన వారిని మార్గదర్శకంగా ఉదాహరణగా తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఉదాహరణకు, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్కడ కూడా ఇంత భయంకరమయిన ఫాక్షనిజం కాదు, కానీ డెకాయిట్స్ ఎక్కువై ఊళ్ల మీద పడి పది, ఇరవై మందిని చంపి దోచుకు తింటూఉంటే ఆయన ఏమన్నారంటే, ఇటువంటి సంఘటన మరొకసారి జరిగితే, నేను రాజీనామా చేస్తానని అన్నారు. చాలా గొప్పగా చట్టాన్ని నిర్వహించడానికి ప్రయత్నం చేశారు. మళ్లీ అటువంటి సంఘటనే జరిగితే తనంతట తాను రాజీనామా చేశారు. నేను ఆ విధంగా రాజీనామా చేయాలని ముఖ్యమంత్రిని కోరడం లేదు. నేను ఆ మాట అంటే, ఏదో రాజకీయం చేస్తున్నానని అంటారు. నేను ఆ మాట అనడం లేదు. Let not Chandrababu Naidu do. Let the Minister take up the challenge.In all fairness, with all humility at my command, I know దేవేందర్‌గౌడ్‌గారుచాలా పద్ధతిగా మాట్లాడతారు. His talk is so sweet. ఆయన మాటలు వింటూ ఉంటే, తప్పకుండా వారు న్యాయాన్ని రక్షిస్తారనే నమ్మకం నాకనిపిస్తుంది. రాష్ట్రానికి కూడా అనిపిస్తుంది.Let us take it seriously. కాని ఇక్కడ పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి. హోమ్ మినిస్టర్‌గారు ఇచ్చే సిగ్నల్స్ డిఫరెంట్‌గా పోతున్నాయి. వారిచ్చే సిగ్నల్స్‌ని ప్రాపర్‌గా పంపించండని తమ ద్వారా వారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని దయచేసి కోరేదేమంటే, లా అండ్ ఆర్డర్‌ని వారికి ఇవ్వమని చెబుతున్నాను. కేవలం హోమ్ శాఖ కాకుండా, లా అండ్ ఆర్డర్ వారికి ఇచ్చి, ఇటువంటి ఫాక్షన్ ప్రాంతాలలో The spreadover may be 20 Assembly segments, not more than that. The Spreadover may be about 50 - 60 Police Stations, not more than that. The spreadover may be 50-60 villages, not beyond that. వీటిని కంట్రోల్ చేయకపోతే, ఇంత పెద్ద ప్రభుత్వం ఎందుకు? ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ అధికారులు న్యాయంగా ఉండడం కాదు, న్యాయంగా ఉండేటట్లు కనబడాలి. ప్రతి ఒక్కరికి అకౌంటబిలిటి ఫిక్స్ చేయాలి. ఎవరు తప్పుచేసినా ఖచ్చితంగా చర్యలు

తీసుకుంటామని చెప్పమనండి. మళ్లీ మళ్లీ ఇదే అసెంబ్లీకి వచ్చి వాయిదా తీర్మానాన్ని ఇచ్చే పరిస్థితులు తీసుకురావద్దని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

అన్నింటికన్నా ముఖ్యంగా, పోలీసులు శాంతిభద్రతలు నెలకొల్పాలంటే, నా పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ ఏమంటే, వారు ఈ ఫ్యాక్షన్ గ్రామాలలో రెండు పార్టీలను రాజీపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. రాజీ ప్రయత్నాలు చేయాలి. తప్పు చేసిన వాడికి శిక్ష పడేటట్లు చేయాలి. తప్పు చేసిన వారి లైఫ్ పోతే, 10, 12 సంవత్సరాలు జైలుకి వెళితే అతనికి శిక్ష పడితే, అది దెబ్బతిన్నవారికి తృప్తి ఉంటుంది,న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలుగుతుంది. ఆ విధంగా చేయమనండి. కేవలం రాజీలతో కూడా సమస్యలు పరిష్కారం కావని కూడా ఈ సంధర్భంగా వారికి తెలియచేస్తున్నాను. ఇక సూట్‌కేస్ బాంబ్ విషయంలో రకరకాల విషయాలు బయటపడ్డాయి. తెలుగుదేశం పార్టీకి సంబంధించినవారిది సూట్‌కేస్‌లో బాంబుఅని పేపర్లో వచ్చింది. ఆ సూట్‌కేస్ బాంబులు ఆ ప్రాంతానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద ఉద్దేశించిన విషయం చాలా గట్టిగా వచ్చింది.
ఉ. 10.10

ఆ నాయకుల్లో మొట్టమొదటి వారు ధర్మవరం శాసనసభ్యులు శ్రీ సూర్య ప్రతాపరెడ్డి గారు. ఆయనపై, నిన్న మొన్న చెప్పిన బాంబుల ప్రయోగం చేయవచ్చని గట్టిగా రూమర్ ఉంది. ఆయన చాలా రోజుల నుండి పోలీస్ ఎస్కార్టుని పెంచమని కోరుతున్నారు. ఆ విషయం నాకు తెలుసు. ఆయన తరఫున నేను పోలీసు అధికారులతో మాట్లాడడం జరిగింది. ఇంటెలిజన్స్ ఐ.జి.తో మాట్లాడడం జరిగింది. ఆయన తమ్ముడైన శ్రీ పెద్దారెడ్డి గారికి కూడా సెక్యూరిటి త్రెట్ ఉంది. **Security perception is absolutely bad for him.** ఆయనకు పోలీసు ఎస్కార్ట్ పెంచడానికి చర్యలు తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను. ఆయన తమ్ముడికి పోలీస్ సెక్యూరిటీ ఇవ్వాలి. తరువాత ఆయన వల్ల ఏ ఒక్క చిన్న తప్పు జరిగినా, ఏ ఒక్క కేసులో ఇన్‌వాల్వు అయినా, ఆయన ఎమ్.ఎల్.ఏ. గా ఉన్నందుకు ఇచ్చే సెక్యూరిటీని యింక్వయిరీ జరిపి తీసివేయండి. అతని ప్రాణాన్ని, అతని తమ్ముడి ప్రాణాన్ని రక్షించాల్సి ఉందని తెలియజేస్తున్నాను. ఈ సూట్‌కేసు బాంబుల విషయమై థరోగా యింక్వయిరీ చేయాలి. అనంతపూర్ జిల్లా పరిస్థితి కర్నూలు జిల్లా కంటే దయనీయంగా ఉంది. గడచిన ఆరు మాసాల్లో 17 మందిని ఎన్‌కౌన్టర్ చేశారు. దీంట్లో నిజమైనవి కేవలం రెండే. 15 పోలీసు ఎన్‌కౌన్టర్‌లలో, ఎక్కువ శాతం అక్కడున్న తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక నాయకుడికి వ్యతిరేకముగా ఉన్న వార్ని పోలీసులు తీసుకువెళ్లి ఎన్‌కౌన్టర్ చేశారు. వీటి విషయమై పేపర్స్‌లో కూడా వ్రాశారు. శాంతి భద్రతలను నిర్వర్తించడానికి ప్రయత్నం చేయండి. మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు పాజిటీవ్ సిగ్నల్స్ పంపించండి. కనీసం ముఖ్యమంత్రి గారి నుండి రెస్పాన్సిబిలిటీ మీరైనా(మంత్రి) తీసుకోండి. మళ్లీ ఇటువంటి సంఘటనలు జరిగితే రాజీనామా చేస్తానని ఈ సభలో అనౌన్స్ చేయండి. ఈ రోజు రాజీనామా చేయమని నేను అనడం లేదు. మళ్లీ ఇటువంటివి జరిగితే రాజీనామా చేస్తామని చెప్పండి. థరోగా రివ్యూప్ చేయండి. వంద పోలీసు స్టేషన్‌లకు సంబంధించి, 20 తాలూకాలకు సంబంధించి అవసరం ఉంది. వీలైతే ఒక్కో తాలుకాకి ఒక్కో ఎ.సి.పి. ని వేయండి. నక్సలైట్స్ ఏరియాల్లో బాగా పనిచేసి సమర్థులని పేరు తెచ్చుకొన్న **S.I., Inspector** లను అక్కడ పోస్ట్ చేయండి. అవసరమైన మేరకు సిక్స్ పాయింట్ ఫార్ములాని ఉల్లంఘించినా ఫర్వాలేదు. లేకపోతే **on deputation** పైనైనా వేయడానికి వీలుంది. ఎన్ని రకాల కష్టాలైనా పడి కొన్ని పాజిటీవ్ సిగ్నల్స్‌ని పంపించండి. దయచేసి, మళ్లీ మళ్లీ ఈ సభలో ఇటువంటి సంఘటనలపై మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం, మీరు తిరస్కరించడం, మంత్రి గారు స్టేట్‌మెంట్ చేయడం దానిపై గంటలు, గంటలు చర్చించడం ఇవన్నీ పోయే పరిస్థితిని మీరు తీసుకురండి. ప్రతి జిల్లాలో ఎవరెవరికి గన్‌మెన్‌ల అవసరం ఉంది, ఎవరికి లేదన్న విషయాలన ఆలోచించండి. మీరు పిక్‌పాకెటర్స్‌కి కూడా గన్‌మెన్‌లను ఇస్తున్నారు. పిక్‌పాకెటర్స్‌కి కాంగ్రెస్ హయాంలో కూడా ఇచ్చారు. కానీ అప్పుడు పది మందికిస్తే, మీరు వందకి పైగా ఇచ్చారు. అదే తేడా. ఈ విధమైన పరిస్థితిని మీరు పూర్తిగా తీసేయండి. గన్‌మెన్‌లు ఇవ్వాల్సిన అవసరం ఉందా ? లేదా ? అనే విషయాలు తేల్చండి. శాంతి భద్రతలను కాపాడడానికి పూర్తిగా శ్రద్ధవహించి కార్యక్రమాలు చేయండి. లా అండ ఆర్డర్ విభాగాన్ని కూడా హోం శాఖ మంత్రి గార్కే అప్పగించండి. దయచేసి ఈ విషయమై

కూడా ఆలోచించండి. నేను వేరే అభిప్రాయంతో మాట్లాడడం లేదు. Let us not send wrong signals throughout the length and breadth of the country. శాంతి భద్రతలు ఆంధ్రప్రదేశ్‌లో ఘోరంగా విఫలమయ్యాయనే పేరు తెచ్చుకోవద్దని సవినయంగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, ఈ శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే రాయలసీమ ప్రాంతాలలో ప్రముఖంగా ముఠా నాయకులను చంపుకోవడం, ఒక్కో ముఠా ఇతరులపై అటాక్ చేయడం, అదే విషయమై మనం ఈ సభలో పదే పదే చర్చించడం, వీటిని అరికడతామని ప్రభుత్వం తరపున వాగ్దానాలు రావడం జరుగుతోంది. అయినా, తెల్లారి పేపర్లలో చూస్తే మళ్లీ అరడజను, డజను మంది చనిపోవడం శోచనీయమని తెలియజేస్తున్నాను. ఈ విషయమై అందరం సీరియస్‌గా ఆలోచించాల్సి ఉంది. 'శాంతి లేనిదే అభివృద్ధి లేదు'. ఈ విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. శాంతిని కల్గించడానికి రాజకీయ పార్టీలకు అతీతముగా, ఫ్యాక్షన్ గ్రూపులు, ముఠాలు ఏవైతే ఉన్నాయో, వీరు కక్షతో ఒకర్నొకరు చంపుకొంటున్నారో, వారికి ఏ రాజకీయ పార్టీలపైనా ప్రేమ లేదు. వారిది పవర్ పార్టీ లాగా ఉంటుంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి పోవాలనే తాపత్రయం, ఆ పార్టీలో ఉన్నామనే ఇమేజీ తెచ్చుకోడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. వారు ఏ పార్టీలో ఉన్నారనేది ఆలోచించకుండా ఈ ముఠాలను అణచివేయడానికి ప్రత్యేకముగా ఆల్‌పార్టీ లతో కమిటీలు పెట్టండి. ఎవరైతే బాధ్యులైన వారు ఉన్నారో, వారిని అరెస్ట్ చేసి వారిపైన శిక్షపడేట్లు అమలు చేస్తే చాలా వరకు ఇవి తగ్గుతాయనే అభిప్రాయం నాకు ఉంది. ఇది ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. అనేక గ్రామాల్లో ఊళ్లని విడిచి వెళ్లిన అనేక మంది ఉన్నారు. ఈ ఉళ్లు విడిచి వెళ్లిన వారు బయట ఉన్నన్నిరోజులు అతడు ఏదో రకంగా ఈ ఊరులో నుండి తనను పంపించిన వారిని హతమార్చాలనే ఆలోచనతో ఉంటారు. కాబట్టి మనం ఈ ఊరు విడిచి వెళ్లిన వారందర్ని ఆ గ్రామాలకు తిరిగి వచ్చేట్లుగా చూడాలి. వారి ఫ్యామిలీ మెంబర్స్‌కి కూడా రక్షణ కల్పించి, విశ్వాసం కలుగచేసినప్పుడు నెమ్మదిగా ఈ ముఠా కక్షలు, తగాదాలు, హత్యలు సమూలంగా తీసివేయగల్గుతామని తెలియజేస్తున్నాను. ఈ గ్రామాలలో ఉన్న రాజకీయ పార్టీల వారితో కమిటీ వేయండి. ప్రత్యేకముగా పోలీసు వార్ని వేసి, ముఠా కార్యకలాపాల్లో పాల్గొంటున్న వారిని అరెస్ట్ చేసి వారికి శిక్షలు పడేట్లు చేయాలి. అవసరమైతే కేసులను త్వరగా సెటిల్ చేయడానికి, సమస్యను సాల్వ్ చేయడానికి దోషులను పనిష్ చేయడానికి ప్రత్యేకమైన కోర్టులు వేసి ఈ కేసులను పరిష్కరించాలని కోరుతున్నాను. అన్ని రాజకీయ పార్టీలు దీనికి సహకరించాలని కోరుతున్నాను. పార్టీలకతీతముగా ఆలోచనచేసి రాయలసీమ ముఠా తగాదాలున్న ప్రాంతాలలో శాంతి భధ్రతలను నెలకొల్పడానికి సహకరించాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, on behalf of my party I totally condemn yesterday's incident that took place in Kurnool district. In a span of fifteen days more than fifteen people have been murdered In this faction violence spreading over Guntur, Anantapur and Kurnool districts. I would like to know from the Hon'ble Home Minister the present Government's thinking. I would say that the Government should not be content with making strict laws. There are two sides to a coin. When the Andhra Pradesh Organised Crime Bill was engaging the attention of the House then I have mentioned to the Home Minister that making strict laws was not sufficient enough. I would like to know from him whether the incident that took place yesterday was because of any lacuna in law or because the Police machinery had failed. He has to get things cleared in his mind that it was a failure of the Government machinery. As I have just now said that in the last fifteen days fifteen people have been murdered in faction feuds. Yesterday I have seen the Hon'ble Home Minister on TV stating that because local body elections were coming up, things were warming up. This is the statement of the Hon'ble Home Minister.

Madam Speaker, there is a saying in Hyderabad.

جناب اسدالدین اویسی - گرمی آگئی تو دماغ میں بھی گرمی آجاتی- ویساہی حال ہے کیا؟ ایسا اسٹیٹمنٹ دیئے کے الیکشن آرہے ہیں-

It is totally uncalled for from the Home Minister because he knows very well why and how things are happening. I request the Hon'ble Chief Minister and the Hon'ble Home Minister to kindly take strict action against the persons who committed the ghastly crime. We have to put an end to all this. All this lawlessness prevailing in a particular area has been spreading to other areas as well. The irony of the situation is that the criminals have no fear of law. It is the common people who are afraid of the police men. The criminals commit murders, go to police stations and surrender. Fear should be instilled in the minds of the criminals by means of stringent action. They are thinking that the Police are their friends and that they can commit murders, throw bombs and encroach others' properties and go to police stations and surrender. What I would like to request the Hon'ble Home Minister is that he should take stern action against the criminals, lest, the criminals go scot free. The Government should think about this in the right direction. We totally condemn violence that takes place in any form.

ఉ.10.20

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః- అధ్యక్షా, నిన్న జరిగిన రాయలసీమ హత్యలను మా పార్టీ పక్షాన నేను ఖండిస్తూ, తమరి ద్వారా ప్రభుత్వాన్ని రెండు మూడు విషయాలు వారిచ్చిన స్టేట్‌మెంటులోనివి క్లారిఫై చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, పెద్దలు ముఖ్యమంత్రి గారు, హోం మంత్రి గారు ఉన్నారు. ఒకటి, ఫ్యాక్షనిజం వాళ్ల కాలంలోను, వీళ్ల కాలంలోను ఎవరు పెంచి పోషించినా దానిని కర్బ్ చేయాలని చాలా దృఢమైన ఆలోచనతో ఒక ఐజిని ప్రత్యేకంగా వేశారు. ఎస్టాబ్లిష్‌మెంటు ఇచ్చారు. మరి అది ఉందా లేదా? ఉంటే ఏ జిల్లాకు ఆ జిల్లా సమస్యలను పరిష్కరించుకుంటోందా? దీనిని కంట్రోల్ చేయడానికి సంస్థానాధీశులు కాదు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానిటర్ చేయాలి, చేస్తున్నారా? లేదా? ఫ్యాక్షనిజంను అణచివేస్తున్నామని అంటున్నారు, నేను రాజకీయ పార్టీల పేర్లు చెప్పదలచుకోలేదు. ఫ్యాక్షనిజంను అణచివేసేటప్పుడు పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్సు మీ మీద వస్తోందా? వస్తే మీరు ఫెయిల్ అవుతున్నారా? మరి ఎందుకు జరుగుతోంది ఇది? చెప్పండి. నేను తమరి ద్వారా సిన్సియర్‌గా అడుగుతున్నాను. ఈ ఫ్యాక్షనిజాన్ని అణచివేయడానికి ఇప్పుడు మనకున్న పీనల్ చట్టాలతో చేయలేకపోతున్నామా? దీనికేమైనా ఆర్గనైజ్డ్ క్రైమ్ లాగా వేరే చట్టాలు కావాలా? తేల్చి చెప్పండి. చివరగా, పెద్దలు అనేక విషయాలు చెప్పారు. అటువైపు పోను. ఇవి రోజూ జరుగుతున్నాయని, మేము కఠినంగా వ్యవహరిస్తామని అంటున్నారు. న్యాయ వ్యవస్థ పేరు చెప్పి కట్టుకథలు, పిట్ట కథలూ చెబితే, వినీ వినీ చెవులు నొప్పిపుడుతున్నాయి. మనల్ని ప్రజలు నమ్మాలంటే ఇలాంటి ఉత్తర కుమార ప్రగల్భాలు మానుకోవాలి. ఫర్మ్ యాక్షను ఉండాలి ఏ రాజకీయ పార్టీలైనా సరే. ఫ్యాక్షనిజం పొలిటికల్ పక్షాలతో లేదు. వీళ్ల పార్టీ వీరికుంది. జెండా అనేది కేవలం ఒక ముసుగు మాత్రమే. దీనికెందుకు భయపడిపోతున్నారు? ఎందుకు తొలగించరు? దీనిని ఛేదించడానికి ఇబ్బంది ఏమిటి? ఇప్పటివరకూ ఆర్గనైజ్డ్ క్రైములో అడ్డం వచ్చిన నేరస్థుల క్రైమ్సు లేవు. దీనికి మాత్రమే నెంబరాఫ్ ఇన్సిడెంట్సు ఉన్నాయి. Totally, the Government failed to curb this factionism. ఏం చేస్తారో ఆలోచించండి. ఇటువంటి సంఘటనలు పునరావృత్తమైతే, ఎందుకు ఈ ఈ గవర్నెన్స్, పారదర్శకతానూ అని నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) ః- అధ్యక్షా, కలచివేస్తున్న, అతి తీవ్రంగా బాధపెడుతున్న సమస్యలలో అతి ముఖ్యమైనది ఈ ఫ్యాక్షనిజం. కనీసం ఇప్పటికైనా సమగ్రమైన చర్చ వచ్చినందుకు నేను తమరిని అభినందిస్తున్నాను. 20వ శతాబ్దంలో కూడా మనిషి మనిషిని చంపడం, నరకడం, హింసించడం వంటివి చాలా బాధాకరం, దురదృష్టకరం. ఈ ఫ్యాక్షనిజం

వల్ల ఎంతో మంది విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ధననష్టం, ప్రాణ నష్టం, జన నష్టం, ఆస్తినష్టం కలుగుతోంది. ఈ ఫ్యాక్షనిజం ఎంతవరకూ పోయిందంటే అభం శుభం ఎరుగని పసి పిల్లలను కూడా విడిచిపెట్టడం లేదు. కాటికి కాళ్లు చాచుకుని వున్న వాళ్లను కూడా విడిచిపెట్టడం లేదు. మహిళలు తమ కుమారులను, భర్తలను పోగొట్టుకుని బాధపడుతున్నారు. ఎన్నో కుటుంబాలకు తీవ్రమైన మానసిక వ్యధను కలుగజేసి, మానసిక సంక్షోభాలకు, సంఘర్షణలకు గురి చేస్తున్నారు. ఫ్యాక్షనిస్టులకు ఆనవాయితీ ఏమిటంటే వ్యతిరేక వర్గీయులను ఆర్థికంగా దెబ్బ తీయడం. ఆస్తులను ధ్వంసం చేయడం. చంపడం, నరకడం, ముఖ్యంగా రాయలసీమలో మోటార్లు బ్రద్దలు చేయడం. వీటిని మానవతావాదులు, శాంతి కాముకులు ముక్తకంఠంతో ఖండించాలి. ఇటువంటి వారి చరిత్రకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. చరమగీతం పాడాలి. తెలుగుదేశం పార్టీకి ఉన్న సిద్ధాంతాలలో నాన్‌వయెలెన్సు కూడా ఒకటి. గత ఎన్నికలలో మన ముఖ్యమంత్రి గారు బహిరంగ సభలలో ప్రసంగిస్తూ ఎక్కడైనా రౌడీలకు గానీ, గూండాలకు గానీ టిక్కెట్లు ఇచ్చి వుంటే వారిని ఓడించండి అని అన్నారు. ఆ విధంగా చెప్పడం రాజకీయాలలో ఒక స్వర్ణాధ్యాయం. తెలుగుదేశం పార్టీ ఫ్యాక్షనిజాన్ని ఎటువంటి పరిస్థితులలో సమర్థించదు. రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని సమర్థించదు. ముఠాకక్షలు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య పరమైన అభివృద్ధికి ఫ్యాక్షనిజం ఆటంకం కలిగిస్తుంది. రాయలసీమలో హింసాత్మక చర్యల వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. దీనికి కారణం నిరక్షరాస్యత. నిన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పారు, రాయలసీమ 4 జిల్లాలలో నిరక్షరాస్యత చాలా ఎక్కువగా ఉందని. కాబట్టి దానిపై శ్రద్ధ వహించాలి. అలాగే పేదరికం కూడా ఉంది. కూడు, గుడ్డ, నీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఇవి జరుగుతున్నాయి. అదే విధంగా రాజకీయ నాయకులు పార్టీకి గౌరవ ప్రతిష్ఠలు తెస్తున్నారా లేదా అనేది ఆత్మవిమర్శ చేసుకోవాలి. నిరంతరం ఆరోపణలు ప్రత్యారోపణలు వదిలిపెట్టాలి. ప్రతి ఒక్కరూ స్ఫూర్తి తెచ్చుకోవాలి. ఇంతకు ముందు, తెలుగుదేశం పార్టీ పోలీసులను ఎక్కువ ఉపయోగించుకుంటోంది అన్నారు. గంగిరెడ్డి అనే ఎస్ఐ రాయదుర్గంలో తెలుగుదేశం నాయకుల మీద కోడి దొంగతనం కేసు పెట్టారు. ఇంత అధికార దుర్వినియోగం చేశారు వారి టైములో. తాడిపత్రి సిఐ వెంకటేశ్వర్లు కొన్ని కోట్లకు పడగలెత్తారు. ఆయన జె.సి. దివాకరరెడ్డి ఏం చెబితే అది వినేవాడు. ఇది పత్రికలలో కూడా వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారులను ఉపయోగించుకోవడం లేదు. నిష్పక్షపాతంగా పోతోంది. 1989 నుంచి 1994 వరకూ పేపర్సు, రికార్డ్సు చూస్తే ఎన్ని అక్రమాలు జరిగాయో, అధర్మాలు జరిగాయో, అన్యాయాలు జరిగాయో, దోపిడీలు, దౌర్జన్యాలు, మానభంగాలు ఎన్ని జరిగాయో, ఎన్ని హత్యలు జరిగాయో చూస్తే ఇప్పటికంటే అప్పుడే చాలా ఎక్కువ జరిగాయి.

నిన్న జరిగిన హత్యలు ఇద్దరు వర్గాల మధ్య ఉన్న పాతకక్షల వల్ల జరిగిందని, ఇటువంటి ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించడానికి రాష్ట్రవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీ, నా అనే పక్షపాత ధోరణి లేకుండా అందరి మీద కేసులు పెట్టాలి. దీని విషయంలో వచ్చే శాసనసభలో ప్రత్యేకమైన బిల్లు తేవాలి. ఫ్యాక్షను విలేజెస్‌పై నిఘా పెట్టాలి. బాంబులను, ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలి. స్వచ్ఛంద సంస్థలు, ఇతర ప్రజాస్వామిక వాదులు ప్రజలలోకి పోయి ఫ్యాక్షను వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిలో చైతన్యం, స్ఫూర్తి తేవాలి.

ఉ.10-30

ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను ఎప్పుడో 1957 లార్డుమెకాలే చట్టాన్ని అవలంబిస్తున్నాము. ఈ చట్టంలో మార్పులు తీసుకురావాలి. ఇంతకు ముందు ప్రతిపక్షనాయకు లు చెప్పారు ఆ విషయాన్ని గుర్తు చేయాలి. నేరస్థులు ఎవరున్నారో , ప్రతి ఒక్కరి మీద కేసు పెట్టాలన్నారు, దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ శతాబ్దంలోనే మహోన్నతమైన మానవతావాది మహనీయురాలైన మదర్‌థెరీసా చెబుతున్నారు. ''నేను ప్రపంచాన్ని, దయతో,కరుణతో, ఆదరణతో, అభిమానంతో , ఆత్మీయతతో ఆదరిస్తాను బాంబులతో కాదు, అణుబాంబులతో అంతకన్నా కాదు '' ఆ మహానాయకురాలి వాదనతో ప్రతిఒక్కరు సమర్థించాలని కోరుతున్నాను. చరాచర జీవరాసుల్లో సమస్త ప్రాణికోటిలో అత్యున్నతమైనది మానవ జన్మ, ఎంతోమందికి ప్రతినిధులమైన మనం ఈనాడు అయినా మనస్ఫూర్తిగా ప్రతిఒక్కరి ప్రమాణం చే సి ఈ ఫ్యాక్షనిజంను సమర్థించమని ఈ

విధంగా తీసుకొంటే తప్పు ఫ్యాక్షనిజం అంతం కాదని  మీకు తెలియచేసుకొంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఈ బడ్జెటు సెషన్‌లోనే అతి ప్రధానమైనటువంటి అంశంగా ఈ ముఠాకక్షలగురించి 3 సార్లు చర్చిండానికి తమరు అనుమతి ఇచ్చారు. దురదృష్టవశాత్తు నిన్న ఒక సంఘటన జరిగింది. ఆ సంఘటనలో 6గురు వ్యక్తులు చనిపోయి ఆ సంఘటన ఏవిధంగా జరిగిందో ఆ వివరాలు అన్నీ సభకు తెలియచేశాను. చర్చ సందర్భంలో ఈ సంఘటనలో పాలుపంచుకొన్న వ్యక్తులు వారు రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ అన్నీ వచ్చాయి . ముఠాకక్షలు రాష్ట్రంలో ఏ విధంగా అదుపు చేయాలనే దాని పైన గౌరవ సభ్యులు సూచనలు చేశారు. తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఏమి చేస్తే బాగుంటుంది? ప్రభుత్వం ఏవిధంగా నడుచుకోవాలన్న విషయంలో వారు కొన్ని సూచనలు చేసారు. వారికి ధన్యవాదాలు. ఒకసారి ఆలోచన చేసినట్లయితే ఈ సమస్య ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. ఈ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రధానమైనటువంటి 2,3 సమస్యలలో అతి ప్రధానమైనది. ఈ సమస్య కారణంగా రాష్ట్రంలో ప్రధానంగా 3,4 జిల్లాలో ఆ ప్రాంతాలలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నది. ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. ప్రజల మౌలిక హక్కులు కాలరాయబడ్డాయి. ఈ విషయాలన్నీ చాలా సందర్భాలలో మనం చర్చించుకొన్నాము. ఎన్నికల టైములో మానాయకుడు, మేమందరం కూర్చొని మాట్లాడుకొన్నాము.
రాయలసీమలో ఎట్టి పరిస్థితులలో మాటరమ్‌లో ఖచ్చితంగా దీనిని పరిష్కారం చేయాలని ఈ యొక్క ప్రాంతాలలో అభివృద్ధి సాగడంలేదని మా పార్టీ మానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావన తీసుకొచ్చాము. దీనిని అదు పు చేస్తే ఖచ్చితంగా ఈ ప్రాంతాలలో ఈ సమస్య లే కుండా చిత్తశుద్ధితో ప్రయత్నం చెస్తామని చెప్పాము. ఎన్నికలు అయిపోయి మళ్లీ ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు హోం శాఖను నాకు అప్పగించారు. The moment I took charge as a Home Minister, immediately నేను వెంటనే రాయలసీమ జిల్లాలు అన్నీ తిరిగాను. ఆ జిల్లాలకు పోవడంమే కాకుండా First time, I do not know, ఇంతకు ముందు చేశారా? చేయలేదా? నాకు తెలియదు. మా అధికారులు ఎవరు చేయలేదని అన్నారు. ఇన్‌క్లూడింగ్ సి.ఐ. లెవెల్ వ్యక్తులను నేను పిలిపించాను. ఈ 4 జిల్లాలలో ఒక్కొక జిల్లాలో ఒక్కొక రోజు కూర్చొన్నాను. ఆ విధంగా వాళ్లతో కూర్చొని నేను ఎవర్నీ ఎలా చేయలేదు. Except myself and all the police officers. ప్రభుత్వం ఖచ్చితంగా ఈయొక్క ముఠా తత్వాన్ని ఇక్కడ నుంచి తీసివేయాలని మేము దృఢ నిశ్చయంతో ఉన్నామని చెప్పాను. మీకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి అని చెప్పాము. From our side, we are very clear. మా ప్రభుత్వంయొక్క ఇన్‌టెన్‌షన్ ఏ విధంగా ఉన్నదో క్లియర్‌గా చెప్పాము. మిమ్ములను రాజకీయంగా వాడుకొంటున్నారు ఈ విషయలాలో మీ పాత్ర కూడా ఉన్నదని జనం అనుకొంటున్నారు, అనుమానిస్తున్నారు. ఎవరు అధికారంలో ఉంటే వాళ్ల మాటలు వింటారనే అపవాదు మీ మీద ఉన్నది. ఆ విధంగా ముఠా తత్వం వుంటే ముఠా నాయకులు ,అక్కడ ఉండేటటువంటి మహానుభావులు రాజకీయాలలో ప్రవేశించారు. మీకు డబ్బులు ఇస్తున్నారని చెప్పి జనం అనుకొంటున్నారు. ఇంతకు ముందు రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావన తీసుకొచ్చారు. నాయకులకు కొంతమందికి కొమ్ముకాస్తుంటారని జనం అంటున్నారు. ఈ విషయాల మీద మీరు మనస్సు విప్పి మాకు చెప్పండి ఏమిచేస్తే బాగుంటుందో మాకు చెప్పండి. ప్రభుత్వం యొక్క ఇన్‌టెన్‌షన్ మాత్రం ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో ఈ సమస్యలకు పరిష్కార మార్గం కనుక్కోవాలని చెప్పాము. ఆ విధంగా 4 జిల్లాలు తిరిగాము, అధికారులతో మాట్లాడాము కొన్ని విషయాలు చెప్పారు . కొన్ని విషయాలు నేను ఇక్కడ ప్రస్తావన చేయజాలను. కనుక వాళ్లు చాలా విషయాలు తీసుకురావడం జరిగింది. డిపార్టుమెంటులో ఇంపార్షియల్‌గా ఉన్నటువంటి వ్యక్తులను , వాళ్ల అందరికి ముఖ్యమంత్రిగారు అక్కడ పోస్టింగ్‌లు ఇచ్చారు. ఆ తరువాత మేము అన్నీ వర్కౌట్ చేస్తున్నాము. ఇతర ప్రాంతాల నుంచి డిఎస్‌పి స్థాయి అధికారులను ఆ ప్రాంతంలో పెద్ద ఎక్విటెన్సీలేని వాళ్లను కొంతమందిని మార్చాము. కొన్ని మాత్రం ఉన్నాయి, దానిని ఏమి చేయాలని ఆలోచన చేస్తున్నాను. అది కూడాక్రింది స్థాయి అధికారులను ఏమి చెస్తే బాగుంటుంది ఒకే దగ్గర కూరుకుపోయినటువంటి వ్యక్తులను ఇంకా ఎలాంటి మార్పు లు తీసుకొనిరావాలి, కొన్ని జోనలైజేషన్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా చెయాలని ఆలోచన చేస్తున్నాము. నేను ఈ సభ ద్వారా ఒకటి చెప్పదల్చుకొన్నాను. రాజకీయలబ్ది మాకు అవసరం లేదు. ఎందుకంటే పీస్ అండ్

హార్మనీ కమీటీస్ వేసిన తరువాత , కాంప్లీ ట్ సర్వే చెయిస్తే 99 శాతం ప్రజలు మేము ముతాలతో చస్తున్నాము. వీటితో మాకు విముక్తి కలుగ చేయండి అని చెప్పారు. రాయలసీమలో ఖనిజ సంపద, సహజ సంపద అంతటా ఉన్నాయి . కాని పరిశ్రమలు రావు. అక్కడ పునాది వేయగానే వాళ్లకి బెదిరింపులు మొదలు పెడతారు. మంచి కాంట్రాక్టరు వచ్చారు అంటే నా ఏరియాలో పరిశ్రమ పెట్టావు కనుక నాకు ఇంత పర్సంటేజి ఇవ్వమని వెంటనె ఫోన్ కాల్ వస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి అవకాశం లే ని పరిస్థితి , వాతావరణం వీళ్ల మూలంగా కల్గుతుందని మీకు తెలియచేస్తున్నాను. కనుకనే దాని తరువాత వెంటనే కాంట్రాక్టర్స్ మీటింగ్ ఒకటి ఏర్పాటు చేశాము డిజిపి ఆఫీస్‌లో. అందరి కాంట్రాక్టర్సును రమ్మన్నాము. అక్కడ వాళ్ల సమస్యలు చెప్పమన్నాము. We will protect you. మీరు ఖచ్చితంగా నిర్మొహమాటంగా , నిర్భయంగా మీ పనులు చేసుకోండి ప్రజాసొమ్ము దుర్వినియోగం చేసి మీరు ప్రజల సొమ్మును కొల్లగొట్టి ముఠా నాయకులకు ఇస్తామంటె మాత్రం ఈ ప్రభుత్వం ఒప్పుకోదు. మీరు నిర్భయంగా కాంపిటీటివ్‌గా తయారు అయి రాష్ట్రం , దేశం, ప్రపంచం అంతా ఏ పద్దతిలో పోతుందో ఆ పద్దతిలో కాంపిటేటివ్ స్పిరిట్‌తో పని చే సుకొంటు ఉండమని, నిర్మొహమాటంగా, నిర్భయంగా చేసుకొమ్మని వారికి ఆదేశాలు ఇచ్చాము. ఎవరైన కాంట్రాక్టర్సు ప్రొటక్షన్ కోరితే ప్రొటక్షన్ ఇవ్వమని ఎస్.పి.కి చెప్పాము.కాస్టు అయిన ఫర్వాలేదు ఖచ్చితంగా మీరుండండి అని చెప్పాము. Let us bear ourselves because they are eating away crores of rupees.
ఉ.10-50

ఆధ్యక్షా,let us attend to this problem.ఈ ప్రాబ్లంను ఏవిధంగా సాల్వ్ చేయాలన్నది ఆలోచన చేయాలి. నడవడిని ఇప్పుడైనా సరే మార్చుకోవాలి. from the government we are very firm, we will be very firm in this అని చెప్పి మీ ద్వారా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పినట్లుగానే absolutely there are no demands. మేము సీబీఐ ఎంక్వైరీ అడగడం లేదు......జుడీషియల్ ప్రోబ్ అడగడం లేదు. మేమడుగుతున్నది హోమ్ మినిస్టర్ గారు చెప్పిన మేరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందా? చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా? మీ చిత్తశుద్ధిని ఋజువు చేసుకోమని అంటున్నాము. అధ్యక్షా, ఇది వారసత్వంగా వచ్చిందని అంటున్నారు. We are not denying it. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎస్కార్ట్ ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇచ్చారని అన్నాము.దయచేసి మొదటి నుండిటోటల్‌గా రెవ్యూ చేయండి. ఇంతకుముందు మంత్రి గారే ఒప్పుకున్నారు. ఎలెక్షన్ల టైంలో ఒక పోలీసు అధికారి తనను తనకు కావలసిన చోటికి ట్రాన్స్‌ఫర్ చేస్తే ఎలెక్షన్లలో మంత్రి గారికి అనుకూలంగా పని చేసి గెలిపించడానికి కృషి చేస్తానని చెప్పారట. ఎలా ఉందో చూడండి పోలీసు అధికారుల చిత్తశుద్ధి. ఇటువంటివన్నీ రెవ్యూ చేయండి. గత ఐదు సంవత్సరాలలోనే ఇటువంటివి పెరిగిపోయాయి. దయచేసి ఇటువంటి పద్ధతులన్నీ మార్చుకోవలసిన అవసరముంది. ఇలాంటివి అరికట్టడానికి అవసరమైతే ఒక నియోజకవర్గానికి సీనియర్ ఆఫీసర్లనో లేక డైరెక్ట్ ఐపీఎస్ ఆఫీసర్లను వేసేవిధంగా రీఆర్గనైజేషన్ చేయండి. అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయం నా దగ్గర లేదు, ముఖ్యమంత్రి గారి దగ్గరుందని మంత్రి గారు అంటున్నారు. మొత్తం జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. మీరు, వారు అందరూ కలిసి ఏమి చేస్తారో చేయండి. రాష్ట్ర ప్రజలు చూస్తునే ఉన్నారు. అధ్యక్షా, మీ తరపు నుండి ఏమి చేస్తారని అడిగారు గవర్నమెంటు వారు. మేము ఏమి చేయగలమో, ఏమి చేయాలో చెప్పండి. We will not ask. మేము చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మేమేమి చేయాలో చెప్పండి. హండ్రెడ్ పర్సెంట్ చేస్తాము. ఇది ఒక్కటే కాదు........ ఎంతో సిన్సియర్‌గా అడుగుతున్నాము.

(అంతరాయం)

ఎంతో సిన్సియర్‌గా అడుగుతున్నాము. చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుంది కదండీ. ఎట్టి పరిస్థితుల్లోనూ తేడాలుండవు. తేడా అల్లా మిస్‌యూజ్ చేస్తేనే వస్తుంది. అధ్యక్షా, ఇంత సిన్సియర్‌గా మాట్లాడుతుంటే.....మా సిన్సియారిటీ గురించి ఇంతకంటే ఏమి

చెప్పాలి? Let this House pass a unanimous resolution stating that we will not encourage factionists, we will not give shelter to any factionist at any cost and we will put down factionism to the best of our ability.

అధ్యక్షా, ధర్మవరం శాసనసభ్యుడు తన నియోజకవర్గ కేంద్రానికి కూడా రాలేని పరిస్థితి ఉంది, ఆయనకున్న ఎస్కార్టును పెంచాలని, అదేవిధంగా ఆయన తమ్ముడికి కూడా ఎస్కార్టు ఇవ్వాలని గడచిన ఆరుమాసాలుగా కోరుతున్నప్పటికీ ఏమీ చేయలేదు ఈ ప్రభుత్వం. ఈ మధ్య ప్రతిరోజూ సూట్‌కేస్ బాంబుల గురించి చాలా భయంకరమైన వార్తలొస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఆయనకు, ఆయన తమ్ముడికి సెక్యూరిటీ ఇవ్వమని అడుగుతూనే ఏదైనా తప్పు జరిగితే ఉన్న పోలీసు ప్రొటెక్షన్ తీసివేయమని కూడా చెప్పాము. దాని గురించి జవాబే చెప్పడం లేదు.

(అంతరాయం)

మంత్రి గారు వినడం లేదు. ధర్మవరం ఎమ్మెల్యేకు పోలీస్ ప్రొటెక్షన్ పెంచాలని, ఆయన తమ్ముడికి కూడా పోలీసు ప్రొటెక్షన్ ఇవ్వాలని గడచిన ఆరు మాసాలుగా అడుగుతున్నాము.

(అంతరాయం)

అధ్యక్షా, మంత్రి గారిని దయచేసి వినాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు అందరూ ఇన్ని మాట్లాడుతున్నారే, నాతోపాటు చాలమంది శాసనసభ్యులు బద్వేల్ ఎలెక్షన్స్‌కు వచ్చారు. ఆ ఎలెక్షన్లలో పోలీసుల పాత్ర గురించి ఒక్కటి గమనించమనండి. 20 పోలింగ్ బూతుల్లో మాకు ఏజెంట్లు లేరని చెబితే మేము తీసుకొని పోతామని చెప్పిన పోలీసు అధికారులు ఒక్క పోలింగు బూత్‌కు కూడా మమ్మల్ని తీసుకుపోలేకపోతే ఏమి చేయగలిగింది మీ డిపార్టు మెంటు అని అడుగుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా,దయచేసి మూడు, నాలుగు స్పెసిఫిక్ క్వశ్చన్స్‌కు జవాబు చెప్పమనండి. తరువాత మైసూరా రెడ్డి గారు రెండు క్లారిఫికేషన్స్ అడుగుతారు. వాటిని క్లారిఫై చేయండి. ఆయనకు అవకాశమివ్వాలని కోరుతున్నాను.

డా.ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం) : మేడమ్ స్పీకర్, ఈ ముఠా తత్వాన్ని ప్రభుత్వం అణచివేయాలని నిర్ణయించడం చాలా సంతోషకరమైన విషయం . దానిని కాదనేవారు ఎవరూ ఉండరు. కాని తప్పుని తప్పు అని, ఒప్పుని ఒప్పు అని చెప్పగలిగినప్పుడే ఇది అణచివేయబడుతుంది. ఇది తెలుగు దేశం పార్టీ వచ్చినప్పటి నుండో లేక స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండో వచ్చింది కాదు. ఇది ఎప్పటినుండో అనాదిగా ఈ ఫ్యాక్షనిజమ్ కొనసాగుతున్నదని గమనించాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నేను ఒక్కటేకోరుతున్నాను. ఈ దినం ఈ శాసనసభ వేదిక మీద చర్చ జరిగినంత మాత్రాన అది పోదు. దానిపై ఒక హౌస్ కమిటీ వేయమనండి.టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ కూడా కరెక్ట్‌గా చెబుతున్నాను. ఫ్యాక్షనిజమ్ పుట్టుపూర్వోత్తరాలు, nexus between the police and the factionists etc.

దానికి రాజకీయంగా ప్రభుత్వ వత్తాసు ఉందా లేదా అనేవాటిని టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌గా పెట్టిహౌస్ కమిటీని వేయమనండి. ఆ హౌస్ కమిటీ వారు అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి రెకమెండేషన్ చేస్తారు. దాని మీదఈ హౌస్ ఏమి నిర్ణయం తీసుకున్నా అది అందరికీ సమ్మతమే. అది మంచి కార్యక్రమం కాబట్టి అందరికీ ఆమోదయోగ్యమౌతుంది. ఏదో ఆ ప్రాంతాల్లో

పుట్టిపెరిగినవాళ్లం. కాని అది మాతో అంతరించిపోతే చాలా సంతోషించే వ్యక్తులం చాలా మందిమి ఉన్నాము. ఇది ఒక్క రాజకీయ పార్టీలకు సంబంధించిన సమస్య కాదు. వత్తాసు పలికితే ఇంకా విశృంఖలమౌతుంది. కాబట్టి దానిని తగ్గించడానికి హౌస్ కమిటీని వేసి, ఈ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ పెట్టి వేయమనండి.

తరువాత ఈ పర్టికులర్ కేసుకు సంబంధించి ఈ ప్రత్యేకమైన ఇన్సిడెంట్ గురించి మంత్రి గారు రిప్లై చెబుతూ these assailants, who reportedly led by Seshu, S/o. Krishnudu attacked Venkatappa Naidu with two country made bombs, resulting in splinter injuries to his legs. అంటే ఈ వెంకటప్ప నాయుడుకు థ్రెట్ ఉందని చెప్పి గన్‌మెన్‌ను ఇచ్చామని చెప్పారు.

ఉ. 11.00

అంటే వెంకటప్పనాయుడుకు త్రెట్ వుందని గన్‌మెన్‌ను ఇచ్చారు. ఇంతకుముందే మంత్రిగారు సెలవిచ్చారు, ఏమనంటే నాకు తెలియకుండా నా ప్రాంతంలో గాలి వీయడానికి వీలు లేదు, సూర్యుడు ఉదయయించడానికి వీలు లేదని చెప్పేవారు చాలా మంది వున్నారని అన్నారు. అటువంటి గ్రామమే ఇది . అటువంటి గ్రామంలోకి పోయి సెక్యూరిటీ వున్న వ్యక్తి మీద రెండు బాంబులు వేశారన్నారు. వెంటబడి ఎవరో ఎవరినో చంపారన్నారు. రెండు బాంబులతో ఎటాక్ చేశారని చెబుతున్న ఈ థియరీని నమ్ముతారా? ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేయించాలి. ఎందుకంటే కాంప్లెయింట్ ఇచ్చే దిక్కే లేదు, శవాలను మోసుకెళ్లే దిక్కు లేదు. ఎవరో ఒకరు హాస్పిటల్‌లో వున్నారని అంటున్నారు, అతని నుంచి డైయింగ్ డిక్లరేషన్ తీసుకున్నారా? లేదా? అతను కాన్షియస్ స్టేజీలో వున్నారా? అన్‌కాన్షియస్ స్టేజీలో వున్నారా? ఈ కేసులో సాక్ష్యం చెప్పేవారు ఎవరున్నారు? ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే పోలీసులు చెప్పిన ఈ థియరీని నమ్ముతోందా? అది కరెక్టా లేక పక్షపాతంగా వుందా? ఆవిషయం చెప్పమనండి, అంతేగాని ఏదో చెబితే కుదరదు ఇక్కడ . చనిపోయిన వాళ్లు కాంగ్రెస్ వాళ్లు కాదు, చంపిన వాళ్లు కాంగ్రెస్ వాళ్లు కాదు, ఒక ప్రక్క వకాల్తా పుచ్చుకోవలసిన అవసరం నాకు లేదు. మాటిమాటికి వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నానని అంటుంటారు వాళ్లు, ఈ కేసులో వకాల్తా పుచ్చుకోవలసిన అవసరం నాకు లేదు. కాబట్టి ఈ కేసుకు సంబంధించి న్యాయం జరుగవలసిన అవసరం వుంది. కొంత మంది చనిపోయారు ఆ సంఘటనలో. చట్టాన్ని చేతిలోకి తీసుకునే హక్కు ఎవ్వరికీ లేదు . ఈ కేసుకు సంబంధించి జవాబు చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు. గన్‌మెన్ గురించి చెప్పారు. గతంలో కూడా మేము ఈ గన్‌మెన్ల విషయంపై రెవ్యూ చేశాం . సెక్యూరిటీ ప్రొవైడ్ చేసే విషయానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక రెవ్యూ కమిటీ వుంది, ఎవరెవరికి సెక్యూరిటీ అవసరం వుందో ఆ కమిటీ చూస్తుంది. ఆ కమిటీకి క్లియర్‌కట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం . ఈవెన్ మేము ఎంతవరకు చెప్పామంటే, ఎవరికైనా కంపల్సరీగా సెక్యూరిటీ ప్రొవైడ్ చేస్తుంటే, రీజన్స్ రికార్డు చేసి మాకు పంపమని చెప్పాం , you must justify why you are providing gunman for a particular person అని చెప్పాం . ఒక వ్యక్తికి ఒక గన్‌మెన్‌ను ప్రొవైడ్ చేయాలంటే రూ.1.20లక్షల ఖర్చు అవుతుంది, సాలరీ, టి.ఏ. మొదలైన వాటిని వర్క్అవుట్ చేస్తే ఒక్క గన్‌మెన్‌కు రూ.1.20 లక్షల ఖర్చు అవుతుంది. ఎంతమందికని గన్‌మెన్లను ప్రొవైడ్ చేయాలి? కాబట్టి దాన్ని రెవ్యూ చేయాలనుకున్నాం . ఈవిధంగా గన్‌మెన్లను ప్రొవైడ్ చేసే విషయానికి సంబంధించి చేస్తున్న ఖర్చుతో స్కూల్ బిల్డింగులు కట్టుకోవచ్చు, రోడ్లు వేసుకోవచ్చు, మంచినీళ్లను ఇవ్వవచ్చు, రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయి, వాటి పరిష్కారం కోసం వినియోగించుకోవచ్చు . ఎంతమందికి ఈవిధంగా సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలో అవసరాన్ని బట్టి రెవ్యూ చేయమని కమిటీకి స్పష్టంగా చెప్పాం . ఆపార్టీ, ఈ పార్టీ అనకుండా చేయమన్నాం . ఆ తర్వాత కూడా సెక్యూరిటీ అవసరం వున్నా కొంతమందికి ఇవ్వడం లేదు, కొంతమందికి ఇస్తున్నారని అని అంటున్నారు. I am promissing you, మళ్లీ ఒకసారి పూర్తిగా రెవ్యూ చేస్తాం, గన్‌మెన్స్‌ను ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే విషయాన్ని రెవ్యూ

చేస్తాం . గన్‌మెన్లను ప్రొవైడ్ చేసే దాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం . మన దగ్గర మ్యాన్‌పవర్ తక్కువగా వుంది. ప్రభుత్వం వద్ద వున్న పోలీసుల సంఖ్య సరిపోవడం లేదు, ప్రతి ఒక్కరు మాదగ్గర పోలీసు స్టేషన్ లేదని చెబుతున్నారు. కాబట్టి సెక్యూరిటీ విషయానికి సంబంధించి మ్యాన్ పవర్‌ను తగ్గించడానికి చేసిన ఎక్సర్‌సైజ్ ఇది. ఆవిధంగా ఎక్సర్‌సైజ్ చేశాం, చాలా వరకు తగ్గించాం . ఇంకా ఎవరైనా సెక్యూరిటీని మిస్ యూజ్ చేస్తున్నట్లుంటే, అనవసరంగా వుంటే రెవ్యూ చేసి అక్కడ తప్పకుండా తగ్గిస్తాం . జరిగినటువంటి ఇన్సిడెంట్‌కు సంబంధించి స్పెషల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఒక ఆఫీసర్‌ను వేయనున్నారు. దీని కోసం, అదేవిధంగా ఇంతకుముందు జరిగిన కేసులకు సంబంధించి కూడా తప్పనిసరిగా ఒక ఆఫీసర్‌ను వేస్తాం . ఒక మంచి ఆఫీసర్‌తో, అనుభం వున్న వ్యక్తులతో ఇంపార్షియల్‌గా, టోటల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయిస్తామని తెలియజేస్తున్నాను. రీఆర్గనైజేషన్ గురించి చెప్పారు. దాని గురించి ఎక్సర్‌సైజ్ చేశాం . పోలీసు డిపార్టుమెంటులో ప్రతి ఉద్యోగికి సంబంధించి జాయిన్ అయినప్పటి నుంచి మొత్తం సర్వీస్ రికార్డ్స్‌ను తెప్పించి పూర్తిగా వాటిని కంప్యూటరైజ్ చేస్తున్నాం, ఆ ఎక్సర్‌సైజ్ కూడా టోటల్‌గా అయిపోయింది. ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఎక్కడెక్కడ పని చేశాడు, అతనిపై ఏవిధమైన ఎలిగేషన్స్ వున్నాయి, ఏ కేసుల్లో వున్నాడు, ఏ రివార్డ్స్ వచ్చాయి, ఇలాంటి కేసులను డీల్ చేయడంలో అనుభవం వుందా, మొదలైన సమాచారాన్ని కంప్యూటరైజ్ చేస్తున్నాం . ఇంతకుముందే కొంత సమాచారం వుంది, అయితే అది అప్‌డేట్‌గా లేదని ఇప్పుడు అప్‌డేట్ చేస్తున్నాం . డిఎస్‌పి లకు సంబంధించి అయిపోయింది, క్రింది స్థాయి అధికారులకు సంబంధించి ప్రస్తుతం చేస్తున్నాం . పోస్టింగ్ ఇచ్చేటపుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం . ఆవిధంగా చేస్తాం . అదేవిధంగా ఎస్‌పిలకు సంబంధించి కూడా చేశారు. ఈరోజు డైరెక్ట్ ఐపిఎస్‌లు చాలా తగ్గిపోయారు, వాళ్ల ఇండక్షన్ తగ్గిపోయింది. ఎక్స్ట్రీమిజం, ఫ్యాక్షనిజం వంటి ప్రధాన సమస్యలున్నటువంటి ఏరియాలో డైరెక్ట్ రిక్రూటీస్ తక్కువగా వున్నారు, లిస్ట్ కూడా మీరు తెప్పించుకుని చూడండి. అయినప్పటికీ మాగ్జిమమ్ డెరెక్ట్ రిక్రూటీస్‌నే ఆ ప్రాంతాల్లో వేస్తున్నాం . డైరెక్ట్ రిక్రూటీస్ అవైలబిలిటీని బట్టి ఆ ప్రాంతాల్లో వేయాలని ప్రభుత్వానికి వుందని తెలియజేస్తున్నాను. సూర్యప్రతాప్‌రెడ్డి మరియు వారి తమ్ముడికి గన్‌మెన్స్ ప్రొవైడ్ చేసే విషయం గురించి చెప్పారు. వారికి అల్‌రెడీ గన్‌మెన్లు వున్నారు, అయితే సరిపోవడం లేదని అంటున్నారు. ఆ విషయాన్ని రెవ్యూ చేయమని చెబుతాను. ఎవరెవరికి ఏమేరకు సెక్యూరిటీ అవసరమనే విషయాన్ని చూసుకోవడానికి రెవ్యూ కమిటి వుంది. అవసరాన్ని బట్టి వాళ్లు డెసిషన్ తీసుకుంటారు. మైసూరారెడ్డిగారు హౌస్ కమిటీ గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో హౌస్ కమిటీయా, జుడీషియల్ ఎంక్వైరీయా, ఏవిధంగా ఈ సమస్యను పరిష్కరించాలో పరిశీలన చేస్తాం . ఈ ఫ్యాక్షనిజం గురించి Peace and Harmony Committee లో రెవ్యూ చేశాం . టోటల్ ఫీడ్‌బ్యాక్ తెప్పించాం, ఫార్మ్స్ పంపించి ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తెప్పించాం, దానిమీద ఒక ఎక్సర్‌సైజ్ చేశాం . ఒక పద్ధతిలో వెళుతున్నాం . మీరు అన్నది కావాలంటే దాని గురించి సి.ఎం . గారు మాట్లాడతారు. ఎటువంటి పరిస్థితుల్లో దీనికి పరిష్కారం జరగాలి, ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన మాకుంది, ఇది చాలా జటిలమైన సమస్య . ఇంతకుముందు ఇంచుమించు కుటుంబాల మధ్యన వున్న తగాదాలు, ఇప్పుడు అవి వాటి పరిధి దాటిపోయాయి, కుటుంబాలు పోయాయి, రాజకీయాలు వచ్చాయి, డబ్బులకు కాంట్రాక్టులు పట్టుకుంటున్నారు . జరుతున్న ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో వీళ్లదే ప్రధాన భూమికగా వుంది. వీళ్లు గ్యాంబ్లింగ్ నడపడం, వీళ్లే సారాబట్టీలు నడపడం తదితర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఏవిధంగానైనా డబ్బును సంపాదించాలనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. ఈ పరిధి చాలా వరకు విస్తరించింది, చాలా డీప్‌గా వెళ్లిపోయింది. దీన్ని నివారించడానికి సూచనలు ఇవ్వడానికి ఎవరు ముందుకు వచ్చినా మాకెటువంటి అభ్యంతరం లేదు . ఆవిధంగా చేయాలని మిమ్ములను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా .ఎం .వి. మైసూరారెడ్డి: ఆ పర్టిక్యులర్ కేసు గురించి చెప్పండి.

శ్రీ టి .దేవేందర్ గౌడ్ః  ఆ కేసుకు సంబంధించి సెపరేట్‌గా ఒక టీమును ఫార్మ్ చేస్తున్నారు. ఆల్‌రెడీ కొంతమందిని అరెస్ట్ చేశారు. We are investigating this from all angles. రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన యాంగిల్‌లో కూడా చేయమని చెప్పాం. ఇంపార్షియల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయిస్తాం .

శ్రీ వి. పురుషోత్తంరెడ్డి (రామన్నపేట) ః అధ్యక్షా, మరొక మారణకాండ, మళ్లీ మన సభలో అదే సరళిలో చర్చలు, దాని రిజల్ట్స్ ఏమీ లేవు. హోంమినిస్టర్‌గారు దాదాపు 45 నిమిషాలు మాట్లాడారు. కాని అసలు విషయం చెప్పలేదు. ఆ గ్రామం విషయం గాని, ఆ వ్యక్తి పేరు గాని, చనిపోయిన వాళ్ల విషయం గురించి మాత్రం మంత్రిగారు మాట్లాడలేదు. ★★* ఈ పర్టిక్యులర్ కేసుకు సంబంధించి అసలు ఏమి చర్యలు తీసుకోబోతున్నారో, ఏమిటో ఇప్పటివరకు ఎవ్వరికీ అర్థం కాలేదు.

ఉ.11.10

ఈవిధంగా ఎన్నో జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఫ్యాక్షన్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు, చాలా సంతోషం. కాని హోంమంత్రి మాత్రం ఎన్నడూ ఉక్కుపాదమని అనలేదు. తనది స్పాంజ్ పాదం, సుతిమెత్తని పాదం అన్నారు. దురదృష్టమో, అదృష్టమో సభలో ఇద్దరు నాయకులు, ముఖ్యమంత్రిగారు మరియు ప్రతిపక్ష నాయకులు రాయలసీమకు చెందినవారే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో మూడు జిల్లాల్లో మాత్రమే ఫ్యాక్షన్ ఉన్నది. చిత్తూరు జిల్లాలో ఫ్యాక్షన్ పాలిటిక్స్ లేవు. We are very clear.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: సి.ఎమ్.గారు తనది రాయలసీమ కాదని అన్నారు. ఈవిధంగా కాదని చెప్పటం ఎంత అన్యాయం?

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు కాదని చెప్పారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: వారు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. మన సాంప్రదాయం ఏమిటో నాకు ఇప్పటికీ అర్థంకావటంలేదు. ఇద్దరు నాయకులు కనీసం కూర్చుని ఇటువంటి విషయాల్లో ఒకరితో ఒకరు సంభాషించుకునే సంస్కారం కోల్పోత ఎట్లా అండీ, చెప్పండి. కాబట్టి మీరేదైనా ఒక నిర్ణయానికి రండి. ఇది చిన్న విషయం కాదు. మర్డర్లు అరడజను, డజను, సెంచరీకి కూడా పోయేట్లు ఉన్నది. మర్డర్ల విషయంలో సిక్సర్లు కొడుతున్నారు. దయచేసి ఏ నిర్ణయం తీసుకుంటారో చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు అన్ని విషయాలు చెప్పారు. ★★ ఈ సమస్య అంతా భ్రష్టుపట్టిపోయి దీనిని ఏవిధంగా పరిష్కరించాలనేది ఆలోచిస్తూ తలపట్టుకు కూర్చున్నాము. మీకు, నాకు సగం వెంట్రుకలు లేవు. నాకు ఈ ఉన్న వెంట్రుకలు కూడా ఈ సమస్య మూలాన ఊడేట్లు ఉన్నాయి. దీనిని పరిష్కరించటానికి తీవ్రంగా

---

*Expunged as ordered by the Chair

ప్రయత్నిస్తున్నాము, కొన్ని అధికారాలు ఇచ్చాము. తప్పుచేసిన ఒక డి.ఎస్.పి.ని సస్పెండ్ చేశాము. We suspended a D.S.P. We are very clear, we are very firm on this issue. ఈ సమస్య భ్రష్టుపట్టటం వలననే ఈవిధంగా తయారైనది. ★★

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, నేను అడిగేది మరియు పురుషోత్తమరెడ్డిగారు అడిగేది ఒకే విషయం. వారు ఆ సామెతను తప్పుగా అర్థంచేసుకున్నారు. ఈ కేసుగురించి చెప్పమంటే ఇది వదిలేసి అన్నీ చెబుతున్నారు. ఈ కేసు గ్రామంలో ఎవరిది? అక్కడ ఎవరికి ఫ్యాక్షన్ ఉన్నది? కారణం ఏమిటి? ఎటువంటి కేసులు నమోదుచేశారు? ముద్దాయిలు ఎవరెవరు? 18 మందిపై కేసులు పెట్టి అరెస్ట్ చేశామని అంటున్నారు. వీరిపై విచారణ జరిపించి శిక్షపడేట్లు చేస్తారా? అసలు కంప్లైంట్ ఇచ్చేవారు లేరా? గ్రామంలో పేదవారు చాలామంది ఉన్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్, ఈ స్పెసిఫిక్ ఇష్యూగురించి కూడా చెప్పాను. ఇన్సిడెంట్ నిన్న జరిగింది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం) : సభలో కాపురాలని మాట్లాడడమేమిటి అధ్యక్షా.

MADAM SPEAKER: Whatever quoted by Sri Purushotham Reddy and Sri T.Devender Goud I am expunging from the record. .

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: నిన్న జరిగిన ఇన్సిడెంట్‌లో 18 మందిని పట్టుకోవటం జరిగింది. వారిపైన కేసెస్ కూడా రిజిష్టర్ చేస్తున్నాము. మిగతా ఇన్‌వెస్టిగేషన్ ఇంకా జరగలేదు. మీరు చెబుతున్న యాంగిల్‌లో కూడా వారు పరిశీలిస్తారు. ఎవరు దీనికి బాధ్యులు, ఏమిటనేది స్పష్టంగా ఇన్‌వెస్టిగేషన్‌లో పెట్టాము. ఐ.జి., రాయలసీమను అక్కడే ఉండమన్నాము. దోషులెవరైనా ఖచ్చితంగా కేసులుపెట్టి శిక్షించటం జరుగుతుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: హోంమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నదేమంటే పేపర్‌లో వచ్చిన వర్షన్ నమ్మశక్యంగాలేదు కాబట్టి ఈ పర్టిక్యులర్ కేసుకు సంబంధించి స్పెషల్ ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్‌ను వేయమంటే వేస్తామన్నారు. బేసికల్‌గా ఆ థియరీ చాలా అన్యాయమైన థియరీ. వేసే ఆఫీసర్ కూడా అవుట్‌సైడ్ కర్నూల్ డిస్ట్రిక్ట్ ఉండేట్లు చూడాలి. మేము మరలా అడగకుండా పూర్తిగా నమ్మకమైన వారిని, మచ్చలేనివారిని వేస్తే మంచిది. ప్రతి జిల్లాలో రెవ్యూ చేస్తున్నాము, రెవ్యూ చేస్తున్నామని చెబుతున్నారు. ఆల్ పార్టీస్ వారిని కూడా రెవ్యూకు పిలిచి రెవ్యూ కార్యక్రమాన్ని నిర్వహించండి. మేము రెవ్యూ చేస్తున్నాము, రెవ్యూ చేస్తున్నామని చెబుతున్నారు. మీరు రెవ్యూ చేసింది కరెక్ట్ అవునా, కాదా అనే విషయాన్ని కూడా ఈ హౌస్ కమిటీలోని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చాలి.

ముఖ్యమంత్రిగారు హౌస్‌కమిటి వేయటానికి ఒప్పుకుంటున్నారని అనిపిస్తోంది. ఇది ఒక గంభీరమైన సమస్య. మంత్రిగారు చెప్పినట్లు this has crossed many boundaries. ఇది రెండు ఫ్యామిలీస్‌కు మధ్య, రెండు గ్రామాలకు మధ్య ఉన్నది కాదు. ఇందులో పొలిటీషియన్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమిటి, పొలిటీషియన్స్‌ను దూరంగా ఉంచాలంటే ఏమిచేయాలి అనేది కూడా చూడాలి. దీనివల్ల అమాయకులు బలైపోతున్నారు. పొలిటీషియన్స్‌కు, ఫ్యాక్షన్స్‌కు ఉన్న నెక్సస్ ఏమిటి అనేది తేలాలి. Let us raise above party levels. I am sure that the Chief Minister will come forward. ఒక్కొక్క ఎస్కార్ట్ పోలీస్‌కు రూ.1,20,000 ఖర్చవుతోంది. It is the people's money. ఎస్కార్ట్ ఇవ్వటానికి ఎవరు అర్హులో, ఎవరు అర్హులు కాదో తేలాలి కదా? ఆ విషయం కూడా హౌస్ కమిటి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చాలి. I am sure that the Chief Minister will come forward with suitable answers for these queries. హౌస్ కమిటీలో టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఏమేమి చేర్చాలనే విషయాన్ని

అందరు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టి నిర్ణయించాలని కోరుతున్నాను. ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి ఈ హౌస్ కమిటి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ నిర్ణయించాలని మరొక్కసారి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య, బాధాకరమైన సమస్య. జరిగిన ఇన్సిడెంట్‌ను నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈరోజు కాదు, నేను చాలాసార్లు చెప్పాను. మా ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా దీనిని పెట్టటం జరిగింది. ఈ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయి. కొన్ని జిల్లాలో తీవ్రవాదుల సమస్య, కొన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఫ్యాక్షన్ పాలిటిక్స్, అప్పుడప్పుడు కమ్యునల్ వయొలెన్స్ సమస్యలు వస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడినప్పుడు ఈ మూడు సమస్యలగురించి నేను ప్రధానంగా మాట్లాడాను. హోంమినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా, డీటెయిల్డ్‌గా చెప్పారు. ఇది నిన్న, ఈరోజు వచ్చిన సమస్య కాదు. 30, 35 సంవత్సరాలనుండి ఈ సమస్య బాగా పెరుగుతూ వచ్చింది. ఒక ఊరిలో రెండు గ్రూప్స్ మధ్యనున్న గొడవలవల్ల ఈ ఫ్యాక్షన్ అవతరించింది. రానురాను ఈ ఫ్యాక్షన్ విపరీతంగా పెరిగిపోయి రాజకీయాలకు, ఆర్థిక సమస్యలకు, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగేవిధంగా సమస్య జటిలమైనది. అవునన్నా, కాదన్నా ఇది వాస్తవం. ఇప్పుడే హోంమినిస్టర్‌గారు అపోజిషన్ పార్టీలకు ఒక విజ్ఞాపన చేశారు. పోలీసులకు ఎన్నికల్లో డబ్బులు ఇచ్చి ఇంకొకవిధంగా ఉపయోగించుకునే పరిస్థితి వచ్చింది. వారివారి నియోజకవర్గాల్లో ఎవరైనా పోలీస్ స్టేషన్లు, కోర్టులు కావాలని నావద్దకు వస్తే దానివల్ల ఆ నియోజకవర్గం అభివృద్ధి కాదని, 24 గంటలూ కోర్టు చుట్టూ, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడమే సరిపోతుంది తప్ప ఎటువంటి లాభం ఉండబోదని అనేక సందర్భాలలో వారిని డిస్‌కరేజ్ చేస్తున్నాను.

ఉ. 11.20

లేకపోతే పోలీసు స్టేషన్‌కు పోతారు తప్ప వాటివల్ల లాభం లేదని అనేక సందర్భాల్లో నేను చెబుతూ వస్తున్నాను. కోర్టుల విషయంలో కోర్టులను తక్కువగా పెట్టుకుందాము. పోలీసులను కూడా వీలైనంతవరకు తగ్గిద్దాము. ప్రజలను మోటివేట్ చేయగలుగుతే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని నేను, వీటిని డిస్కరేజ్ చేస్తూ వస్తున్నాను. ఈ సమస్యకు సంబంధించి హోంమంత్రిగారు చాలా స్పష్టంగా ఎంక్వయిరీ గురించి, మిగతా విషయాలు చెప్పారు. ఎంక్వయిరీ చేయిస్తాము. ఇవన్నీ అవుతున్నాయి. ఈ సమస్య మూడు జిల్లాలలో ఎక్కువగా వుంది. గుంటూరు జిల్లాలో పల్నాడులో ప్రముఖంగా వుంది. ఫ్యాక్షన్ పాలిటిక్స్ ఈ ప్రాంతాలలో కన్‌ఫైన్ అయివుంది. అన్ని ప్రాంతాలలో, అన్ని నియోజకవర్గాలలో వుందని అనను. కొన్ని నియోజకవర్గాలలో ఎక్కువగా వుంది. మనమందరం ఒకటి ఆలోచించాలి. రాజకీయ నాయకులం ఫ్యాక్షన్ ఏవిధంగా ప్రోత్సహిస్తున్నాము? దీన్ని ఏవిధంగా కంట్రోల్ చేయగలం? అందరం చెబుతున్నాము, మాట్లాడుతున్నాము. బయట ప్రజలు మనలను చూస్తున్నారు. ఏవిధంగా మాట్లాడుతున్నాము? డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా ఫ్యాక్షన్స్‌ను ఏవిధంగా ప్రోత్సహిస్తున్నామనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఇంతకుమునుపే పురుషోత్తమరెడ్డి గారు ఒక మాట చెప్పారు. అపోజిషన్ లీడర్‌ను కూడా పిలిపించి మాట్లాడవలసిందిగా సూచించారు. సింగూరు విషయంలో వారితో మాట్లాడాను. ఆ సమస్యను అనుకూలంగా పరిష్కరించుకోగలిగాము. ఫ్యాక్షన్స్‌కు సంబంధించి నాకు ఒకటి అనిపిస్తుంది. వారి నరనరాల్లో రాగద్వేషాలు ప్రబలి, అవి జీర్ణించుకుపోతున్నాయి. ఎవరూ తమ జీవితం గురించి, తమ కుటుంబ సభ్యుల జీవితాలను గురించి భయపడడం లేదు. ఆస్థులను గురించి పట్టించుకోవడం లేదు. కక్ష పెరిగింది. ఇప్పుడే అపోజిషన్ లీడర్ చెప్పారు. మగవారు చనిపోతే ఆడవారు ప్రతిజ్ఞ చేసి అందుకు కారకులను చంపేదాకా నిద్రపోకుండా, పసుపుకుంకుమలు తీయకుండా ఉంటున్నారు. ఇటువంటి సందర్భాలు చాలా వున్నాయి. మైండ్స్‌ను ఏవిధంగా ప్రిపేర్ చేస్తున్నారో, ఏవిధంగా రానురాను కక్షల్లో కూరుకుపోతున్నారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు సంబంధించిన రెండు, మూడు సినిమాలు బ్రహ్మాండంగా ఆడే పరిస్థితి వచ్చింది. ప్రజల నాడి అలా వుంది. ఫ్యాక్షన్స్‌కు సంబంధించి ప్రజలు ఫెడ్‌అప్ అయినారు. ఎంత విషాదం అంటే రు. 500, రు. 1000, రు. 5000 యిస్తే కూడా మనుషులను చంపుతున్నారు. చాలా హారిబుల్. దీని పరిష్కారం కోసం మనమందరం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ఆలోచించడమే కాకుండా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ చేసిందనో,

తెలుగుదేశం పార్టీ చేసిందనో సమర్థించడం లేదు. రెండు ప్రధాన పార్టీలున్నాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో యివి చేస్తున్నాయి. కొంతమంది ఎక్కువ చేస్తే, కొంతమంది తక్కువ చేయవచ్చు. వీటికి సంబంధించి నేను యిమీడియేట్‌గా స్పందించాను. వీటిని కంట్రోల్ చేయాలి. అవసరమైతే కఠినంగా వ్యవహరిస్తానని చెబితే, పురుషోత్తమరెడ్డిగారు ఉక్కుపాదం అన్నారు. కరెక్టే . ప్రభుత్వానికి ఎంత శక్తి వుంటే అంత శక్తిని ఉపయోగించి ఈ ఫ్యాక్షన్ పాలిటిక్స్‌ను పూర్తిగా నిర్మూలించాలనే ధ్యేయంతో ముందుకు పోతున్నాము. కాంప్రమైజ్ లేదు, వుండదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

నాకు, హోం మంత్రిగారికి బేధాభిప్రాయం లేదు. హోంమంత్రిగారు అంతా మాట్లాడారు. ఇదే హౌస్‌లో మాధవరెడ్డిగారు హోంమినిస్టర్‌గా వున్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారు. వ్యక్తిగత సమస్య లేదు. తీవ్రవాద సమస్య వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోతోంది. రాష్ట్రం అభివృద్ధి కావడం లేదు అనే వుద్దేశంతో ఆయన హోంమంత్రిగా వ్యవహరించారు. ఐదు సంవత్సరాల తరువాత నేను ఆలోచించాను. ఆయన మీద ఒత్తిడి ఎక్కువ వుంది. ఆ ఒత్తిడి తగ్గించడం కోసం , దేవేందర్‌గౌడ్ గారు సమర్థవంతంగా చేయగలరని ఆయనకు హోం మంత్రి పదవి అప్పగించాము. నేను పోర్ట్‌ఫోలియో యిచ్చిన వెంటనే ఆయన రాయలసీమ మొత్తం వెళ్లి మీటింగ్స్ పెట్టారు. వారు చెప్పింది నేను యాక్సెప్ట్ చేశాను. లా అండ్ ఆర్డర్ కూడా వారికి యివ్వండని రాజశేఖరరెడ్డి చెప్పారు. అనాదిగా లా అండ్ ఆర్డర్ పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రి దగ్గర వుంటూ వస్తోంది. జిల్లాలలో చూస్తున్నాము. యస్‌పి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తే కలెక్టర్ గారు మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తున్నారు. నేను వారికి సర్వాధికారాలు యిచ్చాను. నేను వద్దన్నది లేదు. నిన్న డిస్కషన్ చేశాను. నాకు అర్థం కావడంలేదు. లా అండ్ ఆర్డర్ హోంమంత్రిగారే చూస్తున్నారు. పోర్ట్‌ఫోలియో నా దగ్గర ఎందుకుందో అర్థం కావడం లేదు. ఐఎయస్, ఐపియస్ పోస్టింగ్స్ కూడా వారు రికమండ్ చేసిన వారికే యిస్తున్నాను. డిపార్ట్‌మెంట్‌కు పూర్తిగా స్వేచ్ఛ యిచ్చాను. మోడ్రనైజేషన్‌కు పోండని అన్నాను. సమర్థవంతంగా చేయగలరని నాకు నమ్మకం వుంది. అందులో డిస్‌ప్యూట్ లేదు. మనమందరం ఒకటి ఆలోచించాలి. కొన్ని కొన్ని డిస్కస్ చేయవలసిన అవసరం లేదు. ఒకరి మీద ఒకరు నెపమెన్నడం కాకుండా అందరం కలిసి కూర్చుందాము. చర్చిద్దాము, డిబేట్ చేద్దాము. మీరన్నారు, ఫర్మ్ యాక్షన్ తీసుకోండి అని. ఎంత ఫర్మ్ యాక్షన్ అయినా తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. వారు మెంటల్‌గా ప్రిపేర్ అయినప్పుడు, చనిపోయినా ఫరవాలేదని అనుకున్నప్పుడు, అటువంటి వారిని మానసికంగా ఎలామార్చాలో ఆలోచించాలి. మనమందరం కలవడం ముఖ్యం . ఇంతకుమునుపు చనిపోయిన వారి కుటుంబం గురించి పాణ్యాం ఉదాహరణగా యిచ్చారు. అక్కడ యిప్పుడున్న ఎంఎల్‌ఏ తండ్రిని చంపారు. కక్షలు కంటిన్యూ అవుతున్నాయి. కుటుంబాల మధ్య, ఊళ్ల మధ్య కక్షలు, ఒకరిని ఒకరు చంపుకోవడం, అందువల్ల నష్టం జరుగుతోంది. ఆ మూడు ప్రాంతాల్లో లిటరసీ తక్కువగా వుంది. అక్కడ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ జరగడం లేదు.

డా. యం . వి. మైసూరారెడ్డి: కడప జిల్లా లిటరసీ రేట్‌లో కూడా బాగా వుంది. వారు ఒక్కొక్కసారి ఒక్కొక్క రకంగా చెబుతారు. ప్రభుత్వ రికార్డులే చూడండి. కలెక్టర్ గారిని మీరు వీడియో కాన్ఫరెన్సులో ప్రశంసించారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఒకె, థ్యాంక్ యు . ఈ మూడు జిల్లాలలో బ్యాక్‌వార్డ్‌నెస్ ఎలా వుంది? రోడ్లు ఎలా వున్నాయి? ఈ మూడు జిల్లాలలో సమస్యలు లేవా? కంట్రాక్టర్లు ఫ్రీగా పనులు చేయగలుగుతున్నారా? కంట్రాక్టర్ల దగ్గర డబ్బు వసూలు చేయడం లేదా? ఎవరయినా ఆ జిల్లాలకు పొమ్మంటే పోతున్నారా?

డా.యం . వి. మైసూరారెడ్డి: హౌస్ కమిటీ వేయండి. స్పీకర్ గారిని క్లారిఫికేషన్ కొరకు సమయం అడిగితే అనుమతించారు. ఇది ఒక రోజు డిస్కషన్ వల్ల, రెండు గంటల డిస్కషన్ వల్ల అయ్యేది కాదు. ఇది అనాదిగా వస్తున్నందున, హౌస్

కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. హౌస్‌కమిటీ డిటెయిల్డ్‌గా చర్చించి రిపోర్ట్ యిస్తుంది. కావాలంటే దాని మీద గంట డిస్కషన్ పెట్టుకోవచ్చు. పోలీసులు పక్షపాతంగా వున్నారా? నిష్పక్షపాతంగా వున్నారా? సెక్యూరిటీ యివ్వడంలో పక్షపాతం వుందా, లేదా? ప్రభుత్వం తప్పును తప్పుగా, ఒప్పును ఒప్పుగా చూడగలుగుతున్నదా? ఊకదంపుడు ఉపన్యాసాల వల్ల ప్రయోజనం లేదు. ఎందుకు చెబుతున్నానంటే సెక్యూరిటీ ఆఫీసర్‌ను యిచ్చిన వ్యక్తి మీదికి పోయి, ఆ గ్రామానికి ఎవరూ పోలేని పరిస్థితిలో ఎవరు వెళ్లి ఎటాక్ చేశారు? ఎటాక్ చేసిన వారిని ఆయన ఫాలోయర్స్ చంపారంటే మీరు బిలీవ్ చేస్తున్నారా? విపులీకరించి మాట్లాడమంటే మాట్లాడతాను. కేస్ యిన్వెస్టిగేషన్‌లో వుంది. ఇది ఒక గ్రామానికి సంబంధించింది. ఆయన చెప్పిన మనుషులే వుండాలని, గ్రామంలో ఆయన చెబితేనే గాలి ఆడుతుందని, సూర్యుడు కూడా ఆయన చెబితేనే ఉదయించాలని అన్నప్పుడు, అటువంటి పరిస్థితులువున్న చోట ఆయనకు సెక్యూరిటీ పికెట్ వుంది. సెక్యూరిటీ సిబ్బంది వున్నారన్నారు. వారు చెప్పిన థియరీ బిలీవబుల్ అవునా, కాదా అన్నది హోంమంత్రిగారు ఆలోచించాలి. ఫ్యాక్షన్స్‌కు సంబంధించి హౌస్ కమిటీ వేస్తే ఆయా జిల్లాలలో పరిశీలిస్తుంది. జెనెసిస్, రాజకీయాలు యివన్నీ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో పెట్టండి. మనం నిర్మూలించగలిగితే చాలా సంతోషం . బాధపడే వారు ఎవరూ లేరు. జనరల్‌గా చెబితే పర్టిక్యులర్ కేసుకు అన్యాయం జరుగుతుంది.
ఉ. 11.30

## ప్రభుత్వ తీర్మానము

### ముఠా తగాదాలను ఖండిస్తూ

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మైసూరారెడ్డిగారూ, మీరు చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుండి ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తున్నాయి. మనం వాస్తవాలు మాట్లాడుకుంటే కొంతవరకు ఉపయోగం వుంటుంది. కనీసం ప్రజలకు మెసేజ్ పోవలసిన అవసరం వుంది. ఇవి ప్రతి రోజు జరుగుతున్నాయి. ఈ కేసు గురించి హోంమంత్రి స్పష్టంగా చెప్పారు. యాక్షన్ తీసుకుంటారు. దీనికి మూలాధారం ఏమిటి? ఏరకంగా వస్తున్నాయి? మనం అందరం కలిసి ఏవిధంగా నిర్మూలించాలనే విషయంలో ఆలోచించాలి. రాజకీయ నాయకులం అందరం ఫ్యాక్షన్స్‌కు దూరంగా వుంటే దీన్ని అణిచివేయడం కష్టం కాదని చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్ విషయంలో, కమ్యూనల్ వయొలెన్స్ విషయంలో మనం చాలా స్పష్టంగా వున్నాము. ఇందులో కూడా వుంటామని తెలియజేస్తున్నాను. ఈ కేసు విషయంలో స్పష్టంగా యాక్ట్ చేస్తాము. మాచర్లలో జరిగినప్పుడు నేనే స్పందించి , మా పార్టీ అయినప్పటికీ, వాస్తవాలు వెల్లడికాకమునుపే సస్పెండ్ చేశాము. ఆచూకీ తెలిపిన వారికి 50 వేల రూపాయలు యిస్తామని అన్నాము. ఈ కేస్ విషయంలో ఫర్మ్‌గా యాక్షన్ తీసుకుంటాము. హౌస్ కమిటీ విషయం అడిగారు. వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. హౌస్ కమిటీ వేస్తాము. టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ విషయంలో ఆలోచించి , ఏవిధంగా పెట్టాలో పెట్టి, రాయలసీమలో ఫ్యాక్షన్స్ పోవడానికి ఏవిధంగా చేయాలో, సజెషన్స్ తీసుకోవడం కోసం హౌస్ కమిటీ వేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఇందులో న్యాయం జరగాలంటే ఆరోపణలు లేని వ్యక్తులు, ఫ్యాక్షన్ పాలిటిక్స్ లేని నియోజకవర్గాల నుండి వచ్చిన వ్యక్తులను వేస్తే అవగాహన వస్తుంది. ఆమాదిరిగా వేయడానికి అభ్యంతరం లేదని తెలియజేసుకుంటున్నాను. ఫ్యాక్షన్ పాలిటిక్స్ వున్న నియోజకవర్గాల ఎంఎల్ఏలను వేయకూడదు. వారు ఆ వ్యూలో ఆలోచించే అవకాశం వుంటుంది. ఫ్యాక్షన్స్ లేని ఎంఎల్ఏలతో హౌస్ కమిటీ వేద్దాము. అవసరం అయితే రిపోర్టు వచ్చాక యిదే అసెంబ్లీలో చర్చిద్దాము. ఒకటి, రెండు రోజులు కాదు ఎన్ని రోజులైనా డిస్కస్ చేయాలి. ఇది ప్రధాన సమస్య. అన్నిటి కంటే ముఖ్యంగా రాజకీయాల ముసుగులో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని ఎట్టిపరిస్థితుల్లో అయినా సరే కండెం చేసి ముందుకు పోవాలి . నేను తీర్మానం పెడుతున్నాను. తీర్మానం పెట్టి ప్రజలకు అప్పీలు చేద్దాము.

"This House unanimolusly condemns factionism and factional violence. This House also resolves that all the political parties and leaders should strive for an environment of peace and harmony. This House also appeals to the people to co-operate in this endeavour. All the Members of

this House should vow and disassociate themselves from factionism and factional violance in letter and spirit."

దీనిని యునానిమస్‌గా బలపర్చవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER; Resolution moved.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఐ యాం థ్యాంక్‌ఫుల్ టు ది గవర్నమెంట్ ఫర్ ది హౌస్ కమిటీ. ఈ హౌస్ కమిటీ టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌కు సంబంధించి దయచేసి ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడి డిసైడ్ చేయండని కోరుతున్నాను. ఈ హౌస్ కమిటీలో ఎవరు మెంబర్స్‌గా వుండాలనే విషయంలో మ్యూచువల్‌గా డిస్కస్ చేసి డిసైడ్ చేస్తే సమస్య లేదు. ఈనాడు జనరల్‌గా ఫ్యాక్షనిజం గురించి మాట్లాడిన దానివల్ల కొంతమేలు జరిగింది. ఐ యాం గ్లాడ్. ప్రత్యేక కేసు విషయంలో కాశీ మజిలీ కథలు చెబుతున్న విషయం కళ్లకు కట్టినట్లుగా కనబడుతోంది. I am quite sure that the Government will definitely come forward. ఈ కథను ప్రభుత్వం నమ్ముతుందని నేను అనుకోవడం లేదు. ఎట్టి పరిస్థితుల్లోను దీనికి సంబంధించిన వేరియస్ యాస్పెక్ట్స్‌ను గమనించాలి. ఆ పర్టిక్యులర్ విలేజ్‌లో 20 మంది పోయి ఆయన మీద బాంబులు వేశారని, ఆ బాంబులు కేవలం ఆయన కాళ్ల దగ్గర పడ్డాయని, ఆ సమయంలో ఎస్కార్ట్ ఎక్కడో వున్నారని చెప్పడం నమ్మశక్యంగా లేదు. 20 మంది బాంబ్స్ వేస్తే , హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న 55 సంవత్సరాల వ్యక్తి పరిగెత్తి పోలీసు స్టేషన్‌కు పోయారంటే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. గవర్నమెంట్ కూడా ఆ విధంగానే ఆలోచిస్తుందని అనుకుంటున్నాను. పర్టిక్యులర్ యాస్‌పెక్ట్‌లో విచారణ చేయించండి. గన్నవరం ఎంఎల్ఏకు సెక్యూరిటీ ఎప్పుడు పెంచుతారు? వారి తమ్ముడికి సెక్యూరిటీ ఎప్పుడు యిస్తారు? 24 గంటలలోపల యివ్వవలసి వుంటుంది. 24 గంటల లోపల తప్పకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయండని కోరుతున్నాను. I am quite sure that the Hon'ble Minister for Home will come forward to providie additional security to the MLA and to his brother before any untoward incident takes place. ఈ కార్యక్రమం చేయండని మరొకసారి మిమ్ములను కోరుతున్నాను.

MADAM SPEAKER: The question is:

"This House unanimolusly condemns factionism and factional violence. This House also resolves that all the political parties and leaders should strive for an environment of peace and harmony. This House also appeals to the people to co-operate in this endeavour. All the Members of this House should vow and disassociate themselves from factionism and factional violance in letter and spirit."

(Pause)

The resolution was adopted.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: చిన్న క్లారిఫికేషన్. పర్టిక్యులర్ కేస్‌గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఈ కేసు గురించి చాలా క్లియర్‌గా చెప్పాము.ఇంపార్షియల్‌గా చేయండని చెబుతాము. డిఫరెంట్ యాంగిల్స్‌లో ఆల్‌రెడీ స్టార్ట్ చేశాము. రకరకాల యాంగిల్స్‌లో జాగ్రత్తగా చేయండని చెప్పాము. I am not an investigating agency here. అదే రకంగా సెక్యూరిటీకి సంబంధించి చెప్పాను. స్టేట్ లెవెల్ రెవ్యూ కమిటీలో సీనియర్ ఆఫీసర్స్ కూర్చుంటారు. ఈరోజే పాస్ ఆన్ చేస్తాను. తరువాత వారు నెససరీ యాక్షన్ తీసుకుంటారు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :మళ్లీ స్టేట్ లెవెల్ కమిటీ అంటారేమిటి? ఇంతకుముందు శాసనసభ్యులకు సెక్యూరిటీ యివ్వడంలో లేటయితే ఏమి జరిగిందో తెలుసు కదా.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రాజశేఖరరెడ్డిగారూ, ఆనరబుల్ మెంబర్‌కు ఆల్‌రెడీ సెక్యూరిటీ వుంది. అది సరిపోదని చెబుతున్నారు. I am not the person to decide the things here. There is a Committee which looks after it. I.G., Security, I.G. Law and Order and I.G. Intelligence are there in that Committee. వారి దగ్గర యిన్‌ఫర్మేషన్ వుంటుంది. దాన్ని బేస్ చేసుకొని యిస్తాము. స్ట్రెయిట్ ఎవే నేను యిస్తానని చెప్పలేను.
ఉ. 11.40

ఇప్పుడు మీకు (శ్రీ కె. సూర్య ప్రతాపరెడ్డినుద్దేశించి) ఆల్‌రెడీ సెక్యురిటీ ఎంతమంది ఉన్నారు. దానిని బట్టి రెవ్యూ చేసుకొని ఇవ్వమని చెపుతాను.

శ్రీ కె. సూర్యప్రతాపరెడ్డి (ధర్మవరం) : ఫ్యాక్షనిజం రిమూవ్ చేయాలని చాల మంది గౌరవ సభ్యులు ఇప్పటివరకు డిస్‌కస్ చేయడం జరిగింది. ఫ్యాక్షనిజం గురించి పేపర్లోనో, సినిమాలు చూసో చాల మంది గౌ.సభ్యులు చెప్పారు. కాని నా అనుభవాన్ని కూడ మీరు పరిగణనలోకి తీసుకోవాలి. నేను ధర్మవరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. రోజుకు ఒక సూట్‌కేస్ బాంబు. అనేకమైన సంఘవిద్రోహక కార్యక్రమాలు అక్కడ జరుగుతున్నాయి. మొన్న దొరికిన సూట్‌కేసు బాంబు కాంగ్రెస్ వాళ్ల సూట్‌కేస్ బాంబు అన్నారు. నిన్నేమో తెలుగుదేశం పార్టీకి చెందిన సూట్‌కేసు బాంబు అన్నారు. నాకు చాల స్పష్టమైన ఇన్‌ఫర్మేషన్ వస్తున్నది. రెండవ సూట్‌కేసు బాంబు తెచ్చింది నన్ను, నా తమ్ముడిని ఎలిమినేట్ చేయడానికే ఏర్పాటు చేయడం జరిగిందని నాకు చాల స్పష్టమైన సమాచారం ఉంది. అటువంటి సందర్భంలో నాకు రక్షణ కల్పించకపోతే ఎలా? గతంలో ఈ హౌజ్‌లో అనేక మంది శాసనసభ్యులు తమకు రక్షణ కావాలని కోరినప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల వాళ్లు హత్యకావించబడిన సంఘటనలు ఎన్నో చూశాం . నాకు గనుక ఏమైనా అయితే నా భార్య సంగతి ఏమి కావాలి, నా తమ్ముడి సంగతి ఏమి కావాలి, నా కుటుంబ పరిస్థితి ఏమి కావాలి? నన్ను హతమార్చడానికి చాల పకడ్బందీగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈ హౌజ్ అంతా ఆలోచించాలి. ఇది ప్రభుత్వానికి చాల డెలికేట్ ఇష్యూ . మనమందరం ఈనాడు ఈ ఫ్యాక్షనిజాన్ని ఏ విధంగా నిర్మూలించాలనే దాని గురించి ఆలోచిస్తున్నాం . సూర్యప్రతాపరెడ్డిగారికి త్రెట్ ఉంది, ప్రొటెక్షన్ ఇవ్వాలంటున్నారు. అయితే వేరే కేసుకు సంబంధించి సూట్‌కేసు బాంబుల విషయం తీసుకొనివచ్చి చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు గాని మేము ప్రొటెక్షన్ ఇవ్వకపోతే రేపొద్దున మా మీద , ప్రభుత్వం మీద నెపం వేయడానికి అవసరమవుతుందని అడుగుతున్నారు. నేను ఈ క్షణమే ఐ.జి.తో మాట్లాడి వారికి ఏ విధంగా ప్రొటెక్షన్ ఇవ్వాలి, ఎంత మందిని ఇవ్వాలి డిస్‌కస్ చేసి వారికి ప్రొటెక్షన్ ఇవ్వవలసిందిగా స్పష్టమైన ఆదేశాల్ని ఈ రోజునే ఇస్తాను. అయితే వారి తమ్ముడికి ఇవ్వడం సరికాదు. వీటన్నింటి గురించి రేపు జరిగే ఆల్ పార్టీస్ మీటింగ్‌లో we will discuss all these things.
అవన్నీ ఆలోచించాలి. ఆయనకు ఎంతవరకు ప్రొటెక్షన్ ఇవ్వాలి, ఏ విధంగా ఇవ్వాలి అనే దానిని కూడ ఆలోచించాలి. ఆ విధంగా ఆలోచించకుండా, ఒక వ్యక్తి ప్రొటెక్షన్ అడిగాడు కదా అని ఇస్తే ఫ్యూచర్‌లో లేనిపోని సమస్యలు క్రియేట్ అవుతాయి. ఆయనకు ఇచ్చే సెక్యూరిటీ మన సేఫ్టీకి ప్రమాదం జరగకూడదు. ముందు ఆయనకు ప్రొటెక్షన్ ఇచ్చి, తరువాత దానిని మళ్లీ రెవ్యూ చేద్దాం .
...

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఆయన తమ్ముడికి కూడా ఇవ్వాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఆయన తమ్ముడికి కూడా ఇస్తాం . అయితే దానిని కూడ రెవ్యూ చేయాలి. యాక్షన్ తీసుకొంటాం. We are very clear on this issue.

## ప్రకటనలు

MADAM SPEAKER: I am to announce to the House that working lunch has been arranged for the Members in the lobby of the Assembly buildings at 1.00 p.m., 31-03-2001. Press is also invited.

## (1) 2001, ఆంధ్ర ప్రదేశ్ నీరు , భూమి మరియు చెట్ల బిల్లుపై సెలక్ట్ కమిటీ నియామకం

MADAM SPEAKER: I am to announce to the House that the Select Committee on the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 with the following Members is constituted in pursuance of the decision of the House on 22-03-2001 while considering the said bill:

1. Sri Ch. Ayyanna Patrudu
2. Sri G. Appala Suryanarayana
3. Sri Y. Narayana Swamy
4. Sri M. Pedda Rathaiah
5. Sri Jothula Venkata Appal Rao
6. Sri N. Sudhakar Rao
7. Smt. K. Vijayamma
8. Sri B. Janardhan
9. Sri C. Mutyam Reddy
10. Sri Bomma Venkateswar
11. Sri D.S. Redya Naik
12. Sri G.S. Rao
13. Sri A. Indrakaran Reddy
14. Sri K. Lakshman
15. Sri Nomula Narsimhaiah

Sri Ch Ayyanna Patrudu, Minister for Forest wil be the Chairman of the Committee.

## (2) 2001, ఆంధ్ర ప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లుపై సెలక్ట్ కమిటీ నియామకం గురించి

MADAM SPEAKER ; I am to announce to the House that the Select Committee on the Andhra Pradesh Societies Registration Bill, 2001 with the following Members is constituted in pursuance of the decision of the House on 22-03-2001 while considering the said Bill:

1. Sri P. Ashok Gajapathi Raju, Minister for Revenue
2. Sri S. Chandramohan Reddy
3. Sri K. Koteswara Rao
4. Smt. Ch. Jagadeeswara Rao
5. Sri Sankineni Venkateswara Rao

6. Sri N. Anjaneyulu
7. Sri N. Swamy Das
8. Sri S. Raghu Rami Reddy
9. Sri G. Jaipal Yadav
10. Sri Anam Vivekananda Reddy
11. Sri K. Satyanarayana Goud
12. Sri Kanna Lakshminarayana
13. Sri R. Papa Rao
14. Sri M.A. Vema
15. Sri Asaduddin Owaisi

Sri P. Ashok Gajapathi Raju, Minister for Revenue, will be the Chairman of the Committee.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ ఇవ్వండి...

MADAM SPEAKER: No, I will not allow anybody. Already it is 11.45 a.m.

శ్రీ ఆర్. పాపారావు : మీరు నిన్న అందరికీ అవకాశం ఇస్తామన్నారు. ఇవ్వలేదు. కొంత మందికి మాత్రమే ఇచ్చారు. కొంత మందికి ఇచ్చి, కొంత మందికి ఇవ్వకపోవడం ఏమిటి అధ్యక్షా ?

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి : మేడమ్, ఒక్క నిమిషం. Madam Speaker, just I want to draw your attention.

MADAM SPEAKER: No, I will not allow anybody. Now let us go to Appropriation Bill.

(INTERRUPTIONS)

Tea break for ten minutes.

(The House then adjourned at 11.46 a.m. for tea break.)

(సభ తిరిగి మధ్యాహ్నం గం . 12.30 ని . లకు సమావేశమైంది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్ పెట్టాలని మినిష్టరు గారు చెప్పారు.

MR.DEPUTY SPEAKER: You please hear me. మినిష్టర్ కోసం అడుగుతున్నారు. If you stick to that, we will take up. Otherwise, we cannot take up.

శ్రీ వై.రామకృష్ణుడు : – నిన్న అంతా స్పెషల్ మెన్షన్ గూర్చి అడగడం జరిగింది. అందరికీ అవకాశం యివ్వడం జరిగింది. ఈరోజు కూడా మళ్లీ స్పెషల్ మెన్షన్ గూర్చి అడుగుతున్నారు. అది మంచిది కాదు. ఎందుకంటే ఇది కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. దీనిని గూర్చి మనం ఇన్ఫార్మల్‌గా బిఎసిలో డిస్కస్ చేశాము. నిన్నంతా ఫుల్ డే స్పెషల్ మెన్షన్ అయింది. అంటే అందరమూ ఒప్పుకున్నట్లే. నిన్న స్పెషల్ మెన్షన్ అయిన తరువాత మళ్లీ ఈ రోజు అడగటం మంచిది కాదు. అప్రాప్రియేషన్ బిల్‌ను గూర్చి మాట్లాడ వలసివుంది . ఉదయం 11 గంటల నుంచి దానిని మనం తీసుకోవలసి వుంది . రాజశేఖరరెడ్డి గారు ఇది చాలా ముఖ్యమయిన ఇష్యూ అని చెప్పారు. కనుక దానిని క్వశ్చనవర్ తరువాత తీసుకుందాము. ఇప్పటికే లేటయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– రఘు వీరా రెడ్డి గారూ వినండి, ఇందాక మీరు మా వద్ద కమిట్ అయ్యారు. అప్రాప్రియేషన్ బిల్ మీద అరగంట చొప్పున తీసుకుంటామని చెపితే అవకాశం వుంటుంది.

SRI N.RAGHUVEERA REDDY: We will abide by it.

శ్రీ వై.రామకృష్ణుడు :– స్పీకరు గారు గవర్నమెంటు తరఫున చెప్పడం జరిగింది. అప్రాప్రియేషన్ బిల్ తరువాత తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు దీనిని పోస్ట్‌పోన్ చేసి స్పెషల్ మెన్షన్ తీసుకోవడం, it is not good. Even otherwise, it is not in good practice. It is not in good spirit also. ఎందుచేతనంటే కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ . అప్రాప్రియేషన్ బిల్ డిస్కస్ చేయకుండా పోస్ట్‌పోన్ చేసుకోవడం బాగుండదు. ఇప్పటికే మనం 43 డిమాండ్స్ డిస్కస్ చేయలేదు. అప్రాప్రియేషన్ బిల్ వస్తే దానికి అడ్డు పడితే ఎలా, ఇలా అడ్డు పడటం పద్ధతి కాదు. ఉదయం వారడిగిన స్పెషల్ మెన్షన్ గూర్చి డిస్కషన్ అడిగారు. ఒప్పుకున్నాము. సమయం యిచ్చాము. అది ఒక రెండు గంటలు అవుతుంది. అప్రాప్రియేషన్ బిల్ తరువాత మీరు తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :– అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్‌కు సంబంధించి మాకు కూడా ఇన్‌ట్రస్ట్ వుంది మీరు చెప్పిన విధంగా స్టార్టింగ్ రెడ్యానాయక్ గారు , వైండింగ్ అప్ సురేష్‌రెడ్డి గారికి , మీ అందరికీ అర్థఅర్థ గంట చొప్పున మాట్లాడటానికి టైము యిస్తామన్నారు. You please allow accordingly.

శ్రీ పి.అశోక గజపతి రాజు :– అధ్యక్షా, సమస్య ఏమంటే ఒక పార్టీ కాదు. ఒకరికి యిచ్చి, ఇంకొకరికి యివ్వకుండా పోతే చాలా యిబ్బందులు వుంటాయి. నిన్న స్పెషల్ మెన్షన్స్ వినియోగించుకున్నాము. Most of our Demands have got guillotined.It is better to take up this Appropriation Bill. Deputy Speaker Sir, the issues which have not been taken up in the Demands or the Demands that have not been taken up are also the subject matter of Appropriation Bill.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, దీని గురించి మళ్లీ డిస్కషన్ పెట్టుకోవద్దు. అప్రాప్రియేషన్ బిల్‌లో మేము మాట్లాడాలి. అలా మాట్లాడే వాళ్లు సమయం తగ్గించుకుని మాట్లాడుతాము. ఒక రెండు నిముషాల చొప్పును టైము యివ్వండి. The scope of the discussion is precisely that. Let us go to Appropriation Bill.

SRI Y.RAMAKRISHNUDU: We have not changed the system. We are not supposed to change the system. We are very clear. First, let us take up the Appropriation Bill. ఫస్ట్ అప్రాప్రియేషన్ బిల్ తీసుకు రావాలి . తరువాత కావాలంటే తీసుకుందాము. కానిసిట్యుయెన్సీ పరంగా చెపుతామని అంటే నిన్నంతా టైము యివ్వడం జరిగింది. మళ్లీ యిప్పుడు యివ్వమనడం పద్ధతి కాదు. ఈ బిల్ తరువాత తీసుకోండి . మాకు అభ్యంతరం లేదు. బిల్ మీద టైమ్ ఎలకేషన్ వుంటే ఈ పార్టీకి యింత, ఆ పార్టీకి యింత అని , ఆ పార్టీ వారు ఇందరు అని మాట్లాడటం వారి వారి ఇష్టం . కానీ ఇప్పుడు దీనిని అడగడం పద్ధతి కాదు. సాంప్రదాయం కాదు. ఏ విధంగా చూసినా యిది మంచి పద్ధతి కాదు. This is going to be a bad precedent. We oppose it.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం) :– అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అందరు బిఎసిలో ఈ విషయమై కూర్చున్నపుడు వున్నారు. అన్ని పార్టీల వారు స్పెషల్ మెన్షన్ 30 వ తారీకున తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆవిధంగా అనుకోవడం జరిగింది. ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద అర్జన్సీ వుండి దాని మీద డిస్కస్ చేశారు. అందుకు గాను రెండు గంటల పైన చర్చ జరిగింది. ఇప్పుడు పూర్తిగా అప్రాప్రియేషన్ బిల్ జరగాలి. ఒక్క క్వశ్చనవర్ తప్ప, షార్ట్ డిస్కషన్స్, ఇతర విషయాలు, 74 , 304 లను పెట్టకుండా ఓన్లీ దీనిని చేయాలని కన్ఫర్మ్ చేసుకున్నాము. ముందుగా అప్రాప్రియేషన్ బిల్ తీసుకుని నడిపించండి. ఆ తరువాత ఫర్దర్‌గా మీరు ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి కట్టుబడి వుంటాము.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: (Addressing the Congress Members) Let me talk to your leader. Venkat Reddy Garu, I am talking to your leader only. Allow me.

మ 12 . 40

రాజశేఖర రెడ్డిగారు, వారి సభ్యులు స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేశారు . మాకు అవకాశం రాలేదని అడిగితే స్పీకర్‌గారు దయతో ఆంగీకరించారు . మెన్షన్ చేయడానికి సమయం ఇచ్చారు . అది అప్రాప్రియేషన్ తరువాతనా, ముందా అన్నది మన ముందున్న సమస్య . ముందు నన్ను చెప్పనివ్వండి . ఎలాగండీ నేను మీ ఇష్యూనే మాట్లాడుతున్నాను . కోపరేట్ చేయరా ? ముందా తరువాతనా అనే ఇష్యూ ఉంది . అప్రాప్రియేషన్ బిల్ తరువాత తీసుకుంటే అభ్యంతరం లేదని గవర్నమెంట్ అంటున్నది . Let us not insist upon. Immediately after the Appropriation Bills, we will give them chance. Kindly cooperate.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : డెసిషన్ మీరు తీసుకోండి . దాని తరువాత మేము తీసుకుంటాము . ఎంత 10 మంది మొత్తం ఒక్కొక్కరూ రెండు నిముషాల వంతున 20 నిముషాలలో పూర్తి చేస్తారు . ఇప్పుడు అనవసరంగా 10 నిముషాలు కాలయాపన అయింది . ఇంకొక 10 నిముషాలయితే పూర్తి అయేది . మీ డెసిషన్ మేము క్వశ్చన్ చేయడంలేదు . మీ ఇష్టం మేము ఏమీ చెప్పలేము .

MR.DEPUTY SPEAKER: Rajasekhar Reddy Garu, you are a very senior parliamentarian. The Chair always works taking into consideration the mood of the House. Immediately after the Appropriation Bills, we will take up special mentions.

All the papers included in today's agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

"A copy in each of the following Reports as required under Clause (2) of Article 151 of the Constitution of India.

i) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2000 (Commercial).
ii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2000 (Civil).
iii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2000 (Revenue Receipts).

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఈ పేపర్లు సబ్మిషన్ చేసే సందర్భంలో రిపోర్టాఫ్ హౌస్ కమిటీ ఆన్ పవర్ ట్యారిఫ్ గురించి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇంకా ప్రెజెంట్ చేయలేదు . That is yet to be presented. Let us not be in a hurry.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఈరోజు చేస్తున్నారా ?
మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చేస్తారా అంటే ఫర్దర్ ఎజెండాలో వస్తుంది .

SRI N.INDRASENA REDDY: Whenever it comes, I am on a point of order. Allow me to speak.

MR.DEPUTY SPEAKER: O.K. I will give.

శ్రీ వై. రామకృష్ణుడు : C&AG Reports are deemed to have been laid. ఇప్పటివరకు కాగ్ రిపోర్టు ఇంగ్లీషులోనే పెడుతూ వచ్చాము . మొదటిసారిగా తెలుగులో కాగ్ రిపోర్టు పెట్టడం జరిగింది . అందుకు సంబంధిత అధికారులను అభినందిస్తూ, ఈ హౌస్ కూడా అభినందనలు తెలపాలని కోరుతున్నాను .

MR.DEPUTY SPEAKER: For convenience sake, let us take up all the 9 Appropriation Bills put together. Now we are taking up Appropriation Bills.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, 9 బిల్స్ విడివిడిగా మూవ్ చేసే బదులు అన్ని కూడా ఇస్తే టైం కలిసివస్తుంది.

## ప్రభుత్వ బిల్లులు

1. **2001, ఆంధ్ర ప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఎల్.ఎ. బిల్లు 26/2001)**
2. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (2 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 27/2001)**
3. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (3 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 28/2001)**
4. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (4 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 29/2001)**
5. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (5 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 30/2001)**
6. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (6 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 31/2001)**
7. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (7 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 32/2001)**
8. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (8 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 33/2001)**
9. **2001, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (9 నెం .) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 34/2001)**

SRI Y.RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2001 ."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2001 ."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2001."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2001."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2001.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.5) Bill,2001.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.5) Bill,2001.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2001."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR.DEPUTY SPEAKER: Now, I request the Minister for Finance to move the motion for taking into consideration the nine Appropriation Bills.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2001 be taken into consideration."

"That the The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill,2001 be taken into consideration.

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2001 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2001 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now discussion on the consideration of the Bills.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, 2001 –2002 సంవత్సరానికి సంబంధించి ద్రవ్య వినియోగ బిల్లు మీద నాకు మాట్లడే అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

గత సంవత్సరం సెప్టెంబరు నెలలో ఈ ప్రభుత్వం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది . దీనివలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా మారిపోతుంది ఇతరత్రా రాష్ట్రం మొత్తం మీద అభివృద్ధి పెరిగిపోతుంది రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుపడడానికి ఇది గాయత్రీమంత్రం అనేవిధంగా పెద్దఎత్తున ప్రచారం చేయడం జరిగింది . ఆరు నెలలు జరగక ముంటే జీరో బేస్డ్ బడ్జెట్ చతికిలబడిపోయింది . ఈ సంవత్సరం బడ్జెట్ మాత్రం జిరో బేస్డ్గా ప్రవేశ పెట్టలేదు . దీనిని జిరో బేస్ బడ్జెట్ అనుకోవాలో ఇరే బడ్జెట్ అనుకోవాలో లేక జీరో బేస్డ్ బడ్జెట్ ఎందుకు ప్రవేశపెట్టలేదో వారు చెప్పిన గొప్పలు ఎక్కడకుపోయాయని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . గత సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఈ రాష్ట్రంలో నాకు తెలిసినంతవరకు ఎటువంటి అభివృద్ధి జరగకుండా పోయిందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . ఏ

డిపార్ట్‌మెంట్ కు కేటాయించిన బడ్జెట్ ఎలోకేషన్ కూడా పూర్తిగా ఖర్చు కాలేదు . అని శాఖలకు కోతలు విధించి పొదుపు అనేపేరుతో ఈ రు 1800 కోట్లు పొదుపు చేసి తద్వారా పెండింగ్ బిల్స్ పేమెంట్ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను . ఇది ఎంతవరకు వాస్తవమో ఒకసారి చెప్పాల్సిన అవసరం ఉంది . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దిగిజారిపోయిందంటే, రాబడుల లోటు, రెవిన్యూ లోటు, ప్రణాళిక లోటు, గతంలో అంతా లోటు తప్ప మిగులు లేదు . ఏ మాత్రమూ అభివృద్ధి కనిపించడంలేదు . ఒకసారి ఆర్థికపరిస్థితి మనం చూస్తే , ఈ ప్రభుత్వం తెచ్చిన అప్పులను పరిశీలించితే తెలిసిపోతుంది . 1990 -91 లో రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పు రు 6815 కోట్లు . అదే 1994-95 లో రు 13 వేల కోట్లు . చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఆ సీట్లో కూర్చున్న తరువాత 4 సంవత్సరాల నుండీ .....

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am on a point of order.

MR.DEPUTY SPEAKER: What is your point of order?

SRI P.ASHOKGAJAPATHI RAJU: I draw your attention to Rule 137(4). It says that the Debate on an Appropriation Bill shall be restricted to matters of public importance or administrative policy implied in the Grants covered by the Bill which have not already been raised while the relevant Demands for Grants were under consideration. On this point, I would like to draw your attention to Page 724 of Kaul and Shakdher with regard to scope of discussion. It is as follows.

"The debate on an Appropriation Bill is restricted to matters of public importance or administrative policy implied in the Grants covered by the Bill and which have not already been raised while the relevant demands for grants were under discussion. The various points that have been discussed at length during the course of the Debates relating to various Demands for Grants cannot be the subject matter of discussion for the Appropriation Bill. Subjects on which Cut Motions were moved and negatived during the discussion on Demands for Grants are not permitted to be discussed again during the discussion on Appropriation Bill."

Whatever he has said has already been said in this August House during the General Discussion. All past issues have already been discussed. There is nothing new over here. The scope of discussion does not permit. నేను తమరి ద్వారా గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను . తమరు ఏది సెలవిస్తే అదే జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మ.12.50

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, ఈ సారి ఒక్క అగ్రికల్చర్ డిమాండ్‌పైతప్ప మిగతా డిమాండ్లు అన్నీ గిలెటిన్ అయిపోవడం వల్ల వాటిపై చర్చ జరగలేదు. ఈ డిమాండ్లన్నిటి మీద చర్చించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం తగినంత సమయం కేటాయించకుండా, అసెంబ్లీ సమావేశాలను పొడిగించకపోవడంవల్లనే చర్చ జరగలేదు. అందుకనే ఇవన్నీ చెప్పవలసిన అవసరం వుంది. ఇది ద్రవ్య వినియోగ బిల్లు.

SRI Y. RAMAKRISHNUDU: I am not preventing him from speaking. అసెంబ్లీ సమావేశాలను పొడిగించినా, 31 లోపలనే ఈ డిమాండ్లు అన్నీ పూర్తి కావాలి, 31వ తేదీన అప్రాప్రియేషన్ బిల్లు రావాలి. 18 రోజులు సమయాన్ని ఉపయోగించుకోకుండా, వేరే దానికి ఉపయోగించుకుని టైమ్ ఎక్స్‌టెన్షన్ కావాలంటే it is not for Demands and Supplementary Grants It may be for something else.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా వుందో మీద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాలి. 1990-91లో రు.6815.00 కోట్లు మేరకు వున్న అప్పులు ఈ రోజు రు.40,856.00 కోట్లకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో వారు

చెప్పింది కూడా కలుపుకుంటే చేరుతున్నాయి. ఏ రాష్ట్రమైతే రు.35000 కోట్ల అప్పులను దాటుతుందో, అక్కడ ఆర్థిక ఎమర్జెన్సీ తీసుకురావాలి, తీసుకురావలసిన పరిస్థితులు వుంటాయని ఆర్థిక నిపుణులు చెబుతూ వున్నారు. రు.40,856 కోట్ల అప్పు చేసిన విషయాన్ని మేము మీ దృష్టికి, మీ ద్వారా ప్రజల దృష్టికి తీసుకువస్తుంటే, రెవిన్యూ మంత్రిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి మాట్లాడారు. మేము మాట్లాడితే ఈ పరిస్థితి అంతా ప్రజలకు తెలుస్తుంది, వీరి నిర్వాకమంతా తెలిసిపోతుందనే భయంతో అట్లా మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు.

2001 నాటికి మన జనాభా 7.50 కోట్లు. సుమారు రు.8000 అప్పు ప్రతి ఒక్కరికీ వస్తుంది. ఇంత అప్పు చేసి ఈ ప్రభుత్వం మేము బాగా పనిచేస్తామని చెప్పుకుంటుంటే, ఏ విధంగా పనిచేస్తున్నదో చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది, దివాళా తీసింది. ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేసే పరిస్థితిలో లేదు. ఏమైనా ఒక పని చేయాలంటే అప్పు చేయాలి. ఉదయం లేస్తూనే ప్రభుత్వం ఏ పని మొదలు పెట్టాలన్నా అప్పు కావాలి. అప్పు చేస్తేనే పని చేసే పరిస్థితి, జీతాలు ఇచ్చే పరిస్థితి, ఈ రాష్ట్ర ప్రభుత్వంలో వుంది. ఇదేనా సమర్థ పరిపాలనను ఇచ్చే ప్రభుత్వం పని తీరని అడుగుతున్నాను.

దీనికి తార్కాణంగా ఒకటి అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం రు.8991 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని చెబుతున్నారు. ఈవాళ ఈ ద్రవ్యవినియోగ బిల్లులో దానికి ఆమోదం తీసుకోబోతున్నారు. ఈ రు.8891 కోట్లలో రాష్ట్ర వనరుల నుంచి ఎంత ఆదాయం వచ్చింది? రు.562 కోట్లు మాత్రమే. మిగతాది అంతా కూడా అప్పు తెచ్చి అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఇదేనా మీ ప్రభుత్వం యొక్క పని తీరని నేను అడుగుతున్నాను. దీనిని బట్టి నాకు, వచ్చే సంవత్సరం మనకు అభివృద్ధి జరుగుతుందనే నమ్మకం లేకుండా పోతోంది.

నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ ద్రవ్య వినియోగ బిల్లు మొత్తం రు26566 కోట్ల 91 లక్షల 28,000 ఖర్చు పెట్టడానికి ఆమోదం అడుగుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ డబ్బు ఖర్చు పెడతారని కాని, డిపార్ట్‌మెంట్స్ వారీగా ఏ పనికి ఎంత కేటాయించారో అది ఖర్చు పెడతారని కాని విశ్వాసం, నమ్మకం నాకు లేదు. మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను, ప్రజలకూ తెలియజేస్తున్నాను. ఎందుకంటే, గత సంవత్సరం చేసిన కేటాయింపులను మీరు ఖర్చు పెట్టారా అని అడుగుతున్నాను. గత సంవత్సరం మీరు డిపార్ట్‌మెంట్ వారీగా కేటాయించిన డబ్బులలో కనీసం సగభాగమైనా ఖర్చు పెట్టారా అని అడుగుతున్నాను. ఉదాహరణకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను తీసుకుంటే, గత సంవత్సరం కేటాయించిన డబ్బులలో కనీసం 3 శాతం, 4 శాతం కూడా అభివృద్ధికి వారు ఖర్చు పెట్టలేదు. ఎందుకంటే, ద్రవ్య వినియోగ బిల్లులో ఒకటి చెబుతారు. మేము ఈ సంవత్సరం మంచి నీటికి రు.2333 కోట్లను ఖర్చు పెడతామని చెబుతున్నారు. ఖర్చు పెడతారా? ఇది పొరపాటున కూడా ఖర్చు పెట్టరు.

ఎంతో గొప్పలు చెప్పుకుని లబ్ధి పొందడానికి మంచి నీటికి ఇంత డబ్బు ఇస్తామని అంటున్నారు తప్ప, అది ఖర్చు పెట్టే ఉద్దేశ్యం, అలవాటూ ఈ ప్రభుత్వానికి లేదు. గత సంవత్సరం రు.1894 కోట్లు ఖర్చు పెడతామని చెప్పి ఎలొకేట్ చేసారు. అందులో 50 శాతం ఖర్చు పెట్టారా అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మంచి నీటికి ఇచ్చిన డబ్బులను కూడా వేరే కార్యక్రమాలకు వాడుకున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మీద్వారా తెలియజేస్తున్నాను. అందువల్ల శాఖవారీగా ఎలొకేషన్ చేసిన డబ్బులను ఖర్చు పెట్టకపోవడమనేది మీ అలవాటు. దానికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. మనందరి మీదా గురుతర బాధ్యత వున్నది, ప్రభుత్వాల మీద కూడా గురుతర బాధ్యత వుంది.

తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పారు. మేము ఎస్.సి., ఎస్.టి., బి.సి., వికలాంగుల, మైనారిటీల సంక్షేమానికి ఎన్నో రకాలైన పథకాలను తీసుకొస్తున్నాము, తద్వారా ఆ వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఒకసారి పరిశీలించినట్లయితే, ఏ మాత్రం కూడా ఖర్చు పెట్టలేదనే విషయాన్న మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు సమాజంలో బాగా వెనుకబడిన వర్గాలు ఎస్.సి.లు, ఎస్.టి.లు. విద్యారంగంలో కాని, అస్పృశ్యతా నివారణలో కాని, అంటరానితనంలో కాని, సామాజికంగా, సాంఘికంగా, రాజకీయంగా అట్టడుగున వున్న వర్గాల వారి అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో గొప్పలు చెప్పింది. అందులో కనీసం 10% కూడా చేసే పరిస్థితి లేదు. గత ఎన్నికలకు ముందు చెప్పినవి, ఆ ఎన్నికలు జరిగిన తరువాత చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు చెప్పారు. హరిజనులను ముందుకు తీసుకువెళ్లడానికి, వారిని అభివృద్ధి చేయడానికి, మిగతా వర్గాలతో సమానంగా తీసుకు రావడానికి 'ముందడుగు' పథకాన్ని ప్రవేశపెడుతున్నాను, తద్వారా వారి కష్టాలన్నీ పోతాయని చెప్పారు.

ఎస్.టి.లకు చెప్పారు, దళితులకు చెప్పారు, వారిలో చైతన్యం తీసుకువస్తామని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తాము, రాజకీయంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బి.సి.లకు ఆదరణ పథకం గురించి చెప్పారు. మహిళలకు దీపం పథకం గురించి చెప్పారు. మైనారిటీలకు రోషిణి పథకం గురించి చెప్పారు. బాలికలకు బాలికా సంరక్షణ పథకం గురించి చెప్పారు. వారు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి తప్ప ఏ మాత్రమూ కూడా గత సంవత్సరం న్నర నుంచి డబ్బు ఖర్చు పెట్టలేదు. ఈవాళ దళితులలో అక్షరాస్యతా శాతం చూస్తే, మన రాష్ట్ర అక్షరాస్యతా శాతం కంటె 12 శాతం తక్కువ. గిరిజనులను చూస్తే, 44 శాతం. మహిళలలో 8 శాతం వుంది. అక్షరాస్యతా శాతంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి విషయంలో ఇతోధికమైన నిధులను ఇచ్చి, వారిని మిగతా వారితోపాటుగా తీసుకురావలసిన అవసరం వుంది.

అందుకనే 1960 లో అప్పుడున్న ప్రభుత్వాలు డిపార్ట్‌మెంట్ వారీగా కేటాయించడం జరిగింది. 15 శాతం దళితులకు, గిరిజనులకు 6 శాతం, వికలాంగులకు 10 శాతం కేటాయించాలని, మహిళలకు ఇప్పుడు 33 శాతం వుండాలని ఒక పద్ధతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోజు రాజ్యాంగ బద్ధంగా వీరికి కేటాయింపులు జరిగితే తప్ప అభివృద్ధి జరగదు, కనీసం జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో కేటాయించాలని ఆ రోజు నిర్ణయం తీసుకున్నారు. 1970-79లో అన్నీ శాఖల వారీగా కేటాయించే ప్రయత్నాలు చేసారు. ఇవి వారికి సక్రమంగా అమలు కావాలని స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధికి కాని, మంచి నీటి విషయంలో కాని – ఈ విధంగా అభివృద్ధి చేస్తేనే తప్ప మిగతా వారితో సమానంగా అభివృద్ధి కాలేరని ఒక ప్రత్యేక అంశ ప్రణాళికను తీసుకొచ్చారు.

1984లో, ఈ రాష్ట్రంలో ఒక స్టేట్ లెవెల్ కమిటీని ఏర్పాటు చేసారు. ఆ కమిటీకి ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ చీఫ్ సెక్రటరీ ఛైర్మన్‌గా, ఆర్థిక ప్రణాళిక శాఖ, సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శులు సభ్యులుగా వుంటారు. బడ్జెట్ సమావేశాల కంటె ముందు, శాఖల వారీగా కేటాయించిన డబ్బును ఆ కమిటీ పరిశీలించి, అందులో 15 శాతం దళితులకు, 6 శాతం ఎస్.టి.లకు, అదే విధంగా మహిళలకు ఇవ్వవలసిన ప్రాతిపదికన వారికి, ఇస్తున్నామా, లేదా అనే విషయాన్ని పరిశీలించి, ఆ విధంగా డబ్బును ఇయర్‌మార్క్ చేసి, వారి అభివృద్ధికి కేటాయించేలా చర్యలను తీసుకోవడం జరిగింది.
మ.1.00

ఈ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, వారు ఇచ్చిన రిపోర్ట్‌లు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ దళితులకు సంబంధించి గిరిజనులకు సంబంధించి ఎంత అనేది తమ ద్వారా రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురాదలచాను. ప్రభుత్వం వారికి ఎంతయినా న్యాయం చేయవలసిన అవసరం ఉంది. 8వ పంచవర్ష ప్రణాళిక, 9వ పంచవర్ష ప్రణాళికలో సోషల్ వెల్ఫేర్ డిమాండ్ పర్‌ఫార్మెన్స్ చూసినట్లయితే తెలుస్తుంది. ఆర్థిక శాఖామాత్యులు ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. వారు మాట్లాడేటప్పుడు

ఈ విషయాలను చెప్పాలని కూడా కోరుతున్నాను. 1994-95 రాష్ట్ర ప్రణాళికలో రు.2,170 కోట్లలో స్పెషల్ కాంపొనెంట్‌కు రు.256 కోట్లు కేటాయించారు. అందులో ఎంత ఖర్చు పెట్టారంటే 84 శాతం మాత్రమే. అంటే షుమారు రు.215 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం ఉందాఅని , దళితుల విషయంలో చెప్పిన మాటలకు న్యాయం చేస్తున్నారాఅనేది ఆలోచించాలి. 1995-96 బడ్జట్‌లో రు. 2,798 కోట్లయితే, రు.300 కోట్లు కేటాయించారు. వాస్తవంగా ఇది 11 శాతం మాత్రమే. 15 శాతం ఇవ్వాలి, ఇవ్వలేదు. రు.300 కోట్లు కేటాయించి రు.267 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇది 88 శాతం మాత్రమే.

1996-97 చూసినట్లయితే, ప్రణాళికలో రు.2,773 కోట్లయితే, దళితులకు కేటాయించింది రు.232 కోట్లు మాత్రమే. అంటే 8.39 శాతం . అయితే 15 శాతం కేటాయించాలి. ఖర్చు పెట్టింది రు.227 కోట్లు ఖర్చు పెట్టారు. అది పూర్తిగా ఖర్చు చేయలేదు. 1997-98 చూస్తే, రు. 3,585 ప్రణాళిక బడ్జట్ అయితే, దాదాపు 10 శాతం అంటే రు.339 కోట్లు మాత్రమే కేటాయించారు. ఖర్చు పెట్టింది రు.213 కోట్లు మాత్రమే. కనీసం సగం కూడా ఖర్చు పెట్టలేదు. మొత్తం 15 శాతంలో సగం కూడా ఖర్చు చేయలేదు. 6 శాతం మాత్రమే ఖర్చు చేశారు. 1998-99 చూసినట్లయితే రు.4,678 కోట్లు బడ్జట్ అయితే, రు.10 కోట్లు మాత్రమే ఆ సంవత్సరానికి కేటాయించారు. 15 శాతం కేటాయించలేదు. కానీ ఎన్నికల సమయం అనే ఉద్దేశ్యంతో అంతా ఖర్చు పెట్టారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులకు కనీసం 6 నుండి 7 శాతం కన్నా ఎక్కువ ఇవ్వలేదు. 15 శాతం ఇచ్చే సంధర్భంలో కూడా. 1999-2000 బడ్జట్‌లో రు.5,479 కోట్లు అయితే, కేటాయించింది రు. 545 కోట్లు అంటే, 9.98 శాతం, ఖర్చు పెట్టింది రు.189 కోట్లు. 34 శాతం కేటాయించిన దానిలో ఖర్చుపెట్టిన శాతం 15 మాత్రమే.

గత సంవత్సరం 2001 బడ్జట్‌లో రు.8,228.12 కోట్లు, 15 శాతం కేటాయిస్తే, రు.1200, రు.1300 కోట్లు స్పెషల్ కాంపొనెంట్ క్రింద కేటాయించారు. అటువంటిది రు. 217కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది ఎంత అన్యాయమో చూడవలసిందిగా కోరుతున్నాను. మూడు శాతం మాత్రమే. ఇది కూడా ఖర్చు పెట్టారా అంటే రు.2.64 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. సిగ్గుపడవలసిన విషయం, ఎంత అన్యాయమో చూడమంటున్నాను. దళితులకు మేలు చేస్తాము, వారిని అభివృద్ధి చేస్తామని మాటలు చెప్పడం కాదు. ఇంత అన్యాయమా? ఈ రాష్ట్రంలో షుమారు1.50 కోట్లమంది దళితులకు అన్యాయం చేసినట్లు కాదా? ఈనాడు దళిత విద్యార్థులు హస్టల్స్‌లో స్కాలర్‌షిప్స్ లేక, బట్టలు, సబ్బులు లేక ఎంతో ఇబ్బందిపాలవుతున్నారు. ఇది పూర్తిగా అన్యాయం .

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కాకుండా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు కుడా ఎస్.సి వెల్ఫేర్‌కి కేటాయించకుండా, వేరే పనులకు వాడుతున్నారంటే ఈ రాష్ట్రంలో ఉండే దళితులు ఏ విధంగా క్షమిస్తారని అడుగుతున్నాను. తమరు ప్రభుత్వానికి ఒకసారి డైరెక్షన్ ఇవ్వండని కోరుతున్నాను. అన్యాయం జరుగుతోంది. రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. ఎస్.సి కార్పొరేషన్‌కి కేంద్ర ప్రభుత్వం 1999-2000 సంవత్సరంలో రు.42.66 కోట్లు ఇచ్చింది. 2000-01 సంవత్సరంలో రు.18.61 కోట్లు ఇచ్చింది. వారి ఆర్థికాభివృద్ధిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో రు.61.26 లక్షలు ఇస్తే, ఈ డబ్బంతా వేరే పనులకు వాడడం జరిగింది. వారి జీతాలు ఇచ్చారేమో నాకు తెలియదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది వీరు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. రిలీజు చేయలేదు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ చూసినట్లయితే కాలేజ్ పిల్లలకు 1999-2000 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రు.36.61 కోట్లు ఇచ్చింది. 2000-01 సంవత్సరానికి రు.30.99కోట్లు మొత్తం రు.67.65 కోట్లు అయితే ఒక్క రూపాయి కూడా రిలీజు చేయలేదు. మొత్తం వేరే పనులకు ఈ ప్రభుత్వం వాడుకుంది. ఇదేకాకుండా, ప్రీమ్యాట్రిక్ కొరకు రు.20.00 కోట్లు ప్రభుత్వం విడుదల చేయవలసిన అవసరం ఉంది. రెండవ తరగతి నుండి 10వ తరగతి పిల్లలకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్ డబ్బులు ఈ

ప్రభుత్వం రిలీజు చేయలేదు. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రు.1.54 కోట్లు, రాష్ట్ర వాటా రు. 3 కోట్లు మొత్తం రు.4.54 కోట్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా రిలీజు చేయకుండా కులాంతర వివాహాలను పూర్తిగా అవసరంలేదనే విధంగా ఈ ప్రభుత్వం నడుస్తోంది. అంటే, వీరికి దళితుల మీద ఎంత కపట ప్రేమ ఉందో , ఎన్ని రోజులు వీరిని మోసం చేస్తారో అని తమ ద్వారా చెబుతున్నాను. వీరు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రు.1.50 కోట్లు కూడా వాడుకున్నారంటే నిజంగా సిగ్గుపడాలి. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం కేంద్ర ప్రభుత్వం రు.5.25 కోట్లు ఇస్తే ఆ డబ్బు రెసిడెన్షియల్ స్కూల్స్‌కి విడుదల చేయలేదు. 2000-01 సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం రు.31.57 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి ఖర్చు పెట్టింది మాత్రం రు.5.86 కోట్లు.

మ. 1.10

అంటే పిల్లలు కాంపటీటీవ్ ఎగ్జామ్స్‌లో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2.10 లక్షలు ఇవ్వగా అందు ఒక్క రూపాయి కుడా రిలీజ్ చేయలేదు. అగ్రవర్ణాల వారు దళితులపై అత్యాచారాలు జరిపితే అత్యాచారాలకు గురైన వారిని ఆదుకోడానికి గాను కేంద్ర ప్రభుత్వం డబ్బుఇస్తే ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. దళితులకు కేటాయించిన సొమ్ములో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా బడ్జెటులో ద్రవ్యవినియోగ బిల్లులో వంద కోట్లు ఖర్చు చేస్తున్నామని చెపుతున్నారు. ఖర్చు చేయడానికి సభ అనుమతి పొందుతూ, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం అన్యాయం కాదా అని అడుగుతున్నాను. గిరిజనులకు కేటాయించిన డబ్బు గత రెండు సంవత్సరాల నుండి ఖర్చు చేయడం లేదు. 1999-2000 సంవత్సరంలో ప్లాన్‌లో ఎస్.టి. లకు రూ. 126 కోట్లు కేటాయించి అందు కేవలం రూ. 60 కోట్లను మాత్రమే రిలీజ్ చేశారు. 2000-2001 సంవత్సరంలో ప్లాన్ బడ్జెటులో రూ. 216 కోట్లు కేటాయించి అందు కేవలం రూ. 70 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన సొమ్ముని ఖర్చు చేయలేదు. ట్రైబల్ సబ్ ప్లాన్‌లో రూ. 6 కోట్లు విడుదల చేయాలి. బడ్జెటులో మూడు శాతం పెట్టారు. అది కూడా ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు 1999-2000 సంవత్సరంలో రూ. 152.00 కోట్లు ఇవ్వగా అందు రూ. 33 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. 2000-2001వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల గురించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద 1999-2001 మధ్యలో రూ. 50 కోట్లు రిలీజ్ చేసింది. ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ పథకాలకు ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయకుండా వేరే పథకాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం డైవర్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం దళితులకు, గిరిజనులకు బలహీన వర్గాలకు కేటాయించిన డబ్బుని సైతం రాష్ట్ర ప్రభుత్వం రిలేజ్ చేయకపోవడం శోచనీయమని తెలియజేస్తున్నాను. దళితులకు, గిరిజనులకు ఈ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తోందని తెలియజేస్తున్నాను. హౌస్ సైట్స్ విషయంలో 1999-2000 సంవత్సరంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రూ. 42 కోట్లు ఖర్చు చేసింది. 2000-2001వ సంవత్సరంలో ఒక్క రూపాయికూడా ఖర్చు చేయలేదు. ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. గిరిజన హామ్‌లెట్స్ ఎలక్ట్రిఫికేషన్ గురించి 2000-2001వ సంవత్సరానికి గాను రూ. 92.35 లక్షలు ఇస్తే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. పథకానికిచ్చిన డబ్బుని రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు మళ్లించింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఇంటర్వ్యూలు నిర్వహించలేదు. గత సంవత్సరం నుండి ఒక్క గిరిజన, దళిత చదువుకొన్న వృత్తి పని చేసే వారికి ఇంటర్వ్యూలు నిర్వహించలేకపోయింది. ఈ పథకం క్రింద ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు. పూర్తిగా అభివృద్ధి దళితుల్లో, గిరిజనుల్లో నిలిచిపోయిందని తెలియజేస్తున్నాను. కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్, జీవన్‌ధారా వెల్స్ పథకాన్ని గత మూడు సంవత్సరాల నుండి నిలిపి వేశారు. ఈ సభలో ఉన్న 62 మంది ఎస్.సి. ఎస్.టి. ఎమ్.ఎల్.ఏ. లకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఈ విషయాలపైన స్పందించకపోతే మన తోటి సోదరులు మనల్ని క్షమించరు. ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి తీసుకు చ్చి దళితులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు అయినా కేటాయించకపోతే ఎట్లా ? ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని తోటి శాసనసభ్యులను కోరుతున్నాను. బావులు ఇప్పిస్తామని చెప్పి ధరఖాస్తులు తీసుకొని రూ. 5 వందలు వసూలు చేసుకొంటున్నారు. ఒక్క బావి కూడా ఇవ్వడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముగించండి. ఇంకా మీకు 5 నిమిషాల టైమే ఇస్తాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- ఈ రోజు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ల్లో 40 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకొన్నారు. వారికి ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. 2లక్షల45వేల ఉద్యోగాల ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం బ్యాన్‌ని విధించింది. దీని ద్వారా ఎస్.సి. ఎస్.టి. బి.సి., మరియు మైనారిటీ లకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగ బద్ధముగా ఇవ్వాల్సిన బ్యాక్‌లాగ్ పోస్టులను ఈ ప్రభుత్వం భర్తీ చేయకుండా పోతోంది. కాంట్రాక్ట్ బేసిస్ పై లెక్చరర్స్‌ని, డాక్టర్లను, టీచర్లను భర్తీ చేస్తున్నారు. దీని వల్ల ఎస్.సి. ఎస్.టి. బి.సి., మరియు మైనారిటీ లకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీలను భర్తీ చేయాల్సినదిగా ప్రభుత్వాన్ని ఆదేశించాల్సినదిగా మిమ్మల్ని కోరుతున్నాను. యూనివర్శిటీలో వందలాది ఎస్.సి. ఎస్.టి మరియు బి.సి. ల వేకెన్సీలు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాల్సినదిగా కోరుతున్నాను. దేవాదాయ శాఖలో ని టి.టి.డి., అన్నవరం, ద్వారకాతిరుమల, కనకదుర్గ టెంపుల్స్ లో బ్యాక్‌లాగ్ వేకెన్సీలు చాలా ఉన్నాయి. వాటిని బర్తీ చేయాలని కోరుతున్నాను. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి సమాచారం నా దగ్గర ఉంది. ఇప్పుడు చెప్పాలంటే సమయం లేదు. 1220 ఎయిడెడ్ కాలేజీల్లో 8,120 పోస్టులు ఉంటే అందు 801 ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. వీటిలో 150 బర్తీ చేశారు. ప్రాంతాల వారిగా చూస్తే ఆంధ్రాలో 394, రాయలసీమలో 74, తెలంగాణాలో157 మొత్తం 625 బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. వీటన్నిటినీ బర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డిపార్ట్‌మెంట్స్‌లో ప్రమోషన్ విషయాన్ని పరిశీలించినట్లయితే, 1961లో జారీ చేసిన జి.ఓ.ఎమ్.ఎస్. నెం.559 ప్రకారంగా రెవెన్యూ, కమర్షియల్ ట్యాక్సెస్, కో-ఆపరేషన్ శాఖల్లో ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ పాటించాలని స్పష్టముగా ఉంది. కానీ వీటిలో ప్రమోషన్స్ చేసేప్పుడు ఎస్.సి. ఎస్.టి. లకు ఇవ్వడం లేదు. ప్రస్తుతం అసలు రిక్రూట్‌మెంటే లేదు కాబట్టి ప్రమోషన్స్ వచ్చే పరిస్థితులు లేవని తెలియజేస్తున్నాను. నలుగురికి న్యాయం చేయదగ్గ ఫోకల్ పాయింట్స్‌లొ కూడా ఈ ఎస్.సి. ఎస్.టి. లను వేయడం లేదు. అంటరాని తనం దృష్టితో హరిజన, గిరిజనులను చుస్తున్నారు.

మ.1.20

అధ్యక్షా, ఇదే కాకుండా మరొకటి మనవి చేస్తాను. అసెంబ్లీలో, లోక్‌సభలో 2025 నాటికి సీట్లు పెంచుతామంటున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీలో, లోక్ సభలో సీట్లు ఎస్‌సి, ఎస్‌టి లకు పెంచాలి. తగిన చర్య తీసుకోవాలని, సిఫార్సు చేయాలని కోరుతున్నాను. అలాగే రాజ్యసభలో కూడా ఎస్‌సి, ఎస్‌టి లకు రిజర్వేషను ఎందుకు ఇవ్వలేదు? ఆ విధంగా కల్పించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో మార్కెట్ కమిటీలు 1500 ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి లకు ఆ కమిటీ ఛైర్మన్ రిజర్వేషను కల్పించాలి. అలాగే దేవాదాయ కమిటీలలో ఎస్‌సి, ఎస్‌టి లకు ఛైర్మన్ పోస్టులకు రిజర్వేషను చేయాలి. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సొసైటీ ప్రెసిడెంట్లు పోస్టులలో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషను కల్పించాలి. నిన్న మా నాయకులు అన్నారు, రాష్ట్రంలో 13,740 బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. వెంటనే వాటిని భర్తీ చేయాలి. ఎస్‌సి, ఎస్‌టి లకు అన్యాయం చేస్తున్నారు. ఇవి రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కు. న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అలాగే ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ లలో ఎస్‌సి, ఎస్‌టిలకు మంచి స్థానాలలో పోస్టింగు ఇవ్వడం లేదు. లూప్‌లైన్సులో పడేస్తున్నారు. పదిమందికి సేవ చేసే ఫోకల్ పాయింట్సులో ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనరు, డైరెక్టరు, జిల్లా కలెక్టరు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వంటి పోస్టులలో అవకాశం కల్పించాలి. మంచి పోస్టులు ఇవ్వాలి. అలాగే, ఎస్‌సి, ఎస్‌టిల పేరు మీద ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లు కొందరు బోగస్ సర్టిఫికెట్సు తీసుకుని అధికారంలో ఉన్నారు. పెత్తనం చెలాయిస్తున్నారు. గౌరవ సభ్యులు కొంత ఇన్ఫర్మేషను ఇచ్చారు. అటువంటి వాళ్ల మీద ఎంక్వయిరీ వేయించి, ఎస్‌సి, ఎస్‌టి లకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఈ వివరాలు మీకు పంపిస్తున్నాను. దయచేసి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

బ్యాక్‌లాగ్సు గురించి చెప్పాను. విశాఖపట్నం జిల్లాలో 471, హైదరాబాదులో 174, రంగారెడ్డిలో 160, టిటిడిలో 244 ఎస్‌టిలు, ఎస్‌వి యూనివర్సిటీలో 78, చిత్తూరు జిల్లాలో 122 ఉన్నాయి. ఈ విధంగా అన్ని జిల్లాలలో బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. వెంటనే వీటిని భర్తీ చేయడానికి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఒక విషయం. ఎస్‌సి, ఎస్‌టి లెజిస్లేచర్ కమిటీలున్నాయి. ఇవి ఇచ్చిన రిపోర్ట్సుపైన ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? జిల్లాలకు కమిటీల ద్వారా వెళ్లినపుడు ఎందుకు బ్యాక్‌లాగ్సు పూర్తి చేయలేదంటే ఫైనాన్సు డిపార్టుమెంటు క్లియరెన్సు లేదని, ప్రభుత్వం క్లియరెన్సు లేదని అంటున్నారు. మరి ఎందుకు వీటిని భర్తీ చేయడం లేదు? పెండింగు ఎందుకున్నాయి? ఇది నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం చేయడం కాదా? చదువుకున్న వారికి అన్యాయం చేయడం కాదా?

గత సంవత్సరం బిసిలకు మార్జిన్ మనీ గాని,సబ్సిడీగాని ఒక్క రూపాయి ఇవ్వలేదు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. ఒక్కరికి కూడా ఒక్క స్కీము గ్రౌండు కాలేదు. అలాగే విమెన్ వెల్ఫేర్ ఐసిడిఎస్ ప్రోగ్రామ్సు గాని, పోషకాహారం సప్లయి గాని చేయడం లేదు. అంగన్‌వాడీ టీచర్సు జీతాలు పెంచడం లేదు. సెంటర్సు నడుపుకోడానికి కిరాయి కూడా ఇవ్వడం లేదు. తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీపం పథకం ఎక్కడుంది? ప్రభుత్వం వారికి నచ్చిన వారికి కేటాయిస్తున్నారు, నచ్చని వారికి కేటాయించడం లేదు. ఒక్కొక్క డిపార్టుమెంటు గురించి ఒక్కొక్క పాయింటు చెబుతాను.

నీటి పారుదల విషయంలో తెలంగాణాకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. అందువల్లనే తెలంగాణా ప్రాంతంలో తీవ్రవాదం ఉంది. ఆంధ్రప్రాంతంలో ఎందుకు తీవ్రవాదం లేదు? అక్కడ సస్యశ్యామలంగా ఉంది. ఆ ప్రాంతం అభివృద్ధి అవుతోందని నాకు బాధ లేదు. తేడా చెబుతున్నాను. ఈ వేళ మా శాసనసభ్యులకు ఒక ఆలోచన వచ్చింది తెలంగాణా విషయంలో. ప్రత్యేక తెలంగాణా అయితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ప్రజలు ఆలోచిస్తున్నారు. ఉద్యమించడానికి తయారవుతున్నారు. దయచేసి ప్రభుత్వం ఆలోచించాలి. ఎన్నికల ముందు చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో తిరుగుబాటు చేసే రోజు వచ్చింది. ఉదాహరణకు ఎస్‌ఆర్‌ఎస్‌పి ఫస్టు ఫేజు పూర్తి కాలేదు. సెకండ్ ఫేజ్ కు 1996లో శంకుస్థాపన చేసినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇది 3 జిల్లాలకు సంబంధించింది. మరి దీనికి నిధులు ఎప్పుడిస్తారు? స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లయినా ఎస్‌అర్‌ఎస్‌పి పూర్తి కాలేదు.

ఎలక్ట్రిసిటీ విషయంలో రాష్ట్రంలో 4 లక్షల సి– ఫారమ్సు పెండింగు ఉన్నాయి. 2 లక్షల 33 వేల మంది డబ్బు కట్టేరు. పోల్సు, వైరు లేదు. తెలంగాణాలో పూర్తిగా పెండింగు ఉంది. మంచినీటి పథకాల విషయానికొస్తే ఒక పథకం జరగలేదు. బోరువెల్సు రిపేరు లేదు. వేసుకుందామంటే కొత్త బోర్లపై బ్యాను ఉంది. చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆ 2 లక్షల 30 వేల మందికి కేటాయించండి. మా జిల్లాలో రూ.8 కోట్లు పెండింగు ఉంది . ముఖ్యమంత్రి పథకం సిఎంఇపై ఉంది. ఎవరికీ డబ్బు కేటాయించలేదు, బ్యాంక్సులో డిపాజిట్సు చేసుకున్నారు వాళ్లు. డ్వాక్రాకు మ్యాచింగ్ గ్రాంట్సు ఇవ్వడం లేదు. బ్యాంకులలో డబ్బు కట్టి వాడుకుంటున్నారు. వారికి న్యాయం చేయాలి.

అదే విధంగా రోడ్సు, భవనాల విషయానికి వస్తే, నాబార్డు నుంచి, ప్రపంచ బ్యాంకు నుంచి వందల, వేల కోట్ల రూపాయలు అప్పు తెస్తున్నారు. ముఖ్యమంత్రి గారు వారికి నచ్చిన నియోజకవర్గాలకు పెడుతున్నారు తప్ప, మా ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఇవ్వడం లేదు. కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండు ఈర్ష్యతోటి, అక్కసుతోటీ నిలిపివేశారు. కేంద్రం నుంచి మాత్రం ఒక్కొక్క ఎంపి 2 నుంచి 4 కోట్ల రూపాయల వరకూ తెచ్చుకుంటున్నారు. అక్కడొక పద్ధతి ఇక్కడొక పద్ధతినా? మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడినవారమే. మాకు బాధ్యత లేదా? ఈ నాబార్డు, వరల్డు బ్యాంకు డబ్బు ఏమైనా మా శాసనసభ్యులకు కూడా ఇస్తారా? ఈ నిధులు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, పాలకపక్ష ఎమ్మెల్యేలు అనే తేడా లేకుండా న్యాయంగా ఇవ్వవలసిన వారికి ఇవ్వవలసిన బాధ్యత మీకుంది. ముఖ్యమంత్రి గారు తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

లా అండ్ ఆర్డరు విషయానికి వస్తే హోం మినిస్టరు గారు ఫ్యాక్షనిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. మీరు రెండవసారి వచ్చి సంవత్సరన్నర అయింది. మీరు వచ్చేక మాచెర్లలో ఏడుగురు చనిపోయారు. తాడిపత్రిలో 8 మంది, నిన్న 6 మంది చనిపోయారు. ఏమయింది మీ పరిపాలనా సామర్థ్యం? అలాగే బోగస్ ఎన్‌కౌంటర్సు అవుతున్నాయి. ఇలా బోగస్ ఎన్‌కౌంటర్సు కాకుండా చూడాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ కు రూ. 66 కోట్లు కేటాయించినా దానిని రిలీజు చేయలేదు. ఎన్నో పాఠశాలలకు స్కూల్సుకు బిల్డింగ్సు లేవు. వాటిని మంజూరు చేయాలని కోరుతున్నాను. కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంటు ఫండు తప్పని సరిగా మాకు కేటాయించవలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా నేను డిమాండు చేస్తున్నాను. మా ఎమ్మెల్యేలకు అటువంటి అధికారం లేదా? ఇలా చేతులు కట్టేస్తున్నారు న్యాయమా?
మ.1-30

ఈ రాష్ట్రంలో ఉన్న 7 కోట్ల 56 లక్షల మంది ప్రజలు పన్నులు కడుతున్నారు. కొంతమంది ఎం.ఎల్.ఎలకు నాబార్డు, వరల్డు బ్యాంక్ నిధులతో నియోజకవర్గాలు అభివృద్ధి చేస్తూ పరోక్షంగా ప్రతిపక్షపార్టీలు ఉన్న నియోజకవర్గాలు అభివృద్ధి జరగకుండా డిఫేమ్ చేసి లబ్దిపొందాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఉన్నది ఇది మాత్రం మంచిది కాదని తీవ్ర నిరశన తెలియచేస్తున్నాను. ప్రజలు క్షమించరని నేను ప్రభుత్వానికి తెలియచెస్తున్నాను. డైరక్టుగా లైవ్ టెలికాస్టు పెట్టారుప్రజలు అందురు చూస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బి.సి.లు అందరు చూస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని క్షమించరని మనవిచేస్తూ మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

డా.ఆర్.రవీంధ్రనాథ్‌రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, అప్రొప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు మొట్టమొదట కృతజ్ఞత తెలియచేస్తు న్నాను. అసెంబ్లీ ఉరుములు మెరుపులతో మొదలై చివరగా ప్రశాంత వాతావరణంలో ముగుస్తుంది. మొట్టమొదట అధికార పక్షపార్టీకి, ప్రతిపక్షపార్టీకి మధ్య నలిగిపోతున్న మాపార్టీ చిన్న చితక పార్టీలు ఉన్నా చివరకి చల్లని వాతావరణం వచ్చింది. భవిష్యత్తులో ఆ వాతావరణం ముందుకు కొనసాగించాలని వచ్చె సెషన్‌లో ఇదే పద్ధతి అవలంబించాలని కోరుతున్నాను. When brain fails the muscles function. ఎక్కడ ఆలోచన తప్పుతుందో అక్కడ కండలు పనిచేస్తాయి. 43 డిమాండ్సు గిలిటెన్ అయ్యాయి. ఈ 43 డిమాండ్సు గిల్టిన్ కావడానికి కారణం ఏమిటి? అవి అన్నీ ప్రజాఉపయోగానికి వచ్చే సబ్జెక్ట్సు . వీటి అన్నీటిని కూలంకషంగా చర్చ జరగాల్సిన అవసరం ఉండే. ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా కేటాయింపులు చేసింది, ఏ విధంగాప్రజలకు సౌకర్యం కల్గుతుంది అనేది చెప్పవలసిన అవసరం ఉండే. 43 డిమాండ్సు గిల్టిన్ కావడంవల్ల వీటి విషయాలు ప్రజలకు తెలియకుండా పోవడం, మేము చర్చించకుండా పోవడం, మేము డిబేట్‌లో పాల్గొనకుండా పోవడం ఇది దురుదృష్టంగా నేను భావిస్తున్నాను. ప్రభుత్వం గతంలో 90 రోజులు అసెంబ్లీ నడిపేది. ఈ 90 రోజులు మెల్లమెల్లగా కుచించుకుపోతూ ఈ నాడు 45,50 రోజులకు మాత్రమే పరిమితం అయిపోయింది. అసెంబ్లీలో ప్రజల సమస్యల గురించి రాష్ట్రంలో ఉన్న ప్రతి చర్య గురించి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. దానిని సద్వినియోగం చేయకుండా నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. ఒక్కొక దానికి ఒక్కొక వేదిక ఉంటుంది. ప్రజల యొక్క గ్రీవెన్సెస్ రెగ్యులేట్ చేయడానికి ఇది ఒక వేదిక ఈ సభలో ధర్నాలు అవి కాకుండా అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగడానికి ఉపయోగించకోవడానకి ఇది ఒక వేదిక. దీనిని సమర్ధవంతగా ఉపయోగించుకొన్ననాడే అర్ధవంతమైన చర్చలు వస్తాయి. తద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది గతంలో కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా అధికార పక్షం, ప్రతిపక్షం కూడా దీనికి తోడ్పడాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ 11వ శాసన సభలో సుమారు 100 మంది పైగా కొత్త ఎంఎల్‌ఏలు వచ్చారు. హై ఎక్స్‌పేక్టేషన్సుతో వచ్చారు. కొత్తవాళ్లను చూస్తున్నారు, పాతవాళ్లను చూస్తున్నారు. కొంతగా ఎంపిక అయిన ఎంఎల్‌ఏలు ఉన్నారు వారికి అవకాశం రావడం లేదు చాలా

మంది నిరుత్సాహంగా ఉన్నారు. ప్రేమ్‌సింగ్ రాథోర్‌గారు మాకు ప్రత్యేకమైన బెంచి ఇవ్వమని చెప్పడం జరిగింది. ప్రత్యేకమైన సీట్సు అరేంజ్ చేయమని చెప్పారు. కొత్తవారికి అవకాశం ఇవ్వండి, వారిలో టాలెంట్ ఉన్నది చాలా మేథస్సు ఉంది. అసెంబ్లీ చర్చలో పాల్గొనడానికి చక్కగా హోం వర్క్ చేసుకొని వస్తున్నారు. వాళ్లకి అవకాశం రావడం లేదు, కనుక అవకాశం ఇవ్వండి. వాళ్లలో ఉన్న టాలెంట్ బయటకు తీయండి. అర్ధవంతమైన సలహాలు తీసుకోండి, ప్రభుత్వానికి ఉపయోగిస్తే వాడుకోండని మనవిచేస్తున్నాను. ఈసారి ఎన్నడూ లేనంతగా క్వొశ్చన్ అవర్ పోయింది. ఎడ్జెర్నమెంటు మోషన్ ఇవ్వడంవలన గంటల తరబడి సుమారు 10 రోజులు క్వొశ్చన్ అవర్ పోయింది. క్వొశ్చన్ అవర్ పోవడంవలన సంతోషపడేది మంత్రులు మాత్రమే. ఎందుకంటే వాళ్లు సమాధానం ఇవ్వడానికి తప్పించుకొనే భావన ఉంటుంది కనుక సప్లమెంటరిస్ ఫేస్ చేయలేరు . ముఖ్యంగా క్వొశ్చన్ అవర్ పోకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది. క్వొశ్చన్ అవర్ తరువాత ఎడ్జెర్నమెంటు మోషన్ మూవ్ చెస్తే చక్కగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, మేము ఆన్సర్సు ప్రిపేర్ అయి వస్తున్నాము. కాకపోతే కొన్ని కారణాలవల్ల క్వొశ్చన్స్ జరగడం లేదు. We are not at fault. The Ministers are always prepared.

(అంతరాయం)

DR.R.RAVINDRANATH REDDY: There is a saying that keep up your commitment even if you lose money but wisdom is not to make such foolish commitments. మీరు కమిట్ చేస్తున్నారు. డబ్బులు ఇస్తామని అంటున్నారు కాని డబ్బులు ఇవ్వడం లేదు. ఈ నాడు పరిస్థితి జిల్లాలో యల్ఓసి రిలీజ్ చేశారు, ఫ్రీజ్ చేశారు, డిఫ్రీజ్ చేశారు అంటారు. కాని డబ్బు రిలీజ్ కావడం లేదు. ఈ నాడు పరిస్థితి లింక్ చానల్ విషయిలో కాని జూరాల విషయంలో కాని ల్యాండ్ ఎక్విజిషన్ కాంపెన్ జేషన్ ప్రభుత్వం ఇంతవరకు డబ్బులు రిలీజ్ చేయడం లేదు. Where is your commitment? కమిట్‌మెంట్ వుంది అది నిలుపుకోడానికి సిద్దంగా ఉన్నరా? ఖచ్చితంగా ఎల్.ఒ.సి. రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేయండి. ఈ రోజే చివరి రోజు, ఇవాళ చేయకపోతే మళ్లీ జూన్, జులై అవుతుంది. చాలామంది కాంట్రాక్టర్సు ఎదురు చూస్తున్నారు. కోట్లాది రూపాయలకు వాళ్ల ఇంటరెస్టు పెరిగిపోతుంది. డబ్బులు రిలీజ్ అయ్యేటట్లు చూడండి. ప్రభుత్వం ఒక్కటి చక్కగా ఒప్పుకొంది. మాకు వచ్చే రెవెన్యూ పెన్షన్సుకు, శాలరీస్‌కు, పేమెంటు ఆఫ్ ఇంటరెస్టుకు సరిపోతుంది. కేవలం డెవలప్‌మెంటుకు మాత్రమే అప్పు తీసుకురావలసి వస్తుందని చెప్పారు. చాలా సంతోషం . రేపు ప్రొద్దున అప్పులు పుట్టడానికి ఏ విధంగా క్రెడిబుల్టీ పెంచుకుంటాము. అప్పులు తీర్చడానికి క్రెడిబుల్టి పెంచుకోవాలంటే ఇన్‌ఫ్రాష్ట్రక్చర్ డెవలప్ చేయాలి ప్రొడక్షన్ పెంచుకొంటేనేకాని ఎక్కడ నుంచైనా లోన్సు వస్తాయి. ప్రపంచబ్యాంక్, ఓవర్‌సీస్ బ్యాంక్ లేకుంటే ఇంటర్నల్ లోన్సు కాని క్రెడిబుల్టి ఉంటేనే ప్రభుత్వ ం తిరిగి పేమెంటు చెయగల్గుతుందని నమ్మకం కుదిరితేనే మీకు లోను పుట్టదని మనవి చేస్తున్నాను. అందుకని భవిష్యత్తులో డెవలప్‌మెంటు విషయంలో అటువంటిది ఆశించే పరిస్థితి లేదు. కనుక ప్రభుత్వం వారు హామీ ఇస్తారా? విజన్ 2020 డాక్యుమెంటు చూడడం జరిగింది మెకన్‌సేగారు తయారు చేసిన కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చేశారు. 2020 కాలం నాటికి మొత్తం అన్నీ డిపార్టుమెంట్సు బ్రహ్మాండంగా డెవలప్ చెస్తామని అన్నారు.

మ.1.40

డెవలప్ చేయాల్సిందే. అందుకొరకు రూ.30 లక్షల కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. 1999 జనవరిలో ఈ విజన్ స్టార్ట్ అయినది. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయినది, మూడవ సంవత్సరం ఎంటర్ అయినది. సంవత్సరానికి లక్షన్నర కోట్లు ఖర్చుచేయాలి. 1999లో లక్షన్నర కోట్లు, 2000లో లక్షన్నర కోట్లు, ఈ సంవత్సరం లక్షన్నర కోట్లు ఖర్చుచేయాలి. ఆవిధంగా ఇప్పటికి సుమారు రూ.4.50 లక్షల కోట్లు ఖర్చుచేయవలసి ఉన్నది. ఆవిధంగా చేస్తేగాని ఈ విజన్ 2020 లక్ష్యాన్ని మీరు

చేరగలరు. కాని ఇప్పటివరకు చూస్తే మీరు రూ.50,000 కోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. ఇంటర్నల్ బారోయింగ్స్, ప్లాన్, నాన్‌ప్లాన్, మోటివిటీ, ప్రమోటెడ్ మొదలైనవన్నీ లెక్కలోకి తీసుకున్నప్పటికీ ఈనాటికి రూ.50,000 కోట్లు కూడా ఖర్చుపెట్టలేకపోయారు. ఇట్లా పరిస్థితి ఉంటే మీరు ఏవిధంగా విజన్ 2020 లక్ష్యాన్ని చేరతారో చెప్పవలసిన అవసరం ఉన్నది. విజన్ 2020 విషయంలో ultimately we will end in chaos , we will not be ending in reality. I am reiterating it again. అధ్యక్షా, కరప్షన్ విషయానికొస్తే ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. I have zero tolerance towards corruption అని వారన్నారు. అటువంటి కమిట్‌మెంట్ ఉండాల్సిందే అధ్యక్షా. నిన్న చర్చించుకున్నాము. అంతకుముందు జీరో అవర్‌లో ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్.సి. ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లకు సంబంధించి సుబ్రమణ్యాం, శంకరనారాయణ విషయంలో నేను క్లియర్‌గా చెప్పాను. అయితే తిరిగి వారు మీ సహకారంతో హైదరాబాదుకు వచ్చి చేరుతున్నారు. ఎవరైతే seed of corruption, fountain of corruption గా ఉన్నారో వారిని మీరు ట్రాన్స్‌ఫర్ చేసి యాక్షన్ లేకుండా చేశారు. The corruption for need is somewhat acceptable, but corruption for greed is not acceptable. ముఖ్యమంత్రిగారు కరప్షన్‌ను టాలరేట్ చేయమని చెప్పినప్పటికీ దీనిని అరికట్టటానికి ఎటువంటి చర్య తీసుకోలేదు. క్రింది స్థాయి అధికారులు గోతికాడ ఎలుకలులాగా తినేస్తున్నారు. కరప్షన్‌పై జీరో టాలరెన్స్ అంటున్నారు. కరప్షన్ ఏ స్థాయిలో వచ్చినా ఎంక్వయిరీ పెట్టండి. ఎంక్వయిరీకి ఇచ్చిన పిటీషన్స్ మాయమైపోతున్నాయి. సంబంధిత మంత్రికి పిటిషన్ ఇస్తే మాయమౌతుంది. ఎ.సి.బి. డైరెక్టర్‌కు ఇచ్చినప్పటికీ దానిపై ఎంక్వయిరీ జరగటంలేదు. ఇటువంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయి? ఎస్.సి. కార్పొరేషన్‌లో ఒక ఇ.డి. రూ.2 కోట్లు సంపాదించారంటే ఏవిధంగా సంపాదించారు? ఏవిధంగా డబ్బు దుర్వినియోగం అవుతుందో అర్థంచేసుకోవాలి. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ యాక్టివిటీస్ పేద, బడుగు వర్గాలకు సహకారం అందించాలని ఉద్దేశించబడగా ఆ డబ్బు వారికి అందకపోవటంవలన ప్రభుత్వం బద్నాం అవుతున్నది. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ విఠల్‌గారు సెంట్రల్ జి.డి.పి.లో 40% బ్లాక్‌మనీ ఉన్నదన్నారు. దీనికి కారణం కరప్ట్ అఫిషియల్స్ అని చెప్పారు. వారి విలాసాలను చూడండి, వారి నివాసాలను చూడండి. వారు బిల్డింగ్స్, బంగళాలు ఏవిధంగా కన్‌స్ట్రక్ట్ చేసుకున్నారో చూడండి. వారిపైన ఎందుకు ఎంక్వయిరీ పెట్టటంలేదు? పిటిషన్ ఇస్తే దానికి ఎకనాలెడ్జ్‌మెంట్ కూడా రావటంలేదు. ప్రైమాఫేసీ కేసు ఉన్నప్పటికీ యాక్షన్ తీసుకోవటంలేదు. అటువంటివారిపై యాక్షన్ తీసుకోండి, వారిపై వేటు వేయండి. వారిపై draconian law యూజ్‌చేయండి. అందుకొరకు అవసరమైతే యాక్ట్స్ చేయండి. తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. స్టేషనరీ పర్చేజ్‌గురించి నిన్న మనందరం మాట్లాడుకున్నాము. రూ.80 లక్షలు మాయంచేశారు. This is the only tip of an iceberg. ఇది ఒక కొన మాత్రమే, ఇంకా చాలా లోతు ఉన్నది. దానిగురించి ఆలోచన చేయండి. పాప్యులేషన్ పాలసీగురించి మనం సంతోషపడిపోతున్నాము. మన పాప్యులేషన్ గ్రోత్ రేటు 1.9కు తగ్గిపోవటం జరిగింది. అయితే ఏషియన్ పాప్యులేషన్‌లో ఇప్పటికీ మనం 7.5 నుండి 7.6 వరకు ఉన్నామన్న విషయం మరచిపోకుడదు. భారతదేశ జనాభా ఈనాడు సుమారు 103 కోట్లుగా ఉన్నది. భూభాగం మాత్రం 2.4% మాత్రమే. 1 / 6 పాప్యులేషన్ ఈ భూభాగంపైన ఉంటుంది. 2.4% ల్యాండ్‌పైన మనం ఉంటున్నాము. దీనినిబట్టి పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అర్థంచేసుకోవాలి. నేడు చైనా పాలసీకి పోవలసిన అవసరం ఉన్నది, "We are two, ours is one". ఒక చైల్డ్ చాలు అనే పద్ధతిలోపోకపోతే మనం ఈ పాప్యులేషన్‌ను కంట్రోల్ చేయలేము. The parliamentarians for controlling population అనేదానిపై ప్రతి లెజిస్లేటర్ ముందుకువచ్చి పాప్యులేషన్ కంట్రోల్‌గురించి వేదికలపైన, అసెంబ్లీలోనూ మాట్లాడకపోతే పాప్యులేషన్ ఈవిధంగానే పెరిగి మన ప్లాన్స్, పంచవర్ష ప్రణాళికలు, కార్యక్రమాలు అన్నీ అడుగంటిపోయే ప్రమాదం ఉన్నది. పాప్యులేషన్ కంట్రోల్ పాలసీ విషయంలో ప్రతి లెజిస్లేటర్ చొరవ తీసుకుని ప్రజలలో ఎవేర్‌నెస్ క్రియేట్‌చేయాలి. ఎడ్యుకేషన్ విషయంలో కూడా అదే పద్ధతిలో ముందుకుపోవాలి. ఈనాడు లిటరసీ రేటు 61.1కి వచ్చింది. గతంతో పోలిస్తే ఈ 10 సంవత్సరాల్లో మనం సుమారు 17% వరకు పెరిగాము. కాని ఇది కూడా సరిపోదు. దీనికి కంటిన్యుటి ఉండాలి. గ్రామాల్లో అక్షర సంక్రాంతి, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్ వంటి ప్రోగ్రామ్స్ పెట్టుకున్నాము. దానికి కంటిన్యుయేషన్ ఉందా, లేదా అనేది చూడకుండా ముందుకుపోతున్నాము. కంటిన్యుటి అవసరం ఉన్నది. నాన్‌ఫార్మల్

ఎడ్యుకేషన్‌కు ఇచ్చే రూ.75 / ఇవ్వకపోవటంవలన ఎన్నో సెంటర్స్ మూతపడ్డాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పుడు ఎన్ని సెంటర్స్ ఉన్నాయో ఇప్పుడు వేళ్ల మీద లెక్కించవచ్చును.
పాప్యులేషన్ పాలసీగురించి మనం సంతోషపడిపోతున్నాము. మన పాప్యులేషన్ గ్రోత్ రేటు 1.9కు తగ్గిపోవటం జరిగింది. అయితే ఏషియన్ పాప్యులేషన్‌లో ఇప్పటికీ మనం 7.5 నుండి 7.6 వరకు ఉన్నామన్న విషయం మరచిపోకుడదు. భారతదేశ జనాభా ఈనాడు సుమారు 103 కోట్లుగా ఉన్నది. భూభాగం మాత్రం 2.4% మాత్రమే. 1 / 6 పాప్యులేషన్ ఈ భూభాగంపైన ఉంటుంది. 2.4% ల్యాండ్‌పైన మనం ఉంటున్నాము. దీనినిబట్టి పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అర్థంచేసుకోవాలి. నేడు చైనా పాలసీకి పోవలసిన అవసరం ఉన్నది, "We are two, ours is one". ఒక ఛైల్డ్ చాలు అనే పద్ధతిలోపోకపోతే మనం ఈ పాప్యులేషన్‌ను కంట్రోల్ చేయలేము. The parliamentarians for controlling population అనేదానిపై ప్రతి లెజిస్లేటర్ ముందుకువచ్చి పాప్యులేషన్ కంట్రోల్‌గురించి వేదికలపైన, అసెంబ్లీలోనూ మాట్లాడకపోతే పాప్యులేషన్ ఈవిధంగానే పెరిగి మన ప్లాన్స్, పంచవర్ష ప్రణాళికలు, కార్యక్రమాలు అన్నీ అడుగంటిపోయే ప్రమాదం ఉన్నది. పాప్యులేషన్ కంట్రోల్ పాలసీ విషయంలో ప్రతి లెజిస్లేటర్ చొరవ తీసుకుని ప్రజలలో ఎవేర్‌నెస్ క్రియేట్‌చేయాలి. ఎడ్యుకేషన్ విషయంలో కూడా అదే పద్ధతిలో ముందుకుపోవాలి. ఈనాడు లిటరసీ రేటు 61.1కి వచ్చింది. గతంతో పోలిస్తే ఈ 10 సంవత్సరాల్లో మనం సుమారు 17% వరకు పెరిగాము. కాని ఇది కూడా సరిపోదు. దీనికి కంటిన్యూటి ఉండాలి. గ్రామాల్లో అక్షర సంక్రాంతి, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్ వంటి ప్రోగ్రామ్స్ పెట్టుకున్నాము. దానికి కంటిన్యుయేషన్ ఉందా, లేదా అనేది చూడకుండా ముందుకుపోతున్నాము. కంటిన్యూటి అవసరం ఉన్నది. నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్‌కు ఇచ్చే రూ.75 / ఇవ్వకపోవటంవలన ఎన్నో సెంటర్స్ మూతపడ్డాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పుడు ఎన్ని సెంటర్స్ ఉన్నాయో ఇప్పుడు వేళ్ల మీద లెక్కించవచ్చును.

Universalisation of education, total literacy సాధించాలని అనుకుంటున్నాము. దీనిని సాధించాలంటే నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్‌కు, మిగిలిన ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్‌కు కేటాయించిన నిధులు మొత్తం పూర్తిస్థాయిలో ఖర్చుచేసే ప్రయత్నం చేయండి. నిధులు రిలీజ్ చేయకుండా ఫలితాలు సాధించలేము.

డి.ఎస్.సి. సెలెక్షన్స్‌లో జరిగిన అవకతవకలగురించి మాట్లాడితే దానిపై ఎటువంటి సమాధానం రావటంలేదు. డి.ఎస్.సి. సెలెక్షన్స్‌లో అవకతవకలు జరిగాయి. లక్షల రూపాయలు చేతులు మారాయి. నాన్‌లోకల్ పర్సన్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి లక్షల రూపాయలు లంచాలు తీసుకోవటం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో కన్నడ టీచర్స్ పోస్ట్స్ 12 ఉంటే వాటిలో 9 పోస్ట్స్ కర్ణాటక స్టేట్‌నుండి వచ్చిన వారితో భర్తీచేసి కొన్ని లక్షల రూపాయలు తీసుకోవటం జరిగింది. ఫ్లాపీస్ మార్చారు. ఇక్కడనుండి వెళ్లిన ఫ్లాపీస్ దానిది దీనికి, దీనిది దానికిగా మార్చారు. ఆ ఘనత డి.ఇ.ఓ.కు దక్కుతుంది. ఆర్.జె.డి.ని అక్కడ వేశారు. మేము లేనిది చూసి మాకు సమ్మన్స్ పంపిస్తారు. ఒక ఆర్.జె.డి. కలెక్టర్‌ను ఏవిధంగా ప్రశ్నించగలడు? కలెక్టర్‌ను అతను ఏవిధంగా క్వశ్చన్ చేయగలడు? ఆర్.జె.డి.కి అధికార పరిమితులు కొన్ని ఉన్నాయి కాబట్టి అక్కడ డైరెక్టర్‌ను వేయండి. అప్పుడు అతను కలెక్టర్‌ను అడగగలడు. ఛైర్మన్‌గా ఉండవలసిన కలెక్టర్ he has failed to act as the Chairman. అధికారం డి.ఆర్.ఓ.కు ఇచ్చాడు. డి.ఆర్.ఓ. అవినీతికి పాల్పడి ఈవిధంగా నాన్‌లోకల్ కేండిడేట్స్‌ను తీసుకున్నాడు. మాడిఫికేషన్స్ జరిగాయి. మాడిఫికేషన్స్ చేయాలంటే డైరెక్టర్‌నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉండగా పర్మిషన్ తీసుకోలేదు. డిస్ట్రిక్ట్‌కు దగ్గరలో ఒక్క పోస్ట్ ఉన్నచోట ఇద్దరిని వేయటం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల్లో రెండు పోస్ట్‌లు ఉన్నచోట ఒకరిని మాత్రమే వేయటం జరిగింది. ఇన్ని రకాల ఇర్రెగ్యులారిటీస్, కరెప్షన్ ఉన్నప్పటికీ దీనిపైన సరైన ఎంక్వయిరీ జరగటంలేదు. సక్రమంగా ఎంక్వయిరీ చేయిచాంల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉన్నదని మనవిచేస్తున్నాను.
మ.1-50

ఆ ఎంక్వైరీ కూడా ప్రాపర్ ఆఫీసర్‌తో జరిపించాలని కోరుతున్నాను. ఆర్జేడీతో కాదు డైరెక్టర్‌తో చేయిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి.

ఇకప్రతిభ స్కాలర్‌షిప్పుల గురించి చెప్పాల్సివస్తే దీనిని ఎదో పెద్ద యెత్తున అమలు జరిపేటట్లు గొప్పగా చెప్పుకున్నారు. ఎవరికైతే టాప్ ర్యాంక్స్ వస్తాయో వారిని అప్లై చేసుకోమన్నారు.దానికి గాను 1800 అప్లికేషన్లు వచ్చాయి.వీటిని మీరు ఎందుకు ఆపారు? ఇప్పటివరకు ఈ ప్రతిభా పురస్కారాలు ఎవరికి కూడా ఇవ్వలేదు, కారణమేమంటే బడ్జెట్ లేదని చెబుతున్నారు. ఆ ప్రతిభా పురస్కారాలను అందుకున్నవారికి మంచి స్కూళ్లలో జాయిన్ కావడానికి అవకాశం కల్పిస్తామన్నారు. కాని దానిని కూడా మీరు విత్‌డ్రా చేసుకున్నారు.ఈనాడు ప్రతిభ చూపినటువంటి గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి అవకాశాలివ్వడం లేదు.ఆ విద్యార్థులు ప్రభుత్వం వైపు ఎంతో ఆశగా చూస్తున్నప్పటికీ వారందరికీ నిరాశను కలిగించారు.

ఇక యూనివర్సిటీల విషయానికొస్తే యూనివర్సిటీలలో గతంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ ఉండేవి.ఆ కౌన్సిళ్లు చక్కగా యూనివర్సిటీ ఫంక్షనింగ్‌నంతా మానిటర్ చేసేవి.కాని ఈ కౌన్సిళ్లను రద్దు చేసి మూడేళ్లైంది.ఇప్పటివరకు తిరిగి వాటిని ఏర్పాటు చేయలేదు. దీనివల్ల ఫంక్షనింగ్ అంతా మోనోపలీ అయింది. కాబట్టి వీటిని తిరిగి ఏర్పాటు చేయవలసిన అవసరముంది. ఇవి ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాను. వీటిని రీకాన్‌స్టిట్యూట్ చేసినట్లయితేయూనివర్సిటీలలో జరిగే ఫంక్షనింగ్ అంతా ఈ కౌన్సిళ్లే మానిటర్ చేయడం వల్ల అన్నింటికి వారే బాధ్యులవుతారు. కాబట్టి ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను తక్షణమే ఏర్పాటు చేయాలి. ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ గురించి ఇక్కడ ప్రతివారం చర్చ జరిగింది.ఆ వీసీ గారి వ్యవహారం సరిగా లేదు.ఆయన మొండి వైఖరి వల్ల లెజిస్లేటర్లకు ఇవ్వవలసిన కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదు. చాలా మంది వెళ్లి బయటే కూర్చున్న ఉదంతాలున్నాయి. ఇందులో కాంగ్రెస్ లెజిస్లేటర్లున్నారు, తెలుగుదేశం వాళ్లున్నారు. చాలా మంది ఆయన దగ్గరకు వెళ్లిన వాళ్లంతా NO అనిపించుకున్న వాళ్లే ఉన్నారు. లెజిస్లేటర్లతో కూడా మాట్లాడడానికి ఇష్టపడని వ్యక్తి ఒక యూనివర్సిటీని ఏవిధంగా కంట్రోల్ చేస్తాడో ఆలోచించండి.

ఇక ఎంప్లాయ్‌మెంట్ విషయానికి వస్తే ఒక సామెత ఉంది అధ్యక్షా. "Give a man a fish to eat -- you are feeding him for a day. Teach him how to fish. You are feeding hm for life time." అని.అధ్యక్షా, మీరు వివిధ క్యాటగిరీలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ దాదాపు39 వేల ఉద్యోగాలు ఆపుచేశారు. హైకోర్టు ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ మీరు ఫిలప్ చేయడం లేదు. మీరు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. కనీసం క్వాలిటీ విద్యార్థులకైనా బ్రతుకు తెరువు కల్పిస్తున్నారా? కనీసం వారికి ఏవిధంగా బ్రతకాలో, లైఫ్‌టైంలో హౌ టు ఫిష్ అనేది మీరు నేర్పిస్తారా? వారికి సరియైన ట్రైనింగ్ లేదు. వారికి కావలసిన ఫెసిలిటీస్ లేవు. ఈనాడు గ్రామస్థాయిలో కాని, పట్టణస్థాయిలో కానీ వారికి కావలసిన ట్రైనింగ్ఇన్‌స్టిట్యూషన్లు అంటే పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యుషన్స్ గాని, ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ కాని, వాటిలో తగిన ఫెసిలిటీస్ కాని, ఎక్విప్‌మెంట్స్ కాని లేకపోవడం వల్ల వారికి సరియైన ట్రైనింగ్ అందడం లేదు. దానివల్ల ఈనాడు వారి పరిస్థితి ఎటూ కాకుండా రెంటికీ చెడ్డ రేవడి లాగా ఉంది. కనీసం మంచి ఎక్స్‌పోర్ట్ ఇంజనీర్స్ కాని, మంచి డాక్టర్లు కాని కాలేకపోతున్నారు. ఇది గ్రహించవలసినఅవసరముంది. అదేవిధంగా డిస్ట్రిక్ట్ పావర్టీ ఇనీషియేషన్ ప్రోగ్రామ్(DPIP) ఒకటి తీసుకోవడం జరిగింది.ముందుగా దీనిని కొన్ని జిల్లాలకు మాత్రమే వర్తింపజేశారు వెలుగు పథకం అని. ఇది చాలా రైట్ ప్రోగ్రామ్. ఇటీజ్ యాన్ ఇనోవేటివ్ ప్రోగ్రామ్. ప్రజలతో కలిసి వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించి వారి ఇష్టం ప్రకారం గ్రామాల్లో కార్యక్రమాలను తీసుకోవడమనేది సరియైన ప్రోగ్రామ్. దీనిని అన్ని జిల్లాలకు వర్తింపజేయవలసిన అవసరముందని కోరుతున్నాను. ఇక కొన్ని రిలీజెస్ విషయంలో కేంద్రం నుండి వస్తున్న ఇఏఎస్ కాని, కేజీఏస్‌పై కాని, ఎస్‌జీఎస్‌వైజీ కాని,డీఆర్‌డీఏ కాని వీటన్నింటి విషయంలో 2000-20001 సంవత్సరంలో సెంట్రల్ షేర్ 75 శాతం, స్టేట్ షేర్ 25 శాతం ఉండగా సెంట్రల్ తన ఫస్ట్ అండ్ సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్లు ఇచ్చినప్పటికీ స్టేట్ తన వాటా ఇవ్వకపోవడం వల్ల వీటన్నింటికీ కలిపి సుమారుగా పది స్కీమ్స్ ఉంటే ఆ పది స్కీమ్స్‌లో 2000-2001 సంవత్సరానికి 23 కోట్ల

రూపాయలు మనకు తక్కువ రావడం జరిగింది.23 కోట్ల రూపాయల గ్రాంటు కేంద్రం నుండి రావలసినది రాకుండా పోయింది. అదేవిధంగా టెన్త్ ఫైనాన్స్ కమీషన్ 1998-99 సంవత్సరానికి గాను రు.87.75 కోట్లు, 1999-200 సంవత్సరానికి కూడా రు.87.75 కోట్లు ఇచ్చింది. టోటల్‌రు.175.50 కోట్ల ఈ డబ్బును పంచాయతిరాజ్ సంస్థలకు ఇవ్వవలసివుండగా ఆవిధంగా ఇవ్వకపోవడం వల్ల పంచాయతిరాజ్ సంస్థల నుండి రావలసిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు రాకపోవడం వల్ల 11వ ఫైనాన్స్ కమీషన్ ఈ 2000-2001 సంవత్సరానికి ఇవ్వవలసిన రు.152 కోట్లు ఇవ్వడం మానేసిందా కాదా చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను.

స్పోర్ట్స్ విషయంలో మనకు పతకాలు తెచ్చిన వారి గురించి మనం ఎంతో గొప్పగా చెప్పుకోవడం జరిగింది తప్ప వాళ్లకు మనం చేసింది శూన్యం. కరణం మల్లేశ్వరి, గోపీచంద్, వి.వి.ఎస్.లక్ష్మణ్ వీరంతా మన మోటివేషన్‌తో రాలేదు.వారే స్వయంగా ఖర్చు పెట్టుకుని బెంగుళూరు తదితర ఇతర రాష్ట్రాలలో కోచింగ్ తీసుకున్నారు. ఆనాడు ప్రభుత్వం చాలా చెప్పింది. ప్రభుత్వం ఎంతోమంది టీచర్లను రిక్రూట్ చేసింది. కాని అందులో ఒక్క టీచర్ ఐనా పి.ఇ.టి. ఉన్నాడా? పి.ఇ.టి. లేకుండా గ్రామస్థాయిలో క్రీడాకారులను ఏవిధంగా ప్రోత్సహిస్తారో తెలపాలని కోరుతున్నాను. అదేవిధంగా టెలికాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సులతో డైరెక్ట్‌గా జిల్లా అధికారులతో సంబంధాలు పెట్టుకోవడం వల్ల లెజిస్లేటర్ల పరువు, మర్యాదలు తగ్గిపోయాయి. వారు ప్రోటోకాల్ పాటించడం లేదు. ఈ టెలికాన్ఫరెన్సుల వల్ల పనులు జరగడం లేదు. అధికారులు కేవలం కాకిలెక్కలుమాత్రమే మంత్రులకు, సెక్రటరీలకు అందిస్తున్నారు. మీరు థియరీ మానివేయండి, ప్రాక్టికల్ లెవల్‌కు వెళ్లమని కోరుతున్నాను.

అధ్యక్షా పవర్స్ గురించి మాట్లాడుతున్నారు. కేంద్రం అధికారాలన్నీ తన గుప్పిట్లో పెట్టుకొని రాష్ట్రాలను నామమాత్రంగా చేస్తుందని అంటున్నారు. అదేవిధంగా జిల్లాల పట్ల మీరు అనుసరిస్తున్న వైఖరి గురించి మేము కూడా అదేవిధంగా భావిస్తే.........? డెమోక్రసీ సిస్టంలో ఎవరి అధికారాలు, బాధ్యతలు వాళ్లకుంటాయి. ఫెడరల్ సిస్టంలో నడుస్తున్న మన డెమోక్రసీలో ఎవరి స్థాయిని బట్టి వాళ్లు పని చేయాలి. మరి ఈనాడు రాష్ట్ర స్థాయిలో ప్లాన్స్ తయారు చేస్తున్నారు. జిల్లాలకు ఆ బాధ్యత అప్పగిస్తే వాళ్లే చేసుకుంటారు కదా. జిల్లా స్థాయిల్లో కూడా ఇనోవేటివ్ బ్రైన్స్ ఉన్నాయి. మీ హైదరాబాదు స్థాయిలోని బ్రెయిన్స్‌కు ఏమాత్రం తీసిపోని బ్రెయిన్స్ జిల్లా స్థాయిల్లో కూడా ఉన్నాయని గమనించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.
మ 2.00

ఈనాడు సెంటర్-స్టేట్ సంబంధాలు ఏవిధంగా వున్నాయో స్టేట్-డిస్ట్రిక్ట్ సంబంధాలు కూడా అదేవిధంగా వుండాలని మనవి చేస్తున్నాను. చివరగా, పెండింగు ప్రాజెక్టుల గురించి ఒక మాట చెబుతాను. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాను ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్నారు. జిల్లాను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని ప్రామిస్ కూడా చేశారు. భీమా ప్రాజెక్టు, నెట్టెంపాడు ప్రాజెక్టులను తీసుకుంటామన్నారు, ఆర్.డి.ఎస్.ను మోడ్రనైజ్ చేస్తామన్నారు, లింక్ కెనాల్ ద్వారా గత సంవత్సరం రబీ వరకే నీళ్లు ఇస్తామన్నారు, వారు చెప్పింది ఏదీ కూడా అమలు కాలేదు. మాటలు చెప్పడం కాదు, చిత్తశుద్ధితో చేయమని కోరుతున్నాను. రాజుగారు సెలవిచ్చిన తర్వాత ఇబ్బందులెలా వస్తాయి? ఇబ్బందులు వచ్చే విధంగా వుంటే కమిట్‌మెంట్స్ ఇవ్వకండి. కమిట్‌మెంట్స్ ఇచ్చిన తర్వాత వాటిని చేయకుంటే అభాసుపాలవుతారు, ఆ విషయం గురించి ఆలోచించండి. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, ఆర్‌డిఎస్ లింక్ కెనాల్ విషయంలో, జూరాలను పూర్తి స్థాయిలో డెవలప్ చేయడానికి, సరళా , కోయిల్‌సాగర్ ల వంటి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి వెంటనే ప్రయత్నం చేయండి. Mahabubnagar district is an endemic drought prone district. జిల్లాను అభివృద్ధి చేయడానికి సరైన నిధులు కేటాయించండి. జిల్లాను ఎడాప్ట్ చేసుకున్నామని కాగితాల మీదో, మాటలతో చెప్పడం కాదు, ఎడాప్ట్ చేసుకున్న తర్వాత దాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తగిన నిధులు కేటాయించాలి, ఆవిధంగా నిధులు కేటాయించి జిల్లాను డెవలప్ చేయండి. Then only you will get credit.

Assembly Constituency Fund గురించి మరొకసారి చెప్పాలి. గతంలో ఎన్.టి.రామారావుగారు వున్నపుడు Assembly Constituency Fund క్రింద రూ.50లక్షలు ఇచ్చారు. దాన్ని మీరు రద్దు చేశారు. గ్రామాలలో చిన్నచిన్న పనులు చేయాలన్నా, పదివేల రూపాయల ఖర్చు చేయాలన్నా చేయలేని పరిస్థితి ఈనాడు వుంది. మోటర్ రీవైండింగ్ కోసమో, లేకపోతే డ్రెయిన్ క్లీనింగ్ కోసమో కనీసం పదివేల రూపాయలు ఖర్చు పెట్టలేని పరిస్థితి వుంది. పరిస్థితి ఆవిధంగా వున్నపుడు జన్మభూమి కార్యక్రమంలో మేము ఏ ముఖం పెట్టుకుని పార్టిసిపేట్ చేస్తాం? కేంద్రం ''ఎంపిలాడ్స్'' క్రింద ఎం.పి.లకు రూ.2కోట్లు ఇస్తోంది. దాన్ని రూ.3కోట్లు చేయడానికి కూడా వారు సిద్ధంగా వున్నారు. అదేవిధంగా మీరు కూడా ఎం .ఎల్.ఏ లకు ఒక కోటి రూపాయలు ఇవ్వండి. ఏదో మిస్సాప్రోప్రియేషన్ జరుగుతోందని, అందరూ దొంగలని ఎందుకు అనుకుంటారు? అధికారులు మిస్‌ఎప్రోప్రియేషన్ చేస్తే చర్యలు తీసుకోండి, ఎక్కడైనా లూప్‌హోల్స్, లీకేజెస్ వుంటే వాటిని ఆపుజేయండి. ACDF క్రింద ఒక కోటి రూపాయలు కేటాయించి, ఎం .ఎల్.ఏ .లు పని చేసే విధంగా ఏర్పాటు చేయండి. ఎం .ఎల్.ఏ .ల చేతిలో ఎటువంటి అధికారాలు లేవు, పని చేసే పరిస్థితి లేదు . పరిస్థితులు ఈవిధంగా వుండడం వల్ల ఎం .ఎల్.ఏ .లకు నియోజవర్గాల్లో గుర్తింపు లేకుండా పోతోంది, గతంలో పని చేసిన ఎం .ఎల్.ఏ .లకుండే గౌరవం అధికారంలో వున్న ఎం .ఎల్.ఏ లకు లేదు, వారికి రెస్పెక్టబిలిటీ పెరిగే విధంగా చూడండి. గౌరవం వచ్చే విధంగా వారి చేతిలో పది రూపాయలు పెట్టండి, ఆవిధంగా చేసి వారి గౌరవం కాపాడండని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, we are now talking about on Appropriation for 2000. Recently a book called 'Accounts at a Glance - Government of Andhra Pradesh' was given to us. It clearly shows the financial mess and in which how our State is. It also indicates the policy that has been pursued by this Government. The present Finance Minister and his Predecessor have put the State in the doldrums.

On page 14 of 'Accounts at a Glance' it is clearly shown that the State availed ways and means advances for 91 days and over-draft for 30 days during the year 1995-96. For 121 days in 1995-96 the State relied on ways and means advance and over-draft. During 1996-97 for 94 days ways and means advance and 54 days for over-draft ie., 148 days in a year the State relied on. In 1997-98 for 108 days the State went on ways and means and for 94 days over-draft. That is 202 days in a year. In 1998-99 130 days for ways and means advance and 90 days for over-draft ie., for 220 days the State went on. Now, the climax comes in 1999-2000. The Finance Minister Mr. Ramakrishnudu took ways and means advance for 174 days. The number of days on which over-draft taken are 117 days. The total comes to 291 days. This is the position when the so-called Zero-based Budget was presented. Out of 365 days, 291 days the Government was on over-draft and ways and means advance. I would like the Finance Minister to please when he stands up for reply, correct me if I am wrong. He is very prone to reading from his Telugu Desam Party's Election Manifesto which they had issued before elections. Would he kindly quote whether it was the policy of the Government to rely on ways and means advance and over-draft right from 121 days in 1995-96 till 291 days in 1999-2000? Was it a part of their policy?

Moreover in the Supplementary Estimates of 2000-01 Rs.5880.00 crores under over-drafts and Rs.1315.00 crores as ways and means were availed. This is the financial state of affairs. Now it is quite apparent if last year the Government relied on ways and means advance and over-draft for 291 days, God only knows what will happen for the year 2001-02. May be the Finance Minister contemplating to go for ways and means advance and over-draft for the whole 365 days. If we minus Rs. 7195.00 crores of ways and means advance and over-draft from Rs.7662.00 crores of Supplementary Demands, we will get Rs.467.00 crores. So, the Supplementary Demands are basically only Rs.467.00 crores. Such is the financial situation of the State. The position is getting worse day by day.

.

Is this fiscal prudence? Is this rational planning? Is this keeping in view your Vision 2020 targets? In the same book at page 3, accounts at a glance. There is also complete story regarding Tax Revenues for the year 1999-2000. Percentage of actuals to GSDP is 7.96%. Non-tax revenue is 1.87%. Grant-in-aid is 3.02%. These come to a total of 12.85% of GSDP.

Another important thing over here is borrowings and liabilities i.e. 10.07% of GSDP, which means almost 45% of our expenditure is being met with loans and borrowings. You are depending upon borrowings. This Government is pursuing a policy of beg, borrow and steal. Every time, the Hon'ble Minister for Finance is very happy to present a tax free budget followed by post-budget levies and hikes. This is mentioned in the explanatory memorandum, volume III, para 1, page 9 i.e. Estimates of State resources for Annual Plan. It clearly shows that in 1995-96 power hike took place. In 1996-97 RTC bus fare hike took place. In 1997-98, there was hike in Sales Tax and Excise Duty. In 1998-99, power tariff hike took place. In 1999-2000, again bus fare hike took place and in 2000-2001, again, bus fare hike and power tariff hike took place. In 1995-96, when late Sri N.T. Rama Rao was the Hon'ble Chief Minister, RTC bus fare and power tariff hike took place. Every year one or the other hike is taking place. The reason being that according to the budgetary documents, the government wants to get more resources to finance their plans. Now it wants to have 10% cess on state excise duty. During the reply on finance debate, the Hon'ble Minister for Finance has gone on record and said that no post-budget hikes and levies will be imposed. If you go through the agenda dated 29th March, 2001 which is circulated among all the Members of this august House, you will find a government motion about enhancement of taxes on the vehicles. It is nothing but misleading the House. In addition to that, the Hon'ble Chief Minister has said day before yesterday that the water cess will be increased. This government is stating that they are all autonomous bodies, but in practice, the government resorting to mobilisation of resources to meet their annual plans.

Again, Financial Accounts for the year 1999-2000 which clearly shows that the state public debt at the end of 31st March, 2001 stood at Rs. 26,103 crores and Rs. 3,011 crores under small savings and provident fund, total comes to Rs. 29,000 crores. I would like to know from the Government, as on date, what is the state public debt because every document viz., budget at a glance, finance accounts, this document and that document, gives different figures. I hope they are not final. Let the Hon'ble Finance Minister tell in a very plain language that as on 31st March, 2001, what will be the State public debt. In the same book, i.e. Finance Accounts, there is financial mis-management. Once again, it is quite obvious that if you see the appropriation bills grants, Rs. 34,405 crores for the year 1999-2000 whereas the actual expenditure which took place was only Rs. 30,783 crores. So, excess expenditure was only Rs. 846 crores and savings Rs. 4,467 crores. The explanatory memorandum says that the savings are being made in all the major departments i.e. education, medical services, urban development, social, tribal, backward classes, minority welfare, agriculture, rural development and irrigation. Savings are made in irrigation and this government talk about development of Telangana. Huge amounts were spent in industries, roads & buildings, and civil supplies. This has been quoted in the budgetary documents. Only in one head, i.e. public debt, Rs. 736 crores excess amount was paid. They are saving Rs. 4,000 crores by not spending actual amounts, which this august House had passed by means of budgetary allocations. It is very clear that the state public debt is being increased abnormally every year.

Sir, regarding state plan, higher outlays are given. Highest expenditure has been shown. Higher non-plan allocations are made. But, actually what happens, for the last three months there is a freeze on expenditure. At the same time, they are projecting higher revenue targets, but in actuals it is otherwise. Despite freeze on expenditure, public debt is growing at a much faster rate than projected in all the budget speeches of the Finance Minister The government has formed an expert committee to advise on finances of the state. How many meetings have taken place so far and what are its recommendations? As I have spoken on MTFF, I request the government to substantial it and what are your goals about MTFF.

Regarding Andhra Pradesh Economic Restructuring Project, the government has made certain commitments to the World Bank. According to this bank, Andhra Pradesh is a model state. May be, the World Bank has formed their opinion after seeing Bihar. But, what I would like to remind this government is that Andhra Pradesh has also achieved the targets of population control because Bihar has got the highest population growth in India. The fact is that the progressive A.P. state has highest growth rate in public debt among all the states in India.

CAG reports have given to us just now and they are expecting us to go through them. After an Hon'ble Member from Congress Party raised this issue, immediately the very next day, the CAG has issued a press release stating that more than three weeks ago, they have forwarded their reports to the government. Why should this government hide the facts? Even if you hide the facts relating to the state finances, the World Bank, the Reserve Bank of India, Union Finance Ministry and Planning Commission have all the administrative machinery and they know everything about our state. They also know what are the exact affairs of the A.P. State finance in the country. Hence, there is no need for you to hide the facts.

Sir, 43 demands were guillotined, 30 demands were debated and 46 demands were passed without discussion. Sir, if you want to clap, you have to club your two hands. Opposition Parties cannot be blamed for guillotining the demands. So as to have a detailed discussion on every demand, it is the responsibility of the government to create a conducive environment. But, instead of that, provocation was being made. 43 demands include 80% of budgetary allocation was guillotined.

Regarding industrial employment opportunities, I would like to know from the government as to what recommendations were made by the Gilgilani Committee. I presume that according to its report, 1,54,000 employees are surplus. When will you wind up this Committee? Again, Subramanyam Committee is there. Even after six years, this committee is still continuing. I came to know that one person who was heading a committee, created a fuss when the Finance Department could not clear his T.A and D.A. bills. Hiten Baya Committee on vat and Rajachallaiah Committee were also there. These expert committees have submitted their reports. When will you wind up all these committees. These reform committees are not going to help in any way. This reminds me a joke. Once upon a time, an Astrologer met a King and he told him that you would die very soon. The King asked the Astrologer that when would I die? The Astrologer said that he would die within fifteen days. Then the King directed his soldiers to immediately behead the Astrologer. Like that, these committees are proverbial astrologers. These committees are deciding the fate of 1.56 lakhs employees on the grounds that they are surplus thus their livelihood is going to be denied.

మ. 2.20

I request the Hon'ble Minister for Finance to see the CAG report on Civil Supplies Department. Page 6. "While the government was raising high cost borrowings @ 11% to 14%, its investments in government companies fetch insignificant returns of less than 10.08% during the last five years. i.e. from 1995 to 2000. There were twenty two incomplete major and medium projects date back to 1970. Regarding overdraft, what just now I have said, is being corroborated by CAG. The State Government took recourse to ways and means, advances and overdraft for 291 days amounting to Rs. 775 crores during the year 1999-2000. If you see paragraph 1.95, Revenue and Fiscal Deficits were increased significantly over the past five years though they have declined during the current year. The decrease in revenue deficit was however achieved at a cost of partial freezing of expenditure of Rs. 303 crores pertaining to water supply, sanitation, housing, urban development under social services and rural development under economic services. Another paragraph 1.10, Public Debt. During the last five years, the total liabilities of the government have grown to 90% on account of 145% growth in internal debt. 70% growth in loans and advances from Government of India and 80% growth in other liabilities. Under the heading of Indicators of financial performance of the State Government, it had negative balance from current revenue BCR in four out of five years suggesting that the Government had to depend only on borrowings for meeting its plan expenditure except in the year 1997-98 when the BCR was positive.

Further, if we talk about revenue surplus, where is the revenue surplus when your expenditure depending upon the borrowings. Interest ratio has gone up from 0.09% in 1995-96 to 0.11% in 1999-2000 due to huge increase in interest payment. This is what the CAG is saying. The debt ratio has been increasing since 1997 and stands at 0.26% in 1999-2000 indicating increasing pressure on the finances of the state. The ratio of outstanding guarantees to revenue receipts had increased to 80% indicating high risk exposure of the government. This is very high.

మ. 2.30

What about the assets and liabilities? The ratio of assets to liabilities has all along been less than one and is on the declining trend from 0.93 in the year 1995-96 to 0.73 in the year 1999-2000 indicating the deterioriation in the asset liability position. I would like to draw your attention to the Overview of the C&AG Report (Commercial).

"The aggregate investment in 48 Government companies and three Statutory corporations as on 31 March, 2000 was Rs.17394.39 crore. Of the total share capital (including share application money) of Rs.5224.74 crore, Rs.4350.59 crore were invested by the State Government, Rs.854.27 crore by Central Government and Rs.19.88 crore was by others. Out of 48 Government Companies, 14 companies were non-functional, being under closure, liquidation, merger etc. The budgetary outgo from the State Government to 13 Government companies and two Statutory corporations during the year 1999-2000 was Rs.2690.40 crore comprising equity: Rs.205.87 crore, loans: Rs.1300.59 crore and subsidy: Rs.1183.94 crore. Only four companies and two Statutory Corporations had finalised their accounts for the year 1999-2000 and the accounts of the remaining companies/corporations were in arrears for periods ranging from one year to 16 years."

The C&AG Report is clearly saying as to what the Government is doing? Next, I would like to draw your attention to Review on tariff, billing and collection of Revenue. On Page 33 of the C&AG Report, it is stated as follows:

"Transmission and Distribution (T&D) losses during the years 1994-95 to 1998-99 ranged between 18.9 and 33.1 per cent as against the Central Electricity Authority norm of 15.5 per cent. The excess losses resulted in loss of revenue of Rs.3040 crore, adequate to set-up an 860 MW thermal power station." I request the Hon'ble Minister to go through the Report and see as to what the C&AG Report says. The T&D losses are to the tune of Rs.3040 crore. The C&AG Report says that it is adequate to set-up an 860MW thermal power station.

**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

Madam Speaker, I would like to draw your attention to Paragraph 2B.8.10, at Page 33 of the C& AG Report (Commercial). It is stated as follows:

"Non-inclusion of surcharge clause in tariff to recover increases in cost of power purchased, transit losses of coal, loss of interest due to delay in finalisation of fuel cost adjustment and non-revision of service line charges resulted in loss of revenue of Rs.2106.19 crore."

Madam Speaker, now I would like to draw your attention to C& AG Report (Revenue Receipts) wherein under Uncollected Revenue, at the end of March, 2000, the uncollected revenue in sales tax, the State Excise duties, Motor Vehicles Tax, Stamp Duty, Registration Fees and Stamp duties comes to Rs.2264.67 crores. I would like to know as to the steps taken by the Finance Department for collection of the uncollected revenues?

MADAM SPEAKER: Please conclude.

SRI ASADUDDIN OWAISI: I am just concluding. Coming to privatisation of ports, if we take Kakinada Port, they gave commitments to Singapore based Consortium. But the commitments with regard to raising further amounts are not fulfilled. Financial closure is not done. The Hon'ble Minister has been quoted as saying that they are not going to invoke penal clause because this is a new experiment and that they wanted it to succeed. What about Krishnapatnam Port? There is no movement. All efforts with regard to privatisation are failed. Now it has been given to NETCO Pharma. It seems that the Power Project at Krishnapatnam stinks like power sector project.

Madam Speaker, with regard to Spinning Mills at Nellore and Rajahmundry, no money has been given to cotton suppliers and it is a clear fact that they cannot sell unless the dues are paid to the cotton suppliers. The Legal Advisor of a Public Enterprise Department has told the Department to issue an advertisement in a newspaper. Cotton suppliers have gone over there and when they questioned as to how they could issue an advertisement, the Legal Advisor advised them to go to court and obtain stay orders. Accordingly, they went to court and obtained stay orders. The Government went on record and said that after selling of the Spinning Mills at Nellore and Rajahmundry, they would pay to the cotton suppliers. Cabinet decision has also been taken in this regard. But that decision also has been flouted.

With regard to Lachaiapet Sugar Mill at Bobbili, four I.A.S. officers refused to sign because the Principal Secretary of Public Enterprise Department wanted to do things in his own way. He advertised for a Media Advisor and Rs.60,000/- has been given to the Media Advisor as a salary. Madam Speaker, the World Bank norms clearly say that the Media Advisor should be appointed from within the State and that he should be a telugu speaking person. Whereas the person appointed to the said post is from North India. Don't we have qualified people in Andhra Pradesh?

Madam Speaker, last year, an amount of Rs.32 crores was allocated towards Minorities Welfare Department. Out of the said amount, only an amount of Rs.15 crores has been given. Madam Speaker, today is the end of the financial year. I would like to know as to when the Government is going to release the reamining amount. The Government makes tall claims but they don't give the money. What is the fate of Wakf Board property? I will give you one example. Krishna Hotel at Lakdi-ka-pul.

(INTERRUPTIONS)

Property worth crores of rupees has been destroyed. Lastly, Madam Speaker, an amount of Rs.1200 crores has been allocated to Home Department. Despite the huge amount allocated, we are not getting results. Finally, I would request the Hon'ble Minister for Finance to please arrange to immediately pay the remaining amount to the Minorities Welfare Department and also to look into the Public Enterprise Department which is blatantly going on doing wrongs. I thank you for giving me this opportunity.
మ. 2.40

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ద్రవ్య వినియోగ బిల్లుకు సంబంధించి, మంత్రిగారు మేము మాట్లాడే స్పీచ్ ఏమిటి అనేది ఎక్స్‌పెక్ట్ చేసి, ఇదే మాట్లాడతారని అనుకుంటే, he is too intelligent. కేటగారికల్‌గా ఓవర్ డ్రాఫ్ట్ గురించి చెప్పాలంటే, 291 రోజులు మన ప్రభుత్వాన్ని ఓవర్ డ్రాఫ్ట్‌తో నడుపుతున్నామా, లేదా? నడిపితే పేరు వారు రోజూ కూడా చేట పట్టుకుని సంపారం చేసినట్లు కాదా? ఇక స్వర్ణాంధ్ర ఎక్కడ, విజన్-2020 ఎక్కడ? వాస్తవాలు కఠినంగా ఉంటాయి, వెగటుగా ఉంటాయి. ప్రభుత్వం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు చాలా తీవ్రంగా ఆలోచించాలి. 1990లో సప్లిమెంటరీ బడ్జెట్ ఇచ్చిన దానికి రు. 14 కోట్లు, 1991లో రు. 101 కోట్లు, 1992లో రు. 72 కోట్లు, 1996కి వచ్చేసరికి రు. 292 కోట్లు ఎక్సెస్ ఖర్చు చేసి అప్రూవల్‌కు తెచ్చాము. అప్పుడు ఖర్చు చేశారు. పి.ఎ.సి ముందుకు వస్తాయి అంటారు. మేము అక్కడ అడిగితే, ఖర్చయింది, పోస్ట్‌మార్టమ్‌లాగా ఉంటుంది, ఎందుకు పోనివ్వండి అని అంటారు. ఈ

వ్యవస్థను ఎట్లా సెట్ చేస్తారు? ఈ రకంగా వివిధ అవకతవకలతో నష్టం జరుగుతోంది. ప్రభుత్వానికి రావలసిన వాణిజ్య పన్నులు, ఇతరత్రా ట్యాక్సెస్ విషయంలో 70 శాతం వసూలయింది, 30 శాతం కాలేదు అన్నారు. ఇది చాలా ముఖ్యంమైన రెవెన్యూ. గవర్నమెంట్ పెద్దలను ఊరుకున్నది. పేదల మీద పన్నులు ఆగలేదు. ఒకటే అడుగుతున్నాను. ప్రభుత్వం కానీ మంత్రులు కానీ ఏది అడిగినా సరే, ఏదో కొంత నెట్టుకుని, అటూ, ఇటూ పులిమి, సమాధానాలు చెప్పడం జరుగుతోంది. దురదష్టం ఎవరు ఎంత సమయం వృధా చేశారో కానీ, అనేక శాఖలకు సంబంధించి డిమాండ్స్ చర్చకు రాకుండా పోయాయి. అవి చర్చకు వస్తే, అనేక విషయాలు బయటకు రావలసి ఉంది. ఒక విషయం చెబుతాను. ఒక పెద్ద అడ్వకేటు తన క్లయింటేతో జడ్జిగారు ఏది అడిగినా బేబేబే అని చెప్పమన్నాడట. క్లయింట్ ఆ రకంగానే చెప్పి, అక్విట్ అయి బయటకు వచ్చిన తరువాత అడ్వకేటు ఫీజు అడిగినా కూడా బేబేబే అని సమాధానం చెప్పాడట. ప్రతి దానికీ మమ్మల్ని అంటారు. మమ్మల్ని కన్విన్స్ చెయ్యడానికే ఏదో సమాధానం చెబుతారు. ఓవర్ డ్రాఫ్ట్ విషయంలో మంత్రిగారు ఏం సమాధానం చెబుతారు?

శ్రీ పై. రామకృష్ణుడుః ఆ అడ్వకేట్ ఎవరో కాదు, నర్సింహయ్య గారే.

శ్రీ నోముల నర్సింహయ్యః నేను అనేది ఓవర్ డ్రాఫ్ట్ కోసం ఏం సమాధానం చెబుతారు? రోజు రోజుకు పెరుగుతున్నది. ఒక్క బిల్లు కూడా చెల్లించకపోతే ఎట్లా? విజయవాడలో మాకు డబ్బు రాలేదని, ఆమరణ నిరాహార దీక్షకు పాల్పడిన ఉదంతం లెక్చరర్స్‌ది. దీనికి సంబంధించిన వివరాలు మీకు పంపుతున్నాను.

( గౌ. సభాపతికి పత్రాలను పంపడం జరిగింది.)

మరొకవైపున కుంభకోణాలు లక్షలలో జరుగుతున్నాయి. నిన్ననే డిస్కస్ చేశాము. ఈ రకంగా జరుగుతోంది. అందుకే అడుగుతున్నాను తప్ప మరొక ఉద్దేశంతో కాదు. ఇది ప్రధానమైనది. ఫైనాన్స్ మినిస్టర్ గారికి అన్నీ తెలుసు. ప్రభుత్వం గాలా ఇంటెలిజెంట్‌గా సభను పరిగణనలోకి తీసుకోకుండా, పన్నులు వేసి ఆదాయం పెంచుకుంటోంది. గత శాసన సభలో కూడా చర్చించాము. సభను పరిగణనలోకి తీసుకోకపోతే, ప్రజాస్వామ్యం మీద ఎంత వరకూ నమ్మకం ఉన్నట్లో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్‌కు సంబంధించి సరికొత్త విధానం. గుంటూరు జిల్లాలో వ్యవసాయ భూములకు సంబంధించి వారికి వారే రేట్స్ ఎన్‌హ్యాన్స్ చేసి, ఈ రేటు ప్రకారం వసూలు చేస్తామని చెప్పి, ఆర్బిటరీగా డబ్బు కలెక్ట్ చేస్తున్నారు, ప్రభుత్వ ఖజానాకు. ఏమిటిది? ఇదెట్లా కరెక్ట్ అవుతుంది? రాష్ట్రవ్యాప్తంగా ఒక యూనివర్సల్ రూల్ ఉండదా? ఈ రకంగా తయారవుతోంది పరిస్థితి. ఇప్పటికీ పరిస్థితి అర్థం చేసుకోకుండా ఉన్నారు. రాష్ట్రంలో కరువు వచ్చింది. దీనికి సంబంధించి లేదు అనకుండా కొద్దిగా ఉంది అన్నట్లు షార్ట్ డిస్కషన్ పెట్టారు. రెవెన్యూ మంత్రిగారు ఇచ్చింది లేదు మేము పుచ్చుకున్నదీ లేదు. ఇప్పుడయినా పరిస్థితి అర్థం చేసుకుని కరువుతో అల్లాడుతున్న ప్రజలను ఏ రకంగా ఆదుకుంటారు అనేది ఆలోచించాలని కోరుతున్నాను. ప్రజలను మనలను వాచ్ చేస్తున్నారు అని వారే అంటూ ఉంటారు. వాచ్ చెయ్యడం కాదు దుమ్ము దులపడానికి సిద్ధంగా ఉన్నారు. రీజనల్ ఇంబ్యాలెన్స్ మానవ కల్పితాలు కావట. సామాజిక కారణాలట. గోదావరి జలాలను మళ్లించకుండా చెయ్యడం కల్పితమా, కాదా? ఎస్.ఎల్.బి.సి పరిస్థితికి కారణం సామాజిక పరిస్థితులా? మా వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి 1996లో ముఖ్యమంత్రిగారు రాయి వేశారు. ఇక్కడ నుంచి కాలువ తెస్తామని అన్నారు. 1996 నుంచీ ఇప్పటి వరకూ కూడా క్లియర్‌గా డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది, ప్రతి సారీ రు. 25 కోట్లు ఉంటుంది కానీ కనీసం 25 పైసలు కూడా ఖర్చు చెయ్యరు. కరువుతో ప్రజలు అల్లాడుతున్నారు. చేస్తామని ఎందుకు చెబుతారు? ఎందుకు ప్రజలను మోసం చేస్తారు? ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ సంస్థలను ఒకవైపు నుంచి మూసివెయ్యడానికి, అవి నష్టపోవడానికి కారణం మన విధానాలే. ప్రకాశం బ్యారేజికి సంబంధించి 70 క్రెస్ట్ గేట్స్ రిపైర్ చెయ్యడానికి రు. 17 కోట్లు ప్రభుత్వం మంజూరు చేశారు. సీతారాంపురంలో వర్క్‌షాప్ ఉంది. అది గవర్నమెంట్ వర్క్‌షాప్. 20,30 ప్రాజెక్ట్స్ చేసింది. దానికి ఇవ్వకుండా ప్రయివేటుకు ఇస్తున్నారు. మనం చెయ్యకుండా, ఏ విధంగా ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించడం ఏమిటి? ఈ విధానం ప్రయివేటు రంగంలో కొందరు వ్యక్తుల జేబులు నిండడానికి

ఉపయోగపడుతుందా, లేదా? ఈ విధంగా ఉంది. సామాజిక సేవలు చేస్తామని అంటారు. ఏమయినా అంటే ఫైనాన్స్ మినిస్టర్‌గా కోప్పడతారు. గవర్నమెంట్ హాస్పటల్స్‌ను ఏ స్ఫూర్తితో పెట్టారు? వెళ్లి చూడండి. హాస్పటల్స్‌లో మందులు ఉండవు. ఇల్‌నెస్ ఫండ్ వాపస్ తీసుకున్నారు. పేషెంట్స్‌కు బెనిఫిట్ అని చెప్పి యూజర్ చార్జెస్ పెట్టారు. ప్రభుత్వానికి సంబంధించి ఇది బాగానే ఉందని అనిపిస్తున్నా, ఎటు వైపు పోతున్నారనేది ఆలోచించడం లేదు. రాజ్యాంగ ప్రమాణాల ప్రకారం నిర్దేశించిన బాధ్యతను విస్మరించినట్లు కాదా? ఆలోచించాలి.

కుల వివక్షతకు సంబంధించి ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటోందని అన్నారు. ముందు కుల వివక్షత లేనే లేదని అన్నారు. మా సి.పి.ఐ పార్టీ తరఫున గొడవ చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విషయాలు తీసుకువచ్చిన తరువాత హౌస్‌లోనే చర్చ వచ్చి, ఆర్థిక మంత్రిగారు స్పీకర్‌గా ఉండగా కమిషన్ వేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్. వారు చాలా ప్రాంతాలు తిరిగారు. ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదు. కానీ బి.సి, ఎస్.సి ఆఫీసర్స్‌ను కలెక్టివ్‌గా అడగండి. అనేక విషయాలు బయటకు తీసుకు వచ్చారు. వార్తా పత్రికలలో వచ్చింది. కుల వివక్షతకు సంబంధించి సరైన విధానంలో యాక్షన్ తీసుకుంటే, వారి పట్ల జరిగే అవమానాన్ని తొలగిస్తే ఫలితం ఉంటుంది. ఆ రకంగా ఆలోచించినట్లయితే, ప్రభుత్వం ఈ పాటికే చర్య మొదలు పెట్టి ఉండేది. కానీ మొదలు పెట్టలేదు. పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చును.

ప్రభుత్వ ఆస్తుల విషయం ఫైనాన్స్ మినిస్టర్ గారికి తెలుసు. ఇంతకు ముందు సభలో చెప్పాము. రికార్డ్స్‌లో ఉంది. సభ నడుస్తుంటే, సభను పరిగణనలోకి తీసుకోకుండా, అర్బన్ సీలింగ్ యాక్ట్ క్రింద వచ్చే భూములను అమ్మివేసే కార్యక్రమానికి జి.వోను తెచ్చారు. ముషీరాబాద్ జైలు స్థలాన్ని గాంధీ హాస్పటల్‌కు ఇవ్వమంటే వేరే వారికి ఇస్తున్నారు. నిజం కాదా? ఆలోచించాలి. డబ్బు వస్తుందనుకుంటున్నారు. కానీ రాష్ట్రంలో అల్లాడుతున్న ప్రజలను గురించి ఆలోచించడం లేదు. రు. 390కు ఎయిడెడ్ కళాశాలలలో ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి వేతనాలు లేవు. డిగ్రీ కాలేజీలలో పని చేసే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఈ పరిస్థితులు చూడకుండా ఉంటే ఏమనాలి? ఆలోచించవలసిన అవసరం ఉంది. అన్నిటిని ప్రయివేటుకు చెయ్యడం ఎంత వరకూ సమంజసం? డిపెప్ విషయం ఉంది. అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఒప్పుకున్నారు. విద్యకు సంబంధించి ముందుకు పోతున్నామని నిన్ననే అన్నారు. నిన్నటి శాసన సభలో చర్చ చూడండి. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి రు. 80 లక్షల వరకూ దుర్వినియోగం జరిగితే, పాపం ముఖ్యమంత్రిగారు అంటారు, '' నా దృష్టికి ఇప్పుడే వచ్చింది'' అన్నారు. సుమారు రు. 1 కోటి వరకూ దళిత పిల్లలకు సంబంధించిన డబ్బు ఈ రకంగా జరిగితే ఏమనాలి? మద్యం కొనుగోలు విషయంలో నెలకు రు. 18 కోట్ల చొప్పున పోతున్నాయి. రు. 200 కోట్ల వరకూ పోతోందని అంటే వారు చెప్పే సమాధానంలో ఇటున్న కాంగ్రెస్ వారిని ఉద్దేశించి, మీ కాలంలో నుంచీ వచ్చింది అని చెబుతారు. మనకు రావలసిన డబ్బు ఓవర్ డ్రాఫ్ట్‌తో అప్పులపాలవుతున్నాము. ఆలోచించాలి. రు. 200 కోట్ల వరకూ లంచాలు తీసుకున్నారు, పత్రికలలో వచ్చింది, ఏమయింది? సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ పరిస్థితి ఈ విధంగా ఉంది. తెలిసిన తరువాత కూడా '' నాకు తెలియదు'' అని నిద్రపోతున్నామని అంటే ఎవరు ఒప్పుకుంటారు? ఎ.సి.బి రిపోర్టు క్లియర్‌గా వచ్చిన తరువాత కూడా ఈ రకంగా ఉంది. సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ చర్చకు రాలేదు. మంత్రిగారు సమాధానం లేకుండా పోయింది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెబుతారు. అందరినీ పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని అంటారు. చేస్తారో, లేదో కానీ ఎస్. టిలకు ఇచ్చిన డబ్బు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చింది. ఖర్చు చెయ్యకుండా, యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల ఆ తరువాత అది రాకుండా పోయింది. ఇచ్చిన దానికి ఖర్చు చెయ్యకుండా, మరొక దానికి ఖర్చు చెయ్యడం వల్ల, యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల తరువాత గ్రాంట్స్ రాలేదని పత్రికలలో వచ్చింది. చూడండి. అవునా, కాదా? వారి వద్ద క్లిప్పింగ్స్ లేకపోతే నేను పంపుతాను.

(దిన పత్రిక క్లిప్పింగ్స్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

మ.2.50

అది ఒకసారి ఆలోచించండి. ఇది మేము ఇచ్చే రిపోర్టు కాదు.

ఇకపోతే బి.సి.లకు సంబంధించి రాష్ట్రంలో 52 శాతం మంది బి.సి.లు ఉన్నారు. అంటే సుమారు నాలుగు కోట్ల మంది. గత సంవత్సరం వారి కోసం 211 కోట్ల రూ.లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 292 కోట్ల రూ.లు అంటే, సుమారు 80 కోట్ల రూ.లు మాత్రమే అదనంగా కేటాయించారు. అంటే మొత్తం బడ్జెట్ అలొకేషన్‌లో మీరు కేటాయించింది 0.83 శాతం మాత్రమే ఈ నాలుగు కోట్ల మందికి. అంటే రాష్ట్ర జనాభాలో సుమారుగా సగం మంది ఉన్న వారికి. అయినా పోయిన సంవత్సరం ఒక్క బుడ్డ పైస కూడ రాలేదు. కావాలంటే మీరు ఏ జిల్లాలోని బి.సి.కార్పోరేషన్‌కు వెళ్లి చూసి వచ్చి అడిగినా ఏ అధికారి మిమ్మల్ని కాదనరు.

ఇకపోతే గత సంవత్సరం 80 వేల మందికి బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చామన్నారు. పోయిన సంవత్సరం మీరు ఎంతమందికి వాస్తవంగా డబ్బులిచ్చారో ఒకసారి చూడండి. ఉదాహరణకు నేను చెపుతాను, నల్గొండ జిల్లాలో మొత్తం 11 వేల మంది బి.సి. విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం ఫ్రెషర్స్ అప్లయ్ చేసుకొంటే, కేవలం నాలుగువేల మందికి మాత్రమే మీరు ఇచ్చారు. మిగిలిన వాళ్లు వాళ్ల దారిన వాళ్లు పోయారు. వాళ్లు తమ చదువులు మధ్యలోనే వదిలివేసి ఏ కార్మికుడుగానో, మరేదో పని చేసుకోవడానికి పోయారు. అటువంటప్పుడు అరాచకం రాకుండా ఎందుకు పోతుంది? దానిని ఆలోచించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, బి.సి. జనాభాలో మెజార్టీ జనాభా గొర్రెల పెంపకందార్లే ఉన్నారు. పోయిన సంవత్సరం వారికి 83 కోట్ల రూ.లు కేటాయించారు. అందులో ఒక్క పైస కూడ రిలీజ్ చేయలేదు. ఈ సంవత్సరం పాపం రామకృష్ణుడుగారికి చేతులు కూడ రాలేదు. ఈ సంవత్సరం పేపర్ మీద కూడ చూపించడం ఎందుకు దండగ అని బడ్జెట్ అలొకేషన్ కూడ చేయలేదు. నేత కార్మికుల్ని వారి ఆస్థులను వారు అమ్ముకొని, వారి అప్పుల్ని పూడ్చుకోమంటున్నారు. గీత కార్మికుల విషయానికి వస్తే , ఇప్పటి వరకు కనీసం వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవారు. ఇప్పుడు అది కూడ లేదు. దానిని తీసుకొనివెళ్లి ఆపద్బంధు పథకంలో కలిపారు. ఆ కార్పోరేషన్‌కు కొద్దోగొప్పో డబ్బు ఇస్తే, దానిని కాస్త కార్పోరేషన్ ఎం.డి. దాదాపు 1 కోటి 50 లక్షల రూ.లను మింగేశాడు మందికి ఏమి ఇవ్వాలని. మరి దీని గురించి ఆలోచించాలా వద్దా? ఇకపోతే , ఆదరణ . అందులో కుడా అవినీతి బాగా పెరిగిపోయిందని ప్రభుత్వం ఒప్పుకొంది. క్యాబినెట్ మీటింగ్ అయిన తరువాత అన్ని పేపర్లలోనూ వచ్చింది. ఇకపోతే రోష్ని పథకం . దీని క్రింద ఏ ఒక్క మైనార్టీ లబ్ది పొందలేదు. ఇక గిరిజనులకు సంబంధించిన చైతన్యం . ఆ గిరిజనులకు మీరు చైతన్యం కల్గించారా? ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు చెప్పి దాట వేసి బయటకు వచ్చేశారు. ఇకపోతే ముంద□డుగు . దళితులకు సంబంధించినది. వారికి కూడ ఎక్కడా దీని క్రింద సహాయం చేసినట్లుగా అగుపడదు. మీరు చెప్పండి – ఏ యే జిల్లాల్లో ఎన్నెన్ని యూనిట్లు ఇచ్చారో పోనీ, నల్గొండ జిల్లాలో మీరు ఎన్ని యూనిట్లు మంజూరు చేశారో చెప్పండి. దీపం అన్నారు. దీని క్రింద 52 శాతం ఉన్న బి.సి.లకు ఎంత మందికి మీరు గ్యాస్ ఇచ్చారు? ఏమన్నా అంటే సి.ఎం .ఇ.వై. పథకం అంటారు. 15 శాతం జనాభా ఉన్న ఎస్.సి.లకు, అదే విధంగా బి.సి.లు ఎంత మందికి లాభం జరిగింది? సిఎంఇవై పథకం ఎంతమందికి ఉపయోగపడింది? ఈ విషయంలో మీరు ఆలోచిస్తే మీరు ఏ మేరకు పేదలకు ఉపయోగపడుతున్నారో చూడండి. మీరు ఏది చెప్పినా జన్మభూమిలో తీసుకొంటామంటారు. మేము ఏమి కాదనడం లేదు. అయితే దాని పేరుతో మీరు స్థానిక అధికారుల అధికారాలను స్వాలో చేస్తున్నారు. ఎం .పి.పి., జెడ్.పి. లు లేవు. కాబట్టి మీరే ఆ మొత్తం అధికారాల్ని స్వాలో చేస్తున్నారు. అక్కడ సర్పంచ్ మాత్రం నామమాత్రంగా ఉండిపోతున్నాడు. మనం వెళ్లినపుడు మన కళ్లపడిన ఎం.ఆర్.ఓ.లను, ఆర్.డి.ఓలు వంటి చిరుద్యోగులను సస్పెండ్ చేసి *వస్తున్నాం . ఇదే పద్ధతిలో కేంద్రం నుండి ప్రైమ్ మినిస్టరో మరొకరో మన రాష్ట్రానికి వచ్చి* గ్రామాలకు పోయి జోక్యం చేసుకొంటే మనం ఊరుకొంటామా? అప్పుడు మాత్రం ఊరుకోము అది మనకు బాధాకరంగా ఉంటుంది. అందుకని

కేటాయిస్తున్నటువంటి ద్రవ్యం ఎటు వైపు పోతున్నది, ఎవరికి ఉపయోగపడుతున్నది? మనం ద్రవ్యం వినియోగించుకోవడం కోసం ఈ బిల్లును ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడ పెట్టుకున్నాం . మన ద్రవ్యం అంతా కొంత మంది దళారీలకు, కొంత మంది లంచగొండు చేతుల్లోకి పోతున్నది. పేదలకు మాత్రం పోవడం లేదు. మెదక్ జిల్లాలో వన సరరక్షణ సమితుల కార్యక్రమంలో 80 లక్షల రూపాయాల అవినీతి. అయ్యవారి సేవలు ఆన్ డ్యూటీ,జైలు అధికారుల అవినీతి ఈ రకంగా అవినీతి ఉంటే మన అప్రొప్రియేషన్ బిల్లు ఏ విధంగా ప్రజానీకానికి ఉపయోగపడుతుంది? అది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. రామకృష్ణుడుగారి చలవ వల్ల ఐస్‌గడ్డ ఇస్తున్నారు రాష్ట్రానికి. దానిని అధికారులు వాడుకొని గ్రామానికి వెళ్లేసరికి ఒక న్న డ్రాప్ అవుతున్నది. ఆ డ్రాప్‌తో ఏ రకంగా ఆ గ్రామం ఏ విధంగా ముందుకు పోతుందో ఆలోచించమని మీ ద్వారా కోరుతున్నాను. ఆ ఒక్క డ్రాప్‌తో మీరు స్వర్ణాంధ్రాప్రదేశ్ చేస్తామంటే, అది స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుందా? మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇంకొక చిన్న విషయం ఏమిటంటే, ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ క్యాంపులు నిర్వహించింది. ఆ సందర్భంగా సభ్యత్వ కార్డులను ప్రింట్ చేసింది. నేను చూశాను. అందులో ఏమి వ్రాశారంటే, తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులుగా చేరండి, ప్రభుత్వ కార్యక్రమాల్లో లబ్ది పొందండి అని. ఇదేమిటి అధ్యక్షా? ద్రవ్య వినియోగ బిల్లు పాస్ చేసేటప్పుడు ప్రజలందరికీ అంటున్నాం, మరి ఈ రకంగా పార్టీ కార్యకర్తలు అయిన వారికి ప్రభుత్వ లబ్దిని ఏ విధంగా ఇస్తారు? సోదరులకు ఏదైన ఇబ్బందిగా ఉంటే నేను ఆ కార్డులను పంపిస్తాను. ఆ రకంగా కార్డులు ప్రింట్ చేయడం సమంజసమేనా? రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కుల ద్వారా మనం బడ్జెటరీ అలొకేషన్స్ చేసుకొంటున్నాం .........శ్రీహరిగారు తరువాత మాట్లాడుదురు. తొందర ఎందుకు?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాల్ని మేము నిర్వహించుకుంటున్నాం . చాల ప్రజాస్వామ్యబద్దంగా మేము మా సంస్థాగత ఎన్నికలు నిర్వహించుకుంటున్నాం . ఎవరయితే మా పార్టీ విధానాల పట్ల, తెలుగుదేశం ప్రభుత్వ విధానాల పట్ల నాయకత్వం పట్ల విశ్వాశంతో ఉన్నారో వారు మాత్రమే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వాలు తీసుకొంటున్నారు. వారిని ఏ రకంగా మేము ప్రలోభ పెట్టటానికి ప్రయత్నం చేయడం లేదు. అందులో ప్రత్యేకించి మా మెంబర్‌షిప్ ఫార్మ్స్ మీద, మేము ఇచ్చే ఐడెంటీ కార్డ్స్ మీద గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడా ఆ రకమైన విషయాలు లేవు. లేని విషయాలను వారు సభలో ప్రస్థావించి, తెలుగుదేశం పార్టీని తప్పుపట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది వాస్తవం కాదు అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అద్యక్షా, అది వాస్తవం కాదంటే నేను మొత్తం పేపర్లు తీసుకొని వచ్చి సబ్మిట్ చేస్తాను. నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. వారు కాదంటే నేను వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. ద్రవ్య వినియోగ బిల్లు అన్నది ప్రజలకు సంబంధించినది. మెజార్టీ ప్రజల అవసరాలకు వినియోగించవలసిన బిల్లు . శ్రేయోరాజ్య స్థాపన కోసం మనం అనుకొన్న పద్ధతుల్లో రాజ్యాంగానికి లోబడి మనం ఉపయోగించుకోవాలి కాని మనకు ఇష్టం వచ్చిన పద్దతుల్లో వినియోగించుకొంటామంటే ఎట్లా? కేంద్రం నుండి వచ్చే గ్రాంట్లను మీరు ఇతర కార్యక్రమాలకు డైవర్ట్ చేస్తున్నారా లేదా? మీకు కావాలంటే ఏంపుల్ ఎంగ్జాంపుల్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. అది పేదలకు అందడం లేదు. ఎస్.టి.లకు కేటాయించిన డబ్బుల్ని దారి మళ్లించారు. పేపర్లో వచ్చింది. కావాలంటే మీకు చూపిస్తాను. కాబట్టి ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేసుకొనేదేమిటంటే, సుప్రీంకోర్టు క్లియర్‌గా ఒక డైరక్షన్ కూడ ఇచ్చింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసిల కోసం కేంద్రం ఇస్తున్నటువంటి డబ్బును దానికి సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇస్తేనే మిగిలిన డబ్బు రిలీజ్ చేయమని. కాని మీరు ఆ సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. కావాలంటే ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ చూపించడానికి నేను ఎప్పుడు కూడ వెనకాడబోను.

ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఎప్పుడు చెప్పినా మేము చేసే దాంట్లో కొత్తదనం ఉంటుందని అంటారు. కొన్ని రోజులు మీరు ఓటాన్ అకౌంట్ అని పెట్టారు. ఆ తరువాత ప్రపంచలోనే ఎక్కడా లేని విధంగా జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టామన్నారు. దీంట్లో ఇప్పటికే మీరు ఆర్థికంగా మొత్తం కూరుకొనిపోయారు. ఎక్కడా ఒక్క పైస పేమెంట్ చేయలేదు. పైగా మేము చెప్పిన దాంట్లో తప్పులున్నాయన్నారు. ఈ రోజున ఉన్న పరిస్థితుల్లో మనం ద్రవ్యాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలి. అప్రాప్రియేషన్ బిల్లు మిస్‌అప్రాప్రియేషన్ కాకుండా చూడవలసిన అవసరం ఉంది. అది మనందరి బాధ్యత. కాని ప్రభుత్వం అందుకు ఒప్పుకోవడానికి సిద్ధపడటం లేదు. ఎక్కడ చూసిన అవినీతి. దాని గురించి పట్టించుకోవడం లేదు. ఇందాకే ఓవైసీగారు ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ గురించి చెప్పారు. సరే ఇంకా దాని గురించి డిటేల్డ్‌గా పోను. ఇప్పుడున్న పరిస్థితుల్లో మీరు ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోండి. మీరు గత సంవత్సరం ఇచ్చిన బడ్జెట్ అలొకేషన్స్‌లో మీరు ఏ మాత్రం ఖర్చు పెట్టారు? ఎక్కడా రిలీజ్ చేయలేదు, ఖర్చు పెట్టలేదు. అటువంటప్పుడు మీరు అనుకొంటున్న స్వర్ణాంధ్రాప్రదేశ్, విజన్-2020 ఎట్లా సాధించగలరు? ఇప్పుడే చెప్పాను మీరు చూపించినటువంటి అప్పులు గురించి . 13 వేల కోట్ల దగ్గర నుండి 32 వేల కోట్ల రూ.లుకు వచ్చింది, తరువాత 37 వేల కోట్లు అన్నారు. ఆ తరువాత 39 కోట్లన్నారు. ఆఖరకు అది 42 వేల కోట్ల రూ.లు అయింది. నేను అనేది ఏమిటంటే అప్పులు బాగా పెరిగిపోతుంటే, లెక్కలు కూడ మరచిపోతున్నారని. అందుకనే వాస్తవాలు చెప్పండి. మీరు లెక్కల్ని మరవకుండా, ప్రజల మీద అప్పుల భారం వేయకుండా చేయండి. మీరు మమ్మల్ని ద్రవ్య వినియోగ బిల్లు ఆమోదించమని కోరే ముందు ఆ ద్రవ్యం ఏ మేరకు ప్రజలకు వినియోగపడుతున్నది ఒకసారి ఆలోచించండి. ద్రవ్యమంతా కొంతమంది జేబుల్లోకి మాత్రమే పోతున్న విషయాన్ని ఆలోచించమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. తమరు ఎట్లాగూ ఎక్స్‌టెండ్ చేసేటట్లు లేరు, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

మ. 3.00

శ్రీ దాడి వీరభద్ర రావు (అనకాపల్లి) :- అధ్యక్షా, ఫిబ్రవరి 14 వ తేదీన గవర్నర్ రంగరాజన్ గారు ఈ సభను ఉద్దేశించి రాబోయే రోజులలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను మీరు చర్చించబోతున్నారు కనుక చాలా విశదంగా చర్చించవలసిందిగా వారు ఆనాడు సందేశం యిచ్చారు. ఏడున్నర కోట్ల జనాభాకు సంబంధించిన అటువంటి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడం కోసం మనం అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వుంది. ఏ విధంగా ఎదుర్కోవాలన్న విషయాలు ఈ సభలో చర్చించవలసిందిగా వారు చెప్పారు. దురదృష్టవశాత్తు బడ్జెట్ సెషన్ అనిపించుకునేటువంటి ఈ సెషన్‌లో బడ్జెట్ మీద ఎన్ని రోజులు చర్చించడం జరిగింది. విషయాల మీద మనం ఏ మాత్రం అవగాహన పెంచుకున్నామనేది ఆలోచించవలసిన విషయం. నేతి బీరకాయలో నేయి లాగా మన బడ్జెటు సెషనులో బడ్జెట్ గురించి చర్చలు జరప లేక పోయాయని బాధగా వుంది. జనరల్ బడ్జెట్ సెషన్‌లో 6 రోజులు చర్చకై కేటాయించవలసి వుంటే కేవలం 5 రోజులు మాత్రమే చర్చ జరిగింది. అందులో కూడా 12 గంటలు మాత్రమే చర్చించడం జరిగింది. అదే విధంగా మిగిలినటువంటి డిమాండ్స్ విషయంలో కూడా సుమారుగా 18 రోజులు చర్చించవలసి వుండగా 5 రోజులు మాత్రమే చర్చ చేయడం జరిగింది. మొత్తం 56 డిమాండ్స్‌ను ఈ సభ చర్చించవలసి వుండగా కేవలం 13 డిమాండ్స్ మాత్రమే చర్చించడం జరిగింది . వాటిలో కూడా 7 డిమాండ్సును పాస్ చేయడం జరిగింది. 6 డిమాండ్స్ చర్చ జరిగిన తరువాత మంత్రి గారు సమాధానం యివ్వడానికి అవకాశం లేకుండా అర్థాంతరంగా ముగియడం జరిగింది. మొత్తం మిగిలిన వాటిలో 56 డిమాండ్స్‌కు 49 డిమాండ్స్ గిలిటన్ చేయడం జరిగింది. శాసన సభ్యులు ప్రజాస్వామిక వ్యవస్థను చూపించవలసివుండగా ఈ సభ అప్రజాస్వామిక అవస్థల పాలయినదని బాధ వేస్తున్నది. ఎందుచేత అంటే మనకు అనేక సమస్యలు వుండి, వాటిని ఈ సంవత్సరమంతా చర్చించడానికి అవకాశం లేదు. అనేక రకాల సమస్యలు మనకు వుంటున్నాయి. వాటిని చర్చించవలసి వుంది. కానీ ఈ 7.60 కోట్ల జనుల గురించి ఆలోచించే సమయం బడ్జెట్ సెషన్ మాత్రమే. అది విఫలమయింది. దీనికి చాలా మంది సభ్యులు కూడా ఆందోళన పడుతున్నారు. ఇంకా కొన్ని డిమాండ్స్ మీద మాట్లాడితే బాగుంటుందని అన్ని పక్షాల వారు కోరడం జరిగింది. అదే విధంగా ఇది నియోజక వర్గాల సమస్యల గూర్చి చర్చించవలసిన సమయం . సబ్జెక్ట్ మీద డిస్కషను జరపడం, అందరూ, ఏదైనా క్లారిఫికేషన్స్ అడగడం వారి వారి నియోజక

వర్గాల సమస్యలు పరిష్కరించుకోవడానికిగాను ఇక్కడ అవకాశం వుండేది. ఈ నాడు అలా ఉపయోగించుకోవడానికి అవకాశాలు లేకుండా పోయాయి. సభ్యుల తాలూకు హక్కులుగానీ, విధానాలు గానీ మనం నిర్వర్తించవలసిన అవకాశం లేకుండా పోయింది. మనకున్న హక్కులను మనం ఉపయోగించుకోవడానికి అవకాశం పోయింది. దీనిని మనం చూసినట్లయితే, ఆలోచించినట్లయితే ఇక్కడ ప్రతిపక్షం వారి పాత్ర , వారి తాలూకు పరిస్థితి అనారోగ్యకరంగా వుంది. అసంతృప్తి కరంగా వుంది. ఎంత సేపూ తెలుగు దేశం మీద విమర్శల వర్షాన్ని కురిపించడానికి ప్రయత్నం చేశారు తప్ప , వారు బడ్జెట్ సెషన్‌ను సజావుగా సక్రమంగా జరిపించడానికి తగు చర్యలు తీసుకోలేదు. ఒక పర్యాయం అందరం చూస్తే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎలక్షన్స్ లో ఓడిపోవడం జరిగింది. వారు అప్పుడు ఇలా అన్నారు. 'Elections are a very important part in our democratic system to which we are deeply committed. I have always said and I do believe that winning or losing of any election is less important than the strengthening of our country and assuring a better life for our people.' ఎన్నికలలో ఓటమిని గానీ, గెలుపును గానీ ప్రక్కన పెట్టి మనం ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి గాను అందరూ కలసి సహకరించాలి . ఓడిపోయినపుడు మనం ఈ ప్రజలకు సహకరించే విధానంలో ప్రభుత్వానికి చేయూత యిస్తామని వారు చెప్పారు. దీనిని ఇన్‌స్పిరేషన్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. ఎన్నికలు జరిగిన సంవత్సరం అయినప్పటికీ కూడా యింకా ఎన్నికల మూడ్‌లో వుంటున్నారు తప్ప నిజమైన రహదారిలోకి పోవాలన్న భావన మనకు కలగటం లేదు. జవహర్లాల్ నెహ్రూ గారు కూడా యిలా అన్నారు. 'As long as there are tears and sufferings so long our work will not be over.' మనకు ప్రజల కళ్లలో కన్నీళ్లు, జీవితంలో కష్టాలు కనిపించినందువల్ల మన ధ్యేయం యింకా పూర్తి కానట్లే అన్నారు. ఇవి ప్రతి చోటా వున్నాయి. ప్రజలలో కన్నీళ్లు చూసినప్పటికీ వారి పరిస్థితులను కష్టాలను సాల్వ్ చేయవలసిన అవసరం వుంది. దానికి గాను తెలుగు దేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు తన శక్తినంతా ఉపయోగించి 24 గంటలూ పనిచేసి ఈ రాష్ట్రాన్ని సుభిక్షంగా, స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా చేయడం జరుగుతున్నది, చేస్తున్నారు. ఇందులో మన పాత్ర ఎంతైనా వుంది. మన పాత్రను మనం పోషించవలసిన అవసరం శాసన సభ్యులకు వుంది. డా. అంబేద్కర్ చెబుతూ సంవత్సరానికి 18 గంటలు పని చేసిన శాసనసభను గూర్చి రెఫర్ చేయడం జరిగింది. అలా రెఫర్ చేస్తూ యిలా అన్నారు. శాసన సభ్యులు గానీ, పార్లమెంట్ సభ్యులు గానీ కలసి పోయేటువంటి విధంగా, చర్చలు చేయవలసిన అవసరం వస్తుందని చెప్పారు. అది నిజమే. ఈ నాటి పరిస్థితులు చూస్తే శాసన సభలో గానీ, పార్లమెంటులోగానీ చాలా ఎక్కువ రోజులు మనం చర్చించడం జరుగుతున్నది కానీ ఫలితాలు మాత్రం అంతగా లేవు. ఎప్పుడు చూసినా ఏదో కొట్లాటలు లాగా కనిపిస్తోంది ఆల్ మాటర్స్ పై సమ్ వాట్ ఎక్కువ సమయాన్ని కేటాయించిన దానికి వెచ్చిస్తున్నట్లు కనపడదు. ప్రజలందరూ కూడా తమ గురించి ఏమనుకుంటున్నారు, ఏమి మాట్లాడుకుంటున్నారు, ఏ సబ్జెక్టు మీద ఎంత సేపు మాట్లాడారు అని ప్రశ్నించుకుంటే, ఈ రోజు మనకు గుర్తుకు వచ్చేది. Once Dr.B.R. Ambedkar said: 'We do not need to find fault with the song because it is the singer that has to sing.' ఒక సాంగ్ ఇది . ఇది బాగా లేకపోతే దానిని విమర్శించడం కాదు, దానిని పాడిన వారిలో లోపం వుంటుందని చెప్పారు. శాసన సభలోను , పార్లమెంటులోను వున్నటువంటి విధానంలో లోపం లేదు. లోపమల్లా విషయంలోనే వుంది. మనం శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా రాజకీయ పక్షాలుగా మన తాలూకు బాధ్యతను పూర్తిగా నిర్వహించవలసిన బాధ్యత ఎంతైనావుంది. దీనిని ఆలోచన చేసి 1938 సంవత్సరంలో మహాత్మా గాంధీ అన్నారు, 'The Congress will die naturally and deserves death if and when it adopts undemocratic practices.' అని వారు చెప్పడం జరిగింది. ఏ నాటికైనా కాంగ్రెసు పార్టీని మూసివేయవలసిన పరిస్థితి వస్తుందని ఆయన సూచించినప్పటికీ కూడా ఏ నాటికో ఒక నాటికి అది అన్ డెమోక్రటిక్ విధానం వచ్చిన నాడు దానంతట అది ఏమవుతుందన్న దానిని గూర్చి వారు ప్రసంగించడం జరిగింది. ఈనాడు మనకు ఈ కాన్స్టిట్యూషన్ ఆర్టికల్ 204 ప్రకారం 9 బిల్స్ ఫైనాన్షియల్ మినిస్టర్ ప్రవేశపెట్టడం జరిగింది.

మ . 3 .10

దీనిమీద చర్చ ఈనాడు జరుగుతోంది . ఐతే ఈ డిమాండ్లు సక్రమంగా ఈ పర్యాయమైనా భవిష్యత్తులో బడ్జెట్ సెషన్ సంపూర్ణమైన స్థాయిలో ఇతర విషయాలతో సమ్మిళితం కాకుండా చర్చించే అవకాశం కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా స్పీకర్‌గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈసారి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం 14 వ్యూహపత్రాలను ముందుగా విడుదల చేశారు . ప్రభుత్వం తాలూకు అభిప్రాయాలను తెలుసుకోడానికి వివిధ రంగాలలో వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్దేశ్యాలు తెలుసుకోవడం కోసం బడ్జెట్ ముందే ప్రజల వద్దకు దీనిని తీసుకొని వెళ్లడం జరిగింది . వివిధ స్థాయిలలో, అధికారుల స్థాయిలో, ప్రజల స్థాయిలో, అనేకస్థాయిలలో ఈ వ్యూహపత్రాలను చర్చించడం జరిగింది . విజన్ 2020 చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టడం జరిగింది . రాబోయే 20 సంవత్సరాలకు ప్రణాళిక తయారుచేసుకోవడం జరిగింది . మొట్టమొదట పంచవర్ష ప్రణాళికలను తయారుచేసినపుడు దానిమీద ఎవరికీ నమ్మకం లేకపోయింది . నెహ్రూగారు వీటిని ప్రవేశపెడుతూ క్రిటిసిజం రావడం సహజం గానీ ఇది రాను రాను నడిచే పరిస్థితిలో దీని తాలూకు ప్రయోజనం ప్రజలకు కనిపిస్తుందని చెప్పడం జరిగింది . 2020 విజన్ ఆధారంగా తయారుచేసుకున్న ప్రణాళికలు సత్ఫలితాలు ఇవ్వడం ప్రారంభించాయి . చంద్రబాబు నాయుడుగారి ఆశయాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు రూపుదిద్దుకోవడం జరుగుతున్నది . రిజర్వుబ్యాంకు వారు చెప్పారు . కేవలం ఆంధ్రప్రదేశ్ కాదు, ఇతర రాష్ట్రాలు ఏ రాష్ట్ర పరిస్థితి చూచినా ఆర్థిక దుస్థితి కండ్లకు కట్టినట్లు కనిపిస్తుంది అని చెప్పడం జరిగింది . భారతదేశ పరిస్థితి గాని మన రాష్ట్ర పరిస్థితి గాని దేశంలో ఏ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూచినా ఆర్థికంగా సుముఖంగా ఉన్న పరిస్థితి కనిపించడంలేదు . అయితే ఐక్యరాజ్య సమితి ఆర్థిక సాంఘిక విషయాలపై సర్వే తయారుచేసి వారు చెప్పారు . స్థానిక అవసరాల పట్ల అవగాహన లేకుండా పేదరిక నిర్మూలన పథకాలు కేంద్రస్థాయిలో రూపొందించి రాష్ట్రాలు అమలుపరచాలనే విధానం వలన దుష్ఫలితాల నిస్తుందని చెప్పడం జరిగింది . ఆ తర హాలోనే ఆలోచన చేస్తూ ప్రణాళికలు ఎప్పుడూ జిల్లాస్థాయిలో ఉండాలి అని చెప్పడం జరిగింది . అందుకే మన ముఖ్యమంత్రిగారు రాజధానిలో కూర్చుని కొద్దిమంది తీసుకునే నిర్ణయాలు గ్రామాలకు సక్రమంగా చేరడం లేదు . జిల్లాస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకుంటుందని చెప్పడం జరిగింది . ఈవిధంగా ప్రాక్టికల్‌గా చూస్తే ఏ స్థాయికి ఆ స్థాయిలో ప్రణాలికను సిద్ధం చేసుకుంటూ ఆ యా ప్రాంతాలవారు తమకు ఏమికావాలో ఏమి వుంటే అభివృద్ధికి సూచన అవుతుందో ఆ ఆలోచన చేయడం వలన సహజంగా ఉపయోగంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రణాళికలను రూపుదిద్ది ఆ మేరకు మార్గం సుగమం చేయడం జరిగింది . దానిప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయోగాత్మకంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది . పూజ్యులు యన్ టి రామారావుగారు దేశవిదేశాలలో తెలుగుజాతి కీర్తిపతాకాన్ని ఎగురవేస్తే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు పరిపాలనా దక్షునిగా ఇంటర్నేషనల్‌గా కీర్తి గడించడం జరిగింది . ఈరోజు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా మన రాష్ట్రప్రజలు గర్వించదగిన ముఖ్యమంత్రిగా ఇతర రాష్ట్రాలు, దేశవిదేశాలు కూడా పొగడడం చూస్తూనే వున్నాము . ఇతర రాష్ట్రాల వారుగాని, దేశవిదేశాల నాయకులు చూస్తే రాష్ట్రపతి స్థాయిలో గాని ప్రధానమంత్రిస్థాయిలో గానీ పొగడడం జరుగుతుంది గాని రాష్ట్రా ముఖ్యమంత్రి స్థాయిలో వున్నవారిని పిన్‌పాయింట్ చేసి చంద్రబాబు నాయుడుగారి పరిపాలన అద్భుతంగా ఉందని పొగడడం చూస్తే రాష్ట్రాప్రజలు చాలా ఆనందపడే పరిస్థితి కనిపిస్తుంది . ఎవరు అంగీకరించినా, ఎవరు అంగీకరించకపోయినా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో, అంతకుమించిన అభివృద్ధి కార్యక్రమాలు చం ద్రబాబు నాయుడుగారి హయాంలో జరిగాయి . అనేక ప్రయోగాలతో, కొత్త కొత్త ప్రయోగాలతో అహర్నిశలు కొత్త కొత్త స్కీములతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకోవడం జరిగింది . ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, రెవిన్యూ సదస్సులు, విదేశాలతో సంబంధాలు, ఇతర రాష్ట్రాలకు సహాయం చేయడం, ఒరిస్సాగాని, గుజరాత్ గాని అల్లకల్లో పరిస్థితిలో వుంటే తక్షణం రాష్ట్రాప్రభుత్వాలు సహాయం చేయడానికి వెళ్లని సమయంలో మనం ముందుకువచ్చి సహాయం అందించండం జరిగింది . సమర్థవంతంగా ముఖ్యమంత్రిగారి ప్రభుత్వంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వం రూపుదిద్దుకోవడం జరిగింది . ఆర్థిక పరిస్థితి సంబంధించి ఎకనామిక్ గ్రోత్ 19 విభాగాలలో గ్రోత్ ఇంజన్స్ ఐడెంటిఫై చేశారు . ఈ ప్రభుత్వం అగ్రికల్చర్ ,

ఇండస్ట్రీస్ అండ్ సర్వీసెస్ మూడు విభాగాలలో గ్రోత్ ఇంజన్స్ తయారుచేసి వాటిద్వారా ఆర్థికస్థోమత పెంచి రాష్ట్ర ప్రగతి కోసం పథకాన్ని తయారుచేయడం జరిగింది . మామూలుగా యాన్యుయల్ గ్రోత్ రేటు మనం చూస్తే 2020 విజన్ ప్రకారం 5 . 70 రావలసి ఉంది . దీనిని ఐదేండ్లలో 5 . 17 కు పెంచారు . సకాలంలో వర్షాలు పడి పంటలు సరిగా పండకపోవడం వలన అనుకున్న టార్గెట్‌కు దగ్గర దగ్గర రీచ్ అయ్యాము . రెండు సంవత్సరాలు వర్షాలు పడితే టార్గెట్‌కు మించి అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉండేది . పర్ క్యాపిటా ఇన్‌కం ఈనాడు చూస్తే యావరేజ్ 3 . 88 శాతం పెంచడం జరిగింది . పర్ క్యాపిటా ఇన్‌కం 99-2000 ( + 6 .1 ) శాతం . కాన్‌స్టెంట్ ప్రైసెస్ ( + 3 . 3 శాతం ) పెంచడం జరిగింది . ఇటీవల మన ఆంధ్రప్రదేశ్‌లో ఏ రాష్ట్రం చేయని కార్యక్రమాలు చేయడం జరిగింది . పరిశ్రమలకు చూస్తే అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ప్రారంభించడం జరిగింది . చేసేప్పుడు సక్సెస్ అవుతుందా ? . అయే పరిస్థితి ఉందా అనే అనుమానాలు వచ్చాయి . విజయవంతం అయింది . వివిధ దేశాల నుండి, వివిధ రాష్ట్రాలనుండి ప్రతినిధులు చర్చించి మన శాఖాధికారులతో వారి అధికారులు దగ్గర కూర్చుని ఆన్ ద స్పాట్ ఎం ఓ యులపై సంతకాలు చేయడం జరిగింది . దాని ప్రకారం రు 38,861 కోట్లు ద్వారా 70 ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతోంది . ఆ ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే పరిస్థితి వస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుకావడమే కాకుండా ఎంప్లాయిమెంట్ ఫెసిలిటీ ఎక్కువగా పెంచడానికి అవకాశం ఉంది . వాటిలో 5 ప్రాజెక్టులు ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్ బి, 19 ప్రాజెక్టులు టూరిజం, 27 ప్రాజెక్టులు ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, 17 ఐటి, 2 అర్బన్ డెవలప్‌మెంట్ మొత్తం 70 ప్రాజెక్టులను చేసుకునే అవకాశం కలిగింది . పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ మొత్తం 21 కూడా రు 285 కోట్ల లాభాలలో నడవడం జరుగుతోంది . అదే సమయంలో 17 ఎంటర్‌ప్రైసెస్ రు 392 కోట్ల విలువ కలవి నష్టాల పాలయ్యే పరిస్థితి వుంటే 2 ఎంటర్‌ప్రైసెస్ నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద వున్నాయి . నెట్ లాస్ రాష్ట్రానికి రు 106 కోట్లు రావడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో నష్టాలలో నడుస్తున్న ఈ పబ్లిక్ రంగ సంస్థలను నడపడానికి ఇటువంటి వ్యవహారాల వలన రాష్ట్రాల మీద అదనపు భారం పడుతోంది .

మ.3.20

ఈ నష్టాలు వచ్చే సంస్థల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతినే పరిస్థితి కనపడుతోంది కాబట్టి వీటిని గురించి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మనకు 29 లక్షల మాన్ డేస్ పోవడమనేది జరిగింది. సమ్మెలు, లాకౌట్లు లేకపోయినా, ఇన్ని రోజులను మనం నష్టపోవడం జరిగింది. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకుని, ప్రవాసాంధ్రుల చేయూత ఈ పరిశ్రమలకు కావాలని పిలుపునివ్వడం జరిగింది. నిజానికి మనం ఆలోచించినట్లయితే ఒక సిలికాన్ దేశంలో 2.1 లక్షల భారతీయులు వుంటున్నారు. అందులో 70,000 మంది తెలుగువారే వుండడం మనం గమనించవలసిన విషయం. అదే విధంగా ఇతర దేశాలలో 3.5 కోట్ల మంది ఆంధ్రులు అక్కడ సెటిల్ అయి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం జరుగుతోంది.

సిలికాన్‌లో 700 ఐ.టి. కంపెనీలు కేవలం భారతీయులకు చెందినవే వున్నాయి, ఇందులో ఎక్కువ శాతం ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవే వున్నాయి కాబట్టి దీనికి నేను అభినందిస్తున్నానని ఆనాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆహ్వానంపై హైదరాబాదుకు వచ్చినపుడు బిల్ క్లింటన్‌గారు చెప్పారు. అటువంటి పరిస్థితులలో ప్రవాసాంధ్రులను ఆకర్షించి, వారి చేయూతతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి మన ముఖ్యమంత్రిగారు అన్ని విధాలుగా తీసుకుంటున్న చర్యల గురించి మనకందరికీ తెలిసిందే.

ఇక క్లీన్ అండ్ గ్రీన్ అనే ఒక కొత్త కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. ఆఫీసులో క్లీన్ చేయడం కాని, రోడ్లను క్లీన్ చేయడం కాని కాకుండా, పర్యావరణ పరిస్థితులను పరిరక్షించడానికి అవసరమైన చర్యలను ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. ఇది ఒక్క రాష్ట్రంలో వుండే సమస్య కాదు, జాతీయ సమస్య కాదు, అనేక రకాలుగా, అనేక దేశాలలో వున్న ప్రపంచ సమస్య. దీనికి మన

స్పీకర్‌గారి నిర్వహణలో, లోక్‌సభ స్పీకర్‌గారి సారథ్యంలో ఒక వరల్డ్ స్పీకర్స్ సమావేశాన్ని జరపడం జరిగింది. ఇక్కడ మనం ఆలోచన చేసినట్లయితే మనకు భయంకరమైన విషయాలు కనపడుతున్నాయి. ఇతర దేశాల వారు మన భారత దేశాన్ని ఒక చెత్త తొట్టిగా వాడుతున్న విషయం మన పరిశీలనలోకి రావడం జరిగింది.

అమెరికాలోని ఇల్లినాయిస్ ప్రాంతంలో ఒక వ్యాపారి 118 టన్నుల మెర్క్యురీ వ్యర్థాన్ని భారత దేశానికి తరలించడానికి ప్రయత్నం చేస్తే, గ్లోబల్ గ్రీన్ పీస్ అనే సంస్థ దానిని కనిపెట్టి అల్లరి చేయడం జరిగింది. భారత దేశాన్ని ఒక చెత్త తొట్టిగా పరిగణించి అక్కడ వుండే వ్యర్థాన్ని ఇక్కడకు తీసుకొచ్చే పరిస్థితులు స్పష్టంగా మనకు కనపడుతున్నాయి. అమెరికా, ఆస్ట్రేలియా, యు.కె., జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, నెదర్‌లాండ్స్, దక్షిణ కొరియా దేశాలు కొన్ని టన్నుల విషపదార్థాలను భారతదేశంలోకి డంప్ చేసేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మన ప్రాణాలకు ముప్పు వచ్చే పరిస్థితులు కనపడుతున్నాయి. వాటి మీద నీరు పడి ఇంకినట్లయితే కొన్ని తరాలుగా వాటి దుష్ప్రభావం పడుతుంది. రక్తం కలుషితమవడమే కాకుండా నాడీ మండలం పూర్తిగా దెబ్బ తినే పరిస్థితులు కనపడుతున్నాయి.

భారతదేశంలో రీసైక్లింగ్ యూనిట్స్‌కు ముడిసరుకులు సరఫరా చేసే మిషమీద ఇవన్నీ సరఫరా చేసే పరిస్థితులలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమానికి అత్యధిక ప్రాధానతనివ్వడం చూస్తే, ఎవరైనా ఇది అవసరమని గుర్తించవలసిన ఆవశ్యకత కనపడుతుంది. పర్యావరణ రక్షణను మనంతట మనం తీసుకోవలసిన అవసరం కనపడుతుందని మరొకసారి తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని గురించి బిల్ గేట్స్ చెప్పారు. "I have asked to put Andhra Pradesh on the top of the list" అని వారు చెప్పడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారితో వారు మాట్లాడి, ఆంధ్ర ప్రదేశ్‌ను ఐ.టి.లో అభివృద్ధి చేయడానికి వారు హామీలు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి, ముఖ్యమంత్రి గారిపై అనేక మంది హై కమీషనర్లు, అంబాసిడర్లు, కాన్సులేట్ జనరల్స్, మెంబర్స్ ఆఫ్ హౌజ్ ఆఫ్ లార్డ్స్, ఎం.పి.స్ ఆఫ్ యు.కె., జపాన్, న్యూజిలాండ్, శ్రీలంక, వీరందరూ కూడా అనేక విధాలుగా ప్రశంసలు కురిపించిన విషయం అందరికీ తెలిసిందే. అదే విధంగా ప్రపంచ పత్రికలు కూడా ఈ రాష్ట్రాభివృద్ధి గురించి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ప్రతిభను గురించి, పరిపాలనా విధానం గురించి అనేక మంది ప్రశంసలను ఇవ్వడం జరిగింది.

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లోను, న్యూయార్క్ టైమ్స్‌లోను, టైమ్ లోను, ది ఇండిపెండెంట్, టైమ్ ఏసియా, ది ఫార్ ఈస్టర్న్ ఎకనామిక్ రెవ్యూ, ఫైనాన్షియల్ టైమ్స్, న్యూస్ వీక్, బిజినెస్ విక్, ఏసియా వీక్, బిజినెస్ వరల్డ్ –– వీటన్నిటిలోనూ మన రాష్ట్రాభివృద్ధి గురించి, చంద్రబాబు నాయుడు యొక్క అభివృద్ధి విధానం గురించి, ఈ రాష్ట్ర పరిపాలనా విధానం గురించి ప్రశంసల జల్లును కురిపించడం జరిగింది.

ఏది ఏమైనా, ఇక్కడే కాదు, ఏ ప్రభుత్వాన్నైనా పరిపాలించడంలో చాలా కష్టమైన పరిస్థితులు కనపడుతున్నాయి. ప్రభుత్వంలో, ప్రభుత్వ యంత్రాంగం చాలా స్పీడ్‌గా పనిచేస్తేనే తప్ప అనుకున్న అభివృద్ధిని సాధించడం కష్టమయ్యే పరిస్థితులు కనపడుతున్నాయి. అమెరికన్ పొలిటికల్ కామెంటేటర్ రూర్కె ఒక పుస్తకంలో వ్రాస్తూ "There is too much Government everywhere over the airways, in rent controls, real estates, licences, ports, medicine, industry-- what not, in everything there is far too much of Government within the Government" పభుత్వంలోనే ఇంకా ప్రభుత్వం తాలూకు ఈ ప్రాసెస్‌ను తగ్గించవలసిన అవసరం ఎంతైనా వుంది. దానిని తగ్గించడానికి పరిపాలనలో అనేక

సంస్కరణలను ముఖ్యమంత్రిగారు తీసుకురావడం జరిగింది. అనవసరపు పోస్టింగ్‌లను తగ్గించే చర్యలను తీసుకుంటే తప్ప ఆర్థిక వ్యవస్థ మెరుగుపడే పరిస్థితి మనకు కనపడదు.

డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ గురించి, అదే విధంగా మంత్రులలో కాని, అధికారులలో కాని, ప్రజా ప్రతినిధులలో కాని జవాబుదారీ తనాన్ని తీసుకు రావడం జరుగుతుందని ఆయన ప్రకటించడం జరిగింది. అదే విధంగా అందరికీ లక్ష్యాలను నిర్దేశించి వాటిని నెరవేర్చడం గురించి చర్యలు తీసుకునే పరిస్థితిని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నిటినీ చూసినట్లయితే, అక్కడ వున్న పరిపాలనా వ్యవస్థ మరింత మెరుగుపడి, ఆర్థిక వ్యవస్థ బాగుపడే విధంగా ముఖ్యమంత్రిగారు అన్ని విధాలా చర్యలను తీసుకుంటున్నారు.

అదే విధంగా అవినీతి స్థాయిని తగ్గించడం కోసం ట్రాన్స్‌పరెన్సీని ప్రవేశపెట్టడం జరిగింది. అంతే కాక, మంత్రులకు కాని, ప్రభుత్వానికి కాని, ప్రభుత్వ యంత్రాంగానికి కాని, డిస్క్రెషనరీ పవర్స్ ఎంత వీలైతే అంత తగ్గించే చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఈ విధంగా చూసినట్లయితే, మనకు ప్రణాళికేతర వ్యయం ఇప్పటికే రు.25496 కోట్లు, ప్రణాళికా వ్యయం రు.10326 కోట్లు, మొత్తం రు.35822 కోట్లను ప్రణాళికా పెట్టుబడిగా తీసుకురావడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మౌలిక సదుపాయాలకు, సామాజిక సేవా రంగాలకు ఏ విధంగా ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందంటే, మౌలిక సదుపాయాలకు 62 శాతాన్ని కేటాయించడం జరిగింది. ఇందులో విద్యుత్‌కు, సాగునీటికి, రవాణాకు, అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. విద్యుత్ రంగానికి 25.92 శాతాన్ని, సాగునీటికి 19.27 శాతాన్ని, రవాణా రంగానికి 16.70 శాతాన్ని కేటాయించడం జరిగింది.

అదే విధంగా సామాజిక సేవా రంగంలో అత్యధిక ప్రాధాన్యతను ఆరోగ్య రంగానికి, గ్రామీణ నీటి సరఫరాకు, ఈ బడ్జెట్‌లో ఇవ్వడం జరిగింది. అందులో ఆరోగ్యానికి 18.84 శాతం, గ్రామీణ నీటిసరఫరాకు 16.15 శాతాన్ని కూడా కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమాలను పేదరిక నిర్మూలన కార్యక్రమం, సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమం, నీటి సంరక్షణ కార్యక్రమం, ఉపాధి కల్పనా కార్యక్రమం అనే ఈ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, 4 మిషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 4 మిషన్ల ద్వారా ఈ సంవత్సరంలో ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌ను ఇచ్చి, ఈ 4 సబ్జక్ట్‌లలో శ్రద్ధ తీసుకోవడానికి ఈ ప్రభుత్వం అనేక చర్యలను తీసుకోవడం జరిగింది.

ముఖ్యంగా ఏ కార్యక్రమం తీసుకున్నా, ఏ దేశానికైనా రెండు సమస్యలను పరిష్కరించవలసిన అవసరాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం జరిగింది. మొదటిది జనాభా పెరుగుదల. జనాభా పెరుగుదలను తగ్గించినట్లయిత్లే, తలసరి ఆదాయం పెరగడానికి అవకాశం వుంటుంది. ప్రస్తుతం వున్న తలసరి ఆదాయం 4 శాతం మరింత పెరగడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా జనాభా పెరుగుదలను తగ్గించే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మొత్తం భారత దేశం స్థాయిలోనే ఈ జనాభా పెరుగుదలను ఒక అంశంగా రిఫరెన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లో ఉమర్ మహ్మద్ అనే 68 సంవత్సరాల వ్యక్తికి 29 మంది పిల్లలున్నారు. అందులో పెద్ద కొడుకు వయసు 50 సంవత్సరాలు, చిన్న కూతురి వయసు 3 సంవత్సరాలు. తన కుటుంబ సభ్యుల పేర్లు తనకు తెలియవు, ఏ పేరుతో పిలిచినా కష్టమైపోతోందని ఆయన చెప్పడం జరిగింది.

ఈ విధంగా కొన్ని కేటాయింపులు జనాభా ప్రాతిపదికన పెంచే పరిస్థితులలో మనం వుండడం జరిగింది. అందుకని జనాభాను నియంత్రించడం అనేది ఏ రాష్ట్రానికైనా, ఏ ప్రభుత్వానికైనా అత్యవసరమైన విషయంగా గుర్తించడం జరిగింది. సెకండ్ వరల్డ్ వార్ జరిగిన తరువాత జపనీస్ వుమన్‌లో ఒక చైతన్యం వచ్చి వారు అబార్షన్స్‌కు అత్యధికంగా ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

మ.3.30

ఎట్టి పరిస్థితిలో అయినా ఈ కుటుంబ నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అభివృద్ధిని సాధించాలంటే పరిమితమయిన కుటుంబం ఉండాలి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. సంపూర్ణ అక్షరాస్యతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. యంయల్ఏలను కాన్‌స్టిట్యుయన్సీకి ఛైర్మన్లుగా పెట్టి రెవెన్యూ కార్యక్రమాలను ముఖ్యమంత్రిగారు అప్పచెప్పడం జరిగింది. ఈ రోజు ఈ కార్యక్రమాలు చూసినట్లయితే, 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే నిర్ణయానికి దారి తీసిందని చెప్పడం జరిగింది. 1991 జనాభాలో 44 శాతం లిట్రసీ రేట్ ఉండింది. 2001 సంవత్సరం నాటికి 61.5 శాతానికి చేరుకుంది. అంటే 17 శాతం అక్షరాస్యత పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. ఈ విధంగా చూసినట్లయితే, పురుషులలో 18.7 శాతం పెరిగింది. స్త్రీలలో అంతకన్నా ఎక్కువగా 17 శాతం అక్షరాస్యత పెరగడం మంచి లక్షణంగా కనిపిస్తుంది.

అదే విధంగా, అక్షరాస్యత పెంచడం కోసం ప్రాథమిక విద్య, వయోజన విద్య, బాల కార్మికులకు కూడా విద్యను ఏర్పాటు చేయడం కోసం తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. వాటన్నింటికి రు.4,084 కోట్లు విద్యకు కేటాయించడం జరిగింది. ఇంత ఎక్కువ మొత్తాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించ లేదు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రాథమిక విద్యకి ఇంత పెద్ద మొత్తం కేటాయించడం ఎక్కడా లేదు. పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ తల్లిదండ్రుల ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది. 50 శాతం అధ్యక్షుల పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. 23,036 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. ఈ ఐదు సంవత్సరాలలో 1,05,000 మంది ఉపాధ్యాయులను నియమించిన క్రెడిట్ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. విద్యావాలంటీర్లుగా 50,000 మందిని నియమించడం జరిగింది. 24,000 స్కూల్ భవనాలను నిర్మించడం జరిగింది. కొత్త గా 7,351 ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. 4,352 ప్రాథమిక పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈ విధంగా ప్రైమరి ఎడ్యుకేషన్‌కి సంబంధించి అప్పర్ ప్రైమరీ స్థాయి వరకూ అనేక స్టెప్స్ తీసుకొని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకమయిన డ్రైవ్‌ని తీసుకోవడం జరుగుతుంది. ఆశ్రమ పాఠశాలలు 40 ఏర్పాటు చేశారు.

ఈ సంవత్సరం బడ్జట్‌లో కంప్యూటర్ కోర్స్ ఏర్పాటు చేయడానికి 1000 పాఠశాలలను సెలెక్ట్ చేయడం జరిగింది. అందుకుగాను చర్యలు తీసుకోవడం జరిగింది. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఈ స్పాట్‌లో ఒక విషయాన్ని ప్రకటించారు. కార్పస్ ఫండ్ . ఎలిమెంటరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ పెట్టేటప్పుడు కార్పస్ ఫండ్ చెల్లించవలసిన అవసరం ఉంది. దానిని రద్దు చేసే చర్య వారు తీసుకున్నారు. ఈ విధంగా, ఈ మహోద్యమంలో 60 లక్షల మంది స్వయం సేవక బృందాలకు చదువు చెప్పడం జరిగింది. 62,000 మందిని 1,041 పాఠశాలలలో చేర్పించడం జరిగింది. అనేక మంది బాలకార్మికులను కూడా పాఠశాలల్లో చేర్పించడం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది.

ప్రజల వద్దకు పాలనను అందించడం కోసం, జన్మభూమి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీసుకోవడం జరిగింది. 14 విడతల జన్మభూమి కార్యక్రమాన్ని ఇప్పటివరకూ నిర్వహించడం జరిగింది. దీనికిగాను రు.1,844 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఏమి కోరుకుంటే ఆ పనులు ,వారి తాలుకు భాగస్వామ్యంతో ఈ ప్రభుత్వం సదరు పనులు మంజూరు చేయడం జరిగింది. రు. 1.18 కోట్ల పనులను పూర్తి చేయడం జరిగింది. రాబోయే మే నెలలో మహిళా జన్మభూమి, సెప్టెంబరు నెలలో బలహీనవర్గాల జన్మభూమి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ఈ రెండింటికి రు.75 కోట్లు అదనంగా మంజూరు చేయడం జరిగింది. ఇక దళితుల సంక్షేమం తెలిసినదే. ఈ సంస్కరణల ప్రక్రియల దశ అంతా జరుగుతోంది. ఈ సంస్కరణల్లో ఆంధ్రప్రదేశ్ ముందుగా ఉంది. దీనికిగాను ఎన్నో చర్యలు తీసుకోవాలి. 2003 సంవత్సరానికల్లా మనం దళితసంఘాల్లో స్వయం సమృద్ధిని సాధించాలి. అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. 2002 సంవత్సరానికి సింహాద్రి ప్రాజెక్ట్ పూర్తి పరిస్థితిలో, అదే విధంగా సహజ వాయువు క్రింద 1400 మెగావాట్ల కేంద్రాలు పూర్తి చేసే చర్యలు జరుగుతున్నాయి. 6 స్లాబ్స్‌ని ఇంట్రడ్యూజ్

చేసింది. దీని వల్ల క్రింద స్థాయిలో ఉన్న ప్రజలకు ఎక్కువ భారం లేకుండా ఉండే చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యుత్ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రు.2,845 కోట్లు సబ్సిడి క్రింద చెల్లించడానికి ప్రొవిషన్ బడ్జట్‌లో కల్పించింది.

అంతేకాకుండా, ఈ రాష్ట్రంలో సాగునీటికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. సాగునీరు చాలా ముఖ్యమయినది. 73 శాతం ప్రజలు ఈ రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో 75 శాతం రైతులు సన్న, చిన్నకారు రైతులు. వారందరికి సాగునీరు ఏర్పాటు చేయడానికి అనేక ప్రోగ్రామ్స్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ముఖ్యంగా, గోదావరి జలాలను ఉపయోగించడం కోసం ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. గోదావరి నీటి వినియోగ సంస్థ ఈ ప్రాధాన్యతను గుర్తించడం జరిగింది. ఇచ్చంపల్లి, పోలవరం ఈ రెండు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది.-ఈ రెండు ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ముందుగా వాటిని ప్రాధాన్యతా క్రమంలో కాకుండా అత్యధిక స్థాయిలో ప్రియారిటి ఇవ్వడం జరగాలి. ఇవి ముఖ్యంగా సాగునీరు ఇవ్వడానికి ఉన్నాయి.

శ్రీరాంసాగర్ రెండవ దశ వరదగ ట్టు కాలువ ప్రాజెక్ట్‌కు జపాన్ అంతర్జాతీయ సహకార బ్యాంక్ నుండి నిధులు తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. వరదగట్ల నిర్మాణానికి బడ్జట్‌లో ప్రొవిషన్ కల్పించడం జరిగింది. కృష్ణా నది నుండి హంద్రీ, నివ, గాలేరు, నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి,నెలిగొండ, తెలుగుగంగ, మాధవరెడ్డి కెనాల్ సత్వర పూర్తికి అదే విధంగా, వరద కట్టల నిర్మాణానికి ప్రొవిషన్ కల్పించడం జరిగింది. ప్రపంచ బ్యాంక్, నాబార్డ్, జపాన్ సహకార బ్యాంక్ వీటన్నింటి ద్వారా నిధులు సేకరించడానికీ, అదే విధంగా, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం అనేది చాలా ముదావహం . శ్రీశైలం కుడిగట్టు కాలువ, కర్నూలు కడప కాలువ అభివృద్ధీకరణ, సోమశిల, వంశధార రెండవ దశ, ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్ట్‌లన్నీ కూడా త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం చాలా ముదావహమయిన కార్యక్రమం.

ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను. అంతేకాకుండా, ఏలేరు ఎత్తిపోతల పథకం, నిజాంసాగర్, పెద్దగడ్డ, తోటపల్లి, విజయనగరం, తారకరామ ఎత్తిపోతల పథకం, సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్, స్వర్ణముఖి బ్యారేజ్, గురు రాఘవేంద్రస్వామి ఎత్తిపోతల పథకం, కంచెన్‌గంగా, జంజావతి, వంశధార స్టేజ్ 11, ఈ విధంగా అన్నింటికి అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు సంతోషం . ఈ ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్ సహాయంతో 5,000లకు పైగా చిన్న నీటి పథకాలకు రు.3,294 కోట్లను కే టాయించడం జరిగింది. ఇది చాలా సంతోషకరమయిన విషయం . దీనితో ఈ రాష్ట్రంలో ఉన్న సన్న,చిన్నకారు రైతులకు సాగునీర ు లభ్యమువుతుంది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం నీటిని అందచేస్తుంది, మాకు తినడానికి తిండి, పండించుకోవడానికి పంట ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న నమ్మకాన్ని రాష్ట్ర ప్రజలలో కల్పించడం జరిగింది. నీరు–మీరు కార్యక్రమం, నీటి సంరక్షణకి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. మొత్తం రు.8 కోట్ల పనులు చేపట్టడం జరిగింది.

మ. 3.40

భారతదేశంలో మొట్టమొదటి సారిగా నీటి సంరక్షణకు సంబంధించిన చర్యలు తీసుకొని " నీరు – మీరు " కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతను తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దీనికి రెండవదశలో రూ.239కోట్లు కేటాయించడం జరిగింది. 9 కోట్ల పనులు చేపట్టడనికి ముందుకు రావడం జరిగింది. ఇది సన్నకారు రైతులకు సంతోషకరమైన విషయంగా భావిస్తున్నాము. వివిధ శాఖల్లో నీటి సంరక్షణ నిమిత్తం సుమారు రూ.50 కోట్లు ఈ బడ్జెటులో కేటాయించడం జరిగింది. దీని వల్ల అనేక రకాలైన చిన్న ప్రాజక్టులు పూర్తవడానికి అవకాశం ఉంటుంది.

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

ఆరోగ్య విషయానికి వస్తే, గతంలో ఆసుపత్రులు పక్కా భవనాల్లో ఉండేవి కావు. నీరు కారుతూ, భవనం యొక్క గోడల పెచ్చులు ఊడుతూ ఉండేవి. ఈ ప్రభుత్వం వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పక్కా భవనాలను ఏర్పాటు చేసింది. వంద, 50,30 పడకల ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ప్రొవైడ్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. అనంతపూర్‌లో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరఫున కట్టడం జరిగింది. ప్రయివేటు మెడికల్ కాలేజీలు తొమ్మిదింటికి, మరో తొమ్మిది డెంటల్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. వీటన్నిటి గురించి రు.1471 కోట్లని ఆరోగ్యం కోసం కేటాయంచడం జరిగింది. ప్రజలందరికీ మెడికల్ కేర్ అందించాలని దీక్షగా ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. వ్యవసాయంలో 169 లక్షల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగడం అన్నది చాలా క్రెడిట్ క్రింద రావడం జరిగింది. వరదలు వచ్చినప్పుడు రైతులకు నష్టపరిహారము ఇచ్చే కార్యక్రమం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్రములో తీసుకోవడం జరుగుతోంది. దీనికి గాను రూ. 120 కోట్ల ని కేటాయించడం జరిగింది. పంటల ఋణాలు రూ. 6వేల19 కోట్లు, నిర్దిష్టకాల ఋణాలు రూ. 861 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా రైతులకు అనేక రకాల సహాయసహకారాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. వంద రైతు బజారు లను ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులను చౌక ధరలకు అందించేందుకు చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నది. గత సంవత్సరం సుమారు 55 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకి నీరు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం మరో 19 లక్షల ఎకరాలకు ఆయకట్టుకి నీరు ఇవ్వడం జరుగుతోంది. నష్టపోతున్న రైతులకు గిట్టుబాటుధరలను ఇచ్చే చర్యలను తీసుకోవడం జరుగుతోంది. ప్రతి రైతుకి మద్దతు ధరనిచ్చి నష్టపోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతోంది. పండించిన పంటను ఎవరూ కొనే పరిస్థితుల్లో లేక పారేసే పరిస్థితికి వస్తే , రైతులు నాశనమయ్యే పరిస్థితికి వస్తే, ఆ పంటని రైతు దగ్గర నుండి ప్రొక్యూర్ చేసి, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి వారి ద్వారా కొనిపించడం జరిగింది. వరి, మొక్కజొన్న, వేరుశెనగ, ప్రొద్దు తిరుగుడు, ఎండు కొబ్బరి పంటలను కేంద్ర ప్రభుత్వముతో కొనిపించడమే కాకుండా మార్కెటు సౌకర్యాలను కల్పించడం జరిగింది. ఆ విధంగా రైతులను ఆదుకోవడం జరిగింది. వ్యవసాయానికి గతంలో తక్కువ బడ్జెటు కేటాయించే వారు. ఈ సంవత్సరం రూ.378 కోట్లు కేటాయించడమన్నది ముదావహం. ఈ ప్రభుత్వం క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వ సహాయముతో చేపట్టడం జరిగింది. దీని వలన లక్షలాది మంది రైతులకు పంట పోయిన పరిస్థితులో సహాయం చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే దీనిని వంద శాతం రైతులందరికీ వర్తించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అటవీ సంరక్షణ, వన సంరక్షణ కార్యక్రమం అత్యధికంగా చేయడం జరుగుతోంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రములో 6,706 వనసంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో 13 లక్షల మంది లబ్ది పొందారు. పురుషులు, స్త్రీలు వారి వారి కుటుంబాలతో ఇన్‌వాల్వై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ఈ వనసంరక్షణ సమితి కార్యక్రమాన్ని 16 లక్షల హెక్టార్లలో చేపట్టడం జరిగింది. గతంలో వీటి ద్వారా వచ్చే ఈల్డ్‌లో కొంత శాతం రాష్ట్ర ప్రభుత్వానికి మరి కొంత శాతం రైతులకు ఫలితాలందించే చర్యలు ఉండగా, ఈ సంవత్సరం మొత్తం వంద శాతం ఈల్డ్ పండించి రైతులకే చెందాలనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. దీని వల్ల పూర్తిస్థాయిలో వన సంరక్షణ జరగడమే కాకుండా పూర్తి స్థాయిలో రైతులందరూ లబ్ది పొందడానికి, జీవనాధారం ఏర్పాటు జరుగుతుంది. రైతుల కుటుంబాలు బాగుపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా ఏజన్సీ ప్రాంతములో నాలుగువేల హెక్టార్లలో కాఫీ తోటలు, 81 హెక్టార్లలో యూకలిప్టస్, వెదురు, జీడి తదితరాలు 8,450 ఎకరాలలో వేయడం జరిగింది. రూ. 565 కోట్లతో శ్రీరామ్ సాగర్, శ్రీశైలం కుడిగట్టు ప్రాజక్టు క్రింద పనులు చేపట్టడం జరిగింది. వాటిపై ఆధారపడుతున్న రైతులందరూ లబ్ది పొందే అవకాశాలు స్పష్టముగా కనిపిస్తున్నాయి. ఈ రైతులందరూ వన సంరక్షణ సమితుల ద్వారా తమ తమ కుటుంబాలను ఆర్థికంగా నిలబడే పరిస్థితికి తీసుకురావడం జరిగింది. తిండి, బట్ట, ఇల్లు ఈ మూడింటికీ తెలుగుదేశం ప్రభుత్వం 1983వసంవత్సరం నుండి

అత్యధిక ప్రాధాన్యతనిచ్చి చేయాలని కంకణం కట్టుకొంది. డిసెంబరు, 2000 సంవత్సరం నాటికి 37లక్షల 68వేల పక్కా గృహాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. భారతదేశములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గృహనిర్మాణ కార్యక్రమంలో అగ్రగామిగా ఉంది. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు కేంద్ర మంత్రులు పపార్లమెంటులో ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిందే. గత ంసంవత్సరం రూరల్‌లో 5 లక్షల ఇళ్లు అర్బన్‌లో 2 లక్షల ఇళ్లు నిర్మించడం జరిగింది. వాటికి రు. 925 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం కూడా రూ. 523 కోట్ల రూపాయలతో పక్కా గృహాల విషయంలో కేటాయించడం జరిగింది. రాష్ట్ర ములో ఉన్న పేద ప్రజలందరికీ వచ్చే 5 సంవత్సరాలలో పూర్తిగా పక్కా గృహాలు ఇచ్చే పరిస్థితులు చాలా స్పష్టముగా కనిపిస్తున్నాయి. కొన్ని కొన్ని గ్రామాలలో వంద శాతం అందరికీ పక్కా గృహాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టబడ్డాయి. గాంధీజీ ఆశించిన గ్రామీణాభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యములో సాధించడం జరిగిందని తెలియజేస్తున్నాను. గతంలో రోడ్లు ఉండేవి కావు. స్కూల్ భవనాలు ఉండేవి కావు. చెట్ల క్రింద పాఠాలు చెప్పే పరిస్థితి ఉండేది. త్రాగడానికి నీరు ఉండేది కాదు. ఏ అభివృద్ధి కార్యక్రమాలు గతంలో జరిగేవి కావు. కానీ ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు స్పష్టముగా గుర్తించడం జరిగింది. ఇన్ని కార్యక్రమాలు మేము చేయడం జరిగిందని, ప్రణాళిక ప్రకారం చెప్పుకొనే అవకాశాన్ని తెలుగుదేశం సభ్యులందరూ కల్పించే పరిస్థితి ఉంది. ఈ విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన ఘనత ఈ ప్రభుత్వంకే దక్కింది. పేదరిక నిర్మూలన ప్రాజక్టులను ఏర్పాటు చేయడం జరిగింది. అదిలాబాదు, మహబూబ్‌నగర్, అనంతపూర్, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం ఈ ఆరు జిల్లాల్లో క్రిందటి సంవత్సరం గ్రామీణ పేదరికం నివారణ ప్రాజక్టులని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇతర గ్రామాలన్నింటిలోనూ, మండల స్థాయిలో, ఏ మండలమైతే ఆర్థికంగా వెనుకబడి ఉందో వాటన్నిటినీ అభివృద్ధి చేయడానికి, వాటిలో ఉన్న ప్రజల పేదరికం నుండి పైకి తేవడానికిరూ.2231 కోట్లతో ప్రపంచ బ్యాంకు సహాయముతో ఒక ప్రణాళికని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. దీనికి అదనముగా రూ. 112 కోట్ల తో ఏర్పాటు చేయడం జరిగింది.

మ. 3.50

ఈ విధంగా కమ్యునికేషన్స్, రోడ్స్ ఫెసిలిటీస్ వంటి వాటితో అనేక రకాలుగా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టడం జరిగింది. మునిసిపాలిటీలలో 5 సంవత్సరాల క్రితం పరిస్థితి చూస్తే చాలా అధ్వాన్నమైన పరిస్థితులుండేవి. ఈరోజు చంద్రబాబునాయుడు గారి దయతో అన్ని మునిసిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. ప్రజలు గుర్తిస్తున్నారు. ఎక్కడికక్కడ జన్మభూమి కార్యక్రమాలలో మునిసిపాలిటీలలో వందలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అటు పట్టణాలలోను, ఇటు గ్రామాలలోనూ మంచినీటికి అత్యధిక ప్రాధాన్యతను తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. మంచి నీటి నిమిత్తం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. దీని ప్రకారం చూస్తే రాబోయే రోజులలో మంచి నీటికి కొరత వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

అలాగే మహిళలలో చైతన్యం తీసుకురావడం జరిగింది. పూర్వం మహిళలు రాజకీయాలలో ప్రవేశించేవారు కాదు. కేవలం ఎన్నికలలో ఓటు వేసి వెళ్లడం వరకే చేసేవారు. ఏ పార్టీకి జెండా పట్టుకుని రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి వుండేది కాదు. అయితే ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం మహిళలను గుర్తించి, వారిలో చైతన్యం తీసుకువచ్చింది. మహిళలకు అనేక స్థాయిలలో, పదవులలో, ఉద్యోగాలలో రిజర్వేషన్సు ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఈ రాష్ట్రంలో ఒక పెన్ స్ట్రోకుతో రిజర్వేషను కల్పించిన పరిస్థితి ఉంది. మహిళలకు చట్ట సభలలో రిజర్వేషను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంతో అన్ని పార్టీలూ కూర్చుని చేసినప్పటికీ పార్లమెంటు సెషన్సు వాయిదా పడుతున్నాయి. కాని ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఒకే ఒక్క నిర్ణయంతో మహిళలందరికీ జిల్లా పరిషత్తులోనూ, మునిసిపాలిటీలలోనూ, మండలాల్లోనూ, పంచాయతీలలోనూ అన్నిటిలో రిజర్వేషను ఇవ్వడం జరిగింది. మహిళలందరూ ముందుకు రావడం జరిగింది. డ్వాక్రా స్వయం సహాయక పథకాల ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి తీసుకురావడం జరిగింది. ప్రయోగాత్మకంగా భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ

ప్రవేశపెట్టని విధంగా 'దీపం' పథకాన్ని ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాడు కొందరు చెప్పడం జరిగింది, ఎన్నికల ముందు దీపం పథకం జరిగే పరిస్థితి లేదు అని. ఇది హంబక్ అని ప్రతిపక్షపార్టీలు చెప్పారు. కాని మేము చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రూరల్ ఏరియాస్‌లో 7 లక్షల దీపం పథకాలను అమలు చేయడం జరిగింది. అదే విధంగా అర్బన్ ఏరియాలలో 2 లక్షల 13 వేలు ఈ పథకం క్రింద ఇవ్వడం జరిగింది.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, సిపిఐ (ఎం) ద్వారా సభ్యులు నోముల నరసింహయ్య గారు మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ పుస్తకాలలో మెంబరుషిప్ ఫారమ్సు పైన "తెలుగుదేశం పార్టీలో చేరండి, ప్రభుత్వ లబ్ధిని పొందండి" అని ముద్రించి, ప్రజలను మోసం చేసి, మెంబరుషిప్ చేసుకున్నారని వారు మాట్లాడేరు. నేను తెలుగుదేశం పార్టీకి సంబంధించిన క్రియాశీలక సభ్యత్వం పుస్తకాన్ని, సాధారణ సభ్యత్వ పుస్తకాన్ని కూడా తెచ్చాను. ప్రజలు తెలుగుదేశం పార్టీపై అభిమానంతో, పార్టీ విధానాల పట్ల, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆసక్తితో లక్షలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ విషయాన్ని మరచిపోయి తెలుగుదేశం పార్టీపై బురద చల్లడానికి, సభను తప్పుదోవ పట్టించడానికి ఈ పద్ధతులలో మాట్లాడేరు. రికార్డుల్లో వారు మాట్లాడింది ఉంది. నేను అప్పుడే డిన్లై చేయడం జరిగింది. అది వాస్తవం అన్నారు. వెరిఫై చేయడానికి ఈ పుస్తకాలు తమ వద్దకు తెచ్చాను. ఈ పుస్తకాలను పంపిస్తున్నాను. వెరిఫై చేయండి. ఆ మెంబరును ఆ మాటలను విత్‌డ్రా చేసుకోమని తమరి ద్వారా కోరుతున్నాను. వెరిఫై చేయండి.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు అనవసరంగా ఆవేశపడుతున్నారు. నేను మనవి చేసేది, ఆ హేండ్ స్లిప్స్‌లో " తెలుగుదేశంలో లబ్ధి పొందండి" అని ఉంది. నేను ఇంతకు ముందు చెప్పాను. I left it to the Chair. Within one hour I will bring from my office and send it to you. I don't want to withdraw my words.

SRI KADIAM SRIHARI: I have submitted to the Chair the Active Member-ship and Ordinary Member-ship books. మీరు వెరిఫై చేసి వారికి చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అనేక సందర్భాలలో వారు చెప్పినట్లు రికార్డ్సు ఉన్నాయి. Within one hour I will bring from my office.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూలింగ్ రిజర్వ్ చేశాము.

శ్రీ కడియం శ్రీహరి :- రికార్డ్సులో ఉంది. వెరిఫై చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూలింగ్ ఇస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు:- తెలుగుదేశం ప్రభుత్వం స్థాపన జరిగినప్పటి నుంచి రాష్ట్రప్రజలకు తిండి, బట్ట, ఇల్లు ఇవ్వాలని ఒక దీక్షతో పార్టీ యంత్రాంగం గానీ, తెలుగుదేశం ప్రభుత్వం గాని పనిచేయడం జరిగింది. ప్రతి మనిషికి ప్రణాళిక ప్రకారం వాటిని అందజేసే ప్రయత్నం జరిగింది. ఏవో ప్రాజెక్టులు కట్టడం, 20 సంవత్సరాలు పోయాక వాటి ఫలితాలు మీకు అందిస్తాము, వాటిని అనుభవించండి అనే పరిస్థితి కాకుండా ఈనాడు అర్థాకలితో అలమటిస్తున్న వారికి తిండి, బట్ట ఇవ్వాలనే దీక్షతో వారికి రిలీఫ్ ఇవ్వాలని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రకారంగానే బియ్యం పథకం ప్రవేశపెట్టడం జరిగింది. దీనిని ఎన్ని అవాంతరాలు వచ్చినప్పటికీ, ఈనాటికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కొనసాగించడానికి తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఆ విధంగా ఈనాటికీ ఆహారధాన్యాలను ప్రతి నెల 2 లక్షల 3 వేల 700 టన్నులను సరఫరా చేయడం జరుగుతోంది. అదే విధంగా ప్రతి నెలా

70 వేల కిలో లీటర్ల  కిరోసిన్‌ను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతోంది.  ఈనాడు ప్రభుత్వం పేద ప్రజల కొరకు పని చేసే ప్రభుత్వంగా గుర్తింపు పొందింది.  చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో అభివృద్ధికి మారుపేరుగా ఏ ఇతర రాష్ట్రంలోనూ కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలను అత్యధిక స్థాయిలో చేపట్టడం జరిగింది.  ఎకడమీషియన్‌గా, రాజకీయ నాయకుడుగా కాకుండా రాజకీయాలకు అతీతంగా అన్ని ఏరియాలను సమానంగా చూసి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.  ముఖ్యమంత్రి గారి సారధ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే అన్ని పార్టీల వారు సహకరించవలసిన అవసరం ఉంది.  అన్ని పక్షాల వారిని పిలిపించి సహకరించవలసిందిగా కోరి, వారిచ్చిన సూచనలను తీసుకుని అత్యంత విలువను వారికి ఇవ్వడం జరుగుతోంది.  ఆ రకంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి మరింత ముందుకు తీసుకు పోవడం కోసం, ఇంకా ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలో వాటి గురించి అన్ని పార్టీల వారూ సలహాలను ఇచ్చి, సహకరించవలసిన పరిస్థితులున్నాయి.

సా. 4.00

ఈ రోజు అన్నీ పార్టీలు కలసి  ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలియపరిస్తే  ప్రభుత్వం చేసే సహాయ కార్యక్రమాలలో అభివృద్ధి కార్యక్రమలలో మనం కూడా భాగస్వాములు అవ్వవలసిన అవసరం ఏంతైనా ఉన్నది.  ఈ ప్రపంచంలోనే ప్రజల తాలుకా భాగస్వాయంతో  అభివృద్ధి చేసేటటువంటి ప్రభుత్వాలు చాలా తక్కువ.  అందులో భారతదేశంలో ప్రజల తాలుకా భాగస్వాయ్యంతో అభివృద్ధి కార్యక్రమాన్ని  చేసేటటువంటి ఏకైక రాష్ట్రం  ఆంధ్రప్రదేశ్.   అందుచేత కార్యక్రమాలన్నిటిలోను ప్రజలను ఇన్‌వాల్వుచేసి 30 శాతం ప్రజల భరించే  విధంగా  ఉదాహరణకు నీరు-మీరు,జన్మభూమి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయడం జరిగింది.  కాంట్రాక్టు వ్యవస్థను, లాభాలు గడించే వ్యవస్థను తప్పించి  జన్మభూమి వ్యవస్థను ప్రజల తాలుకా వ్యవస్థగా  ప్రభుత్వం రూపొందించడం జరిగింది .  ఈ బడ్జెటును ఆర్థిక శాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టి  అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలకు చోటు ఇవ్వడం  జరిగింది.  ఈ  బడ్జెటును పరిపూర్ణంగా  ప్రజలు ఉపయోగించుకొనేటటువంటి  చాలా ప్రయోగాత్మక బడ్జెటు అని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) : అధ్యక్షా, ఈ రోజు ద్రవ్య వినియోగం బిల్లుపై  మాట్లాడుకొంటున్నాము. ద్రవ్యవినియోగం బిల్లుపై కొంతమంది మాట్లాడినా  టైములో మన అసెంబ్లీ టైము అంతా లెక్కవేసుకొన్నట్లయితే ఎంత మనం వినియోగించుకొన్నామో చూస్తే  చాలా కాలం దుర్వినియోగం అయినదిచెప్పి నేను  బావిస్తున్నాను. 43 డిమాండ్సు అసలు చర్చ జరగకుండానే పోవడం  చాలా విచారకరమైన  విషయమని  బాధపడుతున్నాను.  మనం వ్యవసాయ రంగాన్ని  ఒకసారి దృష్టిలో పెట్టుకొంటే  చాలా తీవ్రమైనటువంటి  ప్రమాదానికి గురి అవుతున్నదని నేను ప్రత్యక్షంగా  మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఈ విధానంవల్ల చిన్న పరిశ్రమలు నీటివనరులు రైతాంగం , కూలీలకు పెద్దఎత్తుగా నష్టం వస్తుందని  దీని గురించి మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందో ఏమి కనపడడం లేదు.   కేంద్ర ప్రభుత్వం సామ్రాజ్య దేశాలకు  అనుగుణంగా  డబ్ల్యు.టి.ఒ. షరతులకు  అవకాశం ఇవ్వడంవల్ల  నష్టం వస్తుంది కనుక  దీని నుంచి వెనుక్కి రమ్మనమని పిలవ వలసిన భాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని నేను గుర్తు చేస్తున్నాను.  ప్రజల విషయానికి వస్తే పంట గిట్టుబాటు ధరల తక్కువ,  కనీస వేతనాలు వీటి అన్నిటిని సంబందించి మాట్లాడవలసింది  అవకాశం చాలా తక్కువ  అయిపోయి మనం సరైనటువంటి నిర్ణయం తీసుకోడానికి అవకాశం లేకపోయిందని నేను భావిస్తున్నాను. గోదావరి జలాలకు సంబంధించిన  విషయానికి వస్తే  మన పాలకులు చెబుతునే ఉన్నారు.   దీని మీద ఇంత ఖర్చు పెడుతున్నాము, ఇంత ఖర్చు చేస్తాము అని  ఇంత నిధులు కేటాయించామని అంటున్నారు. ఇంత వరకు ఒక్క రూపాయి కూడ ఖర్చు పెట్టనట్లు లేదు.  కారణం ఏమిటో చెప్పలేదు.  సోషల్‌వెల్‌ఫేర్, ట్రైబల్‌వెల్‌ఫేర్, వికలాంగుల సంక్షేమం, బిసి సంక్షేమం , వాటికి సంబంధించి న  విషయానికి వస్తే వందల కోట్ల రూపాయలు  స్వాహ చేయడంజరిగిందని మనకు తెలుసు.     దాని మీద  ఎలాంటి చర్యలు  తీసుకొన్నటు లేదు.  అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే  అవినీతి అధికారులు మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.    ఒక ప్రక్క రోజు వారి కార్యక్రమాలు

జరుగుతుంటే అధికారుల అవినీతి బయట పడుతుంది. మన ప్రభుత్వానికి చెవిటి వాని ముందర శంఖం వూదినట్లు కనబడుతుంది. ప్రభుత్వం మెతక వైఖరీ అనుసరించడంవల్ల , నిర్లక్ష్యం వహించడంవల్ల అవినీతికి అంతులేకుండా పోతున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి అవినీతివల్ల నిధులన్నీ దుర్వినియోగం అయిపోతూవుంటే ప్రజల సమస్యలు తీర్చలేక వివిధ రకాలుగా ప్రజల మీద పన్నుల భారం వేస్తున్నాము. అటువంటి పరిణామలాకు దారితీస్తున్నటువంటి సమయంలో ప్రజలు మనల్నీ ఏమనుకోవాలి . మన మీద కోటి ఆశలు పెట్టుకొని మనల్ని ఇక్కడకు పంపించారు. మనం చాలా ప్రవిత్రమైన స్థానంలో ఉండి ప్రజల పక్షమే వహించాల్సి మాట్లాడవలసిన విషాయాన్ని మనం గమనంలో ఉంచుకొని ప్రయత్నం చేయాలి. అట్లాగా ఎసిసి, ఎస్టి, బిసిలకు సంబందించి బాగ్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. వాళ్లకి ఉద్యోగాలు కల్పించే విషయంలో కూడా చాలా వెనుకబడి పోతున్నాము. వాళ్ల ఉద్యోగాలకు కూడా భద్రత క ల్పించలేకపోతున్నాము. ఆ ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేకపోతున్నాము. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి. ఎస్.సి., ఎస్.టి., బిసిలకు కొంత బృతి కల్పించి బ్రతికించే అవకాశం కల్పించమని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే 1/70 దాని విషయలో ఇప్పటికే ఏదో పేరుతోటి రద్దు చేయాలని ఆలోచన చేస్తున్నారు. ఆ లోచనను విరమించుకొన్నామని మొన్న చెప్పడం జరిగింది. అసలు ఆ ప్రయత్నం లేదు అన్నారు. కాని క్లియర్‌గా ఆ ప్రయత్నాలు కొనసాగినాయి . మళ్లీ ఆ ప్రయత్నం చేయవద్దు అని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నియోజక వర్గాల అభివృద్ధికి సంబందించి ఇదివరకు నిధులు ఇచ్చారు.

సా.4.10

నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించి ఇంతకుముందు రూ.50 లక్షలు నిధులు ఇచ్చేవారు. వాటిని కనీసం రూ.1.50 కోట్లు చేసి నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. ఈ మొత్తాన్ని అతి తొందరగా ఇచ్చే ఏర్పాట్లు చేస్తే మంచిదని తెలియచేస్తున్నాను. మహిళల చదువుకు సంబంధించి అక్షర సంక్రాంతి, అక్షర ఉగాది కార్యక్రమాలు చేస్తున్నారు. వీటికి సంబంధించి నిన్న బ్రహ్మాండమైన విషయాలు చెప్పారు. అనుకున్నంత అభివృద్ధి జరగలేదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అందుకు కావలసిన ఏర్పాట్లు ఇంకా పటిష్టంగా చేయమని కోరుతున్నాను. ఆవిధంగా మహిళలు కూడా చదువుకునేందుకు వీలుకల్పించాలని కోరుతున్నాను. అభివృద్ధికి సంబంధించిన విషయానికొస్తే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను మేము బలపరుస్తాము. ఆ అభివృద్ధి పేరుతో, సంస్కరణల పేరుతో ప్రైవేటువారికి ధారాదత్తం చేసే ప్రయత్నాలను మాత్రం నేను సి.పి.ఐ. (ఎం.ఎల్) న్యూ డెమొక్రసీ పార్టీ తరపున వ్యతిరేకిస్తాను. ఇంకా ప్రజలకు సంబంధించిన చాలా విషయాలను మనం ప్రస్తావించలేకపోయాము. సమావేశాలు 45 రోజులు జరుగుతాయని మనం చెప్పుకుంటున్నప్పటికీ అందులో 20 రోజులు శెలవలు పోయాయి. ఎప్పుడైనా మనం కాలంకంటే చర్చించిన సమస్యలను లెక్కవేసుకుంటే మంచిది. శెలవలు పోను 45 రోజులు అసెంబ్లీ ఉండాలి. అప్పుడు ప్రజలకు న్యాయం చేస్తామని నా విశ్వాసం. దానిని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తూ సె లవుతీసుకుంటున్నాను.

SRI K.R. SURESH REDDY (Balkonda) : Sir, at the outset, I would like to congratulate the Indian Cricket Team which registered splendid victory today. I would, also, like to thank the Comptroller and Auditor- General of India for giving the reports in Telugu. వారు నివేదికలు తెలుగులో ఇచ్చినందుకు ఈ సభద్వారా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. I do hope and request that రాబోయే సంవత్సరాల్లో ఉర్దూలో కూడా ఒక కాపీ ఇవ్వాలని ఈ సభద్వారా మనవిచేస్తున్నాను.

Before we go on to the Appropriation Bill, I would like to state two or three issues. ఈ రోజు ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక సమస్యలు, ఇష్యూస్ చర్చించే అవకాశం రాలేదు. దానికి కాంగ్రెస్ పార్టీతరపున మా బాధను వ్యక్తంచేస్తున్నాను. ఉదాహరణకు ప్రభుత్వం ఆస్తులను అమ్మడం, గోదావరి జలాల వినియోగం, అన్‌ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లం మొదలగు కొన్ని ఇష్యూస్ చర్చకు రాలేదు. ఈరోజు సభ ఆఖరి రోజు. అవి చర్చకు రాలేదని ప్రభుత్వం సంతోషపడుతోంది. శాసనసభలో వారు తప్పించుకున్నారుగాని బయట మాత్రం మిమ్మల్ని వదిలేది లేదని వారికి మనవిచేస్తున్నాను. సప్లిమెంటరీ

బడ్జెట్ నిన్న ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టారు. Today, we know that one of the cardinal principles of parliamentary form of Government is that whatever expenditure that has been incurred should be authorised by the Legislature. The Legislature is the supreme authority. The Government is only the executing agency of the decisions taken by the Legislature. This is the fundamental and cardinal principle of parliamentary type of democracy. Article 226 of our Constitution very clearly says that no money shall be drawn from the Consolidated Fund of the State without authorisation by the Legislature for supplementary or additional expenditure not contemplated in the Budget. But, అనేక సంవత్సరాలనుండి సప్లిమెంటరీ గ్రాంట్స్ పెరిగిపోతూ రాటిఫికేషన్, పాస్ చేపించుకోవటం జరుగుతోంది. This practice should stop. From our Party, we are requesting a ruling from the Chair on this issue. Of course, supplementary grants are not only there in our State but also in Government of India. The Govt. of India goes in for supplementary grants also. But, whenever such decisions are taken the Central Government goes back to Parliament somewhere during mid-year. వింటర్ సెషన్‌లో లేదా మాన్‌సూన్ సెషన్‌లో సప్లిమెంటరీ గ్రాంట్స్ అన్నీ సభ ఆమోదం పొందటానికి వారు చర్యలు తీసుకుంటారు. కాబట్టి ఆ సాంప్రదాయాన్ని ఈ శాసనసభలో కూడా తీసుకురావాలని మీద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. I request you to give a ruling on this. ఇది శాసనసభ కాబట్టి మంత్రిగారు బయటపడ్డారు. ఈరోజు నేను గ్రామ పంచాయితీలో కూర్చుని గ్రామ పంచాయితీ ఇచ్చిన డబ్బుకంటే ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టినట్లయితే ఆ గ్రామసభలో దీనిపై చర్చ వచ్చినప్పుడు ఆ గ్రామపెద్దలు ఏమంటారో మీకు తెలుసు. ''ఎందుకు చేశావు, ఇదేమైనా నీ తాత జాగీరా'' అని అంటారు. ఇది హౌస్ కాబట్టి, డెమొక్రసీ, డెకరమ్ మొదలైన విషయాలు ఇక్కడ ఉంటాయి కాబట్టి ఇక్కడ ఆ మాట చెప్పలేను. ఒక చట్టం ఉన్నది, ప్రొవిజన్ ఉన్నది. దానిని ప్రతిసారి మిస్‌యూజ్ చేయటం అనేది we are condemning it. I request a ruling on this.

Today, the Hon'ble Minister for Finance has come up for appropriation at a crucial time. This is normally pressing time. Being the last day of the Assembly most of the Hon'ble Members are keen to return to their constituencies and the people back their homes are waiting for their representatives to come. Therefore, the debate, normally, is not very interesting. But, in this Session of this august House till today, the discussions and the debates which took place and some of which rocked this House should be an eye-opener to the Government. The failure in the uninterrupted power supply in this august House is a blow to the TDP Government and its walls started cracking away. The Hon'ble Minister has stated that the Congress wall is broken to indicate the budget transparency and today I am telling the Government that your wall has started cracking. Today, the Congress Party has discharged its role as an effective opposition. The House has witnessed one of the most interesting debates and various inadequacies of the Government were shown to the people. Today, we, from the Congress Party should thank Mr. Chandra Babu Naidu for giving us this opportunity and I would be failing in my duty if I do not thank the Hon'ble Ministers who have contributed to the cause of the Congress good show in this august House. We do understand that the Congress Party has taken some meetings. The Congress was down but definitely, not out. During the last many years there was a very forcible opposition party trying to campaign against the Congress Party and the campaign was equally well supported by the media to certain extent. But, the people of India in general and the people of Andhra Pradesh in particular have started realising that the policies of the Congress Party are so vital to the economy of the country. Today, the Congress Party's revival has taken place and we, in the Congress Legislature Party, feel proud that we are one of the contributors to it. When we talk of Congress we are talking of old economy coming back. Today, when we talk of Congress we are talking of equal rights. When we talk of Congress we are talking of opportunities to the weaker sections and today, I can say that when we talk of Congress we are talking with a spirit of sense. This is the rate and this is the level that we have reached. Today, when I say this very critically what actually meant is that the popularity of the Leader of the House - the leader of the Telugu Desam Party has, also been coming down. This is not my survey but this is the survey by the MARG. It is supposed to be conducted by MARG which happens to be a well-defined advertising agency which conducts good surveys.

సా. 4.20

Till, yesterday, the Chief Minister, Mr.Chandra Babu Naidu - he was a role model పేద వాళ్లకు, పెద్ద వాళ్లకు for the rural people and urban people. The rural people could not rise without the charisma and of course, the urban, the middle class and the corporate were magnetized by his appeal. Today, as facts are coming out the people started realising. The fantasies of Swarna Andhra Pradesh are turning into despair. Why did this happen to a man? Why did this happen to your leader whom you thought is supposed to be making the Prime Minister and making the Prime Minister in waiting.

If we critically analyse the financial bunglings that took place in the State of Andhra Pradesh we can find how short-sighted policies were introduced how the Chief Minister could not distinguish virtually reality from non-reality. Scratch policies were adopted by the Government and there is no consistency in Government's programmes. The Chief Minister's announcements are losing credibility day-by-day. His assurances are not being implemented and his claims of man of action are being doubted. There are reasons to come to this conclusion. If you look right from 1995 after the Chief Minister, Mr. Chandra Babu Naidu came into power, one of the first statements, he then made was that Telugu Desam was a very democratic party and that very soon they would have a new Party President. But, since 1995 till to date Mr. Chandra Babu Naidu continues to be the Party President. In 1996 he said that he would never compromise with communal BJP. But, today they are best of friends. In 1997 you have said that you would get World Bank loan at 4% rate of interest. But, virtually you got at 13.4%. In 1998 you started the micro-level planning. College students and small school children went to villages and gathered valuable data and they came back and today, the data has totally disappeared. 1999 was election year. When the elections approached schemes like Roshni, Adarana, Mundadugu, Deepam, Cheyutha and so on and so forth were announced. In 2000 like the elections had gone they too disappeared. In 2000 you introduced Zero-Based Budget but in this, 2001 your Zero-Based Budget disappears and the strategy papers appear. Here, I would like to state categorically that the strategy papers are nothing but a mere strategic retreat by the Government, a retreat from its promises, a retreat from development and a retreat from its commitment to the weaker sections and today, of course, whatever programme we talk of the Government is linking it up with Vision. For the last two years the Congress Party has been demanding discussion on Vision-2020 because Vision seems to be a dream, vision seems to be a role and Vision seems to be an idea. Whenever the House was in Session we have been demanding a discussion on this. Unfortunately, we have not discussed any thing as you have not come forward to discuss. A period of six years is a reasonable time to put your political philosophy into action.

Today, as you claim, the entire country looks towards Andhra Pradesh. You claim that you are the best Chief Minister the State has ever seen. You claim that the State is progressing and a golden era is continuing. This is the impression that you have given to the rest of the country. But, actually, what is happening in Andhra Pradesh? When we look at the figures given by the Finance Minister and when we leave Hyderabad and go outside the State and when we interact with the people there the kind of opinion they have about the Chief Minister is good. They have very high regard and they have high opinion. Forgetting our political differences we feel proud. They say that probably, something nice is being done which we are unable to see. We my be political adversaries. But, definitely, we are willing to cop-operate and corroborate with you on any developmental activity. But, unfortunately, your document and your budget figures reveal something else. To create image for one individual the entire State is suffering today. The State finances have been under stress and strain for six years with deterioration becoming more pronounced and more acute in each passing year. The fiscal stress - what I understand - is due to the excess commitments growing faster than the revenue receipts and the returns of the capital expenditure being too inadequate to meet even your O&M charges. There is every reason to believe because of the public debt, the reform process which they say had begun in 1995 in the State the Government has failed to fulfil much of its core objectives.

Today, when we look at the annual growth per capita income of the people in Andhra Pradesh it is 12.2% at current prices; where as All India is 13.1%. When we look at 1995-96 the year when the Congress Party handed over power to Telugu Desam Party the per capita income then was Rs.10,018 in Andhra Pradesh and All India was Rs.10,103 and today the per capita income has come to

Rs.14,715 and when we see the national figure it is Rs.16,047. When we gave power to Telugu Desam Party the difference, దేశ వ్యాప్త ఆదాయానికి, ఆంధ్రుల ఆదాయానికి మధ్య కేవలం రూ.85 లు మాత్రమే వుండేది.

The difference was only Rs.85 and Andhra Pradesh was on par with All India and today, after six years of your rule, a glorious rule, as you claim, what is the difference? Rs.1,332/- is the difference.ఆంధ్రుల పర్ కేపిటా ఇన్‌కమ్ నేషనల్ యావరేజ్ ఇన్‌కమ్ కంటె తక్కువగా వుందనే బాధను మీద్వారా వ్యక్తం చేస్తున్నాను. When we look at the growth rate during the Congress regime the growth rate was much higher and today, if we look at the GSDP, which is one of the important aggregate factors to gauze the State Economy the annual growth rate of Andhra Pradesh is 5.2% and the All India rate is 6.6%. The growth rate is less and even less in the primary sector. This is an important factor in the GSDP. జాతీయ స్థాయి గ్రోత్ రేటు కన్నా తక్కువగా వున్నది. ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి It is the least in this State. During 1995-96 when we handed over power to you the agricultural contribution was 32.7% and today it has come down to 28.1% which means .వ్యవసాయరంగంలో నెగెటివ్ గ్రోత్ వుందని ఈ లెక్కల ద్వారా వ్యక్తమవుతోంది. in the past for a very long period of time Andhra Pradesh was supposed to be the Rice Bowl of India and in six years of your rule you have converted Andhra Pradesh from Rice Bowl State to Begging Bowl State. This is unfortunate situation.

When we look at the debt in 1994-95 it was Rs.11,670 crores which was 18% of the GSDP. Today, again, under your rule this year it is indicated at Rs.40,857 crores which is 27.32% of the GSDP. Today, other States are also borrowing. The Finance Minister might say that Andhra Pradesh is not only the debt ridden State but there are many other States which have gone in borrowing. But, none of the States has got such high percentage to the GSDP. The maximum national average when we compare with other States it is limited at 20 or 21% to the GSDP. But, today, your record says that you are 27% to the GSDP.
సా. 4.30

Rs.29,186 crores is what your Government has borrowed in six years time. In forty years దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 40 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో మీకు అందించిన బకాయిలు పోగా debt was only Rs.15164 crores. ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్‌టి.రామారావుగారు మా దానిలో కలుపుకుంటే రు.15,164కోట్లు. This is what we have accumulated and during the last six years yous have gone in for borrowing, borrowing and borrowing and today you have reached a figure of Rs.30 thousand crores talking of Andhras' pride. ఆంధ్రుల ఆత్మగౌరవం అంటారా? ఈ రోజు దాని గురించి చెప్పాలంటే ఈ లెక్కల ద్వారా అర్థమౌతుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

Sir, when we talk of the rate of interest డబ్బు తెచ్చారు, బకాయిలు తెచ్చారు You have borrowed money. But what is the rate of interest at which you have got it for? The average rate of interest was 11.4% and the interest payment accounted for 24.3% of the State revenue. That was during earlier time and today interest is 13.5%, accounting for 29.4% of the State revenue. Why are you borrowing at such high rate of interest? మీకు ఏదైనా ప్రత్యేకమైన ఫేవర్సు ఉన్నాయా? ప్రత్యేకమైన లాభాలు వస్తున్నాయా? I think the Finance Minister should absolve himself from this accusation. He needs to explain why he has gone in for such high rate of interest. We are not against borrowing. We are talking of assets and the asset-liability ratio. You have borrowed heavily. Once you have borrowed so heavily some assets should be created. Some heavy capital expenditure must have gone into it. The assets are not to be seen as per the record shown by the Finance Minister. In the year 1994, the assets indicated were Rs.13584 crores and the liabilities were only Rs.13252 crores. అసెట్స్ అండ్ లయబిలిటీస్ రేషియో, ఆ రోజులలో ఆస్తులు ఎక్కువ ఉండి, లయబిలిటీస్ తక్కువ ఉండేవి. Today, the value of assets is Rs.20518 and the liabilities have come to Rs.28421 crores. What does it mean? You always talk that your rule was better than ours. Ultimately మీ పరిపాలన మంచిదా? మా పరిపాలన మంచిదా? అని కాదు. లెక్కలు ఏమి జరిగాయో చెబుతాయి. ఆరోజు కాంగ్రెసు

పరిపాలనా సమయంలో రాష్ట్ర ఆస్తులు ఎక్కువ ఉండేవి, లయబిలిటీస్ తక్కువ ఉండేవి. ఇప్పుడు ఆస్తులు తగ్గాయి, లయబిలిటీస్ పెరిగాయి. రాష్ట్ర ఆస్తులు తగ్గాయి. ఎట్‌లీస్ట్ పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఆంధ్రరాష్ట్రంలో పెరిగిందా అంటే వారి ఆదాయం జాతీయ ఆదాయంతో లెక్క చూస్తే అది కూడా తగ్గి పోయింది.

**(Bell)**

మీరు బెల్ కొడితే నాకు టెన్షన్ వస్తుంది.

Sir, I will try to be well within the allotted time. Now this is the asset-liability position. అసెట్స్ లయబిలిటీస్ రేషియో ఈ విధంగా తగ్గిపోతే ఆంధ్రుల ఆదాయం కూడా తగ్గిపోతుంది. ముఖ్యమంత్రిగారు 18గంటలు పనిచేస్తున్నారు. వారి ఎఫర్ట్సు ఎక్కడికి పోతున్నాయి? This needs to be explained. Normaly what any political party and what its leader needs is solid support and solid majority, so that the majority gives political stability and political stability translates the political party's philosophy into policies. I am sure, the Telugu Desam party could not have asked for anything better. In 1994 they had the support of 220 MLAs of their own and 30 MLAs belonging to both the Communist parties. They have today almost 180 to 182 members belonging to ruling party and 10 to 12 members from B.J.P. There is a saying in Urdu.

دینے والا جب دیتا ہے تو چھپڑ پھاڑ کے دیتا اس کی مثال ہے آپ لوگ

You could not have asked for anything more, but the opportunity so well given is being wasted. This is what our anguish is. Time is still there with you. Try to improve and try to change.

Sir, the Finance Minister, in his Budget Speech, has stated many things. Once the Appropriation Bill is passed because of the majority

چھپڑ پھاڑ کے آپ کے پاس سپورٹ ہے تو

definitely you will pass the Bill. But after its passing what would happen in one year? Can the Finance Minister assure this House that in the coming year there will be an increase in the employment opportunities? Would the income increase by 5% or 6% or 8.5%, as envisaged in the Vision Document, if not eliminate the rural urban division which is taking place in the State? Will the saving ratio of the State increase? Will it improve productivity of labour or capital? Will it reduce poverty? If it reduces poverty in one year, how much would you do it? These are some of the fundamental points I am asking the Finance Minister to answer. Sir, the Finance Minister is walking away. I am sure he will come back with figures. These are the vital issues which the Finance Minister needs to answer.

Sir, the revenue deficit is Rs.3887 crores and the fiscal deficit is Rs.8887 crores. This is the highest in the history of Andhra Pradesh. I am sure this is definitely higher than what you have promised to the World Bank while you are availing the loan.

Sir, coming to the austerity measures, the Government have promised in the last page what their austerity would be. But unfortunately even that has failed. Today non-plan expenditure is expected to balloon to Rs.20541 crores during the last six years. You have hike in water cess, bus fares, power tariff, property tax etc., You have lifted prohibition to augment your revenues and unfortunately still the misery of the people continues. In several statements of the Government there is a mention of Vision-2020. In Budget there is a talk of Vision-2020. In everything there is a talk of Vision and Swarnandhra Pradesh. You have to realise that this august House is term-bound. In the period of five

years what are your goals? In which year you would achieve what? These are the policies which the Governmnent needs to spell out.
సా. 4.40

These are the policies which the Government needs to spell out instead of just leaving everything to Swarnandhra Pradesh and talking of Vision-2020 which is still way-ahead.

In the Vision document you have also stated that you would eradicate poverty and take care of all the old and needy and enable people to learn and earn and lead a healthy and productive life and so on and so forth. Now I would like to know if the Government talks of the reduction in their intervention which they would like to reduce will it trigger growth. The Finance Minister needs to explain because in my opinion your non-intervention is just surrendering your responsibility. You talk of Andhra Pradesh in the Vision-2020. By 2020 Andhra Pradesh would be a land of honey and milk. When we critically analyse the vision we also take into the account the resources which are required to fulfil that vision. You also have to talk of your fiscal reforms performance so far what you have achieved, so that you can achieve your goal by 2020 AD and you have stated in your speech that there is a reasonable levels of success which the Finance Minister so proudly claims that he got. Did your raising the irrigation tariff or raising power tariff not affect the common man?

Sir, as regards the review of State finances, in the the Government undertakings, Government corporations, local bodies and so on and so forth they are between 250% between 1997-98 to 2000-2001. Does it not prove that the Government is lacking control over these bodies? ఇవ్వవలసిన వారికి ఇచ్చే డబ్బు ప్రభుత్వం నుంచి ఇవ్వడం లేదు. డిలే అవుతోంది. దాని వల్ల ఆ ఆస్థులు నష్టపోయి, దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ ఆస్థులను కాపాడే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను.

Now the rise in revenue expenditure. There has been rise in revenue expenditure by 36% when we compare it with the previous year. It was only 10% to 20% in the previous year. Now 36% increase is there in your revenue expenditure. Does it talk of performance? Does 40% increase in the revenue deficit present the effective monitoring by the Government? Today you are talking of levying of user charges. That may be a good concept. That could be Government policy. But to arrive at the user charge to be levied we must have a good knowledge of the cost involved. I doubt and ask. Is there any cost consciousness evolved by the Government? I was just going through some magazines for example Endowments Department is there whch has almost 2985 temples under its control and contribute 15% of the income to meet the cost of the Endowments Department. ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌ను నడపడానికి 3 వేల మందిరాల నుంచి 15 శాతం ఆదాయం వసూలు చేస్తున్నారు. For a minute I will presume that it is a user charge. భక్తులు వెడుతూ ఉంటారు. వారు ఇచ్చే డబ్బుతో ఎండోమెంట్స్ శాఖ నడుస్తోంది. Now this Department seems to be only Department whch is surplus. The figures show almost Rs.80 crores saving. Today there are certain odd facts of the decision taken by the Government. Now the Bdget estimates for the year 2001-2 do not include the shortfall of Rs.731 crores in Central revenue due to XI Finance Commission Report. If this is taken into account, the revised revenue deficit for 2001-2 shall be 3.52% of GSDP. It is around 40% from the previous year. The fiscal deficit shall be 6.65% of GSDP which is more than 65% of the previous year. Now for healthy economy the fiscal deficit should be less than 2.5% of GSDP. When I was speaking to some of the economists they were suggesting that anything more than 6% leads to a death trap and definitely the situation in Andhra Pradesh warrants a financial emergency. We have reached a stage where the President of India's intervention is needed to save the State. The revenue deficit today is more than 50% of the fiscal deficit. Revenue ependiture has recorded a sharp increase of 36% in 2000-1 when compared to 10% increase in previous year. This is in contrast to the boasting by the Finance Minister in his speech. He has clearly stated the effects of zero-based Budget. But unfortunately this has not come through. Today the Government is talking of growth rate of revenue from Registration Department which is 14.97% which they show as an

achievement. ఈ రోజున చాలా వ్యవసాయ భూములు ఈ విధంగా ప్లాట్స్ కోసం, హౌస్ సైట్స్ కోసం కన్వర్ట్ చేస్తున్నారు. రాబోయే రోజులలో the land and agriculture is coming down and over a period of time this will create a food scarcity probem. మంత్రిగారు చెప్పారు. "I am going to explore the ways and means position for containing the impact of increases in the pension bill". పెన్షన్ బిల్లు పెరుగుతోంది. వారికి బాధ వ్యక్తం అవుతోంది. రిటైర్ అయిన తరువాత తొందరగా చావడం లేదు, ఎక్కువ కాలం బ్రతుకుతున్నారనే బాధ ఎక్కువ అవుతోంది. రిటైర్ అయ్యే వరకూ సేవ చేసిన ఉద్యోగస్థుల విషయంలో ఈ రకంగా పెన్షన్ ఇవ్వడానికి బాధపడడం, పెన్షన్ ఇవ్వడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడం బాధాకరంగా ఉంది. Today we are talking of zero-based Budget. దీని వల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ఏ విధంగా నష్టం కలిగిందంటే, జీరో బేస్డ్ బడ్జెట్ వల్ల ప్రభుత్వం క్రియేట్ చేసిన అసిస్టెన్స్ పూర్తి స్థాయిలో ఉపయోగించడం లేదు. ఒక చిన్న ఉదాహరణ. గాంధీ హాస్పటల్ ఉంది. Today the State means welfare State. The concept of State is welfare State. We are still living in that age where our duties and commitments still stand good and more so for the downtrodden.

Sir, for Gandhi Hospital in the year 2001-2 the Government have given Rs.3.85 crores out of which a small amount of Rs.1.35 lakhs has been allocated for the machinery and equipment. It is about 0.002% of the Budget. Today Gandhi Hospital has one of the best Cardiologists services. But unfortunately due to such allocation the doctors are not being able to take full use of them. The poor people today are being forced to go out and get their needed tests done as a result the purpose of the entire hospital is being lost. రు. 4 కోట్ల రూపాయలలో రు. 1 లక్ష 35 వేలు మాత్రమే మెషినరీకి ఇచ్చారు. అన్ని హాస్పటల్స్‌లో పరిస్థితి ఈ విధంగానే ఉంది. This is just a small example to show how you are matching the grant and how you are giving the allocations.

Today on the industrial front, I would like to quote the Hon'be Chief Minister's statement at the recently held CII meeting. "My vision is to make A.P.foremost State in India. In ten years time in terms of standard of living I wish to achieve this by encouragaing private investment both domestic and international which will be the prime engine of growth". Well said. You have our total support for that. Several times our Leader has also made it clear to the Government that for any support you need for the commitment to the people of Andhra Pradesh we are not your enemies but we are cooperators.

సా. 5.00

Today, Karnataka has gone much ahead in bio-technology. But, Andhra Pradesh still lags behind. We are supposed to be agriculture based economy అనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బయో టెక్నాలజీ యింప్రూవ్‌మెంట్ అంటే ఐటి లాగా వెంచర్ క్యాపిటలిస్ట్స్ ప్రమోట్ చేసేది కాదు. The Government has made commitment. In fact, the Chief Minister in his book 'Clean talking' said it. You have mentioned about bio-technology being developed. You are still talking and forgetting. It needs consistency and continuous support from the Government to sustain because bio-technology needs research and development. Today, Karnataka is fast growing in the IT Sector.

MR. DEPUTY SPEAKER: For how long you are going to speak? Going on appealing is not good. If you do not want to conclude I have to cut your mike.

SRI K.R. SURESH REDDY: I am only giving suggestions.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: ఐటికొరకు ముఖ్యమంత్రి గారు బాగా ప్రయత్నాలు చేస్తున్నారు. I.T Sector is very important sector. రాష్ట్రాన్ని ఫోకస్‌లోకి తెచ్చారు. బిల్‌గేట్స్‌ను ఆకర్షించారు . We thought something good is happening in I.T. Sector in Andhra Pradesh. We thought I.T would trigger off some employment opportunities. I have seen Economic Times. I am reading Economic Times. Normally, we refer to Economic times. Karnataka is leading in software exports. Karnataka, the Silicon Valley of India continues to hold its own stand among the States in software exports. Andhra Pradesh, still, has a long way to go. Today, unfortunately, Andhra Pradesh is not even among the top five software developing States in India. It is very unfortunate. ఐదో స్థానమో, ఆరో స్థానమో, ఏడో స్థానమో తెలియదు. Three years back it was fourth and last year it was fifth and today we are nowhere to be seen. We are slowly disappearing. వ్యవసాయంలో డిజప్పియర్ అయినాము. కరెంట్ విషయంలో కూడా చెబుతున్నారు అధ్యక్షా. మూడు రోజుల నుండి మా జిల్లాలో కరెంట్ లేదు అధ్యక్షా. ఫోన్ చేసి ఎందుకు లేదని అడుగుతే గాలి వచ్చి, హైటెన్షన్ పోల్స్ పడిపోయాయని అంటున్నారు. ఒక్క గాలితో ఒక జిల్లాలో పోల్స్ పడిపోయి, మూడు రోజులుగా కరెంట్ లేదు. మినిట్ టు మినిట్ మానిటర్ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఎంతో డీవియేషన్ వచ్చింది. సెక్రటేరియట్‌కు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌కు, , డిస్ట్రిక్ట్ అడ్మి నిస్ట్రేషన్‌కు మిగతా విభాగాలకు సమన్వయం లేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో యిచ్చే పరిస్థితిలో లేరు. Vedio-conference has not solved problems.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో స్పెసిఫిక్‌గా రెండు టవర్స్ కొలాప్స్ అయినాయి. వర్క్ పూర్తి కావాలంటే 20 రోజులు పడుతుంది. అటువంటిది 36 గంటల్లో రిస్టోర్ చేసి పవర్ యివ్వడం జరిగింది. రైతులకు యిబ్బందిలేకుండా వుండడం కోసం హైదరాబాదు నుండి టీమ్స్ పంపించి, డిలే లేకుండా యాక్షన్ తీసుకొని పవర్ సప్లయ్ చేయడం జరిగింది.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: నిన్నటివరకు సుబ్బారాయుడు గారంటే మినిష్టర్ ఫర్ బాయిలర్స్ అనుకునే వారం . వారు మినిష్టర్ ఫర్ ఎనర్జీ అనేది ఎస్టాబ్లిష్ చేసుకున్నందుకు సంతోషం . డ్రింకింగ్ వాటర్ విషయంలో సమస్య తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. నీటిసమస్యను తీర్చడం కోసం దీర్ఘకాలిక చర్యలను చేపట్టవలసిన అవసరం వుంది. మహారాష్ట్ర ప్యాట్రన్‌లో ప్రతి గ్రామానికి సేఫ్ అండ్ క్లీన్ డ్రింకింగ్ వాటర్ త్రూ ఫిల్టర్స్ యిచ్చే విధంగా ఏర్పాటు చేయాలి. ఈనాడు డ్రింకింగ్ వాటర్ పరిస్థితి ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లాలోనే అధ్వాన్నంగా వుందని చెబుతూ వుంటే, మా వెనుకబడిన జిల్లాల సంగతి ఎలా వుంటుందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఫిల్టర్డ్ వాటర్ యిస్తే ప్రజలు ఆరోగ్యంగా వుంటారు. ఖీౌ ఙ్బుజూజూ ఞఙీఛిజు ఙ్ట్ జీట ఛిఴుట్ప. జన్మభూమి విషయంలో పబ్లిక్ ట్రాన్స్‌పరెన్సీ వుందని అంటున్నారు. బడ్జెట్‌ను జన్మభూమిలో పెట్టి చర్చిస్తారా? ఈ బడ్జెట్ యిక్కడే సమాప్తి కాకుండా ఒక జన్మభూమిని కేవలం బడ్జెట్ కొరకు కేటాయించి యిక్కడ చెప్పిన విషయాలు అక్కడ చర్చిస్తారా? జన్మభూమి అంటే ఇట్ ఈజ్ క్యూర్ ఫర్ ఎవ్విరీథింగ్ అంటారు. జన్మభూమి అంటే ' జో చాహే హోజాయ్, కోకోకోలా ఎంజాయ్' అన్నట్లు కోకాకోలా యాడ్‌లాగా ఉంది.

(At this stage the mike is cut.)

MR. DEPUTY SPEAKER: I have no other way. What to do? You have asked for another five minutes and that time is also over. Please conclude.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: నేను కంక్లూడ్ చేస్తున్నాను. రోడ్స్ విషయం అధ్యక్షా. రోడ్లు బయట ఎలా వున్నాయో చెప్పే అవసరం లేదు. ఫ్రంట్ సీట్స్‌లో సపోర్ట్ కొరకు కుషన్స్ ఎట్లా పెట్టారో చూస్తే, దాన్ని బట్టే అర్థం అవుతుంది. నలుగురు మంత్రులకు

ఈ పరిస్థితి వచ్చింది. మొత్తం హౌస్‌లోనే కుషనింగ్ పెట్టించే పరిస్థితి వుంది అధ్యక్షా. రోడ్లు ఈ విధంగా మారిపోయాయని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: వారిద్దరికీ నడుం నొప్పి వచ్చింది. రోడ్లు బాగాలేకకాదు.రోడ్లు బాగున్నాయి కాబట్టే రాజశేఖర రెడ్డిలాంటి వారికి ఆ అవసరం రాలేదు.

SRI K. VIJAYA RAMA RAO: Small clarification. గత సంవత్సర కాలంలో కనీసం 4 రాష్ట్రాల నుండి సంబంధిత మంత్రులు యిక్కడకు వచ్చి యిక్కడి రోడ్లు చూసి వారు చెప్పిన విషయాలు చెబుతున్నాను అధ్యక్షా. Give me just one minute. All the four of them have gone round several roads in Andhra Pradesh and their backs are okay. They have told me and paid compliments to us on the roads on which they have traveled and I am sure గౌరవసభ్యులు సురేష్ రెడ్డిగారు కొన్ని రూరల్ రోడ్స్‌కు సంబంధించి వారికి వున్న అనుభవాన్ని ఆంధ్రప్రదేశ్ రోడ్లన్నింటికీ రుద్దవద్దని మనవి.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ఎక్కువగా వున్నాయి. గౌరవ ఆర్ అండ్ బి మినిష్టర్ గారు పట్టణానికి సంబంధించిన వారు కాబట్టి రోడ్లు బాగున్నాయంటారు. వారు హైదరాబాదు దాటితే రాక్స్ అండ్ బౌల్డర్స్ మినిష్టర్ అని అంటారు.రోడ్ల పరిస్థితి అలా వుంది.

SRI K. VIJAYA RAMA RAO: Sir, generally, I do not ask and I never interfere when other Members are speaking. But, I want to inform the Hon'ble Member, Mr. K.R. Suresh Reddy through you that I have traveled on almost all the roads in Andhra Pradesh. సా.5.10

SRI K. VIJAYA RAMA RAO: Sir, generally, I do not ask and I never interfere when other Members are speaking. But, I want to inform the Hon'ble Member, Mr. K.R. Suresh Reddy through you that I have traveled on almost all the roads in Andhra Pradesh. సా.5.10

సా.5.10

There are many good roads and there are some bad roads also.

SRI K.R.SURESH REDDY: Sir, we do hope that as promised by the Government in the coming two years time all the roads in villages with 2000 population and above will be black-topped. We do hope that the Government will like to do like that. 2000వ సంవత్సరపు గవర్నర్‌గారి అడ్రస్‌లో చెప్పారు రెండు సంవత్సరాల్లో రెండు వేల జనాభా ఉన్న గ్రామాలన్నింటికి బిటి రోడ్లు వేస్తామని. అది చెప్పి సంవత్సన్నర అయింది. ఈ రోజున కేంద్రం మీకు టైమ్‌కు హెల్ప్ అందించింది. లేకపోతే ఇబ్బందుల్లో పడేవారు. కాబట్టి ఇప్పటికైనా రోడ్లను బాగు చేయాలని కోరుతున్నాను.

ఫైనల్‌గా ఎన్విరాన్‌మెంట్. ఈ రోజున పులులు చనిపోతున్నాయి. సాధారణంగా 10 టైగర్స్ కిల్డ్ అని, 12 టైగర్స్ కిల్డ్ అని పేపర్స్‌లో చూస్తే, ఆ పులులు తమిళనాడు, శ్రీలంకకు చెందిన ఎల్‌టిటిఇ టైగర్స్ అనుకొనే వాళ్లం . కాని ఈ నాడు జూ లో సాఖి అని పులిని చంపారు. జూ అవతల ఈ రోజు ప్రతి ఒక్క చోట చంపుతున్నారు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి దయచేసి ముఖ్యమంత్రిగారు అదే విధంగా గౌరవ మినిస్టర్‌గారు ఆలోచించి వైల్డ్ లైఫ్‌ను ప్రొటెక్టు చేసేందుకుగాను

చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నా. ఎందుకంటే ఈ wild life protection is one of the most important factors. రాబోయే రోజుల్లో అడవుల జంతువులను అయినా కాపాడండి అని మీ ద్వారా కోరుతున్నాను. మీరు అడాప్షన్ ఆఫ్ ఎనిమల్స్ అనే స్కీమ్ పెట్టారు. It is a good policy. వైల్డ్ లైఫ్ అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి ఇంకా మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మీరు క్లీన్ అండ్ గ్రీన్ అనే పేరుతో అనేక కార్యక్రమాలు తీసుకొంటున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమం బాగా జరుగుతున్నదని చెప్పారు. ఇప్పుడే అందిన వార్త. సిఏజి రిపోర్టును ఇప్పుడే మాకు ఇచ్చారు. దాంట్లో ఎన్విరాన్‌మెంటల్ గురించి చెప్పారు. దాని గురించి just I will quote one point. ఎన్విరాన్‌మెంటల్ డిగ్రేడేషన్ ఏ విధంగా హైదరాబాద్‌లో జరుగుతున్నది, వారికి వచ్చిన నిధుల్ని ఏ విధంగా ఉపయోగించుతున్నారో సిఏజి వ్రాసిన రిపోర్టును చదివి వినిపిస్తాను. "The ground water in areas along Musi River and around, various tanks in Hyderabad is highly polluted. The quality of drinking water supplied in twin cities of Hyderabad and Secunderabad was chemically and bacteriologically not satisfactory. Some of the 240 industrial estates did not have common ETP. The municipal bodies in the State were discharging untreated domestic sewerage in irrigation tanks. They had large surplus funds, but took no major initiative for abatment of pollution due to lack of coordination with the Industries and Commerce Department. The Board has no information about the new industrial sectors without its statutory consent." కాబట్టి ఈ క్లీన్ అండ్ గ్రీన్ విషయంలో ఈ విధమైన పరిస్థితి ఉంది అన్న మాట నేను మీకు మనవి చేస్తున్నాను.

మీరేమో చాల సమయం అయిపోయిందనే మాట చెపుతున్నారు. ఇక్కడ సమయం అయిపోతున్నది. చివరకు ఈ లోకంలో అందరికి ఏప్పుడో ఒకసారి సమయం అయిపోతుంది. ఈ సందర్భంగా నేను ఒక చిన్న సంఘటన చెపుతాను అధ్యక్షా. సమయం అయిన తరువాత ఎవరైనా పైకి వెళ్లవలసిందే. అలాగే ఈ 11వ హౌజ్‌లోని శాసనసభ్యుల సమయం అయిన తరువాత అందరూ పైకి వెళ్లతారు. మేమందరం వెళ్లాక మీరు చివరలో రావాలని మేము కోరుకొంటాం . 11వ శాసనసభలో ఏమేమి జరిగాయని అక్కడ ఉన్న భగవంతుడు మీరు పైకి వచ్చాక అడుగుతారు. 11వ శాసనసభలో ఏయే పార్టీలు ఏయే కార్యక్రమాలు చేసింది మీరు చెపుతారు. అప్పుడు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి సిఎల్‌పి లీడర్ అయిన రాజశేఖర్‌రెడ్డిగారి ముందు ఒక టైమ్ క్లాక్ ఉంటుంది. అలాగే బి.జె.పి. కి చెందిన ఇంద్రసేనారెడ్డిగారి ముందు, ఎంఐఎం కు చెందిన ఓవైసీగారి ముందు, సి.పి.ఎం. కు చెందిన నోముల నరసింహయ్యగారి ముందు తెలుగుదేశం పార్టీకి చెందిన చంద్రబాబునాయడుగారి ముందు ఇలా ప్రతి ఒక్కరి ముందు టైమ్ క్లాక్ పెడతారు. మీరు పైకి రాగానే మీరు ఆ క్లాక్‌లను చూసి ఎందుకు వాటిని పెట్టారని మీరు అడిగితే అప్పుడు భగవంతుడు ప్రతి ఒక్కరు ప్రపంచంలో ఉన్నప్పుడు వారు ఎన్నిసార్లు అబద్దాలు చెపుతారో, ప్రతి ఒక్క అబద్దానికి ఒక చుట్టు తిరుగుతుంది అనే మాట చెపుతారు. అప్పుడు మీకు ఆ భగవంతుడు ఆ క్లాక్‌లను చూసే అవకాశం కల్పిస్తారు. మీరు వాటిని చూస్తారు. రాజశేఖర్‌రెడ్డిగారి క్లాక్‌లో ఏముంది అని మీరు రాజశేఖర్‌రెడ్డిగారి క్లాక్ చూస్తారు. అది మూడుసార్లు తిరిగి ఉంటుంది. మూడు అబద్దాలు చెప్పారన్నమాట. ఎందుకంటే ప్రజా జీవితంలో ఉన్నప్పుడు చెప్పవలసి వస్తుంది. వారు అనేకసార్లు మోసపోయారు. ఆ తరువాత ఇంద్రసేనారెడ్డిగారి ముందు ఉన్న క్లాక్‌ను చూస్తే అది ఆరుసార్లు తిరుగుతుంటుంది. ఎందుకంటే కేంద్రంలో వారు ఒక మాట రాష్ట్రంలో ఒక మాట మాట్లాడుతారు. అందుకని ఆరుసార్లు తిరిగిందనే మాట చెపుతారు. అదే విధంగా ఓవైసీ ముందు ఉన్న క్లాక్ రెండుసార్లు తిరుగుతుంది. రెండుసార్లు అంటే అతను ఇంకా యువకుడు, ఇంకా ఆవేశంలో ఉన్నాడు, ఇంకా అబద్దాలు ఆడే స్థాయికి రాలేదు, బాగా చేస్తున్నారు కాబట్టి రెండుసార్లే తిరుగుతుంది. ఇక నరసింహయ్యగారి ముందు ఉన్న క్లాక్ చూస్తే అది నాలుగుసార్లు తిరుగుతుంది. ఇక్కడ వారి సంఖ్య తక్కువ అయినా, వారిది జాతీయ పార్టీ కాబట్టి ఏదో సందర్భంలో ఎక్కడో ఒక చోట అబద్దం చెప్పి ఉంటారు. కాబట్టి అది కూడ రెండు, మూడుసార్లు తిరుగుతుంది. చివరకు తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్యమంత్రి దగ్గర ఉన్న క్లాక్ దగ్గరకు వచ్చి చూస్తే, ఆ క్లాక్ మొత్తానికే కనపడకుండా పోతుంది.

ఎక్కడకు పోయిందా అని చూస్తే భగవంతుడు తన మంచం దగ్గర ఆ క్లాక్‌ను ఫ్యాన్‌లాగా వాడుకొంటున్నట్లుగా కనిపిస్తుంది. అది తిరుగుతూనే ఉంటుంది...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు బల్లలను చరిచారు)

కాని ఆ భగవంతుడికి తెలియదు ఆ గడియారం ఆగిన తరువాత ముఖ్యమంత్రిగారు ఆ భగవంతుడిని కూడ వదలిపెట్టకుండా బిల్లు ఇచ్చి యూజర్ ఛార్జెస్ చెల్లించమని అంటారు అని . అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారిలాగా పిట్టకథలు నేను చెప్పలేను. ఆయన పిట్ట కథలు నేర్చుకొని వచ్చారు. .......

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు వాచీల గురించి చెప్పారు. మీరు కనుక పైన జరిగే సభకు వెళ్లితే అసలు వాళ్ల వాచీలను మీరు గుర్తుపట్టలేరు. ఎందుకంటే సంవత్సరానికి ఒకసారి వాచ్ మారుస్తూ ఉంటారు. వాళ్లకు సంవత్సరానికి ఒకరు లీడరు. కాబట్టి వాళ్ల ఫ్యాన్స్ ఏవో తెలుసుకోవడం కష్టం . ఫ్యాన్ ఏదో, క్లాక్ ఏదో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది మన చరిత్ర అంత గొప్పది. అక్కడ ఒక్క ఫ్యాన్ సరిపోదు. చాల ఫ్యాన్స్ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రిప్లయ్ బై ది ఫైనాన్స్ మినిస్టర్.....

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, నేను ఇందాక తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల గురించి చెప్పాను. దానికి సంబంధించిన కరపత్రం ఇది. దీని గురించి ఒక నిమిషం చెపుతాను.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : తరువాత చెప్పండి. డోంట్ ఇన్‌సిస్ట్ లైక్ దట్ .కూర్చోండి.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద, ఎక్సెసెస్ ఎక్స్‌పెండేచర్ మీద, సప్లిమెంటరీ గ్రాంట్లు మీద రెడ్యానాయక్‌గారు, రవీంద్రనాథ్‌రెడ్డిగారు, ఓవైసీగారు, నోముల నరసింహయ్యగారు, దాడి వీరభద్రరావుగారు, గుమ్మడి నర్సయ్యగారు , సురేష్‌రెడ్డిగారు మాట్లాడటం జరిగింది. ముందుగా ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ గురించి చెప్పిన తరువాత, బడ్జెట్‌లోకి, అప్రాప్రియేషన్‌లోకి వెళ్లతాను.
సా.5.20

ఈ ఎక్సెస్ గ్రాంట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన దానిని విమర్శిస్తూ ఇది రాజ్యాంగానికి విరుద్ధం అన్నట్లుగా మాట్లాడటం జరిగింది . వారు ఆర్టికల్ కూడా తప్పు కోట్ చేశారు. ఆర్టికల్ 226 అన్నారు. అది ఆర్టికల్ 226 కాదు, 205. దీనిలో మనం చూసినట్లయితే , ఈరోజు ఈ ఎక్సెస్ గ్రాంట్స్ పర్మిషను యివ్వమన్నది వారి ప్రభుత్వంలో ఖర్చు పెట్టినదే. అంటే వారు ఎంత సత్యంగా మాట్లాడుతున్నారో తెలుస్తున్నది . వారు మాట్లాడుతూ చెప్పారు. సప్లిమెంటరీ గ్రాంట్స్‌గానీ, ఎక్సెస్ ఎక్సెపెండిచర్ గానీ బోత్ ఆర్ అండర్ ఆర్టికల్ 205. అందుచేత వాళ్లు మాట్లాడేది చాలా నిజాలు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ అన్నారు. అది వారి గవర్నమెంట్‌లోనే చేశారు. దాని గురించి ,ఆ విధానాన్ని గురించి పాపం వారు మరచిపోయినట్లున్నారు. అందుచేత ప్రతి గవర్నమెంట్‌లోనూ కాస్తో కూస్తో ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్

అన్నది జరుగుతుంది . అది జరిగినప్పుడు మనకు ఆర్టికల్ 205 క్రింద పవర్ వుంది. ఎందుకంటే అసెంబ్లీ యొక్క పర్మిషను తీసుకోకుండా ముందుగా ఖర్చు పెట్టేందుకు ఏ విధమైన అర్హత ప్రభుత్వానికి వుంది అని వారు మాట్లాడారు. ఆర్టికల్ 205 ప్రకారంగా ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ గానీ, సప్లిమెంటరీ గ్రాంట్స్ గానీ మనకు ఒకసారి బడ్జెటు పాస్ అయిన తరువాత , వార్షిక గ్రాంట్స్, స్టేట్‌మెంట్ పాస్ అయిన తరువాత, అప్రాప్రియేషన్ బిల్ పాస్ అయిన తరువాత, మనం అనుకున్న దానికన్నా ఎక్స్‌పెండిచర్ ఎక్కువయినా, తరువాత ప్రయారిటీస్ మారినా, లేకపోతే న్యూ ఇష్యూస్ ఏమయినా వచ్చినా లేదా ఏదో సందర్భంలో అదనంగా ఖర్చు జరిగినా జరగవచ్చు. అప్పుడు ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ ఇన్‌కర్ అవడానికి ఏ గవర్నమెంట్ అయినా సరే, కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా పవర్ కలిగి వుంటాయి. అది ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ చేసిన దానికి, అదే విధంగా సప్లిమెంటరీ కోసం ఆర్టికల్ 205 క్రింద ,మనం శాసన సభకు వచ్చి దానిని రాటిఫై చేసుకునే అధికారం ఈ ఆర్టికల్ 205 కు వుంది . ఆ విధంగా ఆర్టికల్ 205 క్రింద మనకు ఏదయితే పవర్ వుందో అది almost they are deemed to have been passed under Articles 203, 204 and 205. అందు చేత ఆ విధంగా పవర్ వుంది. అదీగాక యివన్నీ కూడా ప్రతి గవర్నమెంట్ చేస్తున్నదే. దాని మీద విమర్శించ వలసిన అవసరం లేదు. This is nothing but a routine practice. That is what I would like to inform the Hon'ble Members.

అదే విధంగా ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ గూర్చి కూడా వారు మాట్లాడారు. బహుశా ఈ దేశంలోగానీ, నాకు తెలిసినటువంటి ఏ దేశంలో గానీ ఎమర్జెన్సీలు పెట్టే సాంప్రదాయం , ప్రెసిడెంట్ రూల్ పెట్టే సాంప్రదాయం ఎక్కడయినా పెట్టాల్సి వుంటే వుండవచ్చుగానీ , అధికారం గురించి దీనిని అవలంభించింది ఒక్క కాంగ్రెసు పార్టీయే. చరిత్రను మనం చూసినట్లయితే దాదాపు ప్రెసిడెంట్ రూల్ పెట్టి 87 గవర్నమెంట్స్‌ను పడగొట్టిన ఘనత ప్రత్యేకంగా కాంగ్రెసు ప్రభుత్వానికే దక్కుతుంది. అందుచేత రాజ్యాంగాన్ని ఏ విధంగా సొంతానికి వాడుకుందాము, రాజ్యాంగంలోని ఏ విధమైన పవర్‌కిన్స్ ద్వారా వున్నటువంటి గవర్నమెంటును పడగొట్టడానికి అవకాశం వుంటుందని ,వెతికి వెతికి భూతద్దాలు పెట్టి రాజ్యాంగం చూసి, ఈ ఎమర్జెన్సీ ఆర్టికల్‌ని, అలాగే ప్రెసిడెంట్ రూల్ ఆర్టికల్‌ని కేంద్రంలో ఉపయోగించుకున్న ప్రభుత్వం బహుశా కేంద్రంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వమే తప్ప మరోటి కాదు. కాంగ్రెసు ప్రభుత్వమే దానిని ఎక్కువసార్లు ఆ విధంగా ఉపయోగించుకుంది. కనుక ఎమర్జెన్సీ గురించి మాట్లాడకండి . ప్రెసిడెంట్ రూల్ గూర్చి మాట్లాడకండి. వాటి గురించి మాట్లాడి మాట్లాడి 47 సంవత్సరాలు పాలన చేసి చేసి , యిప్పుడు ఏ స్థాయికి వచ్చారో చూడండి. రీజినల్ పార్టీ స్థాయి కి వచ్చారు. అందుచేత మళ్లీ ఎమర్జెన్సీ ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ ఇంకో ఎమర్జెన్సీ అంటే బాగుండదు. ఒకసారి ఎమర్జెన్సీ పెట్టి గవర్నమెంటును పోగొట్టుకున్నారు. కాబట్టి మళ్లీ దీనిని వాడకండి. కనుక మనకున్న పరిస్థితి, ఈ రోజు రాష్ట్రంలో కాకుండా, భారత దేశంలోనే వున్నటువంటి ఆర్థిక పరిస్థితి, మనం తెలుసుకోవలసిన అవసరం వుందని నేను చెపుతున్నాను. We are responsible politicians. We are responsible elected representatives of the people. ఆవిధంగా చెబితే బాగుంటుంది. ఆ విధంగా అర్థం చేసుకుంటే బాగుంటుంది .

(శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి నుంచి అంతరాయం)

సురేష్‌రెడ్డిగారు మాట్లాడినపుడు నేను అక్కడ కూర్చుని రాసుకున్నాను. I personally request him not to disturb my speech. He is a nice person.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి :- అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆయనని కంప్లీట్ చేయనీయండి. ఈ ప్రాక్టీస్ మంచిది కాదు. మీరు రాసుకోండి No, not now. I am sorry. Let him complete.

శ్రీ వై.రామకృష్ణుడు :– అధ్యక్షా, ఈ నాడు ఉన్నటువంటి పొజిషనుని ప్రభుత్వం చాలా క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. ఒక శాసన సభలోనేకాదు. బయట కూడా ఒక స్ట్రాటజీ పేపర్ రిలీజ్ చేసి మీరు దాని గురించి అర్థం చేసుకోండి . అప్పుడు మాట్లాడండి, కావలసిన ఇన్ఫర్మేషన్ , సలహాలు ఇవ్వండని చెపితే , ఈ శాసన సభ యిన్ని రోజులు జరిగితే ఎవరి స్పీచ్‌లోనూ కనీసం, ఆ స్ట్రాటజీ పేపర్ చదివినట్లుగానీ, అందులోని విషయాలుగానీ ఏ విధంగానూ లేవనెత్తకుండా, చెప్పకుండా, కనీసం దాని గురించి రెఫరెన్స్ కూడా యివ్వడం జరగలేదు. ఈ రోజు వారు మాట్లాడిన విధానం ఎప్పటికప్పుడు ఒకే విధంగా వుంది . ఆరోజు, ఈ రోజు మాట్లాడారు. రేపు మాట్లాడుతారు. ఒకే ట్రాక్‌లో వున్న విధంగా మాట్లాడుతున్నారు తప్ప. రాష్ట్ర విధానాన్ని అర్థం చేసుకోవడం, ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకోవడం జరగడం లేదు. ఎందుకంటే వున్నది వున్నట్లుగా ట్రాన్స్‌పరెంట్‌గా చెప్పింది మొట్టమొదటగా ఈ భారతదేశంలో ఈ టిడిపి ప్రభుత్వమేనని మీకు తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అన్నా, ఫైనాన్స్ సిస్టం అన్నా కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ సీక్రసీ వుంది . మనం మన బడ్జెటు ప్రెజెంట్ చేసినపుడుగానీ, మన ముఖ్యమంత్రి గారు గవర్నర్స్ అడ్రసుకు రిప్లై యిచ్చేపుడు గానీ, మనం ఏదయితే సిద్ధాంతాన్ని అవలంభించామో, అదే విధంగా ఈ రోజు కేంద్ర ప్రభుత్వం తాము కూడా బడ్జెటును ట్రాన్స్‌పరెంట్‌గా పెడతాము, దీనిలో సీక్రసీ వుండవలసిన అవసరం లేదని, ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పడం జరిగింది. అలాగే మిగతా రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అవలంభించాలి అన్న ఆలోచనతో మిగతా రాష్ట్రాలు కూడా చేస్తున్నాయి. అందువల్ల ఒక నూతన విధానాన్ని ప్రవేశపెట్టి , ఈ రోజు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను బాగా స్ట్రీమ్ లైన్ చేయడంతోబాటు కావలసిన ఫ్లెక్సిబిలిటీని కూడా మిగతా అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు యిచ్చింది. ఉన్నటువంటి విషయాలను ఏ విధంగానూ దాచుకోకుండా బయటకి చెప్పినప్పటికీ, ఆ చెప్పిన విషయాలను అర్థం చేసుకోకుండా వున్నారు. చెప్పిన విషయాలపై అవగాహన పెంచుకుని, అవసరమైన సలహాలు యిస్తారు, ఆ సలహాలు రాష్ట్రానికి ఉపయోగపడతాయని మేము ఆలోచన చేస్తే , ఇప్పటి వరకూ ఒక్క సలహా కూడా వారి నుండి రాలేదు. మొన్న నేను బడ్జెటు రిప్లై యివ్వడం జరిగింది. అందులో బడ్జెటుపై గవర్నర్ అడ్రెసుపై మాట్లాడటం జరిగింది . అన్ని విషయాలు యిప్పుడు మాట్లాడటం జరిగింది . అందువల్ల నేను టైము సేవ్ చేసుకోవడానికి గాను ఎక్కువ టైము తీసుకోవడానికి అంతగా ఇష్టపడటం లేదు. ఎందుకంటే యిన్ని రోజులు మనం ఈ విషయాలన్నీ చర్చించుకున్నాము. అందుచేత రెవెన్యూ డెఫిసిట్ గురించి ఇంతకు ముందు చెప్పారు. మళ్లీ యిప్పుడూ చెప్పారు. అదే విధంగా ఫిజికల్ డెఫిసిట్, డెట్స్, డెఫిసిట్, రెసీట్స్, డిఎస్‌జిపి ఇవన్నీ కూడా చెప్పిన విషయాలనే వారు మళ్లీ కొత్తగా చెపుతున్నారు. ఆ రోజు దాదాపు 3 గంటలు మాట్లాడి, రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితిని , రాష్ట్రంచేసిన రెవెన్యూ రిసీట్స్‌లోగానీ, అలాగే ఎక్స్‌పెండిచర్ గానీ, అన్ని విషయాలూ చాలా కూలంకషంగా ఈ శాసన సభలో అందరు మెంబర్స్‌కు సమాధానమీయడం జరిగింది. అందువల్ల వాటి గురించి మళ్లీ మళ్లీ చెప్పవలిసిన అవసరం లేదు. అవన్నీ రికార్డ్స్‌లో వున్నాయి . మన రూల్స్ ప్రకారం చెప్పిందే చెప్పడం, టైము వృధా చేసుకోవడం మంచి సాంప్రదాయం కాదు. ఇప్పటికే చాలా సమయం అయింది. వాటిని చెప్పవసిన అవసరం లేదు. స్పెసిఫిక్ క్లారిఫికేషన్ అడిగితే చెబుతాను. అలాగే డెట్ ప్రాసెస్ గురించి చెపుతాను. ఈ నాడు ఉన్నటువంటి టిడిపి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం, అలాగే కాంగ్రెసు వారు అధికారంలో వున్నపుడు వున్న పీరియడ్ కంపేరిజన్, ఎలా వుందో చెబుతాను. అదే విధంగా మనం చూసినట్లయితే , మనకు అర్థం అవుతుంది. ఈ రెండు విషయాల మీద చెప్పి నేను స్పీచ్‌ని విరమిస్తాను. ముఖ్యంగా ఈ రోజు ఫలితాలు వస్తున్నాయి. ఈ 6 సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన కృషి ఏదయితే వుందో ఒకొక్క దాని ఫలితాలు ఇప్పుడు వస్తున్నాయి . కె.ఆర్.సురేష్ రెడ్డి గారు గానీ ,కొంత మంది ఇతర సభ్యులు గానీ చెబుతూ ఈ 3 సంవత్సరాలుగా, ఈ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పటికీ , చంద్రబాబు నాయుడు గారు చెప్పడం తప్ప ఏ విధమైన రిజల్ట్స్ తెస్తున్నారన్న విధంగా సభ్యులు మాట్లాడారు. ఈ రోజు మనం చూసినట్లయితే 3 రోజులుగా ఫలితాలు వస్తున్నాయి. లిట్రసీ మీద ఒక సెన్సెస్ 2001 మనం రిలీజ్ చేస్తున్నాము. అందుచేత ఈ నాడు మనం కంపేర్ చేసుకోవడానికి మనకు 2001 ప్రొవిజినల్స్ సెన్సెస్ మన ముందు వుంది. అలాగే 1991 సెన్సెస్ వుంది. ఈ రెండు సెన్సెస్ రిపోర్టులను చూసుకుంటే, ఈ నాడు మనకు వస్తున్న రిజల్ట్స్ రాష్ట్రంలో ఏ విధమైన డెవలప్‌మెంట్ జరిగిందన్న విధానాన్ని గూర్చి మనం ఈనాడు చెప్పనక్కరలేదు. మనకు వస్తున్న సెన్సెస్ ఫిగర్స్ చూస్తే ఈ 6 సంవత్సరాలలో మనం ఎంత డెవలప్ చేశామో తెలుస్తుంది. ఎన్‌టిఆర్ పీరియడ్‌లో ఏ విధమైన డెవలప్‌మెంట్ జరిగిందీ,

అలాగే తమ పీరియడ్‌లో ఏ విధమైన డెవలప్‌మెంట్ జరిగింది, అన్నది మనం కంపేరిజన్ చేసుకోవడానికి అవకాశం వుంది. కనుక యిందులో ఎవరూ సత్యదూరమైన మాటలు చెప్పడానికి , అసత్యాలను చెప్పడానికి అవకాశం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

సా . 5 .30

ఇప్పటికి మనకు పాప్యులేషన్ సమాచారం వచ్చింది . లిటరసీ మీద పర్ క్యాపిటా మీద, పావర్టీ మీద వచ్చింది . రాష్ట్రంలో ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో ఇంతకుముందు రాజశేఖర రెడ్డిగారు బడ్జెట్ మీద మాట్లాడుతూ చెప్పారు . చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఏమేమి కార్యక్రమాలు జరిగాయో సురేష్‌రెడ్డిగారు ఆ విధంగానే మాట్లాడడం జరిగింది . ఈనాడు డెవలప్‌మెంట్ మొత్తం ఏవిధంగా జరిగిందో ఎనలైజ్ చేస్తే ప్రతి ఒక్కరికీ అర్థం అవుతుంది . రుగ్వేదంలో ఒక సేయింగ్ ఉంది . The clouds come in their colourful chariot with tremendous speed; of them brilliant will shed rains. అధ్యక్షా, మన మీద నుండి చాలా మేఘాలు వెళతాయి . ఏదయితే తెలివైన మేఘం ఉంటుందో అదే వర్షం కురిపించుతుంది తప్ప అన్నీ వర్షాలు కురిపించవు . సాతంత్ర్యం వచ్చి ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తరువాత 23 సంవత్సరాలు సురేష్‌రెడ్డిగారి పార్టీ అధికారంలో ఉంది . ఆ తరువాత మరో 5 సంవత్సరాలు కూడా ఆ పార్టీ అధికారంలో ఉంది . తెలుగుదేశం పార్టీ యన్‌టి రామారావుగారి హయాంలో గాని చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో గాని 13 సంవత్సరాలు అధికారంలో ఉంది . వారి ప్రభుత్వంలో అనేకమంది ముఖ్యమంత్రులు మారారు . కాని అభివృద్ధి గురించి చూస్తే పావర్టీ రిడక్షన్, పర్ క్యాపిటా ఇన్‌కం చూచినా లిటరసి పాప్యులేషన్ చూచినా నాలుగు ప్రధానమయిన ప్యారామీటర్స్‌లో మార్పు వచ్చింది ఒక్క తెలుగుదేశం పార్టీ పాలనలోనేనని మనవి చేస్తున్నాను . That is why I am saying that the clouds of Sri N.T.Rama Rao and Sri Chandrababu Naidu are raining-- అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . రాష్ట్రానికి మంచి జరిగింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందనే విషయం ఒప్పుకోక తప్పదని మనవిచేస్తున్నాను . ఆ ప్రభుత్వాలలో అసలు అభివృద్ధి జరగలేదని అనడంలేదు . ప్రభుత్వంలో జరగాల్సిన అభివృద్ధి జరగకుండా వారి స్వార్థానికి వాడుకోవడం వలన అభివృద్ధి కుంటుపడిందనే విషయం గమనించాలని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

దాదాపు రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ చూస్తే 1947 లో స్వాతంత్ర్యం వస్తే 1970 ల వరకు ల 1980 వచ్చేవరకు పేదరికం తొలగించలేకపోయాము . పేదరికం తొలగించడంలో ఏవిధమైన ఇంప్రువ్‌మెంటు చూపలేకపోయాము . ఇది భారతదేశం మొత్తం మీది స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి . పెద్దవాళ్లు చెబుతున్నారు . వరుసగా 1950, 60, 70 దశకాలు వృధా అయ్యాయి . 1980 తరువాతనే పేదరికం తగ్గించడం, లిటరసీ రేటు పెరగడం వంటి ఫిగర్స్ కనిపిస్తున్నాయి . ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో రాష్ట్రానిన స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీసుకుని వెళ్లడానికి నాంది పలకడమే కాకుండా దానికి తగ్గట్లుగా రిజల్ట్సు వస్తాయని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ప్లానింగ్ కమీషన్ చూస్తే కె . సి. పంత్‌గారు చెప్పారు . రాష్ట్రంలో పేదరికం తగ్గించడం గురించి చంద్రబాబు నాయుడుగారిని పొగడడం జరిగింది . మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారు చెప్పారు . వారు చేపట్టే సంక్షేమ పథకాలు 20 శాతం ప్రజల్లోకి వెళ్లడంలేదని స్వయాన ఆయన ప్రధానమంత్రిగా వున్నప్పుడు చెప్పారు . సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఎటువంటి ఫలితాలు రాలేదనే మాట ఆయన నోటివెంట రావడమే కాక సెన్సెస్ చూస్తే అప్పటివరకు సరిగా పావర్టీ తగ్గలేదని మనకు కనిపిస్తుంది . రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలైన బియ్యం పథకం, పక్కా ఇండ్లు, దీపం, ఐటి వలన ప్రపంచంలో ఉండే గ్లోబల్ టెక్నాలజీ ఉపయోగించుకోవడం వలన ప్రొడక్టివిటీ పెరుగుతోంది . దీనివలన మనకు జిఎస్‌డిటి గ్రోత్ పెరుగుతుంది అనే దూరపు ఆలోచనతో ఐటి ఉపయోగిస్తున్నాము . డెమొక్రటిక్ సెటప్ కావాలని మాండలిక విధానం ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం . పేదవారికి తిండి, బట్ట, ఇల్లు ఇచ్చిన ఘనత

భారతదశంలో మొట్టమొదటిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం అని ఆలోచించాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . విడి విడిగా మిగతా విషయాల గురించి తరువాత వస్తాను . బ్రీఫ్‌గా మనవిచేస్తున్నాను .

( డా. ఎం వి కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

ఐటి విషయానికి వస్తే కేంద్రప్రభుత్వంలో గానీ అక్కడ 1990 లో ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని మనకు కర్ణాటకకు ఇంత తేడా రావడానికి కారణం 1990 నుండి 1994 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది . ఐటి 1990 నాటికే ఉన్నత స్థితిలో ప్రపంచవ్యాప్తంగా వస్తే ఈ ప్రభుత్వం చూస్తూ వూరుకున్నారు . కర్ణాటక ఎడాప్ట్ చేశారు . అందువలన వారు ఎడ్వాన్స్‌గా వెళ్లడం జరిగింది . ఐటి టెక్నాలజీ చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచంలో వుండే వరల్డ్ టెక్నాలజీని ఉపయోగించాలనే ఆలోచనతో ఐటి ఉంటే ప్రొడక్టివిటీ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఆ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని 1995 నుండి స్పీడప్ చేశారు . ఐటిని ముందు ఉన్న 5 సంవత్సరాలు ఉపయోగించుకోకుండా ఇండస్ట్రియల్ రివల్యూషన్ పాడుచేశారు, గ్రీన్ రివల్యూషన్ పాడుచేశారు . గ్రీన్ రివల్యూషన్ 1970 లో వస్తే కాంగ్రెస్‌పార్టీ అధికారంలో కేంద్రంలో వస్తే హై ఈల్డింగ్ కొంతవరకు ఇంట్రడ్యూస్ చేశారుగానీ ఆ పీరియడ్ మనం చూస్తే జిడిబి గ్రోత్ ఏవిధంగా ను పెరగలేదు . అగ్రికల్చర్ గ్రోత్ పెరగకపోవడం వలన నామక మాత్రమే గ్రీన్ రివల్యూషన్ ఎడాప్ట్ చేశారుగానీ కావలసిన విధంగా నిలుపుకోవాలని, మెరుగుపరచాలనే విధానాలు అవలంబించలేదు . ప్రపంచంలో నడుస్తున విధానాలు అవలంబించకపోవడం వలన 1980 వచ్చినా ఇండస్ట్రియల్ రివల్యూషన్ అమలుచేయలేక పోయాము . 1970 లో గ్రీన్ రివల్యూషన్ అమలుచేయలేక పోయాము . ఆనాడు చేసిన తప్పిదం వలన దేశం దెబ్బ తింది . దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది . రాష్ట్రం ఇండస్ట్రియల్ వ్యవస్థ సక్రమంగా ఉపుగించుకోలేక పోయాము . 1990 లో గ్రీన్ రివల్యూషన్ పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేక పోయాము . ఐటిని కూడా ఉపయోగించుకోలేక పోయామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . అందుచేత వెనుకబడి వున్నాము . దానికి సంబంధించి ఐటి ఉపయోగించుకుని, సర్వీస్ సెక్టార్ ఉపయోగించుకుని తద్వారా ట్రేడ్, టూరిజం డెవలప్ చేయాలనే విజన్‌తో మా నాయకులు ఉన్నారు . తద్వారా జిఎస్‌డిబి గ్రోత్ పెరుగుతుంది .

ఎకనామిక్ డెవలప్‌మెంట్ మాండలిక విధానంలో మనకుండే ప్రజాస్వామ్యంలో మార్పు రావాలి, గ్రామీణ స్థాయిలో ఉండే బలహీన వర్గాలకు సరైన స్థాయి కల్పించాలని, వారు పరిపాలనలోకి రాగలిగితే వారు నిర్ణయాలు తీసుకోడానికి అవకాశం కలుగుతుందనే ఉద్దేశ్యంతో మాండలిక విధానం ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా సభకు గుర్తు చేస్తున్నాను . బిసి రిజర్వేషన్ ఆరోజు వరకు మాండలిక విధానంలో పంచాయతీ రిజర్వేషన్ లేదు . మొట్టమొదటిగా భారతదేశంలో బిసిలకు రిజర్వేషన్ పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది . వుమెన్ డెవలప్‌మెంట్‌కు వస్తే 50 శాతం జనాభా గల మహిళలు ఖాళీగా వుండి ఏ పని లేకపోతే వారికి కావలసిన విధంగా వారు చేయగలిగిన పని వృత్తి, వ్యాపారం ఏదయితే వుంటుందో దానికి ప్రోత్సాహం కల్పించి వారికి మెయిన్ లైన్‌లోకి తేవాలని ఎకనామిక్ డెవలప్‌మెంట్‌లో వారిని ఇన్‌వాల్వ్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను . రాష్ట్రంలో వున్న లక్షల మంది మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా ఎంతోమంది మహిళలు అభివృద్ధి చెందుతూనే వున్నారు . చూస్తూ అసత్యాలు మాట్లాడడం ఎంతవరకు సబబు అని ఈ సభకు మనవిచేస్తున్నాను . చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో మహిళలు రాజకీయంగానే కాకుండా ఆర్థికవ్యవస్థలో భాగస్వాములై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని భర్త తో పాటు భార్య కష్టపడి ఏదోవిధంగా సంపాదించుకుని తన కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా అందులో కొంత పొదుపు చేసుకుని ఆ డబ్బుతో పిల్లలను చదివించుకోవడం గానీ, వారి ఉన్నతికి కావలసిన విషయాలలో చేయూతనివ్వడం వలన వారి జీవనస్థాయి పెరిగిందా లేదా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది అధ్యక్షా .

సా. 5.40

ఆ విధంగా డ్వాక్రా గ్రూపుల ద్వారా, వారి ఎకనామిక్ యాక్టివిటీస్ ద్వారా, అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ఇంటర్నేషనల్‌గా కూడా పెద్ద పెద్ద కంపెనీలు అన్నీ వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేయించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందో లేదో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇన్ని సంవత్సరాలు పరిపాలించిన మీ ప్రభుత్వం వుమన్ డవలప్‌మెంట్ గురించి ఏమి చేసారో ఒకసారి ఆలోచించినట్లయితే, ఈనాడు 5 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో రాజకీయ చైతన్యం రావడమే కాకుండా, ప్రజలు రాజకీయ విధానంలో భాగస్వాములు కావడమే కాకుండా, గ్రామ సభలలో పాల్గొనడమే కాకుండా, ఎకనామిక్ డవలప్‌మెంట్‌లో వుమన్ భాగస్వాములు అయ్యారా లేదా అనేది గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించాలని కోరుతున్నాను. ఇది మార్పు కాదా అని అడుగుతున్నాను. ఆ విధంగా వుమన్ డవలప్‌మెంట్, బాక్‌వర్డ్ డవలప్‌మెంట్ జరిగింది. అర్బన్ ఏరియాల డవలప్‌మెంట్ చూడండి. గతంలో ఎవరైనా ఒకసారి హైదరాబాదుకు వచ్చి చూస్తే, ఇందాక సురేష్ రెడ్డిగారు చెప్పినట్లుగా నడవడానికి కూడా ప్లేస్ లేని పరిస్థితులలో వుండేది. ఒక్క హైదరాబాదుకే కాదు, అర్బన్ ఏరియాలన్నిటిలో, ఎలక్షన్లకు ముందు ఒక డ్రైవ్ పెట్టుకుని, రోడ్ల వైడెనింగ్ కాని, డవలప్‌మెంట్ కాని చేసిన తరువాత ఈనాడు చంద్రబాబు నాయుడు గారే మాకు ముఖ్యమంత్రిగా కావాలని అర్బన్ ఏరియాలలో ఓట్లు వేసిన మాట వాస్తవం కాదా అని ఆలోచించమని కోరుతున్నాను. ఆ విధంగా అర్బన్ ఏరియాలలో అన్ని టౌన్స్‌కు కూడా, గతంలో ఒక బల్బు కూడా వేయలేని పరిస్థితి వుంటే, ఈ రోజు చిన్న చిన్న మునిసిపాలిటీలలో కూడా మెర్క్యురీ లైట్లు వెలుగుతున్నాయి. 10 సంవత్సరాల క్రితం హైదరాబాదు వచ్చిన వారు ఈ రోజు వచ్చి చూసినట్లయితే, ఇది హైదరాబాదా అని ఆశ్చర్యపోయే పరిస్థితి వుంది. మీరందరూ నెక్లెస్ రోడ్డుకు, టాంక్ బండ్‌కు వెళుతున్నారు. ఎన్.టి.రామారావుగారు టాంక్ బండ్ మీద విగ్రహాలను పెట్టినపుడు విమర్శలు వచ్చాయి. ఈనాడు ప్రజలంతా సంతోషంగా వున్నారు. డవలవ్‌మెంట్ లోనే కాదు, రిక్రియేషన్, టూరిజమ్‌లలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజలకు కావలసిన విషయాలన్నిటి మీద శ్రద్ధ తీసుకుని ఏ విధంగా అర్బన్ డవలప్‌మెంట్ చేస్తున్నది అనేది గమనించవలసిన అవసరం వుంది.

కరప్షన్ గురించి చూస్తే, లోకాయుక్త ఎవరి కాలంలో పెట్టారనేది చూడండి. ఎన్.టి.రామారావు గారి కాలంలో పెట్టారు. ఆనాడు నేను కూడా క్యాబినెట్ మినిస్టర్‌గా వున్నాను. పొలిటిషియన్స్‌లో కాని, అడ్మినిస్ట్రేషన్‌లో కాని, అఫిషియల్స్‌లో కాని, కరప్షన్‌ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఆనాడు మొట్ట మొదటగా లోకాయుక్తను మన రాష్ట్రంలో తీసుకురావడం జరిగింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. అప్పటికి మీరు అధికారంలో వున్నారు. లోకాయక్త గురించి అప్పుడు ఆలోచించారా అని అడుగుతున్నాను. మిగతా విషయాలను చూసినట్లయితే, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి ఒకవైపు తెలుగు ప్రజలకు సెల్ఫ్ రెస్పెక్ట్ పెరుగుతున్న విషయం వాస్తవం కాదా?

ఒకనాడు ఇండియా మ్యాప్‌లోనే ఆంధ్ర ప్రదేష్ ఎక్కడుంది, హైదరాబాద్ ఎక్కడుందని భూతద్దం పెట్టుకుని పెట్టుకుని చూసే పరిస్థితి వుండేది. కాని ఈనాడు ఇంటర్నేషనల్‌గా లీడర్స్ కాని, ఎక్స్‌పర్ట్స్ కాని హైదరాబాదులో ఏమి జరుగుతోంది, ఎటువంటి పాలసీలు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం చేపడుతోందని గమనిస్తున్నారా లేదా అనే విషయం మనం గమనించాలని అడుగుతున్నాను. అలాగే, 1982 వరకు తిరుగులేని పార్టీగా ఈ రాష్ట్రాన్ని మీరు ఏ విధంగా పరిపాలించారో మనకు తెలుసు. 1982లో ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీని పెట్టిన తరువాత కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి రాకుండా చేసిన ఘనత, కాంగ్రెస్ పార్టీని ఒక రీజినల్ పార్టీగా చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే చెందిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తెలుగుదేశం పార్టీ పాలసీ ఒకటే. యాంటి కాంగ్రెస్ స్టాండ్ తీసుకుని, ఏ ఒక్క క్షణంలో మార్పు రాకుండా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది కాదా అని అడుగుతున్నాను. అంతే కాదు, పొలిటికల్ సిస్టమ్‌లో ఒకవైపు మార్పు తీసుకురావడం జరిగింది. ఎంతసేపు కేంద్ర ప్రభుత్వంలో సింగిల్ పార్టీ పరిపాలన చేసే విధానం వుండేది. కాని తెలుగుదేశం పార్టీ రీజినల్‌గా సక్సెస్ అయినపుడు మిగతా రాష్ట్రాలలో కూడా రీజినల్ పార్టీస్ వచ్చాయి. ఆ విధంగా కేంద్రంలో కోలిషన్ గవర్నమెంట్ ఏర్పాటు చేయగలిగాము. ఒకప్పుడు మీరు ఏకచ్ఛత్రాదిపత్యంగా వుండి, ఎవరూ అడిగేవారు లేకుండా, చేసే విధానాలు ప్రజలకు నచ్చినా, నచ్చకపోయినా, స్థానికంగా లోకల్ గవర్నమెంట్స్‌లో కూడా వారే వుండడంవల్ల రాష్ట్రాలకు వుండే అధికారాలన్నీ హరించుకుపోయిన పరిస్థితులు వుండేవి. ఈనాడు రీజినల్ పార్టీగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో వచ్చినపుడు ఈ రాష్ట్రానికి వున్న హక్కులను కాపాడిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

ఆ విధంగా ప్రజలలో ఒక కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేసాము. క్రి యేట్ చేసాము కాబట్టే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇన్నిసార్లు ఎన్నుకొంటున్నారు. ఈనాటికీ నమ్మకం వుంది మా ప్రభుత్వం మీద. మొన్న ఎలక్షన్లలో అనేకరకాలైన ప్రచారాలను చేసారు మీరు. మొన్న జరిగిన ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీని ఎన్నుకున్నారు, మునిసిపల్ ఎలక్షన్లలో మీరు మళ్లీ అనేక ప్రచారాలు చేసారు, తెలుగుదేశం పార్టీని ఎన్నుకున్నారు. ఉదాహరణకు పవర్ గురించి ఎన్నో ప్రచారాలు చేసారు. గత శాసన సభలో చూస్తే, అనేక రకాలైన వాదోపవాదాలు జరిగాయి, అనేక సంఘటనలు జరిగాయి. మన శాసన సభ ప్రస్తుత సమావేశాలు 40 రోజులుగా జరుగుతున్నాయి. కాని అప్పటి సమావేశాలకు, ఇప్పటి సమావేశాలకు తేడాను చూసినట్లయితే మీరు పవర్ సప్లయ్ గురించి లేవనెత్తడం జరగలేదు, గలాటా జరగలేదు. That shows our development in power sector. ఈ షార్ట్ పీరియడ్‌లో, అంటే 6 నెలల్లోనే ప్రభుత్వం తీసుకున్న చర్యలకు, చేపట్టిన విధానాలకు ఎంత డబ్బు ఖర్చయినప్పటికీ పవర్ సప్లయ్‌ను ఇంప్రూవ్ చేయాలనే విధానంలో కాని, ఎఫిషియన్సీని పెంచుకోవాలనే విధానంలో కాని కాన్‌సంట్రేట్ చేసాము. చిన్న చిన్న సమస్యలు వుంటే వుండవచ్చు. కాని ఈనాడు రాష్ట్రంలో పవర్ సప్లయ్ బాగా వుందా లేదా అనేది ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

అదే కాదు, తెలుగుదేశం పార్టీ రాజకీయంగా చేసిన ఘనతను కూడా ఒకసారి చూడాల్సి వుంది. ఎంతో మంది యువకుల కొత్త రక్తం ఆనాడు 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ లోకి రావడం జరిగింది. కొన్ని వేల మంది యువకులు పార్టీలోకి వచ్చారు, కొన్ని వేల మంది మహిళలు వచ్చారు. కాని మీ దగ్గర స్టాగ్‌నేషన్ వుండి, ఎక్కడా ఇంప్రూవ్‌మెంట్ లేకుండా, ఏ విధంగా రాజకీయాలలో తావు లేకుండా, ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తూ ఏ రకంగా డవలప్‌మెంట్ లేకుండా వున్న పరిస్థితులలో రాజకీయాలలో నూతన ఉత్తేజాన్ని, నూతన నాయకత్వాన్ని, నూతన సాంప్రదాయాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆ విధంగా కొత్త రక్తం వచ్చింది. వెనుకబడిన తరగతుల సంక్షేమం, బలహీన వర్గాల వారి సంక్షేమం, మహిళా సంక్షేమం గురించి పాటు పడడం జరిగింది. ఇందాక సభ్యులు మాట్లాడుతూ గ్రామ సభల గురించి మాట్లాడుతున్నారు. గ్రామ సభలో వుండే బేసిక్ పాయింట్స్‌ను అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. జన్మభూమిలో చేపట్టిన గ్రామ సభ కాని, మరొక విధంగా చేపట్టిన గ్రామ సభ కాని ఏ విధంగా ఆర్గనైజ్ అవుతున్నాయనేది చూస్తే, అక్కడ వున్న అడ్మినిస్ట్రేషన్ అంతా స్ట్రీమ్‌లైన్ చేయాలనే ఉద్దేశ్యంతో, ఒక వైపున ఎలక్టెడ్ మెంబర్స్ వున్నారు. ఒకవైపున సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వున్నాయి. మరొక వైపున విద్యా కమిటీలున్నాయి. అక్కడ వున్న స్థానిక ప్రజలతో గ్రామ సభలను పెట్టినట్లయితే అభివృద్ధికి పూర్తిగా అవకాశం వుంటుంది. మనం గ్రామ సభలను పెట్టుకోవాలని చట్టాలలో పెట్టుకున్నాము. అప్పటి నుంచి అవి చట్టాలలోనే వున్నాయి కాని గ్రామ సభలు జరగలేదు. స్థానికంగా వుండే పరిపాలనను చెక్ చేయాలనే ఉద్దేశ్యంతో స్థానికంగా ఎలక్టెడ్ పర్సన్స్ యొక్క ప్రవర్తనే కాదు, వారి పనితీరే కాదు, పంచాయతీల పని తీరే కాదు అక్కడ వున్న అధికారులందరూ ఏ విధంగా పనిచేస్తున్నారనేది స్ట్రీమ్‌లైన్ చేయడమే

కాకుండా చెక్ వుండాలనే ఉద్దేశ్యంతో ప్రతి నాలుగు నెలలకు గ్రామ సభలు జరిపినట్లయితే, ఆ గ్రామ సభలో ఇంచుమించు 34 మంది అధికారులు అటెండ్ అవుతున్నారు.

ఏనాడైనా, ఏ సంవత్సరమైనా, ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ సభను కండక్ట్ చేయడం కాని, లేకపోతే అధికారులు కాని మరొకరు కాని అక్కడకు వెళ్లి మీకు ఏమి కావాలి, ఏమి చేస్తే బాగుంటుంది, అనే ఆలోచన చేసారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. కాని ఇప్పుడు, 34 మంది అధికారులు వెళ్లడమే కాకుండా, స్థానికంగా వుండే రిప్రజంటేటివ్స్ అంతా వెళుతున్నారు. మీలో కొంతమంది వెళ్లారు, కొంతమంది వెళ్లలేదు. కాని చాలామంది రిప్రజంటేటివ్స్ వెళుతున్నారు. అక్కడ స్థానికంగా వుండే సమస్యలను చర్చించుకోవడం , ఖర్చు పెడుతున్న నిధులను చెక్ చేయడం, భవిష్యత్తులో ఏమి చేయాలనే ఆలోచన చేస్తూ, ఆ విధంగా గ్రామ సభలు కండక్ట్ చేస్తూ ముందుకు వెళుతున్నారు. గ్రామ సభలను కండక్ట్ చేసినపుడు ఆ గ్రామాలలో వుండేవారందరూ అటెండ్ అవుతున్నారు. అవి చక్కగా జరగడమే కాకుండా కావలసిన హెల్త్ క్యాంప్స్ కాని, వెటర్నరీ క్యాంప్ కాని, ఇవన్నీ జరుగుతున్నాయి.

రైతులందరినీ అడిగితే, దే ఆర్ హాపీ. వుమన్ను అడిగితే, దే ఆర్ హాపీ. పశు సంపదను పోషించాలనే ఉద్దేశ్యంతో అక్కడ వెటర్నరీ క్యాంప్స్ను కూడా కండక్ట్ చేయడం జరుగుతోంది, దే ఆర్ ఆల్సో హాపీ. ఎవరిని టచ్ చేసినా, గ్రామ సభలను గురించి కదిపితే everybody is happy about Janmabhoomi, Grama Sabha. మరి వాటిని కూడా విమర్శిస్తుంటే అది మంచి పద్ధతి కాదు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ కూడా ఎలక్టెడ్ రిప్రజంటేటివ్స్ కాబట్టి మనకు ఓటు వేసిన అందరూ కూడా అక్కడ గ్రామ సభలలో పాల్గోవాలి, ఆ విధంగా నిర్ణయాలు చేయాలనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

సా.5.50

అంతకన్నా ఎక్కువగా చూస్తే రాజకీయ చైతన్యం కాదు. ప్రజలలో ఒక విధమయిన చైతన్యం తీసుకువచ్చేటట్లు ఈ ప్రజాప్రతినిధుల నిర్వహణ, వారి భాద్యత ఏమిటనేది చూడాలి. ప్రజలు ఆ విధంగా అడగాలి. ఆ విధంగా ప్రజలు తెలుసుకోవాలనే చైతన్యాన్ని తీసుకువచ్చింది మొట్టమొదటగా తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎన్.టి.రామారావుగారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకూ గ్రామాలలో, ప్రజా చైతన్యాన్ని తీసుకువచ్చి ఈ రాజకీయాలలో మార్పు తీసుకువచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం కాదాఅని అడుగుతున్నాను. ఈ ఫ్యూడలిజం అనేది 1980లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కొన్ని కొన్ని ప్రాంతాలలో విపరీతంగా ఉండేది. అక్కడ వారు చెప్పిందే వేదం, సామాన్యుడు మాట్లాడడానికి హక్కు లేకుండా ఉండింది. అటువంటి సందర్భంలో ఈ ఫ్యూడలిజంని రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పటేల్, పట్వారి వ్యవస్థని తీసివేసినది ఈ ప్రభుత్వం కాదాఅని మనవిచేస్తున్నాను. ఈ ఫ్యూడలిజంను రద్దు చేసిన రోజున సదరు ప్రాంతాలలో సంబరాలు చేసుకున్న మాట వాస్తవం కాదాఅని అడుగుతున్నాను.

ఇక ఫ్యాక్షనిజం గురించి మాట్లాడారు. నేను చెప్పవలసిన అవసరం లేదు. కమ్యూనల్ వాయిలెన్స్ చూసినట్లయితే, 1982వ సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం లేనప్పుడు ఏ విధంగా ఈ కమ్యూనల్ వాయిలెన్స్ జరిగింది, 1984లో మళ్లీ ఏ విధంగా కమ్యూనల్ వాయిలన్స్ని సృష్టించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు ఈ కమ్యూనల్ వాయిలెన్స్,

మర్డర్స్ కనిపిస్తూ ఉన్నాయి. అలాంటి ప్రశాంతత లేని రోజు నుండి ఈనాటి స్థితికి చేరుకున్నాము. ఈ రోజు మన రాష్ట్ర రాజధానిలో ప్రశాంత జీవితాన్ని కల్పించిన వ్యవస్థ తెలుగుదేశం ప్రభుత్వం కాదాఅని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. లా అండ్ ఆర్డర్‌ని మెయిన్‌టైన్ చేస్తూ, కమ్యూనల్ వాయిలెన్స్‌ని కంట్రోల్ చేస్తూ, ఫ్యాడలిజానికి స్వస్తి చెప్పి తెలుగుదేశం ప్రభుత్వం ఒక నూతన విధానాన్ని తీసుకువచ్చి, రాజకీయాలలో ఈనాడు అభివృద్ధి పథంలో ముందుకు పోతోంది.

న్యాచురల్ క్యాలమిటిస్ వచ్చినప్పుడు ఈ ప్రభుత్వం ఫోర్‌ఫ్రంట్‌లో ఉంటోంది. ఆ విషయం గమనించాలని కోరుతున్నాను. ఈనాడు చంద్రబాబునాయుడు నాట్ ఓన్లీ a developer a promoter and a creator for development but also a visionary and a crisis manager. ఎక్కడయినా ఈ రాష్ట్రంలో క్రైసిస్ వస్తే సహాయసహకారాలను అందించడంలో ముందుంటున్నాము. పక్క రాష్ట్రాలలో క్రైసిస్ వచ్చినా కూడా ఏ విధంగా ముందుండి హ్యాండిల్ చేస్తున్నామనేది ఈనాడు బయటివారు చూసి నేర్చుకోవడమే కాకుండా వారంతా పొగుడుతున్న విషయం వాస్తవం కాదాఅని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కోనసీమలో క్యాలమిటిస్ వచ్చినప్పుడు, స్థానిక అధికారులు అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఉన్నా, చంద్రబాబునాయుడుగారు వితిన్ అవర్స్‌లో అక్కడ దిగడం జరిగింది. అక్కడి నుండి ఆ స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడుగారిది కాదాఅని అడుగుతున్నాను.

అంతేకాదు, ఈనాడు కోనసీమ వెళితే అక్కడ వారంతా నీరాజనాలు పలుకుతున్నారు. ప్రజలను ఆ సమయంలో రక్షించినందుకు , చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా చేసిన విధానాలకు చేసిన కార్యక్రమాలకుగాను ప్రజలు తెలుగుదేశంపార్టీ వైపు మొగ్గు చూపి ఈనాడు ఓట్లు వేసిన విధానం ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. పక్క రాష్ట్రమయిన ఒరిస్సాలో జరిగిన భీభత్సానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చూపిన తీరు, చేసిన సహాయం చూసినట్లయితే, ఈనాడు నేషన్ అంతా వారిని మార్గదర్శికులుగా తీసుకుంటున్నారు. ఎక్కడయినా ఏదయినా ఇబ్బంది ఉంటే, ఆ ఇబ్బందులను అణచాలనే సెన్స్‌ను తీసుకువచ్చింది ఈ నాడు ఈ తెలుగుదేశం ప్రభుత్వం . ఆ విధంగా నేషనల్ ఇమేజ్‌గా వారిని అనేక రాష్ట్రాలు పొగడడం జరిగింది. మనం చేసిన సహకారం చిన్నదే అవ్వవచ్చు, కానీ స్ఫూర్తి చాలా ప్రధానమయినది.

కొన్ని చోట్ల ఎన్నికలలో ఉల్లిపాయల సమస్యను తీసుకురావడం జరిగింది. కొన్ని చోట్ల కూరగాయల సమస్య వచ్చింది. ఆనాడు ఉల్లిపాయల పేరు చెప్పి కొన్ని ప్రభుత్వాలు పడిపోయాయి. మళ్లీ కొన్ని ప్రభుత్వాలు రావడం జరిగింది. అటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రం మళ్లీ నూతన విధానాలు ప్రవేశపెట్టి రైతు బజార్లు ప్రవేశపెట్టి కూరగాయలు, రైతులు పండించిన పంటలు సరయిన ధరకు వినియోగదారులకు తక్కువ ధరకు వచ్చేటట్లు చేయడమే కాకుండా, మిగతా ఐటెమ్స్ కూడా వినియోగదారులకు అందిస్తున్న విధానాన్ని ఈ సంధర్భంగా గుర్తుచేస్తున్నాను. అదే విధంగా మద్రాస్ ప్రభుత్వం అవలంభిస్తోంది. మన రాష్ట్రంలో ఉన్న రైతు బజార్లకు పక్క రాష్ట్రాలవారు ఆకర్షితులై అలాగే ముందుకు వెళ్లాలని చూస్తున్నారు. ఈ విధంగా, క్రైసిస్ వచ్చినప్పుడు మేనేజ్ చేస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఆ విధంగా ముందుగా ఉందని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు చెప్పాను. ఈ విధంగా ఇన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే, గత 6సంవత్సరాల నుండి ఏమి జరిగిందని అంటున్నారు. నేను అన్నీ బ్రీఫ్‌గానే చెప్పడం జరిగింది. ఇక డిటెల్స్‌కి వస్తాను....

( అంతరాయం )

వారికి అంతా అర్థమయ్యింది. కన్విన్స్ అయ్యారంటే నేను కూర్చుంటాను. తెలుగుదేశం పార్టీ ఏదయితే చెప్పిందో, దానికే కట్టుబడి ఉంటుంది. ఉదాహరణగా కొన్ని విషయాలు మాత్రమే చెప్పాను. ఇంకా చాలా ఉన్నాయి. సభ్యులు చాలా పాయింట్స్ రైజ్ చేశారు. వాటన్నింటికి సమాధానం చెప్పాలి. లేకపోతే ఇబ్బంది పడతారు. ఏ విధంగా తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వాన్ని అందించిందో చెప్పడం జరిగింది. 1999 ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలకు వాగ్దానాలు చేశారు. అవి ఏ విధంగా తెలుగుదేశం పార్టీ నిలబెట్టుకుందనేది చూడవలసిన అవసరం ఉంది. ' మా తెలుగుదేశం ఆశయం, లక్ష్యం , విధానం . 1999 మా ఎన్నికల మ్యానిఫెస్టో , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇవి. సంక్షేమం మరియు అభివృద్ధి . రెండిటికి సమతుల ప్రాధాన్యత ఇస్తుంది తెలుగుదేశం . రాష్ట్రం సరయిన దిశలో ఆర్థికాభివృద్ధిని సాధించగలిగినప్పుడు సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలుచేయడానికి సాధ్యమవుతుంది. మన రాష్ట్రంలో సారవంతమయిన భూమి, పుష్కలంగా నీరు, 1000 కి.మీల సముద్రతీరం, అపారమైన ఖనిజ సంపద, కష్టించి పని చేసే ప్రజలు, ఆర్థిక వనరులు ఉన్నాయి. వాటన్నింటిని చక్కగా వినియోగిస్తూ, వ్యక్తులలో సృజనాత్మక శక్తిని వికసింపచేస్తూ, మానవ వనరులను సంపూర్తిగా వినియోగపరచుకోవాలని తెలుగుదేశం ఆశయం . మానవుడు పట్టుదలతో నిరంతరంగా కష్టపడి పని చేస్తే ఎంతయినా సాధించవచ్చు. సరయిన విధానాలు ఉంటే, ప్రోత్సాహం, సహకారం నిండుగా ఉంటే, విదేశాలలోని తెలుగువారి వలె మన రాష్ట్రంలో కూడా ప్రజలు బ్రహ్మాండమయిన ప్రగతిని సాధించగలరని తెలుగుదేశం విశ్వసిస్తోంది. ఇందుకోసం స్పష్టమైన పారదర్శకతతో కూడిన విధి విధానాలు ఉండాలి. పరిపాలనాపరంగా అనవసరమయిన ఆటంకాలు లేకుండా అధికార వికేంద్రీకరణ కొనసాగాలి. తత్ఫలితంగా మన రాష్ట్రం రానున్న సమీప కాలంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా రూపుదిద్దుకుంటుందని తెలుగుదేశం ధృఢంగా నమ్ముతోంది. ప్రజల భాగస్వామ్యం ద్వారా అభివృద్ధికి సక్రమంగా, వేగంగా తక్కువ వ్యయంతో ఉద్దేశించిన లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా జరుగుతుంది తెలుగుదేశం నమ్ముతోంది. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పరిపాలనా సామర్ధ్యం పెరుగుతుంది.' .....

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్. అప్రాప్రియేషన్ బిల్లు మీద మేమంతా మాట్లాడాము. చర్చ పూర్తి కాకముందు రెవెన్యూ మంత్రి లేచి మాట్లాడారు. అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడేటప్పుడు the Members have to limit themselves to the subject pertaining to the Bill only. ఇప్పుడు మంత్రిగారు లేచి మేము అడిగినదానికి సమాధానం చెప్పమంటే, తెలుగుదేశం నివేదక ఇక్కడ చెబితే ఎలా. శాసనసభను బహిరంగ సభగా చేస్తే ఎలా? అందుకోసం kindly advise the Minister to confine to the subject only.

SRI Y. RAMAKRISHNUDU: I am coming to the point Suresh Reddy garu. The policy of the Party and the implementation of the schemes of the Government are inter-linked. ఆ రోజు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమిటి? ఈ రోజు మేము నిలుపుకుంటున్న మాటలు ఏమిటి అనేది చెప్పడానికి ఆ రిఫరెన్స్ అవసరం . రూల్ 137 (4) పబ్లిక్ ఇంపార్టెన్స్ ఆర్ అడ్మినిస్ట్రేటివ్ పాలసీ అంటే మా పాలసీ చెప్పవలసిన అవసరం ఉంది. The administrative policy is related to the Appropriation Bill and also related to the expenditure which is going to be incurred as per the Appropriation Bill that is going to be passed. అందుచేత అడ్మినిస్ట్రేటివ్ పాలసీ ఏ విధంగా ఉంది, పబ్లిక్ ఇంపార్టెన్స్ ఇష్యూస్ ఏ విధంగా ఉన్నాయి అనేది. ఈ రెండు ఇష్యూస్‌కి సంబంధించింది మా అప్రాప్రియేషన్ బిల్లు.
సా.6.00

There is no much difference between the commitment we have made in terms of money in the Appropriation Bill and the commitment we made to the people అని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల) :- గౌ. ఆర్థిక మంత్రి గారు తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయములో ప్రజలకు ఇచ్చిన వాగ్దానములు ఏవిధంగా అమలు చేశారో వివరిస్తున్నారు. 1994-95వ సంవత్సరం శాసనసభ ఎన్నికల ముందు, అంతకంటే ముందు జరిగిన ఎన్నికల విషయాలను మర్చేపోయారా ?

(అంతరాయం )

NTR is your Leader right from inception of the TDP. He then said. 1994-95 ఎన్నికలప్పుడు సంపూర్ణ మద్య నిషేదం అమలు తెలుగుదేశ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదేమిటి ? రాష్ట్రములో సంపూర్ణ మద్య నిషేధం అమలౌతున్నదా ? రైతాంగానికి రూ.50కి హార్స్ పవర్ విద్యుత్ ని సరఫరా చేస్తామని చెప్పారు. నేడు రూ. 50 ల నుండి రూ.450 లకి పోయింది. Kindly go back to your Manifesto. Even in 1999 elections you promised some schemes. మీ ఆదరణ, రోష్ని తదితర కార్యక్రమాలు ఏమయ్యాయి.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను మంత్రి గారు చెప్పిన రూల్‌నే కోట్ చేస్తున్నాను. రూల్ 137 లో 4 చూడండని అన్నారు. మీరు దీన్ని పరిశీలించి రూలింగ్ ఇస్తారా ? It says, 'The debate on an Appropriation Bill shall be restricted to matters of public importance or administrative policy implied in the grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration.' అని క్లియర్‌గా ఉంది. పార్టీ మ్యానిఫెస్టో చదివితే ఎట్లా ?

CHAIRMAN: He wants to tell that the grants are made according to their policy.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, దీంట్లో చాలా క్లియర్‌గా ఉంది. పబ్లిక్ ఇంపార్టెన్స్ ఈ గ్రాంట్స్‌కి రిలేటెడ్ administration policy. మా మ్యానిఫెస్టో చదువు తుంటే 1994వ సంవత్సరంది ఏమైందని అంటున్నారు. I am reading out 1999 Manifesto wherein some promises were made by us and the same have been included here. Here the point is whether we are implementing which we have given to the people or not. I am reading 1999 Manifesto which is placed before the public and on which we asked votes. We are now going to fulfil all the promises. That is I am telling. అందుచేత 1994-95వ సంవత్సరం మీకు తెలిసు. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికలకు వెళ్లేప్పుడు మానిఫెస్టో తయారు చేస్తుంది. మనకున్న సిస్టమ్ ప్రకారంగా ప్రజల ముందు పెడతాము. ప్రజలు వాటిని పరిశీలించి పార్టీలను ఎన్నుకొంటారు. వారి మ్యానిఫెస్టోని ప్రజల accept చేయలేదు. త్రోసిపుచ్చారు. Because we have committed to the people we are going to achieve all the commitments which are made to the people. That is my submission.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు 1999వ సంవత్సరం మ్యానిఫెస్టోలో అభివృద్ధి, సాంఘీక సంక్షేమం రెండూ సమతుల్యముగా పాటించాలని మంచి చెడ్డా అంతా చెప్పారు. 1999 మానిఫెస్టోకే మేము జవాబుదారీ, 1994వ సంవత్సరం తెలుగుదేశం పార్టీకి మేము జవాబుదారీ కాదు. అదెవరో పనికిరాని పెద్దమనిషి ఎన్.టి.రామారావు పెట్టింది. మాకు అతనికి ఏమీ సంబంధం లేదు. ఇది మా కొత్త పార్టీ. ఇది చంద్రబాబునాయుడుం పార్టీ అని చెప్పుకొనే ప్రయత్నం చేశారు. మాకైతే అభ్యంతరం లేదు. మేము దాని గురించి మాట్లాడడం లేదు. మొన్న ఎన్నికల ముందు మీరు ప్రజలకు యింప్లిమెంటేషన్ చేసిన స్కీమ్ గురించి మాట్లాడండి. ముందడుగు, రోష్ని, చేయూత, దీపం, ఆదరణ, వెలుగు పథకాలేమయ్యాయి. ఎన్నికల ముందు మీ ఇష్టం వచ్చినట్లు స్కీమ్స్ పెట్టారు. ఎన్నికల ముందు లారీలకు లారీలు సైకిళ్లు, పాల డబ్బాలు ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేస్తారా ? ఎన్నికలైపోయిన తరువాత ఈ స్కీమ్స్‌లో ఒక్క స్కీమ్‌కైనా ఒక్క రూపాయైనా ఖర్చు చేశారా ?

(కాంగ్రెస్ సభ్యుల నుండి  షేమ్ ,  షేమ్  )

ఊరకే మాట్లాడడం కాదు.  మనము ప్రజలకు చెపితే అది చేసే పనిగా ఉండాలి.  ఎన్నికలు వచ్చినప్పుడు  ఏరు దాటలంటే  ఏటి మల్లప్ప అన్నారు,  మీ లాంటి పెద్దమనుషులు ఏరు దాటినాక  బోడి మల్లప్ప అన్నారు.  ఇది పద్ధతేనా చెప్పండి.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను చెప్పినదానిని వక్రీకరించి చెప్పడం కాదు.  ఏ పార్టీ వారైనా ఎన్నికల ముందు మ్యానిఫెస్టోని ఇస్తారు.  దానికి కట్టుబడి ఉంటారు. మేము 1999 లో మ్యానిఫెస్టో ఇచ్చాము. దానికి కట్టుబడి ఉన్నాము.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని చెపుతున్నాను.  1994,95లో 1983 లో ఇచ్చిన వాటికి మేము కట్టుబడి లేమని  ఎక్కడా చెప్పలేదు.  కావాలంటే రికార్డ్స్ చూడండి.  వీరి డౌట్ చూస్తే సంక్షేమం మరియు డెవలప్‌మెంట్ should go together . That is the main policy of Chandrababu Naidu Government. అయుచేత దానికి కట్టుబడి ఉన్నాము.  రాజశేఖరరెడ్డి గారు, మిగతా సభ్యులు బడ్జెటు పుస్తకాలు చదవలేదు.  మేము ఇంతేసి బండిల్స్ పుస్తకాలు సభలో పెడుతున్నాము. ఆ స్కీమ్‌కి అలకేషన్ ఉందా ?  ఈ స్కీమ్‌కి అలకేషన్ ఉందా ?అంటున్నారు.  రికార్డ్స్ చూస్తే వేటికి ఉన్నాయో తెలుస్తుంది.  లేకపోతే Budget in brief  చూస్తే ఏ శాఖలో వేటి వేటికి ఎంత కేటాయించింది ఉన్నాయి  వాటిని పరిశీలించకుండా రోష్నికి ఎంత? ఆదరణకి ఎంత ? దీపం పథకానికి కెంత ? అని అడిగితే ఎట్లా ?  మీరు చూడాలన్న ఉద్దేశ్యముతో  సి.డి. పెట్టాము.  బుక్స్ ఇచ్చాము.  కావాలంటే లైబ్రరీలో ఒక సెట్ ఉంటుంది. Without going into the records how can you question. You are shirking your responsibility.  It is the responsibility of the Member to see the record before coming to the House. మేము క్లియర్‌గా చెప్పడం జరిగింది.  సంక్షేమానికి డెవలప్‌మెంట్‌కి  సంబంధించిన బడ్జెటు మా బడ్జెటు. దానికి సంబంధించిన స్కీమ్  దీంట్లో పెట్టాము.  మా అడ్మినిస్ట్రేటీవ్ పాలసీ కానీ, పబ్లిక్ ఇంపార్టెంట్ ఇష్యూస్ కానీ .....  ఉదాహరణకి  సంక్షేమం దీంట్లో హెచ్.ఆర్.డికి డబ్బులు ఉన్నాయా లేవా ?  దీంట్లో ఉన్న పాయింట్స్ అన్నిటికీ కూడా  మేము డబ్బులు పెట్టి ఉన్నంతలో ఎఫెక్టీవ్‌గా చయాలన్న ఉద్దేశ్యముతో  కావాల్సిన రిజల్ట్స్ రావాలన్న ఉద్దేశ్యముతో మేము బడ్జెటు పేపర్స్ పెడితే వాటిని అసలు చదవకుండా, దానికి నిధులు  ఉన్నాయా ? దీనికి నిధులున్నాయా ? అంటే  I cannot answer all these questions.  మీరు స్పెసిఫిక్‌గా అడిగితే నేను తప్పక చెపుతాను.  బడ్జెట్ ఇన్ బ్రీఫ్ చదవండి. దాంట్లో డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఎంతెంత ఇచ్చామో ఉంది.  వెల్ఫేర్‌కి, ఆర్. అండ్ బి. కి  పంచాయితీరాజ్‌కి ఎంతెంత ఇచ్చామో ఉంది.  అవి చదివిన తరువాత తక్కువ ఎక్కువ ఇచ్చామంటే  వాటిపై చర్చిస్తే బాగుంటుంది.  నేను వాటిని చదవను, ఆ అకౌంట్స్ అన్ని చదివేప్పటికి సమయం పడుతుందంటే  అలా వారు తొందరపడితే ఎట్లా ?

సా.6.10

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః- అధ్యక్షా, రిప్లయికి టైము లిమిట్ ఉందా?

CHAIRMAN: Because of your intervention already  ten minutes time is over.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ వై. రామకృష్ణుడుః- అధ్యక్షా, 3 గంటలు మొన్న ఇన్ఫర్మేషను చెప్పాను.  ఇప్పుడు చెప్పమంటే నా ఎడంవైపు 3 గంటలకు, కుడివైపు మరో 3 గంటలకు సరిపడా సమాచారం సిద్ధంగా ఉంది.  ఆర్‌డి ఎంత, ఎఫ్‌డి ఎంత, డెట్ ఎంత -- ఇవన్నీ ఇంతకు ముందు చెప్పాను.  అవే కాకుండా ఎక్స్‌పెండిచర్ ఏం చేశారు,  ఏ సెక్టారులో ఎంత చే శాం,  ఈ రోజు ఎంత రిటర్న్ వస్తోంది, లిటరసీ రేటు ఎంత వస్తోంది , పాపులేషన్ రేటు ఎట్లా వస్తోంది  ఇలాంటి అసలైన పాయింట్సుకి ఇప్పుడు వస్తాను.  వారికి అర్థం చేయడానికి ప్రయత్నం చేస్తాను.

( శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి నుంచి అంతరాయం)

బడ్జెటు మీద గాని ఎప్రాప్రియేషను బిల్లు మీద గాని మాట్లాడేటప్పుడు మెంబర్సుకి 30 నిముషాలు టైముంటుంది. మీరు గంటా 5 నిముషాలు తీసుకున్నారు. నాకు అన్‌లిమిటెడ్ టైముంటుంది. నాకు టైము ప్రిస్‌క్రైబ్ చేయాలంటూనే ఈ 40 రోజులూ నడిపించేరు. ఎవరే విధంగా కార్యక్రమాలు చేశారో లాస్టులో ఆ పాయింటుకు వస్తాను. Just have patience.

SRI ASADUDDIN OWAIS: Tea break is there?

SRI Y. RAMAKRISHNUDU: I wish that he will have dinner in the mid night. నిముష నిముషం ఇలా అబ్‌స్ట్రక్ట్ చేస్తే, వాళ్ల స్ట్రేటజీ తెలుసుకోవచ్చు. నా ఫ్లో ఆపాలని. I request them not to obstruct me. That is why, I do not want to touch the issues which have, already, been covered. Now, I want to bring new issues. ఇంతకు ముందు రిసీట్స్ గురించి చెప్పాను. ఇప్పుడు రిజల్ట్సు పెర్ఫార్మెన్సు గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే చెప్పడానికి ప్రయత్నిస్తాను.

ముఖ్యంగా జిఎస్‌డిపి చూద్దాం. ఇది రాష్ట్రం యొక్క స్థూల ఆదాయం . Amongst, all parameters GSDP is the main parameter. That shows the economic development of the State or economic development of a country. మనకి ఏ.పి. 1956లో రాష్ట్ర అవతరణ జరిగింది. అప్పటి నుంచి ఈ రోజు వరకూ ఏ విధంగా ఉందీ చూస్తే అసలు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా? ఎవరికాలంలో వెనక్కి పోయిందీ అనే వివరాలు తెలుస్తాయి. ఆ విధంగా రాష్ట్ర ప్రజలు కూడా తెలుసుకుంటారు.

ఇంతకు ముందు 1960లో జిఎస్‌డిపి రేటు 1.89 ఉంది. ఇది బహుశా కాంగ్రెసు టైములో. 1956 నుంచి 60 వరకూ 3 సంవత్సరాలు. 1970లో చూస్తే 4.45 శాతం ఉంది. 1980 నుంచి 7 సంవత్సరాలు చూస్తే 5.3 శాతం. 1990లో 4.4కి వచ్చింది. 60, 70 దశకాలు రెండూ కలిపి 20 సంవత్సరాలు మరియు 1956 నుంచి 60 వరకూ 3 సంవత్సరాలూ కలిపి మొత్తం 23 సంవత్సరాలు కాంగ్రెసు ప్రభుత్వంలో ఏ విధమైన అడ్డంకులూ లేకుండా పరిపాలించినపుడు చూస్తే 1.89 శాతం ఒకసారి, 4.49 శాతం ఒకసారి ఉంది.

ఎన్‌టి రామారావు గారి టైములో 1983 నుంచి 89 వరకూ చూస్తే, 6.6 శాతం ఉంది. చంద్రబాబు నాయుడు గారి టైములో 95 నుంచి 99 వరకూ తీసుకుంటే 5 సంవత్సరాలలో 5.1 శాతం ఉంది. కాంగ్రెసు టైములో 90-94 వరకూ 36 శాతం. This is the development they have done. కంపేరిటివ్‌గా చూస్తే ఎన్‌టిఆర్ పీరియడ్లో 83-89 చూస్తే 6.6 శాతం ఉండగా, కాంగ్రెసు పీరియడ్లో 3.6 ఉంటే, చంద్రబాబు గారి పీరియడ్లో 5.1 శాతం ఉంది. ఈ 2 సంవత్సరాలలో సివియర్ డ్రౌట్ రావడం జరిగింది. దాదాపు 800 మండలాల్లో కరువు డిక్లేర్ అయినప్పటికీ 5.19 శాతం వస్తే కాంగ్రెసు పీరియడ్లో అంతకు ముందు 3.6 శాతం ఉంది. This is the development you have done. This is the development we have done. Which is correct you can tell us. అందుచేత ఎకానమీ డెవలప్‌మెంటు చూస్తే చంద్రబాబు గారి ప్రభుత్వం గాని, ఎన్‌టిఆర్ ప్రభుత్వం గాని, ఈ రెండు ప్రభుత్వాలలో ఏ గవర్నమెంటుతో పోల్చినా కాంగ్రెసు వారు 23 సంవత్సరాలలో ఎకనామిక్ డెవలప్‌మెంటు మీద కాన్‌సెంట్రేట్ చేయలేదు. ఆ 23 సంవత్సరాలలో అసలు గ్రోత్ లేదు. 1983లో మళ్లీ తెలుగుదేశం వచ్చాక గ్రోత్ మీద కాన్‌సెంట్రేట్ చేయడం వల్ల 6.6 శాతం రావడం జరిగింది. 1990-94 చూస్తే మళ్లీ వచ్చిన గ్రోత్ తగ్గిపోయింది. 3.6 శాతానికి పడిపోయింది. వారు పరిపాలన ఏ విధంగా చేశారో ఈ ఒక్క ఉదాహరణ చాలు. అదే కాకుండా 99-2000 తో కంపేర్ చేస్తే 2000లో జిఎస్‌డిపి రేటు 5.2 శాతం ఉంది. రబీ తగ్గిపోతోంది. ఖరీఫ్ బాగుంది. మన రాష్ట్రంలోనే కాక మొత్తం దేశంలోనే ఇండస్ట్రీస్ మాన్యుఫేక్చరింగ్ సెక్టార్ ఇబ్బందుల్లో పడి, స్లంప్ రావడం జరిగింది. అయినా మైనస్ గ్రోత్ రాలేదు. 5.2 శాతం

పెరిగింది. ఆ విధంగా 1999లో 4.5 ఉండేది 2000లో 5.2 శాతం ఉంది. అంటే పెరిగిందా లేదా? ఆలోచించాల్సిన అవసరం ఉంది. That is the development we have made during Chandra Banu Naidu's regime.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- '' కాగ్ '' రిపోర్టు ఫస్టు చాప్టర్ చదవండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- మీరూ చదవండి. పిఏసి ఛైర్మన్ మీవారే కదా. బుక్ దగ్గర పెట్టుకుని చూడండి. That is for the information of the Members. We gave the information. You can get the information. You can go to the PAC and the Chairman of the PAC can call for any information. Yes. I have gone through the entire report. I am coming to that point. Mr. Mysoora Reddy, why you are in hurry?

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా,

MADAM SPEAKER: Let him complete his reply.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- సబ్జెక్టులోకి పోవడం లేదు మేడమ్. ఆయన 3 గంటల సేపు చెప్పి, ఇతర మెంబర్సును అరగంటలో చెప్పాలంటే ఎట్లా? ''కాగ్'' రిపోర్టు 10 రోజులు పెట్టుకుని, ఈ రోజు ఇచ్చారు మాకు. ఫస్టు చాప్టర్ చదివితే సరిపోతుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- '' కాగ్ '' రిపోర్టు పూర్తిగా చూశారో లేదో గానీ, I have gone through the entire report. There are certain points on which I will clarify. అధ్యక్షా, ఎకనామిక్ గ్రోత్ గురించి చెప్పడం జరిగింది. ఆ విధంగా మనం చూస్తే 5.6 శాతం ఈ రోజు ఉంటే కాంగ్రెసు ప్రభుత్వంలో 3.6 శాతం ఉంది. ఆ విధంగా ప్రభుత్వం సరిగ్గా కావలసిన విధానంలో కాన్సెంట్రేషన్ చేయకపోతే ఎకనామిక్ డెవలప్‌మెంటు మీద జరిగే నష్టం అంతా ఇంతా కాదు. ఈ ప్రభుత్వం ఇండికేటర్సు ఏర్పాటు చేస్తున్నది. ఏ విధంగా ఏ డిపార్టుమెంటు పని చేయాలి, అనేది డైరెక్షన్ ఇస్తున్నాము. వాటి ద్వారా ఏ డిపార్టుమెంటు ఎంత ఎచీవ్ చేయాలి? ఈ సంవత్సరంలో ఎంత? 5 సంవత్సరాలలో ఎంత ఎచీవ్ చేయాలి?
సా.6.20

ఈ నాడు అన్నీ డిపార్టుమెంట్సు అన్నీటికి సూచిస్తున్నారు. ఆ విధంగా ఇండికేటర్సు టార్గెట్ ఫిక్సు చేయడం ద్వారా ఎంత గ్రోత్ ఇంప్రూవ్ చేసుకోవాలి. ఆ విధంగా విజన్ 2020లో ఉన్నటువంటి పర్శంటేజ్ గ్రోత్ రేటు మనం సంపాదించాలనే ఆలోచనతోటి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాంగ్రేస్ ప్రభుత్వం పరిపాలన తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన ఒకసారి చూస్తే 1991-1994-95 వరకు చూస్తే యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేటు 1.07 కాంగ్రేస్ పరిపాలనలో ఉన్నది. అదే విధంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1995-96 నుంచి 1999 -2000 వరకు చూస్తే 3.87 శాతం ఉన్నది . పర్‌క్యాపిటా ఇన్‌కమ్ యాన్యువల్ గ్రోత్ రేటు మనం చూసినట్లయితే వాళ్ల ప్రభుత్వంలో 1.07 ఉంటే తెలుగుదేశం ప్రభుత్వంలో యాన్యువల్ యావరేజ్ రేటు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 3.87 శాతానికి పెరిగింది.1998-99 పర్‌క్యాపిటా ఇన్‌కమ్ మనం చూసినట్లయితే గ్రోత్ రేటు 9.78. This is the highest during ten years of 199. ఈ ప్రభుత్వంలో ఏవిధమైన అభివృద్ధి జరిగిందీ అంటే

(Interruptions)

I will come to that also, Mr. Owaisi. I am comparing the previous Government with this Government. ఈ విధంగా పేదరికాన్ని ఏవిధంగా నిర్మూలించడానికి అని చెప్పడానికి ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలు కాని పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి స్లమ్స్ ఏరియాలో కాని How we have eradicated poverty and how we have improved literacy.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, 1960 దశకంలో ఆ కాలంలో గ్రోత్‌రేట్ చాలా తక్కువగా వున్నది. శ్రీ ఎన్.టి.రామారావు కాలంలో కొంత మేలుగా వున్నది. తరువాత చంద్రబాబునాయుడుగారి కాలంలో ఇంకా మేలు ఉందని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. 1960-1970 దశకంలో కాంగ్రేస్ పార్టీ పిరియడ్‌లో అభివృద్ధి చాలా తక్కువగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ఎక్కడా కొరకాకుండా పోయింది. ఎక్కడా అభివృద్ధి అనేది రాలేదు. ఆ కాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాలేదు, శ్రీశైలం ప్రాజెక్టు రాలేదు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు రాలేదు, బి.హెచ్.ఇ.ఎల్. పరిశ్రమ రాలేదు. ఈ మధ్యకాలంలో గడచిన 5 సంవత్సరాలలోనే వచ్చాయని అనుకొందాము పర్ ఎ మినిట్. 1995-96 సంవత్సరంలో పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఆంధ్రప్రదేశ్‌లో 10,018/- రూపాయలు ఉంటే ఆల్ ఇండియా ఫిగర్ 10,103/- రూపాయలు ఉన్నది. అంటే ఆల్ ఇండియా ఫిగర్ కంటే ఆంధ్రప్రదేశ్ కేవలం 85/- రూపాయలు మాత్రమే తక్కువగా ఉన్నది. 1999-2000 సంవత్సరం వచ్చే సరికి ఆంధ్రప్రదేశ్ పర్‌క్యాపిటా ఇన్‌కమ్ కేవలం 14,715/- రూపాయలు ఉన్నది. ఆల్ ఇండియా ఫిగర్ వచ్చేసరికి 16,047/- రూపాయలు ఉన్నది. అంటే 1332/- రూపాయలు ఆల్ ఇండియా ఫిగర్ కంటే తక్కువగా ఉన్నది. 1995-96లో ఆల్ ఇండియా ఫిగర్ కంటే 85/- రూపాయల తక్కువగా ఉన్నాము. 1999-2000 వచ్చే సరికి 1332/- రూపాయలు తక్కువగా ఉన్నాము. మన గ్రోత్ రేట్ చెప్పాను, నేను ఏమనా తప్పుడు లెక్కలు చెప్పానా చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, బడ్జెటు స్పీచ్‌లో మొదటి స్పీకర్ రాజశేఖరరెడ్డిగారు. ఆ రోజున రాజశేఖరరెడ్డిగారు ఈ పాయింట్సు అన్నీ మాట్లాడారు. మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ఆ గవర్నమెంటులో అభివృద్ధి అసలు జరగలేదని నేను అనడం లేదు. కావాలంటే నా రికార్డ్సు చూసుకోండి. కొంతవరకు చే శారు అనుకొన్నటువంటి ప్రజలు ఆశించినటువంటి అభివృద్ధి కాని కంపేరిజన్ చూసినట్లయితే మీ అభివృద్ధి జీరో అని చెప్పాము. మీరు అభివృద్ధి చేయలేదు,మీరు ఏమి చేయలేదు అని నేను చెప్పడం లేదు. మీరు కొంతవరకు అభివృద్ధి చేశారు అయితే ప్రజలు ఆశించినటువంటి విధంగా చేయలేదు. మనం అనుకొన్నవంటి విధానంలో అభివృద్ధి జరగలేదు అని చెప్పడం జరిగింది. ఆరోజు నేషనల్ యావరేజ్, స్టేట్ యావరేజ్ నేను సమాధానం ఇచ్చాను. మళ్లీకావాలంటే సమాధానం ఇస్తాను. పాయింట్, పాయింట్‌కు నేను రిప్లయి ఇచ్చాను, మీరు నోట్ చేసుకోండి, క్వొశ్చన్ అడగండి, నేను రిప్లయిస్తాను. మధ్యమధ్య ఇంటరప్టు చేస్తే బాగా లేదు. 1998-99 పర్‌క్యాపిటా ఇన్‌కమ్ కాని 1998-99 జిఎస్‌డిపి is far higher than that of All India. ఒక సంవత్సరం ఫ్లక్చ్యువేషన్సు వస్తున్నాయి ఓవర్‌ఆల్‌గా మనం చూసుకోవలసిన అవసరం ఉన్నది. 3 సంవత్సరాలు మనం కంపేర్ చేసుకొన్నట్లయితే ఆల్ ఇండియా ఫిగర్ కంటే మన గ్రోత్ రేటు ఏక్కువ వున్నది. It is nothing but a calculation. ఇంతకుముందే నేను ఆన్సర్ చెప్పాను. మళ్లీ కావాలంటే మళ్లీ చెబుతాను. పర్‌క్యాపిటా మామూలుగా రావడమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రత్యేకత ఒకటి ఉన్నది. పర్‌క్యాపిటా ఇన్‌కమ్ మొత్తం మనం చూసినట్లయితే GSDP divided by population is equivalent to per capita income. అట్లా కాకుండా పేదవాడి పర్చేజ్ పవర్ పెరగాలి, పేదవాడి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగాలి అనేటటువంటి ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. జిఎస్‌డిపి నుంచి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ భాగించుకొని అందరికి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ బాగుంది అనేటటువంటి ఆలోచన ఈ ప్రభుత్వం చేయడం లేదు. There should be equal economic growth. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సెక్టారులో కూడా వీకర్ సెక్షన్సులో కాని గ్రామీణ ప్రాంతాలలో నివశించే పేదవాళ్ల పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగాలి. అందుచేత కోటీశ్వరునికి ఉండేటటువంటి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ దానిని డివైడ్ చేసి మీకు కూడా వర్తిస్తుంది అనేటటువంటి విధానంలో ప్రభుత్వం ఆలోచించడం లేదు. పేద వాళ్ల స్థితిగతులు మారాలి . వాళ్లయొక్క పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగాలి . స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరగాలి . వాళ్ల యొక్క పర్చేజింగ్ పవర్ పెరగాలి. అనేటటువంటి ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉన్నది.ఈ నాడు సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు నున్న బలహీన వర్గాల వారికి వాళ్లకి కావలసినటువంటి విధానంలో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు తయారు చేసింది. చిన్నచిన్న బిజినెస్‌లు పెట్టుకోవడం కాని చిన్నచిన్న ట్రేడ్ చేయడం కాని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు డ్వాక్రా గ్రూపులు యొక్క ప్రాతినిధ్యం ఉపయోగించుకొని గుర్తించి రాష్ట్రంలో ఉండేటటువంటి సగం పాపులేషన్ మహిళలు ఉన్నారు. వాళ్ల

అందరికి పనికల్పించడమే కాకుండా బ్యాంక్సు ద్వారా లోన్సు ఇప్పిస్తున్నాము. ప్రభుత్వం 44 కోట్ల రూపాయలు గతంలో రివాల్వింగ్ ఫండ్ ఇచ్చాము. ఈ సంవత్సరం ఇవ్వడం జరగుతోంది. రాబోయే సంవత్సరాలలోకూడా ఇస్తాము. ఆ విధంగా ఒకవైపు రివాల్వింగ్ ఫండ్ మరొక వైపు బ్యాంక్ ద్వారా లోనింగ్ వాళ్లు చేసుకొంటున్న సేవింగ్స్ మనీ ఇవి అన్నీ కలిపి వాళ్ల యొక్క బిజినెస్ యాక్టివీటీ చెసినట్లయితే That is going to add to GSDP. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వారి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరుగుతుంది, వాళ్లయొక్క స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరుగుతుంది. ఆ విధంగా సైంటిఫిక్‌గా ఆలోచిస్తున్నాము. ఆ విధంగా రాష్ట్రాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేయాలని మరో విధానాన్ని చే స్తూ ముందుకు వెళుతున్నటువంటిది రాష్ట్ర ప్రభుత్వం అనేది గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 2000-2001 సంవత్సరంలో ఏ విధంగా డెవలప్ జరగలేదు. అసలే డబ్బులు ఖర్చుపెట్టలేదని చెప్పారు. GSDP is 5.5 per cent and net GSDP is 5.3 per cent. The per capita income growth rate is 5.3 per cent and food-grains production is 5.3 per cent. అదే విధంగా ఫుడ్‌గ్రైన్స్ ప్రొడక్షన్ చూసినట్లయితే 2.4 ఉన్నది. ఇండస్ట్రీ ప్రొడక్షన్ చూసినట్లయితే 2.7 ఉన్నది . Power generation is 2.9 per cent.

సా. 6.30

అదే విధంగా పవర్ జనరేషన్ 2.9. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 0.1 శాతం వుంది. ఎగ్రికల్చర్ లేబర్ 3.9 వుంది. ఎక్కడ కూడా 1999 సంవత్సరం నుండి 2001 సంవత్సరం వరకు పోల్చి చూస్తే ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఎలా వుందంటే ఎక్కడా మైనస్ గ్రోత్ లేదు. ఆశించిన విధంగా పరిస్థితులు అనుకూలించక పోవడం వల్ల , ఎక్కువగా డెవలప్‌మెంట్ రాకపోయినప్పటికి ఎక్కడా మైనస్ గ్రోత్ లేదు, ఎవరేజ్ గ్రోత్ కంటే ఎక్కువే మెయిన్‌టెయిన్ చేస్తున్నామా, లేదా అనేది చూడాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఆల్ ఇండియా ఫిగర్స్‌తో కూడా కంపేర్ చేయవలసి వున్నది. ఇయర్‌కు యియర్‌కు అది ఫ్లక్ట్యుయేట్ అవుతోంది. పది సంవత్సరాల యావరేజ్ తీసుకుంటే ఒక రకంగా వుంటుంది. 1999 టు 2001 జియస్‌డిపి యాన్యువల్ యావరేజ్ గ్రోత్ 6.73 ఆంధ్రప్రదేశ్, ఆల్ ఇండియా గ్రోత్ రేట్ కరస్పాండింగ్ పీరియడ్‌లో 6.43 వుంది. ఏది ఎక్కువగా వుందో చెప్పవలసిన అవసరం వుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 1998 - 99 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 10.3 శాతం కాగా, ఆల్ ఇండియా 6.9 శాతం వుంది. ఆ విధంగా కేలిక్యులేషన్స్ చూసినట్లయితే యావరేజ్‌న జియస్‌డిపి గ్రోత్ రేట్ 10 శాతం వుండాలని ఒక విధానం పెట్టుకోవడం జరిగింది. ఆ విధానంలో రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా గ్రోత్ రేట్ 6.6 శాతం అనుకుంటే అది 5.7 శాతానికి పడిపోయింది వాస్తవం కాదా అని మనవి చేస్తున్నాను. స్థానిక పరిస్థితులను బట్టి, సీజనల్ కండిషన్స్‌ను బట్టి ఒక్కొక్క సంవత్సరం కొంత తగ్గవచ్చు. యావరేజ్ 5 సంవత్సరాలు చూస్తే , 3 సంవత్సరాలు చూస్తే తేడా రావచ్చు. కాలిక్యులేషన్స్ మారవచ్చు, ఒక్కొక్క సంవత్సరం గ్రోత్ రేట్ తగ్గవచ్చునని మనవి చేస్తున్నాను. పర్ క్యాపిటా యిన్‌కం కూడా మనం చూడవలసి వుంటుంది. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రంలోని జీయస్‌డిపి చూసేవారు. బ్యాక్‌వార్డ్ ఏరియాస్‌ను డవలప్ చేయాలనే వుద్దేశంతో జిల్లాల జియస్‌డిపి కూడా తీయాలనే వుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 1997- 98 వరకు జిల్లాల జియస్‌డిపి కూడా తయారు చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. This is going to be one of the criteria that is going to be fixed by the Government for the development of backward areas- అని మనవి చేస్తున్నాను. జిల్లాల పర్ క్యాపిటా యిన్‌కం, జిల్లాల జియస్‌డిపి లెక్కలు 1998 వరకు పూర్తి చేయడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పాపులేషన్ గ్రోత్‌కు సంబంధించి మనకు 2000-2001 ప్రొవిజనల్ సెన్సస్ చూస్తే అర్థం అవుతుంది. 2000-2001 ప్రొవిజనల్ సెన్సస్ ప్రకారం డికేడల్ గ్రోత్ 21.34 శాతం ఆల్ ఇండియా గ్రోత్ . ఎపి 13.86 శాతం వుంది. ఆల్ ఇండియా శాతం, ఎపి శాతం పోల్చినట్లయితే 7.45 శాతం ఎపిలో తక్కువగా వుంది. దీన్ని ఎలా కంట్రోల్ చేయగలిగామో గమనించండి because this is the mother of all the problems. పాపులేషన్‌ను కంట్రోల్ చేయగలుగుతే మన సమస్యలను కూడా చాలావరకు పరిష్కరించడానికి అవకాశం వుంటుంది. This is the main problem of every State or every nation. అందువల్ల రాష్ట్రప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో కుటుంబనియంత్రణపై

కాన్‌సెంట్రేట్ చేయడంవల్ల  పాపులేషన్ గ్రోత్‌ను దాదాపు 1. 13 శాతం తగ్గించడంచ జరిగింది. గతంలో గ్రోత్ రేట్ 2.3 శాతం వుండేది, దాన్ని 1.13 శాతానికి తగ్గించడం జరిగిందంటే   దట్ ఈజ్  గ్రేట్ ఎఛీవ్‌మెంట్ ఫర్ దిస్ గవర్నమెంట్ అని మనవి చేస్తున్నాను.  ఆల్  ఇండియా పాపులేషన్ గ్రోత్ రేట్ చూసినట్లయితే 2.13 శాతం వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో  1. 13 శాతం వుంది. అదే విధంగా ఫిమేల్ పాపులేషన్ గ్రోత్ రేట్ చూసినట్లయితే  1991 సెన్సస్ ప్రకారం  ప్రతి 1000 మంది మేల్ పాపులేషన్‌కు 972 కాగా ఇప్పుడు ప్రతి 1000 మంది మేల్ పాపులేషన్‌కు 978 ఫిమేల్ పాపులేషన్ వుంది.   అంటే  మన రాష్ట్రంలో ఫిమేల్ పాపులేషన్ పెరుగుతోంది.  లోయెస్ట్ పాపులేషన్ గ్రోత్ రంగారెడ్డి, అనంతపురం జిల్లాలలో కాగా, నిజమాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో హైయెస్ట్ పాపులేషన్ గ్రోత్ వుంది.  రూరల్ పాపులేషన్ విషయంలో 1991 సెన్సస్ ప్రకారం 73. 11 శాతం కాగా, 2000-2001 ప్రొవిజనల్ సెన్సస్ ప్రకారం  72.92 శాతం వుంది.  స్లయిట్ డిఫరెన్స్ అంటే 0.19 శాతం డిఫరెన్స్ వుంది.  ఈ సెన్సస్ ప్రకారం చూస్తే అర్బన్ మైగ్రేషన్ పెరగడం లేదనేది తెలుస్తుంది.  రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన యాక్టివిటీస్ బాగా వుండడం వల్ల లోకల్‌గానే ప్రజలు వుంటున్నారు.  వారి స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరుగుతున్నట్లుగా కనబడుతోంది.  రాష్ట్రంలో ఎబవ్ పీరియడ్‌లో కంపేర్ చేస్తే పాపులేషన్ కంట్రోల్‌కు సంబంధించి మనం బాగా ఎఛీవ్ చేశాము.  మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన ఎఛీవ్‌మెంట్ బ్రహ్మాండంగా వుంది.  దేశ వ్యాప్తంగా మన విధానాలను ఎడాప్ట్ చేయాలనే విధానంతో వున్నారనే విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. The Director of Census Operations,Sri V.S.Bhaskar said that the growth rate had declined for the first time during this decade since the formation of the State.  సెన్సస్  డైరెక్టర్ యిచ్చిన స్టేట్‌మెంట్ అధ్యక్షా.  మొత్తం డికేడ్ లోనే పాపులేషన్ గ్రోత్ ఏవిధంగా తగ్గిందో ఆయన సుస్పష్టంగా చెప్పడం జరిగింది.  1956 సంవత్సరంలో మన స్టేట్ ఫార్మ్ అవుతే అప్పటి నుండి పాపులేషన్ పెరుగుతూనే వుంది.  ఫిగర్స్‌ను చూసినట్లయితే పాపులేషన్ ఏవిధంగా పెరుగుతోందనేది అర్థం అవుతుంది.  ప్రధానమైన యిస్యూస్‌కి సంబంధించి గత ప్రభుత్వం కాన్‌సెంట్రేషన్ చేయకపోవడం వల్ల వచ్చిన చిక్కులు అని మనవి చేస్తున్నాను.  మన రాష్ట్రాన్ని  ఆదర్శంగా తీసుకొని ఈనాడు మిగతా రాష్ట్రాల వారు ఫాలో కావడానికి చూస్తున్నారు.  మన ఎఛీవ్‌మెంట్స్ గురించి ఇందాక చెప్పాను.  ప్రభుత్వ విధానాల వల్ల , ప్రభుత్వం చేసే ఖర్చువల్ల  రిజల్ట్ ఎలా వస్తున్నదనేది ఆలోచించినట్లయితే, బ్రహ్మాండంగా రిజల్ట్ వస్తోంది.  ఇప్పుడు మాత్రమే కాదు, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటి నుండి  న్యూ టెక్నాలజీ, అదేవిధంగా ఐటి, టూరిజం, వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో కొత్త పాలసీస్ అవలంబించి చేయడం జరిగిందదని, అందువల్లనే ఈనాడు వివిధ కోణాల్లో డెవలప్‌మెంట్ కనబడుతోందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  లిటరసీ విషయంలో  ఇది కూడా యింపార్టెంట్ పారామీటర్.  పాపులేషన్ తరువాత లిటరసీని చూస్తే 1991 సెన్సస్ ప్రకారం ఎపిలో లిటరసీ రేట్ 44. 08 శాతం వుంది.  ఆల్ ఇండియా యావరేజ్ 52.2 శాతం వుంది.  2000-2001 ప్రొవిజనల్ సెన్సస్ ప్రకారం  ఎపిలో లిటరసీ రేట్ 61. 11 కాగా ఆల్ ఇండియా యావరేజ్65.38  శాతం వుంది.  ఎపిలో లిటరసీ రేట్ 17.03 శాతం పెరగ్గా , ఆల్ ఇండియా లెవెల్‌లో 13.18 శాతం మాత్రమే పెరిగింది.  మనం చేసిన ఎక్స్‌ట్రా ఎఫర్ట్స్ వల్ల, కొత్త విధానాల వల్ల , తగిన విధానాలను ఎడాప్ట్ చేయడం వల్ల ఈనాడు భారతదేశం మొత్తం మీద కంటే మన రాష్ట్రంలో లిటరసీ రేట్  పెరగడం జరిగిందనే విషయం గమనించవలసిన అవసరం వుందని, గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  అదే విధంగా ఫిమేల్ లిటరసీ రేట్ ఎపిలో  15.17 శాతం వరకు పెరగడం జరిగింది.  ఆల్ ఇండియా లెవెల్‌లో  54.16 శాతం ఫిమేల్ లిటరసీ వుంది. మేల్ లిటరసీ 70.85 శాతం నుండి 75.85 శాతానికి అంటే 5 శాతం పెరిగింది. 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాశ్యతను సాధించాలనే ఆశయంతో  దానికి కావలసిన పథకాలను కానివ్వండి, ఎలకేషన్స్ కానివ్వండి ఈ బడ్జెట్‌లో చేయడం జరిగింది.  మొన్ననే ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తూ రు. 200 కోట్లు , అంటే ఎక్సయిజ్  మీద 10 శాతం సెస్ వేయడానికి, ఆవిధంగా పెంచగా వచ్చిన ఎమవుంట్‌ను లిటరసీ కోసం ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెగ్యులర్‌గా బడ్జెట్‌లో పెట్టే ఎమవుంట్ కాకుండా , ఈ ఎమవుంట్‌ను ఎక్స్‌ట్రా పెడితే  2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం  అక్షరాశ్యతను సాధించవచ్చుననే వుద్దేశం ఒకవైపు, ఫైనాన్షియల్ ఎలకేషన్ చేయడమే కాకుండా, అక్షర సంక్రాంతి ' పేరుతో గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం తెచ్చి  లిటరసీ రేట్ పెంచడం జరిగిందని, తద్వారా లిటరసీ చాలా ఎక్కువగా పెరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.  అంతే కాకుండా బేసిక్‌గా ఎడ్యుకేషన్ చాలా ముఖ్యం .  విద్య వల్ల సోషల్ ఛేంజ్ వస్తుంది.  మన

ఎకనమిక్ డెవలప్‌మెంట్ పెరగడానికి అవకాశం వుంది.  అందరికి ఎడ్యుకేషన్ కల్పించాలనే వుద్దేశంతో ఈనాడు టీచర్స్‌ను అపాయింట్ చేయడం జరిగింది.
సా.6.40

అందరికీ ఎడ్యుకేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈనాడు టీచర్స్‌ను ఎపాయింట్ చేయడం, విద్యా వాలంటరీలను ఎపాయింట్ చేయడం, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్‌చేయడం, వీటన్నింటికీ సంబంధించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన్నదని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  అదేవిధంగా ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో లిటరసీ రేటు పెరగాలని, అందరూ కూడా చదువుకున్న వాళ్లుగా కావాలని, రాష్ట్రాన్ని నాలెడ్జ్ సొసైటీగా తయారుచేయాలని ప్రభుత్వం కమిటెడ్‌గా వుంది కాబట్టి దానికి కావలసిన నిధులు ఖర్చు చేయడం జరుగుతోంది.  అక్షర సంక్రాంతికి సంబంధించి రూ. 4500కోట్లతో ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టును తయారుచేయడం జరిగింది.  ఒక పద్ధతి ప్రకారం లిటరసీ , పాప్యులేషన్ , పర్‌కేపిటా ఇన్‌కమ్ మొదలైన ప్రధాన సమస్యల మీద దృష్టి సారించి, అభివృద్ధిలో అందరికంటె ముందు స్థానంలో వుండాలనే ఉద్దేశ్యంతో ఆలోచన చేయబట్టే ఈ డెవలప్‌మెంటు కనిపిస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  గ్రామీణ ప్రాంతాలలో, అర్బన్ ఏరియాలలో వున్న పేదవారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి విద్యావిధానం ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.  ఒకసారి రాష్ట్ర లిటరసీ రేటు చూస్తే 1981 సెన్సెస్‌లో 29.20శాతం, 1991 సెన్సెస్‌లో 44.1శాతం, 2001 సెన్సెస్‌లో 66.11 శాతం వుంది. 1991 నాటికి రాష్ట్రం అవతరించి 23 సంవత్సరాలైంది, అంటే 23 సంవత్సరాల్లో మనం కేవలం 29.20శాతం లిటరసీ రేటు మాత్రమే సాధించగలిగాం, దీన్నిబట్టి ఎంత వెనకబడి వున్నామో అర్థం అవుతోంది.  ఆ పీరియడ్‌లో కేవలం 1.4 శాతం వరకే లిటరసీ యాన్యువల్ గ్రోత్ రేటు వుంది.  2001 నాటికి 61.11 శాతం వరకు లిటరసీ రేటును తెచ్చుకున్నామంటే ఈరోజు రాష్ట్రంలో పది సంవత్సరాల్లో ఓవరాల్ యాన్యువల్ గ్రోత్ రేటు 1.7శాతం వుంది.  ఈ 1.7 శాతం గ్రోత్ రేటు గతంలో వుండే 1.4 శాతం గ్రోత్ రేటు కంటె ఎక్కువ కాదా అని అడుగుతున్నాను.  భారతదేశంలోగాని, రాష్ట్రంలో గాని ఫస్ట్ పీరియడ్ టూ డికేడ్స్‌లో ఏవిధమైన కాన్‌సంట్రేషన్ లేకుండా, ఏవిధమైన డెవలప్‌మెంట్ చేయకపోవడం వల్ల, స్లో గ్రోత్ రేటు వుండడం వల్ల దాని ఎఫెక్ట్ ఇప్పటివరకూ రికవరీ కాని పరిస్థితి వుండడానికి కారకులు ఎవరు? అని అడుగుతున్నాను.  రూరల్ లిటరసీ పెరగడానికి, డ్వాక్రా గ్రూపుల్లో వున్నవారు కాని, చదువుకోకుండా ఎవరైతే వున్నారో, వాళ్ల పెద్దలు గాని మహిళలు గాని ఎవరైనా సరే వాళ్లందరినీ విద్యావంతులను చేయడానికి ప్రత్యేక స్కూల్స్, నైట్ స్కూల్స్‌ను పెట్టి అడల్ట్ లిటరసీకి ఇవ్వడమే కాకుండా, మధ్యలో బడి మానేసిన పిల్లలకు బ్రిడ్జి స్కూల్స్, బ్యాక్ టు స్కూల్, అదేవిధంగా అక్షర సంక్రాంతి వంటి కార్యక్రమాలు పెట్టడం జరిగింది.  ప్రధానంగా లిటరసీ రేటును సంపాదించడానికి ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోంది.  ఒకవైపు ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతను ఇస్తూనే, మరొకవైపు హైయర్ ఎడ్యుకేషన్ కూడా ప్రైవేటు రంగంలో రావాలని, ఇంజినీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, డిగ్రీ కాలేజీకు, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కాలేజీలు మొదలైనవి, ఎందుకంటే ప్రభుత్వానికి ఇన్వెస్ట్ చేయడానికి వీలు లేదని, సోర్సెస్ లేవనే ఉద్దేశ్యంతో, ప్రైవేటు రంగంలో వచ్చినట్లయితే దాని ద్వారా కావలసిన నాలెడ్జ్ సొసైటీ ఏర్పడుతుందని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకున్నది.  ఇతర దేశాలకు, రాష్ట్రాలకు మన వాళ్లు వెళ్లి ఆ దేశాలకు, రాష్ట్రాలకు తమ నాలెడ్జితో ఘనత సంపాదించి పెడుతున్నారు.  అమెరికాలో జిడిపి గ్రోత్ రేటుకు కూడా మనం దోహదం చేస్తున్నట్లు అక్కడ వుండే స్థానిక ప్రభుత్వాలు వెల్లడి చేయడం జరిగింది.  మన దగ్గర వుండే స్కిల్డ్ పర్సన్స్ వేరే దేశాలకు వెళ్లి వాళ్ల గ్రోత్‌కు ఉపయోగపడుతున్నారు.  వారి నాలెడ్జ్, స్కిల్స్ మన రాష్ట్రానికి ఉపయోగించుకునేందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారుచేయడానికి ఈనాడు ప్రభుత్వం పని చేస్తోంది.  ఎక్కువ కాలేజీలు పెట్టినట్లయితే, ఎక్కువ స్కిల్డ్ పర్సన్స్ వస్తారు, వారి ద్వారా గ్రోత్ ఏర్పడుతుంది.  వారికి వారు కూడా ఏదైనా కార్యక్రమం చేయడమే కాకుండా వారు చేసే అభివృద్ధి కార్యక్రమాలు కూడా రాష్ట్రానికి కూడా ఉపయోగం వుంటుంది.  కాలేజీల సంఖ్య ఏవిధంగా పెరిగిందో చూస్తే, 94-95లో ఆనాడు రాష్ట్రంలో 32 వుండేవి, 2000-2001లో ఆ సంఖ్య 106 వరకు వచ్చింది, ఇప్పటికైతే 245 కాలేజీల వరకు రావడం జరిగింది.  ఇంజినీరింగ్ కాలేజీలకు సంబంధించి ఇన్‌టేక్ ఆఫ్ స్టూడెంట్స్ చూస్తే, 94-95లో 9335 మంది విద్యార్థులను తీసుకుంటే, ఈనాడు ఎస్టిమేట్

చేశాం, 2000-2001లో 30716 మంది విద్యార్థులను తీసుకున్నారు. ఎక్కడికో వెళ్లి చదువుకోవడం దానికంటె , ఇక్కడ ఎక్కువ కాలేజీలను ఏర్పాటు చేయడం వల్ల 9వేల నుంచి 30వేల పై చిలుకు వరకు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ స్ట్రెంగ్త్ పెరిగిందంటే ఎంతమంది స్కిల్డ్ పర్సన్స్ లభ్యం అవుతారో ఒకసారి ఆలోచించ వలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. 2001 నుంచి 2005 వరకు దాదాపు 70వేల మందిని ఎకామోడేట్ చేసే విధంగా కాలేజీలను పెట్టాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. గ్రోత్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ చూస్తే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సును ఆఫర్ చేసే ఇంజినీరింగ్ కాలేజీలు 106 నుంచి 205 కు పెరగడం జరిగింది. హ్యూమన్ కేపిటల్ అనే ప్రధాన విషయాన్ని ఈ ప్రభుత్వం గమనించడం జరిగింది. మనకుండే నాలెడ్జ్, స్కిల్డ్ పర్సన్స్ ను ఉపయోగించుకోవడానికి, డిగ్రీ, ఇంటర్మీడియేట్, పాలిటెక్నిక్, మరొక రకంగా చదువుకున్న వాళ్లందరికీ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి బ్రతకడమే గాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి వాళ్లందరికీ ట్రెయినింగ్ ఇచ్చి, వాళ్లకు అవసరమైన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి , వాళ్లకున్న తెలివితేటలను ఈ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాం .

ఈరోజు ఎడ్యుకేషన్‌కు సంబంధించినంత వరకు ఏవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందో చెప్పవలసిన అవసరం వుంది. 1999-2000 సంవత్సరంలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు మొత్తం రూ. 3238.85కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రెడ్యానాయక్‌గారు, మిగతా వారంతా మాట్లాడుతూ 2000-2001లో ఏమి ఖర్చు చేయలేదు, బడ్జెట్ అసలే రిలీజ్ చేయలేదు, 1/3 వంతు కూడా రిలీజ్ చేయలేదన్నారు. అందుకోసం నేను ఈ ఫిగర్స్ చెబుతున్నాను. 1999-2000లో ఇంచుమించు రూ.3200 కోట్లు ఖర్చు చేస్తే 2000-2001లో రూ.3600 కోట్ల పై చిలుకు ఎడ్యుకేషన్ ఖర్చు చేశాం, రాబోయే సంవత్సరంలో రూ. 4084కోట్లు ఖర్చు చేయడానికి ఈనాడు బడ్జెట్ ప్రొవిజన్ పెట్టుకోవడం జరిగిందా, లేదా, బడ్జెట్ పేపర్లో అది వున్న మాట వాస్తవమా కాదా? అని అడుగుతున్నాను. మొత్తం యావరేజ్ రేట్ ఆఫ్ ఇన్‌క్రీజ్ 1991 నుంచి 1994-95 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏవిధంగా యాన్యువల్ యావరేజ్ ఎలోకేషన్స్ ఎడ్యుకేషన్‌కు ఏవిధంగా వున్నాయి, టిడిపి గవర్నమెంటులో, చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో 1995-96 నుంచి 2000 వరకు వున్న యాన్యువల్ యావరేజ్ గ్రోత్ రేటు చూస్తే కాంగ్రెస్ హయాంలో 10.74 శాతం యాన్యువల్ యావరేజ్ గ్రోత్ రేటు, టిడిపి గవర్నమెంటు హయాంలో 14.60శాతం యాన్యువల్ యావరేజ్ గ్రోత్ రేటు వుంది. That is the development we have achieved in the education field. ఇంత డబ్బు ఖర్చు చేశాం కాబట్టే ఈనాడు ఫలితాలు వస్తున్నాయి. ఈరోజు ఒకవైపు లిటరసీ రేటు పెరిగింది, మరొక వైపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరిగింది, టీచింగ్ స్టాఫ్‌ను ఇస్తున్నాం, ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాం . ఈనాడు గ్రోత్ రేటు చూస్తే, మా టైంలో 14.6 శాతం వుంటే, మీ టైంలో 10.4 శాతం వుందనే విషయాన్ని గమనించాలి . గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే ఈ సంవత్సరం 12.83 శాతం గ్రోత్ రేటు వుంది. ఈనాడు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతను ఇచ్చాం, మొన్న శాసనసభలో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి కారణం ఇదే . మీరు కొంత అడ్డుపడినా దానికి వున్న ప్రాధాన్యతను గమనించాలి. ఈనాడు లిటరసీ లేకపోవడం వల్ల నష్టపోయిన బలహీన వర్గాలకు న్యాయం చేయాలని, వారికి చదువు చెప్పించినట్లయితే వారి ఆర్థిక పరిస్థితి బాగు పడుతుందనే ఆలోచనతో, పేదరికంలో మ్రగ్గుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకుని విద్యకు సంబంధించి అంత డబ్బు కేటాయించి ఖర్చు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. లిటరసీ రేటు చూస్తే గత సెన్సెస్‌లో ఇండియా 54శాతం వుంటే, 99లో లేటెస్ట్ చూస్తే 65శాతం వుంది.

సా. 6.50

ఎపి చూస్తే 54 శాతం వుంటే, లేటెస్ట్‌గా 61.1 శాతం వుంది. 10 శాతం గ్యాప్ వుంది. ఆల్ ఇండియాకు, ఆంధ్రప్రదేశ్‌కు 91 సెన్సస్ ప్రకారం10 శాతం గ్యాప్ వుంది. అదే విధంగా 2000-2001 ప్రొవిజనల్ సెన్సస్ విషయంలో 4 శాతం గ్యాప్ వుంది. ఆల్ ఇండియాకు మనకు వుండే గ్యాప్ 4 శాతం అన్నమాట. రాబోయే 2005 సంవత్సరం నాటికి చూస్తే మనం అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా నూటికి నూరు శాతం లిటరసీ రేట్ సాధించడంలో ముందే వుంటున్నామని గౌరవసభ్యులకు ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ రకంగా లిటరసీకి సంబంధించి ఎంతో ప్రగతిని సాధించాము. ఒకవైపు ఇంజనీరింగ్ కాలేజెస్, మరొకవైపు మెడికల్ కాలేజెస్, ఈ రకంగా కావలసిన విధానంలో కాలేజెస్ యిస్తున్నాము. హైయర్ ఎడ్యుకేషన్ ప్రైవేటు రంగంలో, ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రభుత్వ రంగంలో తీసుకుంటున్నాము.టోటల్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు బడ్జెట్‌లో గత సంవత్సరం 74 శాతం యిస్తే, ఈ సంవత్సరం 76 శాతం ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు యివ్వడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇవన్నీ బడ్జెట్ ఫిగర్స్. కేలిక్యులేషన్ చేస్తే తెలుస్తుంది. ఎవరు నవ్వినా, ఏమి చేసినా, నేను బడ్జెట్ ఫిగర్స్ చెబుతున్నాను. ఎలకేషన్, ఎక్స్‌పెండిచర్ యివన్నీ చెప్పడం జరుగుతువంది. అధ్యక్షా, మొన్న ' హిందూ'లో 28.3.01 నాడు ఒక ఐటం పబ్లిష్ అయింది. Decelaration practices in Andhra Pradesh. 'With all the four Southern States recording large declines the shortest deceleration has been in Andhra Pradesh where the decadal growth rate between 1981 - 1991 - 2001.' ఎపిలో ఎక్కువగా వుంది. అందుచేత సదరన్ స్టేట్స్‌లో మనకంటే లిటరసీ ఎక్కువగా వున్నప్పటికీ, యావరేజ్ డికేడల్ గ్రోత్ చూసినట్లయితే మనం నంబర్ వన్ స్థానానికి వెళ్లడం జరిగింది. హైయస్ట్ ప్రయారిటీని లిటరసీకి యివ్వడంవల్ల , ఈవెన్ యిన్‌క్లూడింగ్ సదరన్ స్టేట్స్, గ్రోత్ రేట్ పెంచడంలో హైయెస్ట్ స్థానంలో వున్నామని, that is the opinion. That is the comment made by Census Department. అని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్. లాస్ట్ టైమ్ కూడా చెప్పాను. ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ యావరేజ్ చూస్తే These are the important indicators. This is all based on the rural development and agriculture. కాబట్టే ఎగ్రికల్చర్‌కు ప్రయారిటీ యిచ్చి, ప్రతి డిపార్ట్‌మెంట్‌ను చాలా సూక్ష్మంగా తీసుకొని, సైంటిఫిక్ మెథడ్‌తో వర్కవుట్ చేస్తున్నాము. కాబట్టే రిజల్ట్స్ వస్తున్నాయి. సీజనల్ కండిషన్స్ ఒక్కొక్క పీరియడ్‌లో సరిగా లేకపోయినా గ్రోత్ పడిపోకుండా మెయిన్‌టెయిన్ చేసే విధానం రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తోంది కాబట్టే గ్రోత్ రేట్స్ మెయిన్‌టెయిన్ అవుతున్నాయి అని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. టోటల్ ఫిగర్స్ చూసినట్లయితే కాంగ్రెస్ పీరియడ్‌లో 1990-91 నుంచి 1994-95 వరకు యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేట్ ఆ ఐదు సంవత్సరాల్లో 119.46 లక్షల టన్నులు. అదేవిధంగా తెలుగుదేశం హయాంలో 129. 23 లక్షల టన్నులు. అదే విధంగా

డా. యం . వి. మైసూరారెడ్డి: ఎకనమిక్ సర్వేలో ఎక్కడ చెప్పారు? 94-95, 2000-01 సంవత్సరాలకు సంబంధించి తప్పు చెబుతున్నారు. ఎక్కడ నుండి వచ్చాయి ఫిగర్స్?

శ్రీ వై. రామకృష్ణుడు: నేను పంపుతాను. ప్రొవిజనల్స్, అడ్వాన్సెస్, యాక్చువల్స్ అని మూడు రకాలుగా వుంటాయి. నేను యాక్చువల్స్ పంపుతాను. నేను క్లారిఫై చేస్తాను.

డా. యం . వి. మైసూరారెడ్డి: 94-95 సంవత్సరానికి యాక్చ్యువల్సే వస్తాయి. అట్లాగే పర్సెంటేజ్ కూడా చెప్పండి

శ్రీ వై. రామకృష్ణుడు: నేను కేలిక్యులేట్ చేసి చెబుతాను. ఐ యాం కమింగ్ టు ది పాయింట్. మీరు ఎందుకు తొందరపడుతున్నారు?

డా. యం . వి. మైసూరారెడ్డి: మీరు చెప్పే లెక్కలు రిఫర్ చేసుకోవాలి కదా.

శ్రీ వై. రామకృష్ణుడు: 1990-91లో 123.3 లక్షల టన్నులు, 1991-92 సంవత్సరంలో 170.05 లక్షల టన్నులు, 1992-93 సంవత్సరంలో 160.58 లక్షల టన్నులు, ఇవన్నీ యాక్చువల్స్‌లోకి వస్తాయి. నేను ఫిగర్స్‌లోకి పోవడం లేదు. గ్రోత్ రేట్ చెబుతున్నాను. మీ పీరియడ్‌లో యావరేజ్ యాన్యువల్ గ్రోత్ ఎట్లా వుంది, మా పీరియడ్‌లో యావరేజ్ యాన్యువల్ గ్రోత్ ఎట్లావుంది అనేది చెబుతున్నాను. వారి పీరియడ్‌లో 119.4 లక్షల టన్నులు కాగా, మా పీరియడ్‌లో 129.73 లక్షల టన్నులు అధ్యక్షా. అదే పర్సెంటేజ్ చూస్తే మీ పీరియడ్‌లో 1. 58 శాతం కాగా మా పీరియడ్‌లో 3. 28 శాతం వుంది అధ్యక్షా.

డా. యం . వి. మైసూరారెడ్డి: విజన్ 2020చూసుకోండి.

శ్రీ వై. రామకృష్ణుడు: నేను ఆల్‌రెడీ చెప్పాను. రిపిటీషన్ ఎందుకు? ఉదాహరణకు 1998-99లో ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ 149 లక్షల టన్నులు. ఆరోజు సీజనల్ కండిషన్స్ బాగున్నాయి కాబట్టి ప్రొడక్షన్ ఎక్కువ వుంది. తరువాత ఎలావుందో కూడా చెబుతాను. గ్రోత్ రేట్‌లో మీతో కంపేర్ చేస్తే హైయెస్ట్ గ్రోత్ రేట్స్ వున్నాయో, లేదో గమనించవలసిన అవసరం వుంది. ఆవిధంగా ఫుడ్ గ్రెయిన్స్ 1997-98 సంవత్సరంలో 132. 38 లక్షల టన్నులు, 1998-99 సంవత్సరంలో 149 లక్షల టన్నులు, 1999-2000 సంవత్సరంలో 136 లక్షల టన్నులు, 2000-2001 అడ్వాన్స్డ్ ఎస్టిమేట్స్ 140 లక్షల టన్నులు. యాక్చువల్‌గా 165 లక్షల టన్నులు టార్గెట్ . ఖరీఫ్ బాగుండి రబీ దెబ్బతినడంవల్ల గ్రోత్ తగ్గుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అంతే కాకుండా 1991 నుండి ఫుడ్ గ్రెయిన్స్‌ను మనం లక్షల టన్నులలో చూసినట్లయితే ఫస్ట్ హైయస్ట్ 1998-99లో 149 లక్షల టన్నులు. సెకండ్ హైయెస్ట్ 2000-2001 సంవత్సరంలో 140 లక్షల టన్స్ అడ్వాన్స్డ్ ఎస్టిమేట్స్. థర్డ్ హైయెస్ట్ 1999-2000 సంవత్సరంలో 136 లక్షల టన్నులు. 1996-97 సంవత్సరంలో 4వ హైయెస్ట్ 132. 38 లక్షల టన్నులు. 1991 నుండి యిప్పటివరకు చూసినట్లయితే ఫస్ట్ హైయెస్ట్ ప్రొడక్షన్ తెలుగుదేశం పీరియడ్‌లోనే వచ్చింది. రెండవ, మూడవ, నాల్గవ హైయెస్ట్ ప్రొడక్షన్ కూడా తెలుగుదేశం పీరియడ్‌లోనే వచ్చిందనే విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ వారు ఎక్కడున్నారు ఫుడ్ ప్రొడక్షన్‌లో?

( ఇంటరప్షన్ )

డా. యం . వి. మైసూరారెడ్డి: సూసైడ్స్ విషయం కూడా చెప్పండి. అప్పుడెన్ని వున్నాయి? ఇప్పుడెన్ని వున్నాయి?

శ్రీ వై. రామకృష్ణుడు: నేను ఫుడ్ గ్రెయిన్స్ విషయం చెబుతూ వుంటే, వారు సూసైడ్స్ అంటున్నారు. డెవలప్‌మెంట్ వల్ల యావరేజ్ రిటర్న్స్ ఎలా వస్తాయనేది చెబుతున్నాను. పారా మీటర్ పెట్టుకొని ఎలా ఎఛీవ్ చేయాలనేది చెబుతున్నాను. ఇదంతా నన్ను డీవియేట్ చేయడానికి తప్ప మరొకటి కాదు. సూయిసైడ్స్‌కు సంబంధించి అవి జరక్కుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అది సపరేట్ యిస్యూ.

డా. యం . వి. మైసూరారెడ్డి: విజన్ 2020లో గ్రోత్ రేట్ 6 శాతం పెట్టుకున్నారు. ఎగ్రికల్చర్‌కు సంబంధించి పవర్ ఇంజన్ తయారు చేస్తామన్నారు. ఎకనమిక్ సర్వే గవర్నమెంట్ యిచ్చింది. 1994-95 నుండి 2000-2001 సంవత్సరం వరకు కంపేర్ చేస్తే పర్సెంటేజ్ మా కాలంలో 1.58 శాతం అన్నారు. తెలుగుదేశం కాలంలో 3.8 శాతం అంటున్నారు. ఇవన్నీ కరణం గారి కాకుల లెక్కలు. నేను నమ్మడం లేదు. విజన్ 2020లో 6 శాతం గ్రోత్ రేట్ వుంటుందని, అగ్రికల్చర్ పవర్ యింజన్ తయారుచేస్తామని అన్నారు. వీరి హయాంలో సాధించిన 3.8 శాతం గ్రోత్ రేట్ నేషనల్ యావరేజ్ 6 శాతం కంటే తక్కువ. అలాంటప్పుడు ఎగ్రికల్చర్ పవర్ యింజన్ 2020 నాటికన్నా వస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మైసూరారెడ్డి గారు మాటిమాటికి అడ్డుతగులుతున్నారు. వారి మెంబర్స్ మాట్లాడినప్పుడు ' మీ ప్రభుత్వంలో ఏమీ జరగలేదు. మా ప్రభుత్వంలో డెవలప్‌మెంట్ బాగా వుంది ' అన్నారు. నేను మాట్లాడుతూ మా గవర్నమెంట్‌ను, వారి గవర్నమెంట్‌తో కంపేర్ చేసి చెబుతూ వుంటే వారేమో విజన్ 2020 చూడండి అంటున్నారు. విజన్ 2020 మీద వారికి నమ్మకం లేదంటున్నారు. కానీ విజన్ 2020 మీద మాకు బిలీఫ్ వుంది.

( ఇంటరప్షన్స్ )

డా. యం .వి. మైసూరారెడ్డి: విజన్ 2020లో ఒకటి, ఎకనమిక్ సర్వేలో ఒకటి చెబుతున్నారు. అన్నీ తప్పుడు లెక్కలు చెబుతున్నారు.

SRI Y. RAMAKRISHNUDU: Vision 2020 is guidance for the Government. That is what is called Vision development. ఏ ఫీల్డ్‌లో ఎంత డెవలప్‌మెంట్ జరగాలి? ఏసంవత్సరం ఎంత డెవలప్‌మెంట్ జరగాలి? ఐదు సంవత్సరాలకు ఎంత డెవలప్‌మెంట్ జరగాలి? అల్టిమేట్‌గా 2020 సంవత్సరం నాటికి ఎంత డెవలప్‌మెంట్ జరగాలి అనేది తీసుకోవడం జరిగింది. నేను డికేడల్ ఫిగర్స్ చెబుతున్నాను. డెవలప్‌మెంట్ ఇండికేటర్స్ గురించి ఇందాకే చెప్పడం జరిగింది. ఎందుకు ఎఛీవ్ చేయలేకపోయామంటే, కొన్ని సీజనల్ కండిషన్స్ బాగా లేకపోవడం వల్ల, కొన్ని యిబ్బందులు వుండడం వల్ల, అనుకున్న గ్రోత్ రేట్ సాధించలేకపోయాము. ఈ రోజు ప్లాన్ చేస్తున్నాము. ప్రత్యేకంగా టార్గెట్స్ యిచ్చి ఏవిధంగా ఈ బ్యాక్‌లాగ్ చేయాలనేది ఒకటి. ఈరోజు మనకు ఎంత బ్యాక్‌లాగ్ వుంది? ఉదాహరణకు 5.3 శాతం వరకు జియస్‌డిపి గ్రోత్ సంపాదించాము. విజన్ 2020లోకి పోతే 7.52 వరకుగ్రోత్ రేట్ రావాలి. అంటే కొంత గ్యాప్ వుంది. ఆ గ్యాప్‌ను ఎలా చేయాలనేదానికి స్పెషల్ ఇండికేటర్స్ పెట్టి , వివిధ డిపార్ట్‌మెంట్స్‌ను ఎలర్ట్ చేసి ఆ విధంగా గ్యాప్‌ను పూర్తి చేయడానికి ఒక కార్యక్రమం చేస్తున్నాము. ఇందాక నేను చెప్పాను. 23 సంవత్సరాల కాలం పాటు ఈ అభివృద్ధిని గురించి మీరు పట్టించుకోకుండా , ఎకనమిక్ డెవలమెంట్ గురించి పట్టించుకోకుండా వున్నారు. ఇంచుమించు 1956 నుండి 1980 వరకు ఎకనమిక్ గ్రోత్ ఎంత బ్యాడ్‌గా వుందంటే అంత బ్యాడ్‌గా వుంది. దాని ఎఫెక్ట్‌ను ఈనాడు పూడ్చుకోవడానికి క్రింద మీద పడుతున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

రా.7.00

Sir, poverty is a very big issue in the world, in our country and in our State. దీన్ని ఎరాడికేట్ చేయడం, రెడ్యూస్ చేయడం ఎలా అనేది ప్రధాన యిస్యూ. The Planning Commission Vice-Chairman, Sri K.C. Pant చాలా సుస్పష్టంగా స్టేట్‌మెంట్ యిచ్చారు. ఆస్టేట్‌మెంట్‌లో ' ఈనాడు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల పేదరికం తగ్గింది ' అనే విషయం చెప్పారు. కె. సి. పంత్ ఎవరో తమకు తెలుసు. ఈనాడు పార్లమెంటరీ డెమోక్రసీని మనం సంపాదించుకున్నాము. అదే విధంగా ఎకనమిక్‌డెమోక్రసీని కూడా సాధించవలసి వున్నది. ఈక్వాలిటీని కూడా సాధించాలి. గ్రామాలకు పట్టణాలకు తేడావుంది. సొసైటీలోని వివిధ రకాల వ్యక్తుల మధ్య తేడా వుంది. ఈ యినీక్వాలిటీస్ ఏవిధంగా పోవాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తూ, పేదరిక నిర్మూలన కోసం వివిధ కార్యక్రమాలను చేపడుతోంది. 1983లో మా పార్టీ ప్రభుత్వం వచ్చినప్పుడు మా స్లోగన్ తిండి, బట్ట, ఇల్లు . అందువల్ల ఆయొక్క తిండి, బట్ట, ఇల్లు కోసం కార్యక్రమాలను చేపట్టడం, ఆ విధంగా సంక్షేమ కార్యక్రమాలకు ఆనాడు ప్రాధాన్యత యివ్వడం, అంతేకాకుండా ఈనాడు సంక్షేమకార్యక్రమాలతో బాటుగా అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత యివ్వడం వల్ల గ్రామీణ వాతావరణంలో పేదరిక నిర్మూలన జరిగింది. పట్టణాలలో పేదలు నివశిస్తున్న ప్రదేశాల్లో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పెట్టుకున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు చాలా స్పష్టంగా కనబడుతోంది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఫస్ట్ డికేడ్ 1950 దశకంలో, 1970 దశకం వరకు కూడా పావర్టీ

గ్రోత్ రేట్ ఏమాత్రం తగ్గలేదు. పావర్టీ యథాతథంగా వుందనే విషయం అందరం గమనించవలసిన అవసరం వుందనిఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. స్టాటిస్టిక్స్‌కు తరువాత వస్తాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంవల్ల, పావర్టీ ఎంత ఫాస్ట్‌గా రెడ్యూస్ అయిందో తెలుసుకోవలసిన అవసరం వుంది. రాబోయే రోజుల్లో విజన్ 2020 వచ్చేవరకు ఈ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేయాలనే ఆలోచనతో చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ముందుకు పోతున్నది కనుకనే , కొన్ని విధానాలను అవలంబిస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు పూర్ ఎకనమిక్ కండిషన్స్, ఇల్లిటరసీ, లో యిన్‌కం, పూర్ హెల్త్ కండిషన్స్, అర్బన్ అండ్ రూరల్ పావర్టీ , సేవింగ్స్ కెపాసిటీ, పర్చేజింగ్ కెపాసిటీ, ఎంప్లాయ్‌మెంట్ ఆపర్ట్యూనిటీస్, క్వాలిటీ ఆఫ్ లైఫ్, వీటన్నింటి మీద రాష్ట్ర ప్రభుత్వం కాన్‌సెంట్రేట్ చేస్తోంది. ఎడ్యుకేషన్, హెల్త్, పర్ క్యాపిటా యిన్‌కం, పర్ క్యాపిటా ఎక్స్‌పెండిచర్, వీటన్నింటి మీద కాన్‌సెంట్రేట్ చేయడం జరుగుతుంది. వుయ్ హ్యావ్ ఐడెంటిఫైడ్ We have identified the reasons which cause poverty in the State. That is why, after identifying the reasons we are going to apply our minds. We are going to allocate funds for reducing poverty. అంతేకాకుండా, కాజెస్ ఐడెంటిఫై చేయడంతోబాటు , ఆయా ఏరియాస్‌లో డెవలప్‌మెంట్ ఎలా వుందనేది, అక్కడి ప్రజలకు సంబంధించి ఏ గ్రూప్స్‌లో ఎంత వుందనేది, డిస్పారిటీస్ ఎలా వచ్చాయనేది, వాటిని ఎలా సరి చేయగలమనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. పక్కా గృహనిర్మాణం కానీయండి, ప్రజల యిన్‌వాల్వ్‌మెంట్‌తో డ్వాక్రా గ్రూప్స్ ద్వారా కానీయండి, గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడం కోసం కావలసిన కార్యక్రమాలను చేయడం జరుగుతోంది. ఇందాక నేను చెప్పాను, మీ ప్రభుత్వంలో ఐఆర్‌డిపి పథకాలు చేపడితే 20 శాతం కూడా ప్రజలకు అందడంలేదని స్టేట్‌మెంట్ యిచ్చిన నాయకులు మీలో వున్నారు. ఈనాడు అలా కాకుండా బెటర్ టార్గెటింగ్ చేయడం వల్ల ఈనాడు పేదరిక నిర్మూలనకు కావలసిన విధానాలు, పథకాలు పెట్టడం ఒకవైపు, దాన్ని అమలుచేయడం మరొకవైపు చేయడంవల్ల , సత్ఫలితాలు వస్తున్నాయి. ప్రజలకు పూర్తిగా ఉపయోగపడుతున్నాయి. మీరు కూడా ' గరీబీ హటావో, 20 పాయింట్ ఫార్ములా ' అంటూ వెల్ఫేర్ స్కీమ్స్ పెట్టారు. మనం ఫస్ట్ త్రీ డికేడ్స్ చూసినట్లయితే పావర్టీ ఏవిధంగాను రెడ్యూస్ కాలేదనేది, గ్రోత్ లేదనేది చెబుతున్నాను. This is the statement given by the Vice-Chairman of the Planning Commission. బియ్యం, హౌసింగ్, క్లాత్, ఈ మూడు కార్యక్రమాలు పెట్టడం వల్ల క్వాలిటీ పెరిగిందనే విషయం కేంద్రం కూడా ఒప్పుకున్నదనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.ఈ పథకాల వల్ల పేదవారి స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరిగిందనేది కేంద్రం కూడా ఒప్పుకుంది. ఈ పథ కాల వల్ల వారి పర్ క్యాపిటా యిన్‌కం పెరిగిందనేది ఒప్పుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.అందువల్ల రాబోయే రోజుల్లో ఈయొక్క పావర్టీ రిడక్షన్ అండ్ ఎరాడికేషన్ కొరకు యింకా అనేక రకాల పథ కాలను చేపట్టబోతున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఒకసారి పావర్టీ ఇన్‌ది స్టేట్ చూస్తే స్టేట్ ఫిగర్ 1957-58లో మన రాష్ట్రంలో 151 లక్షల మంది పేదరికంలో మగ్గుతుండగా, 1983-84లో 164.58 లక్షలకు పెరిగారు. అంటే 13.58 లక్షలకు పెరిగారనే విషయం గమనించవలసిన అవసరం వుంది. అదే విధంగా . . . .

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి: పాపులేషన్ పెరగలేదా? నీకు కావలసిన చోట కావలసిన లెక్కలు చెబుతున్నావు. ఎవరు నీకు చెప్పింది? కొంచెం కాకపోతే కొంచెమైనా మర్యాద వుండాలి .అధ్యక్షా, కేవలం మోసం చేయడం కోసం ఫిగర్స్ చెబుతున్నారు. ఇదంతా ఏమిటి? 30 సంవత్సరాల్లో పాపులేషన్ పెరిగితే, పెరిగినపాపులేషన్‌లో కేవలం 13 లక్షలమంది పావర్టీకి సంబంధించిన పాపులేషన్ పెరుగుతే అదేదో కాంగ్రెస్ పార్టీ తప్పన్నట్లు మాట్లాడతారు. ప్రతి విషయం అట్లాగే వుంది. ఎక్కడ కావలసిన ఫిగర్స్ అక్కడ వాడుతున్నారు. కొన్ని చోట్ల ఫిగర్స్, కొన్ని చోట్ల పర్సెంటేజ్ వాడుతున్నాడీ పెద్దమనిషి. పేదవారికి కొంచెమైనా మంచి జరిగిందా లేదా అనేది చూడండి. ఎల్లకాలం మోసం చేయడం తప్ప మీకు మీ నాయకుడికి మరొక అలవాటు లేదు. అంత తొందర ఎందుకు? మీరు ఈల్డ్ అయ్యారు, వుండండి. వారు చెప్పేది ఎలా వుందంటే పర్ క్యాపిటా యిన్‌కం ఆంధ్రప్రదేశ్‌లో 1998-99లో 10.57 శాతానికి పెరిగింది. రైట్. అంతకుముందు సంవత్సరం మైనస్ 3.3 వుంది. కనుక మైనస్ 3.3 శాతం నుండి తీసుకుంటే

10.57 శాతం ఏమేరకు పెరుగుదల అనేది ఒకసారి ఆలోచన చేయండి. ఐదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుదల 15.9 శాతం అవుతే నేషనల్ యావరేజ్ 19. 7 శాతం .
రా. 7.10

ఫిగర్సు చెప్పేటప్పుడు కొంచెం అయినా ఆలోచించాలి . అంత అన్యాయంగా చెప్పవద్దు .

శ్రీ వై . రామకృష్ణుడు : పాపులేషన్ పెంచారు మీరు – అందువల్ల సమస్యలు దేశానికి వచ్చాయి . పాపులేషన్ పెంచకుండా వుంటె, ఈ సమస్యలు వచ్చేవి కాది .

డా .ఎం.వి . మైసూరారెడ్డి : రామారావుగారికి 12 మంది పుట్టారు ..

శ్రీ వై . రామకృష్ణుడు : పాపులేషన్ రేటు ఎవరి టైమ్‌లో పెరిగింది చెప్పాను . పాపులేష న్ పెంచారు, దానితో సమస్యలు పెంచారు – సమస్యలు పరిష్కరించలేదు . అందుచేత, బాక్‌లాగ్ అంతా మనమీద పడింది . ఒక్కొక్కటి సరిచేసుకుంటూ వస్తున్నాము . కొంత టైమ్ పడుతుంది . అందుచేత 2020 విజన్ పెట్టాము . కొత్తది ఏమీ లేదు . పర్సెంటేజి అడుగుతున్నాను . 1973 –74లో 48 .86 పర్సెంటు వుంటె కొత్త సెన్సెస్ ప్రకారం ప్రొవిజనల్ ఎస్టిమేటు వుంటె, 17 5 పర్సెంట వుంది . ఏవిధంగా చూసినా పాపులేషన్ మేము కాదు పెంచింది . పావర్టి పర్సన్స్ పెరుగుతున్నారు . పాపులేషన్ పెంచడం మీద తప్పు . Population is the mother of all the problems. దానిపై కాన్‌సెంట్రేషన్ చేయలేకపోయారు . ఫస్టు 50 – 60 – 70 – 80 – నాలుగు డికేడ్స్ వేస్టుచేయడం వల్ల గ్రోత్‌రేటు పెరిగింది . జపాన్, అమెరికా, జర్మని, ఏ అభివృద్ధి చెందిన కంట్రిని చూసినా, వారి పాపులేషన్‌ను కంట్రోలు చేసుకోగలిగారు కాబట్టే వారు ఇష్యూస్‌ను సాల్వు అవుట్ చేసి వారు డెవలప్ అయ్యారు . పూపులేషన్ కంట్రోలు చేసుకోలేక పోయాము కాబట్టి, ఇబ్బంధి పడుతున్నాము . దానికి కారణం మీరు అనిచెపుతున్నాను .

డా . ఎం .వి . మైసూరారెడ్డి : మేడమ్ స్పీకరుగారు, నాకు మాత్రం ఇద్దరు కొడుకులున్నారు . వారికి అయితే, తెలుగుదేశం పార్టీ నాయకులు, రామారావుగారికి 12 మంది వున్నారు . ఒకరు తగ్గడం వల్ల చంద్రబాబునాయుడుగారికి ముఖ్యమంత్రి పదవి దక్కింది . లేకుంటె, దక్కేది కాదు .

SRI Y.RAMAKRISHNUDU: It is nothing but a team work under the guidance of the Chief Minister. We have no aspirations. కాని మైసూరారెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు సీటు ఎప్పు డు ఖాళీ చేస్తారని చూస్తున్నారు . మీ ఛాంబరులోనే యుద్ధాలు అయ్యాయి . దానిని సెటిల్‌రైట్ చేయలేకపోయారు . It all shows that. Why should we bother about all those things? మీరు ఎట్లా వున్నార, మేము ఎట్లా వున్నారు? మాకు ఎక్కడా డిస్‌ప్యూట్స్ లేవు . వేరే కోరికలు గాని లేవు . We are all working under the leadership of Sri Chandrababu Naidu. That is very clear. We do not aspire for anything. This is more than sufficient. We have no other aspirations like you. పాపులేషన్ – బిపిఎల్ చూస్తే, మిగతా రాష్ట్రాలతో చూస్తే, గుజరాత్‌లో 24 12 వుంది . ఇది 1997 ఫిగర్సు . మిగతా స్టేట్సు 2000 – 2001 లో రాష్ట్రాల వారిగా ఎస్టిమేటు చేసిన ఫిగర్సు చూస్తే, గుజరాత్‌లో 24 . 21 , మహరాష్ట్రలో 36 .8, తమిళనాడులో 35 . 0 , కర్ణాటకలో 33 .1, వెస్టుబెంగాల్‌లో 35 .6, రాజస్తాన్‌ది లేదు . ఉత్తరప్రదేశ్‌లో 40 . 85 పంజాబ్‌లో 11..7 ఆంధ్రప్రదేశ్‌లో 22 . 19 వుంది . బీహార్‌లో 54 . 1 , ఒరిస్సాలో 43 .8, కేరళలో 25 . 4 , మధ్యప్రదేశ్‌లో 42 . 5 వుంది . పేదరిక నిర్మూళన ఎక్కడ జరిగింది అంటె పంజాబులో 11 . 77 వుంది . సెకండుప్లేసులో ఆం . ప్ర . 22 . 19 వుంది . దీనిని గమనించాలి . ఇప్పుడు మళ్లీ 1991 సెన్సెస్‌లో వచ్చిన 17

పర్సెంటుకు రావడం జరిగింది . ఆ విషయం కూడా గమనించాలి . ఇప్పటికి కుడా గవర్నమెంటు ఆఫ్ ఇండియా తో పోరాడుతున్నాము . ఒకవైపు పావర్టీ తగ్గించాము అనే ఘనత తీసుకువస్తున్నాము . మేము తీసుకువచ్చిన స్కీమ్సు వల్ల తగ్గింది . ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటె, పావర్టి తగ్గిన మాట వాస్తవం . ఈనాడు జరుగుతున్న మన ఎలొకెషన్స్‌లో డెవల్యుషన్స్ – కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చేది రావడం లేదు . వన్ ఆఫ్‌ది క్రైటేరియ. దీనివల్ల నష్టపోతున్నాము ఒకవైపు . పావర్టి ఎరాడికేట్ చేస్తున్నాము – రెడ్యూస్ చేస్తున్నప్పటికి కూడా రైసులో డెవల్యుషన్ వుంది . క్రైటేరియా తీసుకోవడం వల్ల మనకు గ్రాంట్సు తక్కువ అవుతుంది . అందుచేత, కేంద్రప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది . గ్రాంట్సు తగ్గించారు . అనేకమైన కమిట్‌మెంట్సు, స్కీమ్సు వున్నాయి . అందుచేత పాపులేషన్ క్రైటేరియా, పావర్టి క్రైటేరియా, మిగతా క్రైటేరియా తీసుకున్న ప్పుడు పాపులేషన్ క్రైటేరియాలో 1971 లో మరొకవిధంగా, కాంపెన్‌సేట్‌చేయడం, పావర్టి తగ్గిందని గ్రాంట్సు తగ్గించారు . ఇంతకు ముందు ఇచ్చే గ్రాంట్సు ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాము . అందుచేత, పావర్టి రిడక్షన్ ను డెవల్యుషన్‌కు లింకప్ చేయవద్దని కోరాము . వెల్ఫేర్ స్కీమ్సుకు సంబంధించి ఎలొకేషన్స్ చూడండి . రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ స్కీమ్సుకు ప్రాధాన్యత ఇస్తున్నది . కొత్త స్కీమ్సు పెట్టాము . ఆరోజు పెట్టిన స్కీము తిండి, బట్ట, ఇళ్ల కాకుండా ఈరోజు ఆదరణ స్కీమ్సు రోహిణి ఇటువంటి పథకాలు పెట్టాము .

(అంతరాయము )

మీరు వినరు . ఇంత ఖర్చు చేశామంటె వినరు . ఇంత రిజల్టు సాధించామంటె వినరు . ఇంకేమి వింటారు . ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి వెళ్లడానికి కాదు . ప్రజలు కంపేర్ చేసుకుంటారు . ఏ ప్రభుత్వం ఏ విధంగా చక్కగా పనిచేస్తుందో తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది – నాగేంద్రగారు ........

శ్రీ డి . నాగేందర్ః స్పీకరుగారూ, బి సి . మినిష్టరుగారిని తన గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండి? లాస్టు టైమ్ బడ్జెట్‌లో 45 కోట్లు వుంటె, 65 కోట్లు అడుగుతున్నారు . మీరు బిసి ల గురించి చెప్పండి? నాన్ ప్లాన్‌లో 10 కోట్లు అది కూడా ఆదరణకు ఇచ్చారు . అవాస్థవాలు చెప్పుతున్నారు . బడ్జెటలో ఫిగర్సు ఇస్తారు కాని రిలీజ్ కావడం లేదు చూడండి?

రా.7.20

శ్రీ వై . రామకృష్ణుడు : నాగేందర్‌గారు ఓపికగా బుక్స్ చదువుకొని వచ్చి వుంటె చెప్పాల్సిన అవసరం లేదు . దాంట్లో వున్న ఫిగర్సు చెపుతున్నాను .

(అంతరాయం )

సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వల్ఫేర్, బ్యాకువార్డు క్లాసెస్, మైనారిటి వెల్ఫేర్, డిజేబుల్డు, వుమెన్ అండ్ ఛైల్డు వెల్ఫేర్ టోటల్‌గా చూస్తే, 1999 – 2000 బడ్జెట్‌లో 1050 కోట్లు ఖర్చు చేశారు . 2000 – 2001 రివైజ్డు ఎస్టిమేట్స్ చూస్తే, ప్లాన్డు – నాన్‌ప్లాన్డులో రు . 1192 .92 కోట్లు వరకు కూడా ఖర్చు పెడుతున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . గత సంవత్సరం 1052 అయితే ఈ సంవత్సరం 1192 కోట్లు ఖర్చు చేస్తున్నాము . రాబోయే సంవత్సరానికి 1580 .86 కోట్లు కూడా ఈ బడ్జెట్‌లో పెట్టాము . ఇవి బడ్జెట్‌లో పెట్టిన ఎలొకేషన్స్ . మనం చేసినటువంటి ఈ ప్రయత్నానికి పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నడుపుతున్న ఈ రాష్ట్రప్రభుత్వ అనుకున్న డిఎఫ్ఐడి తరఫున 1600 కోట్లు ఆరు జిల్లాలలో ఎక్కడ అయితే పేదరికం వుందో, ఇంకా వెనుకబడిన జిల్లాలు వున్నాయో అక్కడ ఖర్చుచేయడం జరుగుతున్నది . అర్బన్ ఏరియాస్‌లో, స్లమ్ ఏరియాస్‌లో డిఫ్ఐడి ప్రొగ్రామ్ ద్వారా డెవలప్‌మెంటు చేయడానికి దాదాపు

1600 కోట్లు రూపాయలవరకు కూడా ఈ ప్రోగ్రామ్ కింద రాబోతుంది. ఈనాడు పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ పెట్టాము. ఆ విధమైన కార్యక్రమం చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్దుష్టమైన ఒక ప్రణాళికను తయారు చేసుకుంది. దాని ప్రకారం మనం ఇక్కడ రెవిన్యూస్‌గాని, ఎక్సుటర్నల్ ఏజెన్సిస్ నురచి వచ్చేది గాని ఖర్చు చేస్తే పేదరికాన్ని కొంతవరకు తగ్గించగలిగాము. ఇంకా భవిష్యత్తులో ఎక్కువ భాగం తగ్గించుకోవడానికి అవకాశం వుంది. విజన్ 2020 సంవత్సరం వచ్చేసరికి టోటల్‌గా పేదరికాన్ని నిర్మూలించడానికి అవకాశం వుంటుంది. వీకర్ సెక్షన్స్ కార్యక్రమాలలో కూడా బెట్టర్ కాంట్రాక్టింగు చేయాలని ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నది. సర్వే కంప్యూటరైజేషన్ చేసి, ఎక్కడెక్కడ అయితే పేదరికంతో వున్నారో, వారిని ఐడెంటిఫై చేరిడం జరుగుతుంది. ఫర్‌దర్‌గా ఈనాడు క్రాస్ చెక్ కూడా చేస్తున్నాము. ఇంకా మిగిలిని వారు వుంటె వారికి కూడా ఐడెంటిఫై చేస్తున్నాము. భవిష్యత్తులో ఇంకా ఎంతవరకు ఇవ్వాలో సైంటిఫిక్‌గా స్టడి చేసి ఇస్తున్నాము. గౌరవసభ్యులు వారి సమక్షంలో సెలెక్టు చేసే విధంగా – ఎక్కడా మిస్‌యూజ్ కాకుండా వెల్ఫేర్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీపం పథకం కింద 15 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాము. 10 లక్షలు కనెక్షన్లు గ్రామీణ ప్రాంతంలో, 5 లక్షల కనెక్షన్లు పట్టణ ప్రాంతాలలో ఇచ్చాము. ఈనాడు అన్ని గ్రామాలలో పేదకుటుంబాలలో ఎవరికి అయితే గ్యాస్ పేరు కూడా తెలియని ప్రజలకు గ్యాస్ ఇవ్వడం జరిగింది. దాని వల్ల ఎంతో మంది లబ్దిపొందారు. రాష్ట్రంలో రైసు స్కీము తెలుగుదేశం హయాంలో, 1995 – 96లో గాని, అంతకు ముందు తెలుగుదేశం – ఎన్‌టి. రామారావుగారి హయాంలో చేపట్టడం జరిగింది. ఆ విధంగా ఖర్చు చూస్తే, 1994 – 95 సంవత్సరంలో ఆనాడు 751 కోట్లు ఖర్చు చేస్తే, 1995 – 96 లో రు. 1,124 కోట్ల వరకు పెంచడం జరిగింది. ఆ విధంగా రైసు సప్లయి అంతా ప్రభుత్వం యొక్క బాధ్యతగా తీసుకుని 5 సంవత్సలలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో చూస్తే, ప్రత్యేకంగా రైసు మీద ఈ సబ్సిడి కింద 5,643 . 72 కోట్లు ఖర్చు చేసిన వాస్తవన్ని ఈ సందర్బ ంగా మనవి చేస్తున్నాను. అన్ ఎంప్లాయిమెంటులో మహిళల డ్వాక్రా పథకం చూస్తే, యువతకు సిఎంఇవై పథకంలో అ నేక పథకాలు క్రింద పావర్టి ఎరాడికేషన్ క్రింద ఎప్పటికప్పుడు సజెషన్స్ ఇచ్చి ఇంప్లిమెంటు చేయాలనే ఉద్దేశ్యంతో ఈనాడు రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తుందనే విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది. ఒకవైపు బలహీనవర్గాలకు వెల్ఫేర్ పథకాలు చేపట్టడమే కాకుండా పాలసి విధానంలో భాగస్వామ్యం వుండేవిధంగా, పాలసి సలహా సంప్రదింపులు ఇవ్వడం గాని జరుగుతుంది. పాలసి చెక్ చేయడానికి అక్కడ జన్మభూమి కార్యక్రమాలలో గౌరసభ్యులను పెట్టి ప్రజలు ఉపయోగించుకునే విధానంగా అవలంభిస్తున్న విషయం వాస్తవింగా ఈ సందర్బ ంగా మనవిచేస్తున్నాని. అందుచేత, మనకు కావలసిన విధానాలు, కార్యక్రమాలు చేస్తున్నాము. ఆ విధంగా కొంతవరకు ఇవి ఎచివ్ చేయడం జరిగింది. ఇంకా ఎచివ్ చేయాల్సిన అవసర చాలా వుంది. దానికి ఈనాడు పథకాలను తయారు చేయడానికి కావలసిన రిసోర్సెస్ రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. అయినా కొంత ఇబ్బంధి వుంది. వున్న రిసోర్సెస్ సరిపోవడం లేదు. ఎక్సుటర్నల్ ఏజెన్సిస్ నుంచి గ్రాంట్సు వచ్చే సందర్బాలున్నాయి. మన పర్‌ఫార్మెన్సు రెవిన్యూస్ గాని ఇవన్ని చేస్తున్నాము అనే ఉద్దేశ్యంతో వున్నాం. ఇందాక డిఫ్‌ఐడి ముందుకు వచ్చింది. పేదరిక నిర్మూలన పథకానికి రు. 1600 కోట్లు ఎక్సుటర్నల్ ఏజెన్సిస్ ద్వారా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని గౌంవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఆవిధంగా ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజిని గ్రామీణ ప్రాంతంలో అనేకరకాలుగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. ఒకటి – గవర్నమెంటు చేస్తున్న పాలసీలను క మ్యునికేట్ చేయడమే కాకుండా, ప్రజల ఉద్దేశ్యాలను కూడా గవర్నమెంటు తెలియచేయడమేకాకుండా, వారి ప్రొడక్టివిటి పెరగడానికి మాడరన్ టెక్నాలజి ఉపయోగపడుతుందని గౌరవసభ్యులకు తెలియచేసున్నాను. ఆ విధంగా చేసినటువంటి కార్యక్రమాలు ఈనాడు మనకు డెమాక్రసిలో సాధించలేని ప్రధానమైన ధ్యేయం ఈ రాష్ట్రప్రభుత్వం వాడుకోవడం జరిగిందిని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతంలో కార్మికుల వేతనాలు చూస్తే, 1995 – 96లో మైనస్ 1 . 73 వుంటె, 2000లో ప్లస్ 4 .3 కి పెరిగింది. 1995 – 96లో 0 . 72 ప్లస్ వుంటె, 1999– 2000లో ఎకనమిక్ సర్వే ఆఫ్ ఇండియా, 2000 – 2001 ఇది వచ్చినప్పటికి ప్లస్ 1 . 15 వుంది. స్కిల్డు లేబరు, అన్‌స్కిల్డు లేబరు గ్రామీణ ప్రాంతంలో , వ్యవసాయం మీద ఆధారపడిన ఎవరు అయితే

అన్స్కిల్డు లేబరు వున్నారో వారి ఛార్జెస్ చూస్తే, ఇండియాలో ప్లస్ 1 . 15 వుంటె , మన రాష్ట్రంలో 4 . 13కి పెరిగింది . పెరిగిందా లేదాయనే విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది . ఈ ఛార్జెస్ పెరగడం వల్ల పర్చేజింగు పవర్ పేదకుటుంబాలకు పెరుగుతుంది . సేవింగ్సు కూడా పెరుగుతాయి . ఇన్వెస్టుమెంటు వల్ల వారి స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరుగుతుంది . వేరే వాటిలో ఇన్వెస్టుమెంటు చేయడానికి ఉపయోగపడుతుంది .

ఆయనకు (ముఖ్యమంత్రిగారికి ) అన్ని తెలుసు కాబట్టి, సాటిస్పై అయి వెళ్లిపోయారు . మీకు తెలియదు కాబట్టి కూర్చున్నారు . ఆ విధంగా ఆల్ఇండియాతో పోల్చితే మనది ఎక్కువగా వుంది . గ్రాస్ ఫిక్సుడు ఇన్కం ఫార్మేషన్ అవి అని ఫిగర్సు కూడా వున్నాయి . హెల్తు గురించి చూస్తే – ఈ గవర్నమెంటు హెచ్ఆర్డికి సంబంధించింది మరియు ఎడ్యుకేషన్ – రెండూ ప్రధానమైన విషయాలు . ఒకవైపు డెవలప్మెంటు కోసం అలా జరగాలని, మరొక వైపు స్కిల్ పర్సన్స్ పైకి రావాలి అన్నప్పుడు ప్రజలందరూ కూడా సిక్నెస్తో వుండకూడదు . హెల్తు ఇన్ఫ్రాస్ట్రక్చర్ వుండాలి . హెల్తు మిగతా టార్గెట్ ముఖ్యం . దీనికి సంబంధించినంతవరకు దానిపై వరల్డు బ్యాంకు 608 కోట్లు ఇవ్వడం జరుగుతున్నది . దానితో ఒక ప్రధానమైన ప్రాజెక్టు చేసి, హాస్పిటల్స్ అన్ని కూడా చేపట్టడం జరిగింది . . హాస్పిటల్స్ అన్ని కూడా కన్స్ట్రక్షన్లో వున్నాయి . కొన్ని హాస్పిటల్స్ పూర్తి కావడం జరిగింది . డిసీజెస్ – కమ్యునల్ డిసిజెస్గాని, వేరే రకమైన డిసిజెస్ గాని, వాటికి సంబంధించి ఫెసిలిటిస్ కల్పించాలంటె, హాస్పిటల్స్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచాలనే ఆలోచనవుంది . ఆ విధంగా పెంచుకుంటూ, వస్తున్నాము . కొంత రిజల్టు కనిపిస్తున్నది . ప్రోగ్రామ్ ఆఫీసర్– యునిసెఫ్ కు సంబంధించిన ఒక సీనియర్ ఆఫీసర్ అతను చెప్పిన విషయం చూస్తే, A.P. is far ahead of other areas. In areas of disase elimination Andhra Pradesh is far ahead. Not a single case of polio has been reported. Breast feeding is followed which is a healthy tradition. In education enrolment is givern top-priority. But retention is a problem. As regards farming, the State achieved the fixed target. ఇది, ఇండియన్ ఎక్స్ప్రెస్లో 12, 14 తారీఖులో వచ్చింది . హెల్తుకు సంబంధించి ఈ స్టేటు గవర్నమెంటు ఏ విధంగా ముందుకు వెళ్తున్నారని, ఏ విధంగా కమ్యూనల్ డిసిజెస్కు వారు ఫెసిలిటిస్ ప్రొవైడ్ చేస్తున్నారనేదాని మీద చెప్పడం జరిగింది .
రా.7.30

ఈనాడు సమాజంలో ఉన్న అతి ప్రధాన విభాగం హెల్త్ . ఈ డిపార్టుమెంట్ను ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. ఎడ్యుకేషన్కు సంబంధించినంతవరకు సాధించాం కాని హెల్త్ విషయంలో అభివృదిని సాధించవలసిన బాధ్యత, అవసరం ఉంది అని ఈ ప్రభుత్వం గమనించింది కాబట్టే హెల్త్ సిస్టమ్ను డెవలప్ చేస్తున్నాం . అంచేత దాంట్లో బేసిక్ ఫెసిలిటీస్ను ప్రొవైడ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే కమిటీలను వేసిన సంగతి మీ అందరికీ తెలుసు. హెల్త్ డిపార్టుమెంట్ యొక్క అలొకేషన్స్ చూసినట్లయితే, మెడికల్ అండ్ హెల్త్, ప్రైమరీ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, మెడికల్ ఎడ్యుకేషన్లకు సంబంధించి 1999–2000 సం .లో 10165 కోట్ల రూ.లు ఖర్చు పెడితే, 2000–01 సంవత్సరంలో 1295 కోట్ల 25 లక్షల రూ.ల వరకు అవుతున్నది అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అంటే 13 శాతం ఇన్క్రీజ్ చేయడం జరిగింది .రాబోయే సంవత్సరం అంటే రేపు రాబోయే కొత్త బడ్జెట్లో 1475 కోట్ల రూ.ల పై చిలుకు హెల్త్ డిపార్టుమెంట్కు కేటాయించడం జరిగింది.

ఇందాకే అగ్రికల్చర్ గురించి చాల విషయాలు చెప్పడం జరిగింది. కాబట్టి మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు అగ్రికల్చర్ చాల ముఖ్యమైనది. మనకు ఉన్న అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ మరియు ఇండస్ట్రీ సెక్టార్స్ చూసినట్లయితే, ఇందాకే గౌ. సభ్యులెవరో చెప్పారు అగ్రికల్చర్ యొక్క కాంట్రిబ్యూషన్ తగ్గుతున్నది. The industrial sector contribution to the G.S.D.P., is coming down, whereas the contribution of service sector to the G.S.D.P., is going up. That

is a fact. 1986-87 తరువాత ఈ సినారియే ఏర్పడింది. అంతకుముందు వరకు ఆంధ్రప్రదేశ్‌లో అగ్రికల్చర్ మొదటి స్థానంలోనూ, సర్వీసు సెక్టార్ రెండవ స్థానంలోనూ, ఇండస్ట్రీ సెక్టార్ మూడవ స్థానంలో ఉండేది . అయితే 1986-87 తరువాత సర్వీసు సెక్టార్ మొదటి స్థానంలోనూ, అగ్రికల్చర్ రెండవ స్థానంలోనూ, ఇండస్ట్రీ మూడవ స్థానంలోను ఉంది. అంచేత ఈ మూడు సెక్టార్స్ యొక్క ఇంప్రూవ్‌మెంట్ ఎక్కడా తగ్గలేదు అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఫుడ్ ప్రొడక్షన్ గురించి ఇందాకే చెప్పాను. ఎక్కడా తగ్గలేదు. అయితే పర్సెంటేజ్ చూసినట్లయితే, అగ్రికల్చర్ రెండవ స్థానంలోకి వస్తుంది. అది ఆంధ్రలోనే కాదు, ఇండియా అంతటా ఉన్న సిట్యూయేషన్ . అదే విధంగా ఒకప్పుడు సర్వీసు సెక్టార్ కాంట్రిబ్యూషన్ 40 శాతం ఉంటే, ఈ రోజున అది 52 శాతానికి పెరిగింది. ఆ తరువాత మిగిలిన రెండు సెక్టార్స్ యొక్క జిఎస్‌డిపి తగ్గిన మాట వాస్తవమే. అంచేత అగ్రికల్చర్‌ను ఇంకా డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. అంచేత 2005 సంవత్సరం నాటికి 15 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అదే విధంగా బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. మనకు అలోకేట్ చేయబడిన 900 టి.ఎం.సి.ల నీటిని పూర్తిగా యుటిలైజ్ చేసుకోవడానికి గాను దాదాపు 45 వేల కోట్ల రూ.లు ఖర్చు అవుతుంది . దాంట్లో 5 వేల కోట్ల రూ.ల వరకు వివిధ ఏజెన్సీల నుండి మొబిలైజ్ చేసి ఇరిగేషన్ స్కీమ్స్‌ను చేపట్టాలనుకొంటున్నాము అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అదే విధంగా మన రాష్ట్రంలో 10222 వాటర్ యూజర్స్ సంఘాల్ని పెట్టడం ద్వారా వాళ్ల యొక్క కెనాల్స్‌ను వాళ్లే డెవలప్ చేసుకొనే విధంగా అధికారాల్ని ఇవ్వడం జరిగింది. కొన్ని సిస్టమ్స్‌ను డెవలప్ చేయడం కోసం వాళ్ల యొక్క సోర్సెసెస్ మీద వాళ్లకే అథారిటీ కల్పించడం జరిగింది. ఈనాడు వారు చేసిన కృషి ఫలితంగా అగ్రికల్చర్ ప్రొడక్షన్ పెరిగింది. అది వాస్తవం . టెయిల్ ఎండ్ ఏరియాలకు కూడ ఈనాడు నీరు పారుతున్న మాట వాస్తవం అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అంచేత బ్యాక్‌వర్డ్ ఏరియాస్ డెవలప్‌మెంట్ కోసం ఈ రోజన ఇండికేటర్స్ తయారుచేస్తున్నాం . బ్యాక్‌వర్డ్ ఏరియాలను అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. రీజనల్ బాడీస్ పెట్టలేదని గత శాసనసభ సమావేశాల్లో చెప్పడం జరిగింది. రీజనల్ బాడీస్ వేయవలసిన అవసరం లేదు. కాకపోతే ఏ రీజియన్‌లో ఉన్నప్పటికీ, బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను డెవలప్ చేయడానికి ఒక క్రైటీ రియా తయారుచేయాలి . ఆ క్రై రియా ఏ విధంగా ఉండాలి, దానిని తయారుచేసే ముందు అపోజిషన్ లీడర్స్ ముందు పెట్టి అవసరమయితే ఒకటి, రెండు మీటింగ్స్ కూడ పెట్టుకొని అందులో మాట్లాడి, ఆ క్రైటేరియా తయారుచేయడం జరుగుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొంటూ జిఎస్‌డిపి ని ఆ క్రైటీ రియాలో ఫిక్స్ చేసుకొంటూ ఏ స్కీమ్‌ను ఏ విధంగా బ్యాలన్స్ చేసుకొంటూ డెవలప్ చేయాలి, రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయాన్ని గమనించడం జరుగుతుంది. దానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉంది అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అంచేత అగ్రికల్చర్‌లో ప్రొడక్టివిటీ పెంచకోవడానికి, అదే విధంగా కాస్ట్ తగ్గించుకోవడానికి, ఎక్స్‌టెన్షన్ సర్వీసు పెంచడానికి , మార్కెటింగ్ ఫెసిలిటీస్ పెంచడానికి, కావలసిన గ్రోత్ సాధించడానికి క్వాలిటీ కంట్రోల్ ఎన్స్యూర్ చేసుకోవడానికి పథకాల్ని అగ్రికల్చర్ పాలసీలో ఆలోచించడం జరిగిందని అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఇక ఇండస్ట్రీయల్ ప్రొడక్షన్ చూసినట్లయితే, ఈ సంవత్సరం 2.7 శాతం వరకు ఉంది. గత సంవత్సరం కంటె కూడ తక్కువుగా ఉంది అని ఇందాకే చెప్పాను. ఇక్కడే కాదు మొత్తం ఇండియాలోని మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌లోనే స్లంప్ రావడం జరిగింది. మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ అంత ఎఫెక్టివ్‌గా లేదు. అంచేత దాని గురించి ఇండస్ట్రీ మినిస్టర్‌తో ఒక కమిటీని వేయడం

జరిగింది. అంచేత ఎప్పటికప్పుడు మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ యూనిట్స్ యొక్క పనితీరును ఈ కమిటీ రెవ్యూ చేసి ప్రొడక్షన్ పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఇప్పటికే ప్రభుత్వం చేసింది. అంచేత యుటిలిటీ ఎక్కువుగా సాధించడం, ఎక్స్‌పోర్టు చేయడానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడంలోనూ గాని అగ్రికల్చర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం . ఆ విధంగా చూసినట్లయితే, అగ్రికల్చర్, హార్టికల్చర్, యనిమల్ హజ్బెండరీ, ఫిషరీస్, ఫారెస్ట్స్, కోఆపరేషన్, పంచాయితీరాజ్ వంటి డిపార్టుమెంట్లకు బడ్జెట్ అలొకేషన్ గురించి స్పెషల్ కేర్ తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి, స్ట్రీమ్‌లైన్ చేయడం వల్ల రూరల్ ఎకానమి పెరుగుతుంది . రూరల్ ఎకానమి పెరిగినపుడే మనకు కావలసిన రిజల్ట్స్ అచీవ్ అవుతామని అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ సెక్టార్స్ క్రింద 1999-2000 సం .లో మనం 2017 కోట్ల రూ.లు ఖర్చు పెడితే, 2000-01 సంవత్సరంలో 2874 కోట్ల రూ.ల పై చిలుకు ఖర్చు పెట్టడం జరిగింది. రాబోయే బడ్జెట్‌లో 3246 కోట్ల రూ.లు పై చిలుకు పెట్టుకోవడం జరిగింది. అంచేత గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం సుమారు 12.9 శాతం అధికం చేసి పెట్టుకోవడం జరిగింది. ప్రత్యేకంగా ఇరిగేషన్ రంగానికి వస్తే, 1999-2000 సంవత్సరంలో 2402 కోట్ల రూ.ల పై చిలుకు ఖర్చు పెడితే, ఈ సంవత్సరం 3028 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం . రాబోయే బడ్జెట్‌లో 3294 కోట్ల రూ.ల పై చిలుకు పెట్టాం అంటే 9 శాతం వరకు బడ్జెట్ అలొకేషన్ పెంచడం జరిగింది. ఆ విధంగా ఒకవైపు బడ్జెట్ అలొకేషన్ పెంచుకొంటూ, మరోవైపు ఖర్చు పెట్టిన ప్రతి రూపాయికి రిటర్న్ రావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ రోజున ఇండికేటర్స్ పెడుతున్నది. ఏ డిపార్టుమెంట్‌కు ఎంత అలొకేట్ చేశాం, అలొకేట్ చేసిన దానిని ఏ విధంగా ఖర్చు పెడుతున్నదీ , ఏ విధంగా రిటర్న్ రావాలనే విధానాన్ని ప్రవేశపెడుతున్నాం అని గౌ.సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మనకు ఉన్నటువంటి గోదావరి, కృష్ణా అలాగే మిగతా నదుల నుండి వచ్చే నీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే దాని గురించి ఈనాడు ప్రోగ్రామ్ తయారుచేయడమే కాకుండా, ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్సును ఇంప్లిమెంట్ చేస్తున్నాం . వాటిని కంప్లీట్ చేయడం జరుగుతుంది. కొత్త ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు చేపట్టేందుకు గాను గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని ఒకదానిని పెట్టడం జరిగింది. ఆ కమిటీ ఒక్కొక్క ప్రాజెక్టును క్లియర్ చేస్తున్నది. ఇప్పటికే రెండు, మూడు ప్రాజెక్టులను క్లియర్ చేయడం జరిగింది. మిగతా వాటిని కూడ త్వరలోనే క్లియర్ చేయడం జరుగుతుంది. అంచేత మన దగ్గర రిసోర్సెస్ లేకపోతే వాటిని ఎట్లా సాధించాలే అనే ఆలోచనతో ప్రభుత్వం ప్రణాళికలు తయారుచేస్తున్నది. అలాగే నీరు-మీరు కార్యక్రమం వల్ల లాభం లేదని చెప్పారు. ఆల్‌రెడీ దీని గురించి మనం డిస్కస్ చేసుకోవడం జరిగింది . వాళ్ల అభిప్రాయం వాళ్లు చెప్పారు, మా అభిప్రాయాన్ని మేము చెప్పాం దాని వల్ల రిజల్టు ఉందని. దాని వల్ల గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగింది. దాని వల్ల ఒక ఇంచి నీరు పెరిగితే, అది రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. మా జిల్లాలో స్టడీ చేశాం అధ్యక్షా . ఈ నీరు మీరు కార్యక్రమం చేపట్టినందువల్ల గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగినందువల్ల అదనంగా 25 వేల ఎకరాలను సాగు చేయడానికి అవకాశం వచ్చింది. దానిని గమనించవలసిందిగా కోరుతున్నాను.

రా.7.40

ఇది మా జిల్లాకు సంబంధించిన విషయం . ఆ విధంగా మాట్లాడితే ఆలోచించుకోవాలి. మీకు ఇష్టం వున్నా లేకపోయినా this is a good scheme which is accepted by the public and the farmers.

అధ్యక్షా, ఐ.టి గురించి సురేష్ రెడ్డి గారు చెప్పారు. నేను ఇది పాసింగ్ రెఫరెన్స్‌లో చెప్పాను. నైన్టీస్‌లో నెగ్లెక్ట్ చేశాము. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాక ఐటి ఇంపార్టెన్స్ గ్రహించాక దాని మీద ప్రత్యేకంగా కాన్సెన్‌ట్రేషన్ పెట్టడం వల్ల ,దాని ఉపయోగాలు గురించి అంతకు ముందు చెప్పాను. ప్రొడక్టివిటీ పెరుగుతుంది . కమ్యూనికేషన్ ఈజీ అవుతుంది. ప్రజలకు మనం చెప్పుకోవలసి వుంది . ఆ విధంగా ఏర్పాటు చేస్తే అన్నీ వివరంగా చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో కన్‌వర్జెన్స్ పెడుతున్నాము. ప్రతి 300-350 ఫ్యామిలీస్‌కి ఒక కన్‌వర్జెన్స్ కార్యక్రమం అవసరం అని పెట్టి మానిటర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . అందుచేత కమ్యూనికేషన్ రిసీవ్ చేసుకోవడానికి , పంపించడానికి, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌కి ఇది బాగా ఉపయోగపడుతుంది. ఆ విధంగా పేదరిక నిర్మూలన, లిట్రసీ ఇంప్రూవ్‌మెంట్‌కి ఉపయోగపడుతుంది. 1991-92 లో చూస్తే 7

యూనిట్స్ వచ్చాయి. ఆ 7 యూనిట్స్ కాస్ట్ ఒక కోటి రూపాయలు. 1992-93 లో 8 యూనిట్స్ వచ్చాయి. దానికి రూ. 17.61 కోట్లు. 1993-94 లో 9 యూనిట్స్, దానికి 37.07 కోట్లు. 1994-95 కి 20 యూనిట్స్. దానికి రూ. 83.25 కోట్లు. 1991-92 నుంచి 1994-95 వరకు చూస్తే ఐటి లో టోటల్ 44 యూనిట్స్ మాత్రమే రావడం జరిగింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఎంత టైము యిస్తారో చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు చెప్పింది రైటింగులో పంపించమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- మేము ఎంత టైము అంటే యింకా పుస్తకాలు చూస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- దయచేసి వినండి . నేను మాటలు చెప్పడం లేదు. డెవలప్‌మెంటును గూర్చి చెపుతున్నాను. మీరు అడగ దలచు కున్నది రైటింగ్‌లో పంపించండి. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నేను కూర్చున్నాక మీరు మళ్లీ లేస్తే నేను మళ్లీ చెప్పాల్సి వస్తుంది . ఈ కండిషన్‌కి మీరు ఒప్పుకుంటే సరి .

(అంతరాయం )

నాకు రెండున్నర గంటలు పట్టింది. అంటే అందులో ఇంచుమించు గంటసేపు వాళ్లు అబ్జెక్ట్ చేయడంతోనే సరిపోయింది.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఆయన మాట్లాడిన టైములో ఆఫ్ అఫ్ ది టైము మాకు క్లారిఫికేషన్స్‌కు యివ్వాలి.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఐటిలో 1991-92 నుంచి 1994-95 వరకు కేవలం 44 యూనిట్స్ మాత్రమే రావడం జరిగింది. దీనికి రూ. 139.6 కోట్లు . అదే తెలుగుదేశం ప్రభుత్వం హయాములో రూ.1884.7 కోట్లు వచ్చాయి . దీనికి 1156 యూనిట్స్ వచ్చాయి. సురేష్ రెడ్డి గారు చెప్పింది నేను ఒప్పుకుంటాను. ఇన్ టర్మ్స్ ఆఫ్ మనీ కర్ణాటక హైయ్యర్ లెవల్‌లో ఉంది . అక్కడ ఇన్ టర్మ్స్ ఆఫ్ గ్రోత్ రేట్ 80 శాతం మాత్రమే. ఇన్ టర్మ్స్ ఆఫ్ మనీ చూస్తే, కర్ణాటక, తమిళ నాడు హైయ్యర్ లెవల్‌లో వున్నాయి. 90 వ దశకంలో మొత్తం 10 ఏళ్లలో మొదటి 4 సంవత్సరాలు దీని మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయలేక పోయాము. దీని ఇంపార్టెన్స్ తెలుసుకోలేక పోయాము. అందువల్ల మనకు తక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి. కర్ణాటక వారు కాన్సెన్‌ట్రేట్ చేశారు. కాబట్టి ఇన్వెస్ట్‌మెంట్స్ మొదటి నుంచి వచ్చాయి.

కామన్ మెన్‌కి ఎలా ఉపయోగ పడుతుంది అన్నారు. కియోస్క్ పెట్టడం వల్ల కామన్ మెన్‌కి కావలసిన డెవలప్‌మెన్టల్ ఇన్ఫర్మేషన్ అంతా వస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి :- అధ్యక్షా, వారికి ట్రైన్‌కు టైము కావడం లేదా?

శ్రీ వై. రామ కృష్ణుడు : వారు బాధపడుతున్నారు. కాబట్టి ప్రక్కన పెడుతున్నారు. మీరు అడిగితే మళ్లీ చెబుతాను. అధ్యక్షా, సభ్యులు బాధ పడుతున్నారు. వారికి ఆల్‌రెడీ తెలుసు కాబట్టి రాజకీయంగా వేరే విషయాలు చెప్పి కన్‌క్లూడ్ చేయమంటున్నారు. ఒక వేళ క్లారిఫికేషన్స్ అడిగితే చెబుతాను. టైము కూడా చాలా కావచ్చింది.

శాసన సభ సమావేశాల పరిస్థితికి వస్తాను. ఇది చాలా ముఖ్యమైన విషయం . డిమాండ్స్ కాలేదని, ఇంకా చర్చించలేక పోయామని సభ్యులు చెప్పారు. అధ్యక్షా, ఈ శాసన సభ సమావేశాలకు గత సంవత్సరం దాదాపు రూ. 20 కోట్లు పైగా ఎలకేట్ చేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఫిగర్స్ గురించి చెబుతున్నారా? ఇంప్లిమెన్టేషన్ గురించి చెబుతారా? ఏవి ఎక్కువగా వున్నాయి?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, తమకు తెలుసు. అసెంబ్లీ ఎలకేషన్ గురించి చెప్పడానికి తమరి పర్మిషన్ కోరుతున్నాను. స్టేట్ లెజిస్లేచర్స్‌కి సంబంధించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 23,13,07,000 పెట్టాము. గవర్నర్ అండ్ కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్‌కి రూ. 11,01,99,000 పెట్టాము. రెండూ కలిపి రూ. 34,15,06,000 పెట్టాము. In parliamentary democracy, this is the highest forum. The Executive is accountable to the Legislature and the Legislature is accountable to the people.

(అంతరాయం )

నేను ఎప్పుడూ కరెక్ట్‌గా చెప్తాను. మీరు వినడంలోనే ఉంటుంది . మీకు నచ్చనిది కరెక్ట్ కాదు. మీరు డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్నారు. This has to go to the public.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి :- మీరు చాలా కరెక్ట్‌గానే చెప్పారు. ఆచరణలో కూడా అది అమలు చేయాలని చెబుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఆచరణ గురించి చెప్పాలంటే ఇంకా 10 పేజీలు ఉన్నాయి అప్పుడే తొందరపడితే యెట్లా?
రా . 7 . 50

ఆచరణ ఎట్లా వుందో ఎన్‌లైటెన్ చేసి చెబుతున్నాను . ఇందులో ఎవరి మిస్టేక్ వుంటే వారు సర్దుకోవాలి . నా మిస్టేక్ ఉంటే నేను సర్దుకోవాలి . లేకుంటే మీరు సర్దుకోవాలి . నేను పట్టిందే వేదం అంటే మనం ప్రజల కొరకు పనిచేస్తున్నాము . దీనిమీద మన శాసనసభ ప్రారంభం అయినప్పటి నుండి చూస్తే బయట నుండి మాట్లాడేది చూస్తే ప్రెస్‌లో శాసనసభ గురించి మాట్లాడకూడదు . నేను కూడా ఆ విధంగా ఎన్నడూ మాట్లాడలేదు . ఈ మధ్య సుప్రీంకోర్టు కొన్ని సందర్భాలలో ప్రజా ప్రతినిధుల గురించి కామెంట్స్ చేసినవి, పేపర్లలో రాసినవిధానం ఈనాడు ప్రజలు మన గురించి ఏమనుకుంటున్నారో అనే విధానం మనలో ఇప్పటికీ మార్పు రాకపోతే ప్రమాదం . మార్పు వచ్చి ప్రజల గురించి పాటు పడవలసి ఉంది . ప్రజలు మన గురించి ఏమనుకుంటున్నారో అనే విధానం చూడాలి . How to react to the public issues అనేవిధంగా మనమందరం ఆలోచించాలి . ఇప్పటికీ I appreciate. ఏదో మా తరఫున ఒక 5 మందితో కమిటి మీ తరఫున ఒక 5 మందితో కమిటీ కూర్చుని మాట్లాడడం కాదు . అయినా ఒకసారి ఏవిధంగా నడుస్తుందనే దానిని చూడకపోతే మనలను భవిష్యత్తులో హేళన చేసేవారు చాలామంది ఉంటారు . దానికి వీలులేకుండా నడుచుకోవాలి మనం చేసిన పనితీరు చూస్తే సుప్రీంకోర్టు ఒక సందర్భంలో అంది . The Supreme Court declared that the people who hold high offices are trustees in whom people repose confidence...... Here there is

a trust between the people and the Public Representatives. అందరికీ తెలుసు అని చెప్పాల్సిన అవసరం లేదు . ఇక్కడకు వచ్చేప్పటికి పబ్లిక్ ఇష్యూ ఏవిధంగా చర్చ చేయాలనే ఆలోచన గౌరవసభ్యులు చేయాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . 27 మార్చి నాడు The Hindu Paper writes, 'This is the life line of the whole system. Snap it, and the entire system will collapse, and that will hurt none more than it will hurt the very people who need the system most.' దీనిని బట్టి చూస్తే ఎవరయితే ఈ ప్రజల సిస్టం ఉండాలి, ప్రజాస్వామ్యం ఉండాలి, చట్టసభల ద్వారా న్యాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారో వారు హర్ట్ అయే విధంగా మనం ప్రవర్తించితే ఏ విధంగా ఉంటుంది ? In this respect also the Hindu Paper commented, 'If public respect for Parliament is diminishing by the day it is because its members including some upon whom it has conferred the title of Parliamentarian of the year, now belive that public causes are best served by the public display of high visibility dis-order.' ఇటువంటి కామెంట్ ఒకరిని ఉద్దేశించి కాదు . ప్రెస్‌ను కూడా మనం అబ్జర్వ్ చేస్తున్నాము . ఇక్కడకు వచ్చి మనం మామూలు సంప్రదాయాల ప్రకారం రెగ్యులర్‌గా చేసే కార్యక్రమాలలో సమయం నష్టపోవడం వలన ప్రజాధనం నష్టపోవడమే కాకుండా, ఖర్చు చే స్తున్న ప్రజాధనం వలన ప్రజలు ఆశిస్తున్న దానిని చర్చించలేకపోతున్నాము అని ఆలోచించాలి . సభా సంప్రదాయాలకు చెల్లుచీటి అయింది . ఒక పత్రిక టివిలో, బయట కనపడేవారి ప్రదర్శన, గ్రామాలలో ఉండే మన స్త్రీలు ఏ నూతి దగ్గరో నీళ్ల పంపు దగ్గర నేను ముందు వచ్చానంటూ రాయడానికి వీలులేని భాషలో ఎలా కొట్లాడుకుంటారో, అలా శాసనసభలో కొట్టుకుంటారని ఒక వయసు మళ్లిన స్త్రీ వ్యాఖ్య .

కొన్ని సందర్భాలలో వాకౌట్ చేయాల్సిన అవసరం ఉన్నా వాడి వేడి చర్చలలో మాట మాట అనుకోవడంలో ప్రభుత్వం ఒక మెట్టయినా దిగివచ్చి అంగీకరించకపోవడం జరిగిన వాకౌట్ చేయాల్సిన అవసరం ఉంటేనే దాని విలువ పర్పస్ నెరవేరుతాయి కాబట్టి ఆచితూచి ఆలోచించాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకులపై ఉంటుంది . మనం 21 వాకౌట్లు చేశాము.. శాసనసభలో చర్చించవలసిన అంశాలు అనేకం ఉన్నమాట నిజం . కేవలం కొన్ని విషయాలలో రోజుల తరబడి రాద్ధాంతం జరుగుతున్నందున విలువైన సభాసమయం, ఇతర అంశాలు చర్చకు రాకపోవడం నిజమే.. సభా సమయం ఖరీదు కూడా ఎక్కువే . సభ నిర్వహణ కోసం నిముషానికి కొన్ని వేల రూపాయలు ఖర్చవుతోంది . ప్రజల సొమ్ము వేలు ఖర్చవుతున్నది . ఇటువంటి సమయలో ప్రజలను, వారి జీవితాలలో ప్రభావం చూపే బిల్స్‌ను, ఇతర ప్రతిపాదనల గురించి చర్చించకపోతే ఈ సభ ఉండడం ఎందుకు ? ఇటువంటి ప్రశ్నలు చర్చలు, చర్చించవలసిన అంశాలపై జరుగుతున్నాయా అనేది ఆలోచించాలి . అందుచేత పబ్లిక్ ఒపీనియన్ ఏదయితే పేపర్లలో గాని బయట ఉండేవారు మనం గురించి ఏవిధంగా ఆలోచిస్తున్నారు మన గురించి ఏమి ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు అని మనం ప్రధానంగా ఆలోచించాలి అధ్యక్షా . 11వ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బిజినెస్ 29వ తేదీ వరకు 193 గంటల 36 నిముషాలు జరిగింది. ఇది ఈ రోజు నిన్న కాకుండా జరిగింది . దింట్లో డిస్టబెన్స్ చూస్తే 17 గంటల 58 నిముషాలు . ఇందులో ముఖ్యంగా సిఎస్‌పి సభ్యులు 63 గంటల 10 నిముషాలు మాట్లాడారు . ఇందులో 12 గంటల 17 నిముషాలు డిస్టబెన్స్ . మంత్రులు గవర్నమెంట్ తరఫున 61 గంటల 35 నిముషాలు మాట్లాడడం జరిగింది . తెలుగుదేశం పార్టీ సభ్యుల దగ్గరనుండి డిస్టబెన్స్ 3 గంటల 23 నిముషాలు.. టైం ఏ విధంగా వృధా అయిందో చూస్తే మనం డిస్టబెన్స్ ఎందుకు చేయాలి. Government is always coming forward for discussion and giving information to the Members, మేము చెప్పిందే వినాలి మేము అడిగిన డిమాండ్స్ ఒప్పుకోవాలి అంటే ఎట్లా? సిద్ధాంతాలు చూచినపుడు పబ్లిక్ ఇష్యూస్ ఏవిధంగా చర్చ చేస్తున్నాము ? మనకు 304 గాని, 74 క్రింద గానీ ఇందులో 304 నిబంధన క్రింద 10 కాంగ్రెస్ సభ్యులు వేశారు . షార్ట్ డిస్కషన్స్ రెండు వచ్చాయి . గవర్నరుగారి అడ్రసులో చదువుతుంటే ప్లకార్డ్స్ పట్టుకుని దానిమీద ఏమి రాశారు, రైతుల ప్రైసెస్ గురించి రాశారు . మరుసటి రోజు వస్తారు కదా రైతుల గురించి ఎత్తుతారని గవర్నమెంట్ ప్రిపేరయి వచ్చాము . ఎప్పుడు వచ్చిందో తెలుసా అధ్యక్షా, రైతుల గురించిన అంశం 23 రోజుల తరువాత

వచ్చింది . ముందు వచ్చిన విషయం చిన్న చిన్న ఇష్యూస్ కాంగ్రెస్‌వాళ్ల మీద అట్రాసిటీస్, పొలిటికల్ వర్కర్లను చంపడం, కాలేజ్ ఎడ్యుకేషన్, ఆ విధంగా లోకల్ ఇష్యూస్‌తో వచ్చారు . అనంతపూర్‌కు సంబంధించి ఇచ్చారు . మీరు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు . కానీ ఒక్క విషయం ఆలోచిస్తే రాష్ట్రంలో ప్రజానీకానికి రెండు బర్నింగ్ సమస్యలు ఉన్నాయని తెలుసు . గవర్నమెంట్ సిన్సియర్‌గా ఈ రెండు విషయాల మీద ప్రభుత్వం ప్రిపేరయింది . ఒకటి డ్రౌట్, రెండవది అగ్రికల్చర్ .....

( అంతరాయం )

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మంత్రిగారూ, కూర్చోండి . ఉండండి . అప్రాప్రియేషన్‌లో జవాబు చెబితే మాకు అభ్యంతరం లేదు . కాలింగ్ ఎటెన్షన్ ఎంత వచ్చింది, షార్ట్ నోటీసులు ఎన్ని వచ్చాయని చెబుతున్నారు . అట్లా కాదుగానీ, మేము అడిగేది చెప్పండి . ఇటువంటి విషయాలు మాట్లాడేప్పుడు దీనికి సెపరేట్ చర్చ పెడదాము . ఈ హౌస్‌లో ఏ ఏ మోషన్స్ ఏవిధంగా ఎడ్మిట్ అయ్యాయి, ఎవరు హౌస్ సమయం తినడానికి ప్రయత్నం చేశారు ? ఎవరు సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేశారు మొత్తం చర్చ పెడదామంటే మేము రెడీ . ఇవన్నీ చర్చ చేద్దామంటే అభ్యంతరం లేదు . మీరు స్టేట్‌మెంట్ ఇస్తారా ? ఇది చివరి రోజు . అధ్యక్షా, 304 నిబంధన క్రింద ఎన్నివచ్చాయి ? కాలింగ్ ఎటెన్షన్ ఎన్ని వచ్చాయనేది మీదగ్గర నుండి వస్తుంది . Is this the Forum?
రా. 8.00

ఆయన మాట్లాడుతున్నది కరెక్టా? క్వశ్చన్స్, 304 లు కంట్రోల్ చేసేది మేమా? అసలు ప్రభుత్వానికి బేసిక్‌గా ఒకటి గుర్తుందా? వుండుంటే, .......

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, అసలు ........

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః వినండి సర్, హౌజ్‌ను నడిపించుకోవలసిన పవిత్రమైన కర్తవ్యం మీకుంది. To the best of our ability we will co-operate. మీరు చేసుకోవలసింది మీరు చేసుకోకుండా, అన్నిటికంటె ముఖ్యంగా అప్రాప్రియేషన్ బిల్లుపై జవాబు చెప్పేటపుడు ఇవన్నీ మాట్లాడతారండీ? దీనికోసం ప్రత్యేకంగా చర్చ పెట్టండి, మేము మాట్లాడతాము.

శ్రీ వై.రామకృష్ణుడు ః ఈ హౌజ్‌కు సంబంధం లేని విషయాలు, పర్సనల్ ఎలిగేషన్స్, కారక్టర్ అసాసినేషన్, –– వీటికి ప్రాధాన్యతనివ్వడం జరిగింది తప్ప డ్రౌట్ ఇష్యూ వస్తే, 34 రోజుల తరువాత డ్రౌట్ ఇష్యూ మీద మాట్లాడడం జరిగింది. రైతుల ఇష్యూ 23 రోజుల తరువాత డిస్కస్ చేయడం జరిగింది. వీటి కన్నా ప్రాధాన్యమైన విషయం వుందా అని అడుగుతున్నాను. అదే విధంగా మార్కెట్ ప్రైసెస్ గురించి రూలింగ్ పార్టీ తరపున 304 ఇచ్చారు. ......

DR. Y.S.RAJASEKHAR REDDY: This is not the Forum. అసెంబ్లీ సమావేశాలు ఎట్లా జరిగాయో చెప్పడానికి ఇది ఫోరమ్ కాదు.

శ్రీ వై.రామకృష్ణుడు ః ఆ విధంగా మీరు ప్రజల యొక్క సమస్యలను ప్రక్కన పెట్టి పర్సనల్ అలిగేషన్స్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారిని బదనామ్ చేస్తే మీకేదో లాభిస్తుందనే ఆలోచనతో మీరు కార్యక్రమాలు చేసారు తప్ప, ఈ హౌజ్ సమయం అంతా వృధా చేసారు తప్ప, ఏ విధంగానూ మీరు సమయాన్ని కాపాడలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీకు

జురిస్‌డిక్షన్ లేని విషయాలను మీరు ఎందుకు రెయిజ్ చేయాలి? ఇక్కడ కొన్ని సిస్టమ్స్ వున్నాయి. సిస్టమ్స్‌ను ఫాలో కాకుండా మీరు ఎందుకు ముందుకు వెళ్లారనేది కూడా అడుగుతున్నాను. మైసూరా రెడ్డిగారు లేచి బుక్స్ విసిరేసారు. జీవన్ రెడ్డిగారు మైకు పగలగొట్టారు. ఇవేనా సభాసాంప్రదాయాలు? ఒక మెంబర్ వచ్చి .........

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : మీరు మైకు ఇవ్వమని చెప్పినా కూడా నాకు మైకు రావడం లేదు. ఈ 5 నిమిషాలలో 2 సార్లు జరిగింది. మీరు నాల్గవసారి మైకు ఇవ్వమని చెప్పిన తరువాత వచ్చింది. This is absolutely not correct. అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చ జరిగింది. ఇప్పుడు చర్చకు జవాబు జరుగుతోంది. దయచేసి గమనించమని కోరుతున్నాను. మద్యం కంపెనీల నుంచి ముడుపులు తీసుకుంటున్నారంటే, అది రానివ్వకుండా చేయడం కోసమై ఎన్ని రకాలుగా ఈ హౌజ్‌ను తప్పుదారి పట్టించాలో అన్ని రకాలుగా పట్టించారు. ఎన్ని రకాలుగా తప్పుడు కేసులను పెట్టించారు? ఆఖరికి చిన్న పిల్లలని కూడా చూడకుండా కేసులు పెట్టించారు కదయ్యా. ★★*

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

ఏమైనా అర్థం వుందయ్యా, మాట్లాడడానికి? మీరూ, మీరూ, ఏమైనా చేసుకోండి .........

(మైకు కనెక్షన్ తొలగించబడింది)

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి ప్రవర్తనను ఈనాడు ప్రజలందరూ చూస్తున్నారు. ఆయన మాట్లాడిన అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌ను ప్రజలందరూ చూస్తున్నారు. ఆయన మాట్లాడే విధానం, 'చండాలం' అని, ఛైర్‌ను పట్టుకుని 'నేకేమి తెలుసు' అని 'దొంగ', 'నోరు మూసుకో' అని, ఈ విధమైన అసభ్యమైన పదజాలం, అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌ను వాడింది ఒక లీడర్ ఆఫ్ ది అపోజిషన్. ఇది అందరికీ తెలుసు. మరొక లీడర్ పేపర్లు విసిరేస్తే, ఇంకొక లీడర్ మైకు పగలకొట్టడం. ముఖ్యంగా హౌజ్‌ను అంతటినీ స్తంభింపజేయడం. ప్రతిరోజూ ఎడ్జర్నమెంట్ మోషన్ మీద 15 నిమిషాల చొప్పున 20 రోజులు 5 గంటల పాటు ఎవరు వృధా చేసారనేది చెప్పమనండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: I am not able to listen. Please resume your seats.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్రమైన అంతరాయం)

శ్రీ టి. సీతారాం : ★★ అని అన్నారు. We raise very serious objection against using those words.

మేడమ్ స్పీకర్ : దానిని I am expunging from the record.

---

* `Expunged as ordered by the Chair

డా. డి.శివరామ్ (కందుకూరు) ః ★★ మాట్లాడడానికి

MADAM SPEAKER: I have expunged those words. Please resume your seats.

శ్రీ డి.నాగేందర్ ః మేడమ్, సభను ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో మీరే చూడండి.

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, ఎక్కడైనా ఏదైనా పదం తప్పు దొర్లవచ్చు, నోరుజారి వుండవచ్చు. అప్పుడు క్షమాపణ చెప్పడం కూడా వుంటుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ డి.నాగేందర్ ః వారేది చెబితే అది వినడానికి మేము లేము. వుయ్ ఆర్ నాట్ ......

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am on point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I would like to draw your attention to rule 280. Sub-rule (2) says, 'A Member while speaking shall not make a personal charge against a Member.' Sub-rule (3) says, 'A Member while speaking shall not use offensive expression about the conduct of proceedings of the Parliament or any State Legislature.' I also draw your attention to the Rules from 277 to 280. On every occasion, these rules have been violated. This morning also I have raised Point of Order under Rule 137.

SRI D. NAGENDER: This is not a single Point of Order. You have raised number of times.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I also invite your kind attention to 'Parliamentary Practices'. This morning also I did it. Page 724. The scope of discussion on the Appropriation Bill. The various points that have been discussed at length during the course of the debate relating to various Demands for Grants cannot be the subject matter of discussion on the Appropriation Bill. Subject on which cut-motions were moved and negatived during the discussion on Demands for Grants are not permitted to be discussed again during the discussion on Appropriation Bill. అధ్యక్షా, చాలా డిమాండ్లు గిలిటెన్ అయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయంలో, కాల్ అటెన్షన్స్‌లో, రూల్ 74 క్రింద, రూల్ 304 క్రింద, రూల్ 58 క్రింద ఏ ఏ అంశాలు డిస్కస్ అయ్యాయో, అవన్నీ మళ్లీ అప్రాప్రియేషన్ బిల్లో రావడం సమయం వృధా చేయడం తప్ప, మా హక్కులను హరించడమే తప్ప మరొకటి కాదు. ఇష్యూ ఎంతవరకూ వెళ్లిపోయిందంటే, డెరోగేటరీ రిమార్క్స్, అదీ కూడా లీడర్ ఆఫ్ ది అపోజిషన్. అంతే కాదు, reflections on the Chair. అది బాధ వేస్తోంది. They are mis-using the Democratic process in the name of Democracy.

SRI D. NAGENDER: No. No. Don't mis-guide. We have the highest regard for the Chair.

రా.8.10

అశోక గజపతిరాజు గారు మాట్లాడుతూ, రూల్ 280 కోట్ చేశారు. అందులో ఏముందో చూడండి. నేను దానిని రెఫర్ చేయాలని అనుకుంటున్నాను. A Member while speaking shall not refer to any matter of fact on which a judicial

decision is pending. ఆయన ఏమి చెబుతున్నారంటే, ఏదయితే డిస్కషన్ జరిగిందో షార్ట్ నోటీస్కానీ, 304 కానీ, రూల్ 74 ఇవన్నీ ఆయన చెప్పిందే. ఫైనాన్స్ మినిస్టర్ ఇవన్నీ కోట్ చేశారు...

( అంతరాయం )

నేను సబ్జక్ట్ డీవియేట్ అవ్వడం లేదు......

(మైక్ కనెక్షన్ తొలగించబడింది)

ఇది పద్ధతి కాదు. మేము మాట్లాడుతూ ఉంటే మైక్ కట్ చేస్తారు....

శ్రీ పై. రామకృష్ణుడుః నేను ఏ మెంబర్ని ఉద్దేశించి చెప్పలేదు. అలా చెప్పడం లేదు.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, అధ్యక్షా...క్లారిఫికేషన్...

మేడమ్ స్పీకర్ః ఇది ఏమిటి. మీరు ఏమి క్లారిఫికేషన్ అడగాలి. రూల్ 280లో ఏముందండీ?

శ్రీ పై. రామకృష్ణుడుః అధ్యక్షా, నేను మొదటగా మాట్లాడుతూ, పబ్లిక్ ఇంపార్టెంట్ ఇష్యూస్ ఎంటైరింగ్ స్టేట్కి సంబంధించి ఏ విధంగా నెగ్లెక్ట్ అయినాయి, ఏ విధంగా మాట్లాడలేకపోయామని చెప్పాను తప్ప నేను ఒక వ్యక్తిని, పార్టీనీ ఉద్దేశించి మాట్లడలేదు. దానికి వారు బుజాలు తడుముకుననట్లు వారు లేచి మాట్లాడుతున్నారు. మనకు ఒక గౌరవం ఉంది. దానిని నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది....

SRI D. NAGENDER: Madam one clarification.

మేడమ్ స్పీకర్ః ఏమి క్లారిఫికేషన్ కావాలి. Under which rule? You please tell me. I will allow you to speak.

శ్రీ పై. రామకృష్ణుడుః వారిని ఏ రూలో చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్ః నేను రూల్ కోట్ చేసె ముందు వారు రూల్ 283 కోట్ చేశారు. అది వారికి కూడా వర్తిస్తుంది. ఫైనాన్స్ మినిస్టర్గారు ఈ 45రోజుల్లో ఎంత సమయం వాడుకున్నది మొదలయినవి చెప్పారు. Only the Speaker has the right to say about it. Statements are being given though they are not placed in the Agenda. All of a sudden without our knowledge they are giving statements. They are mis-using the time of the House. What is this?

( అంతరాయం )

శ్రీ పై. రామకృష్ణుడుః హౌజ్లో ఎలా ఉండాలని చెబుతున్నాను తప్ప , ఒకరిని ఉద్దేశించి చెప్పడం లేదు.

శ్రీ డి. నాగేందర్ః స్పీకర్ చెప్పవలసింది వారు చెప్పారు...

శ్రీ వై. రామకృష్ణుడుః పబ్లిక్ ఇష్యూస్ మీద ఎంత డిలే చేశాము, తరువాత మనం చేయవలసినవి ఎందుకు చేయలేదనేది చెప్పాముతప్ప వారినిగానీ, ఒక వ్యక్తినిగాని ఎవరిని ఉద్దేశించి అనలేదు. కాకపోతే, వారు చేశారేమో ఎందుకంటే వారు ముందుపడుతున్నారు. ఎందుకు భుజాలు తడుముకోవాలో? నేను హౌజ్‌లో జరిగిన 304, 74, చర్చకు వచ్చిన విషయాలు చెబుతున్నాను. వేరే ఎక్కడి విషయాలు చెప్పడం లేదు......

(Interruptions from Congress benches.)

ఎందుకంటే, మైక్‌లు పగలకొట్టడం, బుక్స్ విసరడం, పోడియంకు ప్లే కార్డ్స్ డిస్‌ప్లే చేయడం , అన్‌పార్లమెంటరీ వర్డ్స్ యూజ్ చేయడం, ఒకవేళ ఇవి స్లిప్‌ఆఫ్ ది టంగ్ అయితే దానికి Sorry చెప్పే సాంప్రదాయం ఉంది. అది ఏమీకాదంటే ఎలా? ఒకసారి కౌల్ అండ్ షక్దార్ పేజ్ నెం:313 చూడమనండి. దీనిలో చాలా క్లియర్‌గా ఉంది. The words and expressions must not be treasonable, seditious or defamatory. Although there is no bar to criticize the Government, yet the Members are expected not to use this right for the purpose of obstructing the business of the House. The Members should not make use of expressions which are offensive. ఇవన్నీ జరిగాయి . ఇటువంటివి, మన సాంప్రదాయంలో, రూల్స్‌లో ఉంటే, వీటికి వ్యతిరేకంగా మనం ప్రవర్తించి దీని ద్వారా పబ్లిక్ ఇష్యూస్ రాకుండా చేసామని భాద పడితే ఉపయోగం ఏముంది? దాదాపు 40 రోజుల సమావేశం . ఈ రోజు ఆఖరి రోజు. చర్చ జరగడానికి స్కోప్‌లేదని భాదపడే అవసరం లేదు. ఎవరు కారణం అనేది వేరే విషయం . మొత్తానికి ఈ హౌజ్‌లో రావలసిన ఇష్యూస్ ముందుకురాకుండా అక్కరలేని ఒక పర్సనల్ ఎలిగేషన్ ముందుకు తీసుకువచ్చి సభా సమయాన్ని వృధా చేశారని ఈ సంధర్భంగా తెలుపుతున్నాను.

డా.యం .వి. మైసూరారెడ్డిః మంత్రిగారు ముందు చెప్పినప్పుడు బాగానే ఉంది. ఆచరణలో పెట్టండని అన్నారు. కాని నేను అడిగేదేమంటే, మేము వేసిన ప్రశ్నలకు మొట్టమొదటన నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు శాసనసభ జరగడానికి 7 రోజుల ముందు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ ఇవ్వడానికి ఇస్తున్నారా? దీనికి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు తమద్వారా సమాధానం చెప్పాలి. నోటిఫికేషన్ ఇచ్చేది కూడా అంత సీక్రెటా? అసెంబ్లీ సమావేశాల్లో సమయం చూసుకొని అంటే లగ్నపత్రికలు పెట్టుకునేటట్లు పెట్టుకునే అవసరం కనీసం 10, 15 రోజుల ముందు ఇవ్వాలి కదండీ. ఈ సమస్యలు వచ్చాయని అంటున్నారు కాబట్టి చెప్పాను. మాకు 7రోజుల ముందు ఈసారి షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ ఇవ్వడానికి ఏమీ లేదు. షార్ట్‌నోటీస్ క్వశ్చన్స్ రాలేదు. మేము వేసిన క్వశ్చన్స్ స్క్రూటిని అవుతున్నాయా లేదా? 304లు జరుగుతున్నాయా లేదా? కాల్ అటెన్షన్స్ జరుగుతున్నాయా లేదా? అడుగుతున్నాను. పేపర్లలో వచ్చాయి. మీడియా కాన్ఫరెన్స్ ఉంది . మీరు చేశారని అంటే ఎలా? మంత్రిగారు ఫ్రీగా సమాధానం చెప్పాలి. మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యల గురించి చెప్పాలి. అక్కడ యుహ్యావ్ కమిటెడ్‌అని అంటే ఎలా? సభను తప్పుదోవ పట్టించి తగుదునమ్మాఅని మామీద మాట్లాడితే ఎలా? వారు చెప్పేది ఎలా ఉందంటే, తెలుగుదేశం వారికి అభ్యంతరం లేదు, మాకు అభ్యంతరాలు ఉన్నాయని చెబుతున్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నలు వేస్తారు, జవాబులు రాకపోతే అడుగుతారు. విద్యుత్ శాఖామాత్యులు సమాధానం చెప్పవలసినది. దానికి హోమ్ శాఖామాత్యులకు సబంధం ఏమిటి? ఈ విషయం నాకు తెలియక అడుగుతున్నాను. నేను 304 నోటీస్ ఇచ్చాను. విద్యుత్‌శాఖామంత్రి చెప్పాలి. అది హోమ్ శాఖామంత్రికి ఏమి సంబంధం? జాయింట్ రెస్పాన్సిబిలిటినా ఇది ఏమిటి? శాసనసభలో సమాధానం చెప్పడానికి విద్యుత్‌శాఖా మంత్రి ఉన్నప్పుడు ఆయన ఎందుకు చెప్పాలి. పిల్లి కళ్లు మూసుకొని పాలుతాగి ప్రపంచంలో ఎవరూ చూడలేదంటే ఎలా? ఈనాడు ఇదంతా మైక్‌లో చెబితే ప్రపంచం మొత్తం పోతుందని అనుకోవడం మంచి సాంప్రదాయం కాదు. మంచి సాంప్రదాయాలు ప్రవేశపెట్టమనండి తప్పు జరిగితే అడగమనండి, సాంప్రదాయాలు లేకుండా మాట్లాడి, సాంప్రదాయబద్ధంగా అంటే ఎలా?

శ్రీ వై. రామకృష్ణుడుః మొదటిలోనే నోటిఫికేషన్ టైమ్ చెప్పాను. ఎవరు దేనికి కారణమయినా నెక్ట్స్ సెషన్ నుండి కొన్ని మనం నెమరువేసుకొని చేయాలని అన్నాను. మైసూరారెడ్డిగారిని ఒక్కటే అడగదలచాను. హోమ్ మినిస్టర్ ఒక ఇష్యూకి సమాధానం చెబుతూ ఉంటే, బుక్స్ పడేసి, పేపర్లు పడేసి బయటకు వారు వెళ్లిపోతారెందుకు? సప్లిమెంటరీ అడగవచ్చు, ఆయనకు హక్కు ఉంది. లేకపోతే వేరే ప్రశ్నలు అడగవచ్చు. బుక్స్ అన్నీ మీద విసిరివేసి ఆయన బయటకు వెళ్లిపోతారా? Is it Parliamentary Democracy?

రా.8.20

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- సభ ఆర్డరులో లేనప్పుడు, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు ఊకదంపుడు ఉపన్యాసాలు ఎన్ని సార్లు చేశారో చెప్పండి. ఈ విషయాలన్నింటినీ ప్రజలు టీ.వీ.ల్లో చూసి గమనిస్తున్నారు. మేము మాట్లాడేది ప్రజలకు వినిపించవద్దా. మీరు మాట్లాడిందే వినిపించాలా, మీరే టీవిల్లో కనిపించాలా ? మీరు సంప్రదాయాలు పంటించరా ? సభ ఆర్డరులో లేనప్పుడు ఎదుకు వారికి మైకు ఇస్తారు.

మేడమ్ స్పీకర్ :- నేను మైక్ వారికీ ఇస్తున్నాను, మీకూ ఇస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు :- మీరు సభప్రొసీడింగ్స్ చూడండి. మీరు పర్మిషన్ ఇచ్చే వరకు నేను ఎప్పుడూ మాట్లాడ లేదు. మైసూరారెడ్డి గార్కి సభలో బుక్స్‌ని విసిరేయడానికి, మైక్ విరగకొట్టడానికి మీరు పర్మిషన్ ఇచ్చారా ? ఆయన మైక్ గురించి ఫైట్ చేయవచ్చు. పర్మిషన్ తీసుకోకుండా మైక్ విరగ్గొట్టి, బుక్స్ పారేస్తూ పోతే Is it a Parliamentary Democracy? Is it a Parliamentary behaviour?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- సభ ఆర్థరులోలేనప్పుడు వారెన్నో సార్లు మాట్లాడారు. అది పార్లమెంటు సాంప్రదాయమా ? Is it a Parliamentary behaviour? మాకు సాంప్రదాయాల గురించి చెపుతున్నారు. హౌజ్ కమిటీలను వేయమంటే వేయకుండా వెనక్కి వెళతారు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను చెప్పాల్సినవి చెప్పాను. వారి అభిప్రాయాలను ప్రజలకు వదిలేస్తాను. వచ్చే సమావేశాలప్పుడైనా ప్రజలు అర్థము చెసుకొంటారు. అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్ట ప్రణాళికతో గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, గ్రామంలో ఉన్న జనాభాని ఒక యూనిట్‌గా తీసుకొని, గ్రామాల్లో ఉన్న సర్వీసెస్ అన్ని కన్వర్షన్ చేసి, వీటికి గాను ఒక ఆఫీసర్ని ఇన్‌ఛార్జీగా పెట్టి, ప్రజలకు అందే సర్వీసెస్ అన్నీ ప్రాపర్‌గా, బెటర్‌గా ప్రభుత్వం ఇచ్చేందుకు ఒక పాలసీతో మనం వెళుతున్నామా ? లేదా ? అని చూసే విధానాన్ని ప్రవేశ పెడుతున్నాము. మండలాన్ని యూనిట్‌గా చెసుకొని కో-ఆర్డినేట్ చేసుకొని చేస్తు న్నాము.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- పంచాయితీ ఎన్నికలు జరిపించండి. తెలుస్తుంది.

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- సబ్జెక్టుపై చెపుతుంటే మైసూరారెడ్డి గారు బ్యాక్‌గ్రౌన్డ్ కామెంటరీ చేస్తున్నారు. 5ని.లు కూడా ఓపికపట్టక పోతే ఎట్లా ? అందుచేత జిల్లా పరిషత్‌ని యూనిట్‌గా తీసుకోవడం జరుగుతోంది. వరల్డ్ టెక్నాలజీని ఆధారముగా చేసుకొని, వీటిని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ప్రభుత్వం తెచ్చిన అప్పుని ప్రొడక్టివ్

యాక్టివిటీల క్రింద ఖర్చు చేస్తున్నది. వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చి, వివిధ రకాలైన స్కీమ్స్ కి ఇన్వెస్ట్ చేశాము. ఆ స్కీమ్స్ నడుస్తున్నాయి. తెచ్చిన అప్పుని ప్రొడక్టివ్ స్కీమ్స్కే ఖర్చు చేస్తున్నాము. ప్రొడక్టివిటీ పెరిగినప్పుడు మన ఎకానమీ పెరుగుతుంది. ఈనాడు స్టేట్ రెవెన్యూస్ చూస్తే, అవి జీతాలకు, పెన్షన్స్కి వేళుతున్నాయే తప్ప వేరే డెవలప్మెంట్ కి డబ్బు లేదన్న ఉద్ధేశ్యముతో ప్లాన్ లో అప్పు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్లాన్ అంటే డెవలప్మెంట్. దీంట్లో అంతో ఇంతో సాలరీలు ఉంటాయి. అందుకని మనం మీడియం టర్మ్, లాంగ్టర్మ్ ఫిస్కల్ పాలసీలను తయారు చేయడం జరిగింది. మీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీ 2005 సంవత్సరం వరకు నడుస్తుంది. ఒకటి, రెండు సంవత్సరాల్లో రెవెన్యూ డెఫిసిట్ పెరుగుతుంది. మరో రెండు సంవత్సరాల్లో ఫిస్కల్ డెఫిసిట్ పెరుగుతుంది. అదే విధంగా డెట్ పెరిగే సందర్భం కనిపిస్తుంది. దీంట్లో దాపరికం లేదు. ఉన్న విషయాలు చెపుతున్నాము. 2003-04వ సంవత్సరానికి డెట్ జి.ఎస్.డి.పి. పర్సెంటేజీ చూస్తే నేడు 23 శాతం ఉంది. అది 33 శాతం వరకు వెళుతుంది. 2004లో అది 31 శాతంకి తగ్గించేలా చూస్తున్నాము.అక్కడ నుండి డిక్లైన్ చేస్తూ వస్తే మొత్తం డెట్ రీటేన్ చేయాలన్న ఆలోచనతో, ఈ ప్రభుత్వం ఒక స్ట్రాటజీ ఏర్పాటు చేసుకొని, దాని ప్రకారంగా చేస్తోంది. ఆ విధంగా 2004 కల్లా బి.సి.ఆర్. ఎదైతే ఉందో దాంట్లో సర్ప్లస్ సంపాదించుకోవాలని అనుకొన్నాము. 1997-98 లో బి.సి.ఆర్. (+) ఉందని ఒక సభ్యులు చెప్పారు. తరువాత (- ) వచ్చింది. దానికి వప్పుకొంటున్నాము. రికార్డుల్లో అన్ని ఉన్నాయి. దానిని ఏ విధంగా సర్ప్లస్ చేసుకోవాలనే దానిపై పనిచేస్తున్నాము. మనం తెచ్చిన లోన్స్ ప్రొడక్టివ్ యాక్టివిటీలకు ఖర్చు చేస్తే దాని వల్ల ఎకానమీ పెరిగితే రెవెన్యూస్ వస్తాయి. రెవెన్యూస్ రావడం వల్ల రిసీట్స్ పెరిగితే రెవెన్యూ డెఫిసిట్ తగ్గించుకోడానికి అవకాశం ఉంటుందని ఆలోచన చేయడం జరిగింది. ఆ విధంగా ఫిస్కల్ డెఫిసిట్లో ఏదైతే గ్యాప్ ఉందో దానికి అప్పు తెచ్చుకోవాల్సి వస్తోంది. That is what is called fiscal deficit. అది 2003వ సంవత్సరం నుంచి తగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ వరకు ఒక శాతం కానీ, అర శాతం కానీ పెరుగుతూనే వస్తుంది. దీంట్లో దాపరికం లేదు. అందుకని స్ట్రాటజీ పేపర్ ఇచ్చాము. దాంట్లో అన్నీ ఉన్నాయి. దాన్ని చూస్తేనే అర్ధమౌతుంది. దాదాపు స్వాతంత్ర్యం వచ్చే వరకు ఈ భారతదేశానికి రూ 2000 కోట్ల పైచిలుకు అప్పు ఉంది. అది అట్లా పెరుగుతూనే వస్తోంది. 1990వ సంవత్సరానికి వచ్చ సరికి దాదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయల వరకు పెరిగింది. ఈనాడు రూ. 12లక్షల కోట వరకు పెరిగింది. ఒక్క ఆంధ్రప్రదేశ్లోని తెలుగుదేశం ప్రభుత్వమె అప్పు తెచ్చింది, మేమెవ్వరు అప్పు తీసుకురాలేదని చెప్పడం సబబు కాదు. మీ టైమ్లో కూడా అప్పులు తెచ్చారు. మీ టైమ్లో కూడా వృధా అయిన సందర్భాలు ఉన్నాయి. ఈ రోజు మేము తెచ్చిన అప్పుని ఎంతో జాగ్రత్తగా ఖర్చు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఫైనాన్స్ మరియు రిసోర్సెస్ అనేక విధాలుగా చూడడానికి కమ్యునిటీ డెవలప్మెంట్ చేయడం జరిగింది. Community itself is saving money. డ్వాక్రా, సిఎమ్ఇవై, లోకల్ రిసోర్సెస్ వారు అన్ని చేస్తున్నారు. స్టేట్ రిసోర్సెస్ పెంచుకొంటున్నాము. అడిషనల్ రిసోర్సెస్ డివొల్యూషన్ గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఫైట్ చేస్తున్నాము. ఆ విధంగా ఇంటర్నల్ రిసోర్సెస్తో, ఏ డిపార్ట్మెంట్కి ఆ డిపార్ట్మెంటే యూజర్స్ ఛార్జెస్ పెంచుకోడానికి ఆలోచన చేస్తోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అలకేషన్స్ అన్నీ సంబంధిత శాఖలకే ఫ్లెక్సిబిలిటీ ఇస్తునాము. రేపే 50 percent of the budget will be released. దానికి ఇప్పటికే జీ.ఓ. జారీ చేయడం జరిగింది. This is a great thing which we are doing. ఫైనాన్స్ డిపార్ట్మెంటే అంతా కంట్రోల్ పెట్టుకోవాలని గానీ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అంతా సీక్రేసీ పెట్టాలని గానీ లేదు. ఏప్రియల్ ఫస్టన Government already issued GO. రేపటి నుండి అమలు లోకి వస్తుంది. 50 percent of the budget will be released tomorrow. It is for the coming year. గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

SRI K.R.SURESH REDDY : From what date the GO is effectieve.

SRI Y.RAMAKRISHNUDU : Already we have issued GO. That will come into force from tomorrow onwards. అధ్యక్షా, గౌరవ సభ్యులు, వారందరికి ప్రజలను ' ఫూల్ ' చేయడం తెలుసు. కాబట్టి మేము అట్లా చేస్తున్నామని అంటున్నారు. మేము అట్లా చేయము. Already G.O. has been issued. ఎందుచేతంటే We have changed the system of the Finance Department. ఫైనాన్స్ శాఖలో సీక్రెసీ ఉండడానికి వీలు లేదు. బడ్జెటులో సీక్రెసీ ఉండడానికి వీలు లేదు. అందుచేత లిబరలైజ్ చేస్తున్నాము. సంబంధిత శాఖలకే అలకేషన్స్ ఇచ్చాము. అవన్నీ ఫ్లెక్సిబుల్‌గా ఇస్తున్నాము. ముందుగా 50 శాతం నిధులు ఇచ్చాము. వీటిని ఖర్చు చేసిన తరువాత వారు యు.సి. పంపించాల్సి ఉంటుంది. వారు ఖర్చు చేసిన దాని విషయంలో జవాబుదారీ తనం ఉంది. అకౌంటబిలిటీ పెంచాలన్న ఉద్దేశ్యముతో ముందు అమౌంట్స్ పంపించిన తరువాత రెండు ధఫాల్లో రిలీజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Not only releasing ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ యొక్క రోల్ కేవలం సూపర్‌వైజరీ రోల్ మాత్రమేనని తెలియజేస్తున్నాను. ఏదైతే 50 శాతం నిధులు విడుదల చేస్తున్నామో, వాటిని ఆయా శాఖలు ఎట్లా ఖర్చు చేస్తున్నాయో వాటిని సూపర్‌వైజ్ చేస్తున్నామే తప్ప పెత్తనం వహించాలని కాదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చుట్టూ ఇతర డిపార్ట్‌మెంట్స్‌ని త్రిప్పుకోవాలనే సాంప్రదాయానికి తెలుగుదేశం ప్రభుత్వం స్వస్థి చెపుతుందని మనవి చేస్తున్నాను. ట్రెజరీలన్నిటినీ కూడా కంప్యూటరైజ్ చేస్తున్నాము. సబ్ ట్రెజరీల నుంచి డిస్ట్రిక్ ట్రెజరీ వరకు రాష్ట్ర మొత్తం మీద ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ ఉండేట్లు చర్యలు తీసుకొంటున్నాము. ఈనాడు సబ్ ట్రెజరీ నుండి ఏదైనా సమాచారం కావాలంటే వెంటనే ఈ ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి వచ్చేస్తుందని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఈ విధంగా ఈస్ట్ గోదావరి జిల్లాలో ప్రారంభించడం జరిగింది. మిగతా జిల్లాల్లో కంప్యూటర్స్‌ని అప్‌గ్రేడ్ చేస్తున్నాము.

రా.8.30

మిగతా జిల్లాలలో కంప్యూటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. దానికి రూ.6 కోట్లు ఎలొకేట్ చేయడం జరిగింది. ఓల్డ్ కంప్యూటర్సును రిప్లేస్ చేసి, మొత్తం బడ్జెట్ రిలీజెస్ అంతా ఆన్‌లైన్ ఇన్‌ఫర్మేషను పెడుతున్నాం. ఎవరు కావాలంటే వారు ఈ ఇన్‌ఫర్మేషను తెచ్చుకోవచ్చును. ప్రతి నిమిషం రిలీజెస్ మానిటర్ చేయడానికి స్టెప్ తీసుకోవడం జరిగింది. అదే విధంగా జీతాలు, పెన్షన్ల విషయంలో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంక్సులో ఎకౌంట్సు ఓపెన్ చేయిస్తున్నాం. తూర్పు గోదావరి జిల్లాలో ఎక్స్‌పెరిమెంటల్‌గా శాలరీస్ అన్నీ డైరెక్టుగా బ్యాంకులలో తీసుకోడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వల్ల కొన్ని ప్రాబ్లెమ్సు సాల్వ్ అవుతాయి. అది గాని వస్తే క్యాష్ ట్రాన్సాక్షన్సు చేయడానికి వీలు పడదు. ఎంప్లాయీస్ ఎకౌంట్ ఓపెన్ చేసుకుంటే శాలరీ ఆ ఎకౌంటుకి డైరెక్టుగా పెడుతుంది. మీడియేటర్సుకి అవకాశం ఉండదు. ఆ విధంగా కొన్ని రిఫారమ్సు ఫైనాన్సు డిపార్టుమెంటులో తీసుకువచ్చి, డిసిప్లిన్ తెస్తున్నాం. ఈరోజు కొన్ని కొన్ని చోట్ల ఆర్టికిల్స్ చూశాం. నాన్ ప్లాను గురించి ఆర్టికల్స్ బయట చూశాం. నాన్ ప్లాన్ 1999-2000 వరకూ చూస్తే ఏవరేజ్ 22.14 శాతం ఎక్స్‌పెండిచర్ వచ్చింది. 2000-2001 చూస్తే మైనస్ 2 శాతం దగ్గరగా తీసుకురావడం జరిగింది. ఈ సంవత్సరం ఎస్టిమేట్ చూస్తే 8.5 శాతం తీసుకురావడం జరిగింది. ఆ విధంగా జీరో బేస్డ్ ఎక్సర్‌సైజ్ వల్ల నాన్ ప్లాను డ్రాస్టిక్‌గా తగ్గించడం జరిగింది. దీనిలో రూ.1800 కోట్లు బిల్ పే చేశాం. ఈరోజు కొత్తగా ఇప్పుడు పెట్టిన బడ్జెట్‌లో 8.5 శాతం నాన్ ప్లాను ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ ఉంది. భవిష్యత్‌లో 2 శాతం కంటే ఎక్కువ పెరగడానికి వీలు లేకుండా ఆలోచిస్తున్నాము. ఆ విధంగా 2 - 4 శాతం వరకూ నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఉండాలి. 15 శాతం ఏవరేజ్ మీద రిసీట్స్ గ్రోత్ ఉండాలి. ఆ విధంగా రెండూ టాలీ చేస్తే 2004 నాటికి రెవెన్యూ సర్‌ప్లస్ రావాలని ఉద్దేశం That is our plan of action. ఈనాడు ప్రభుత్వం చిత్తశుద్ధితో సిస్టమేటిక్‌గా, సైంటిఫిక్‌గా ముందుకు వెడుతోంది. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఎటెంప్ట్ చేస్తున్నాం. పాత విధానంలో ఎడ్మినిస్ట్రేషన్ స్ట్రీమ్‌లైన్ చేసుకుని ఫైనాన్షియల్ డిసిప్లిన్‌తో కొత్త విధానాలతో ముందుకు పోతున్నాం. లిటరసీ రేటు పెంచుకుని పాపులేషన్ గ్రోత్ కర్‌టైల్ చేసుకోవడం జరిగింది. పెర్‌క్యాపిటా ఇన్‌కం పెంచుకోవడం జరిగింది. జిఎస్‌డిపి పెంచుకోవడం జరిగింది. ఇంకా 2020 ఇండికేటర్సు ఉన్నాయి. ఆ విధంగా పేరామీటర్సు అచీవ్ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెడుతున్నాం. చేయాల్సింది చాలా ఉంది. ఒక కొటేషను చెప్పి

ముగిస్తాను. Poet Robert Frost said: "The woods are lovely, dark and deep. But I have promises to keep and miles to go before I sleep." అందుచేత ఈ గవర్నమెంటు అన్నీ సాధించిందనుకోవడం లేదు. రాష్ట్రంలో ఉండే రిసోర్సెస్ విపరీతంగా ఉన్నాయి. We will do hard work. గోల్సు అచీవ్ చేయడానికి we are going ahead. We are going to reach the goal. People are having total confidence in the Government. That is why they are supporting us from time to time. మీరు కూడా హార్డ్ వర్కు చేసి సలహాలు ఇవ్వండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, నాకు మళ్లీ అనుమానం వస్తోంది. ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పినదానిని బట్టి చూస్తే వీరు ఈ సంవత్సరమే అధికారంలోకి వచ్చేరా? గడచిన 6 సం.ల నుంచి వీరు అధికారంలో ఉన్నారా లేదా? ఎందుకంటే ఈ రుగ్మతలన్నింటికీ ముందున్న ప్రభుత్వమే కారణం అంటున్నారు. అన్నింటినీ సెట్‌రైట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

అధ్యక్షా, ''కాగ్'' రిపోర్టు 2000 మార్చి ది చూడండి. ఇవాళ సబ్మిట్ చేశారు ఆలస్యంగా. ఎవరూ మాట్లాడకూడదనే ఉద్దేశం అనుకుంటా. In Page 17 it says the ratio of asset-liability is all along been less than one and on the declining trend from 0.93 in 1995-96 to 0.73 in 1999-2000, indicating a deterioration in asset-liability position. అధ్యక్షా, 1994-95లో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా the asset-liability ratio was in plus. It was more than 1. 1995-96 నుంచి 0.93కి వచ్చింది. అది తగ్గుతూ 2000 మార్చికి 0.73కి వచ్చింది. ఇది సాల్వెన్సీని ఇండికేట్ చేస్తోందా? లేక ఇన్‌సాల్వెన్సీని ఇండికేట్ చేస్తోందా? ఇంతకు ముందు చెప్పాను. ప్రభుత్వం అప్పులు తీసుకోవడానికి మేము వ్యతిరేకం కాదు. కాని అది స్కేలుకీ, పౌడర్లకీ వెచ్చించకూడదని అంటున్నాం. '' కాగ్ '' రిపోర్టు నిర్ద్వంద్వంగా చెప్పింది. అవునా, కాదా? The revenue and fiscal deficit had increased significantly over the past five years though there had been decline over the current year. ఆ ఒక్క సంవత్సరంలో తగ్గాయి. The decrease in revenue deficit during that year also was however achieved at the cost, i.e., partial freezing of expenditure of Rs.3035 crores, pertaining to water supply, sanitation, housing and urban development under social services, rural development under economic services and financial assistance to local bodies and other institutions. అధ్యక్షా, ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయమా కాదా, దయచేసి గమనించండి. అధ్యక్షా, లిటరసీ గురించి చాలా గొప్పగా చెప్పారు. It is dealt with on page 40. The per centage of children actually attending schools remained stagnant between 1999-2000. The drop out rates were alarmingly high. Nearly half of the S.C. children and 2/3rd of S.T. children enrolled in junior classes did not reach class V, i.e., last stage of primary education. అధ్యక్షా, ఇంతకంటే సిగ్గు చేటైన విషయం మరొకటుందా? మీరు లిటరసీ రేటు విపరీతంగా పెరిగిపోయిందని అంటున్నారు. లిటరసీ అంటే ఏమిటి? మొన్న మా మండలంలో ఫార్మల్ ఎడ్యుకేషను వచ్చునన్న ఒకామెను ప్రశ్నిస్తే సంతకం పెట్టడం తప్ప ఏమీ రాదంది. ఆమెకు ఓనమాలు కూడా రావు. మరి సంతకం పెట్టడం వస్తే అది లిటరసీలోకి వస్తుందా?

రా.8-40

గత సంవత్సరం కాగ్ రిపోర్టులోని కొన్ని మచ్చు తునకలు చెబుతాను. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్‌కి గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి వచ్చే ఫండ్సు nearly Rs.66 crores is not spent. About 450 centres were not started denying opportunity to nearly 1.32 lakh children. నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్‌లో దాదాపు 10 లక్షల మందికి లిట్రసీ ఇప్పించామని

అంటున్నారు. అందులో only 2% of the children out of 10 lakh children have joined regular schools. ఇది గొప్పతనమేమో మీరే చెప్పాలి. మంత్రిగారు 3.30 గంటల సేపు ఉపన్యాసం చెప్పారు మా రెడ్యానాయక్ అడిగిన ఎస్‌సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులు గురించి జవాబు చెప్పలేదు. ఎస్‌సి ఫైనాన్సు కార్పొరేషన్‌కు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుకు సంబందించి 120 కోట్లరూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బు bottomless pit- ప్రభుత్వ బొక్కసంలోకి పోయింది. రెండు సంవత్సరాలు అయినది ఈ డబ్బు ఎస్‌సి, ఎస్.టి.లకు సంబందించినది దానిని ఇప్పిస్తారా అని రెడ్యానాయక్‌గారు అడిగితే దానికి జవాబు లేదు. దాని గురించి పుష్పలీల గారు స్టేటుమెంటు ఇస్తామని అంటే , ఆమెను బెదిరించి, అదిరించి స్టేటుమెంటు ఇప్పించకుండా చేశారు. ప్రభుత్వం గ్రాస్ రూట్ లెవెల్లో విపరీతంగా ఆర్థిక బాయిన్సీ వస్తుంది అని వాళ్లను చాలా గొప్పగా ముందుకు తీసుకొస్తున్నామని అంటున్నారు. రైతుల ఆత్మహత్యలు ఆంధ్రప్రదేశ్‌లోకంటే మొత్తం భారత దేశంలో ఏ ఇతర రాష్ట్రాలలో అయినా ఉన్నాయా? చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగినన్ని ఏ ఇతర రాష్ట్రాలలో అయినా జరిగాయా? ఐ.టి.ఎఫ్ కోర్సుల గురించి మాట్లాడుతూ ఐ.టి. కంపెనీల రిజిస్ట్రేషన్ 1991 సంవత్సరంలో చాలా తక్కువగా ఉన్నాయి. 1995 మేము వచ్చిన తరువాత జరిగాయి అన్నారు. ఈ ఐ.టి. ఎక్స్‌పోర్ట్సు మొత్తం భారత దేశంలోనే రీసెంటు ఫినామినా గడచిన 5,6 సంవత్సరాల నుంచి మొత్తం భారత దేశంలో అన్నీ రాష్ట్రాలలోను 5,6 సంవత్సరాల నుంచి మొదలు పెట్టబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ఐ.టి.ఎక్స్‌పోర్ట్సులో 4 సంవత్సరాల క్రితం 4వ స్థానంలో ఉన్నది. 2 సంవత్సరాల క్రితం 5వ స్థానంలోకి వచ్చింది. ఇప్పుడు 6 స్థానంలోకి వచ్చిన విషయం అవాస్థమా? పవర్ సప్లయి చాలా గొప్పగా ఉంది అంటున్నారు. అసెంబ్లీలో కూడా 5 నిముషములు కరెంటు పోయింది. ఇప్పుడు హౌస్ అవుతునే స్ట్రైట్‌వే మీ ఇష్టం వచ్చిన ఒక రోడ్డు తీసుకొని రైతులు దగ్గరకు వెళ్లి వాళ్లను అడుగుదాము . 9 గంటలు కాదు కదా, 5,6 గంటలు సప్లయి రావడం లేదు. ఆ 5,6 గంటల్లో కూడా 3,4 సార్లు ఇంటరప్షన్ లేకుండా సప్లయి జరగడం లేదు. ఈ రోజు మీరు చెప్పిన ఏ శిక్షకైనా నేను సిద్దంగా ఉన్నాను. మీరు దీనికి సిద్దమా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు చెప్పినటువంటి ఇష్యూలు అన్నీ కూడా ఈ సెషన్‌లో వచ్చాయి. ప్రతి దానికి సంబంధించిన మంత్రిగారు సమాధానం చెప్పారు. దాంట్లో కొత్తదనం ఏమి నాకు కనిపించలేదు. ఆర్.డి., ఎఫ్.డి., లోన్సు, పవర్ గురించి చెప్పాను. వీవర్సు గురించి చర్చ జరిగినప్పుడు వారు అదే డిమాండు చేశారు, ప్రభుత్వం సమాధానం చెప్పింది. ఎసెస్ట్సు, లైబులిటీస్ గురించి ఇంతకు ముందే బడ్జెటు రిప్లయిలో అడిగారు చెప్పాను. ఒక బిల్డింగ్‌కు ఈ రోజున వేసిన వాల్యూ 10,20 సంవత్సరాలు తరువాత దాని వాల్యు పెరుగుతుంది. ఏది ఏమైనప్పటికి కూడ కాగ్ రిపోర్టు ఐడింటిఫై చేసింది. కాగ్ రిపోర్టును పిఎసి చూస్తుంది అప్పుడు అధికారులు సమాధానం చెబుతారు. అసెట్సు, లైబులిటీస్ కి కొంత డిఫరెన్సు ఉన్నమాట వాస్తవం . డిఫరెన్సుకు ఆ రోజునే సమాధానం చెప్పడం జరిగింది. మళ్లీ అదే ప్రశ్న ఈ రోజు వేయడం జరిగింది. 6 సంవత్సరాలు ఏమి చేశారు అన్న దానికి ఇప్పుడు డెవలప్‌మెంటు అది చెప్పడం జరిగింది. ఈ ఇష్యూస్ అన్నీ కూడా 1995 నుంచి ఇప్పటికి కూడా నడుస్తున్నాయి. అయినప్పటికి కూడా ప్రభుత్వం పక్కా అడ్మినిస్ట్రేషన్‌తోటి సైంటిఫిక్ మెథడ్‌తోటి ఉన్నటువంటి డబ్బుని ప్రాపర్‌గా ఖర్చు పెట్టుతున్నాము. లిట్రసీ అంటే రాజశేఖరరెడ్డిగారికి అర్థం కాలేదన్నారు దానికి నేను ఏమి చెప్పలేను. లిట్రసీ రేటు కాని పాపులేషన్ కాని ఇవి అన్నీ ఇండికేటర్సు, పేరామీటర్సు The indicators and parameters are showing that we have developed. Individual issues are already replied by the Ministers over which again and again I need not respond. Anyhow, ఏమైనా న్యూ ఇష్యూస్ ఉన్నట్లయితే Government is very cautiously taking all precautions not to do any injustice to any part of the society.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం దగ్గర ఇప్పుడు కాగ్ రిపోర్టు ఇచ్చినట్లుగానే ఇన్‌టర్నల్ ఆడిట్ సిస్టమ్ ఉన్నది. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న డబ్బులు ప్రాపర్‌గా ఖర్చు చేస్తున్నామా లేదా అనే దానికి లోకల్ ఫండ్ ఆడిట్ అనేక సంవత్సరాలనుంచి అనేక డిపార్టుమెంట్సులో ఆడిట్ జరగనటువంటి మాట వాస్తవమా? ఒకవేళ ఆ రకంగా ఉన్నట్లయితే ఎప్పటిలోపల పూర్తి చేస్తారు. ఖచ్చిత మైన హామీ వచ్చే అసెంబ్లీ సెషన్‌లో లోకల్‌ఫండ్ ఆడిట్ రిపోర్టు పెడతారా? ఆ రకంగా ఉన్నటువంటి

ఎక్స్‌పెండిచర్ కంట్రోల్ చేస్తామని లేకపోతే ప్రాపర్‌గా ఖర్చు చేస్తామని అనేటటువంటి హామీనీ ప్రభుత్వం ఇస్తుందా? కాగ్ ఇచ్చిన రిపోర్టు పిఏసికి పంపిస్తాము వాళ్లు ఇచ్చిన రిపోర్టు ఇంప్లిమెంటు చేస్తాము అనే సమాధానం నాకు చెప్పవద్దు? అది ఎట్లాకు చేస్తారు. 151 ప్యారాస్‌కు కాగ్ వాళ్లు కామెంట్సు ఇచ్చారు, వారి యొక్క రిపోర్టుకు వెయిట్ చేయకుండా ఈ 151 ప్యారాస్ మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు. ప్రభుత్వం వచ్చే అసెంబ్లీలో యాక్షన్ టేకన్ రిపోర్టు పెడతారా? ఏప్రియల్ మొదటి తారీఖ నుంచి అన్నారు ఏప్రియల్ 2వ తారీఖు చేయండి మాకు ఏమి అభ్యంతరం లేదు. అడ్వాన్సు డేట్‌తో జి.ఓ. ఇచ్చినట్లుగా కనిపిస్తుంది, జనరల్‌గా అయితే అట్లా జి.ఓ. ఇవ్వరు. అంటిల్ అండ్ అన్‌లెస్ ఉద్యోగస్థులకు వాళ్లకి నమ్మకం కలగడం కొరకు ఇస్తారు . ఇటువంటివి ఇవ్వరు? ఒకవేళ ఇచ్చినా ఏప్రియల్ ఫస్టు అని మమ్ములను ఫూల్ చేయకండి. ఏప్రియల్ 2 అనండి మేము సంతోషిస్తాము. అదే రకంగా ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు
విషయంలో ఖచ్చితమైన హామీ ఇవ్వాలని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను. నేను స్ట్రైట్‌గా అడిగాను రిప్లయి కూడ స్ట్రైట్‌గా ఇస్తే బాగుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఎల్.ఎఫ్ ఆడిట్ గురించి చెప్పారు. ఆర్గనైజేషన్సు అన్నీ కూడా ఎల్.ఎఫ్. ఆడిట్ క్రింద వస్తాయి. లోకల్ బాడీస్, లైబ్రరీస్, మార్కెట్‌యార్డ్సు, ఈ సంస్థలు ఖర్చు పెడుతున్న డబ్బులు అన్నీ కూడా ఆడిట్ అకౌంట్ మెయిన్‌టైన్ చేయని పరిస్థితులు కొన్ని ఉన్నాయి. ఆడిట్ కంప్లీట్ కాని ఇన్‌స్టూషన్సు కొన్ని ఉన్నాయి . అందుచేత నేను రాగానే మొత్తం అంత కూడా రెవ్యూ చేయడం జరిగింది. ఈ నాడు మున్సిపాలిటీస్, కార్పొరేషన్సు తప్ప మిగతా అన్ని సంస్థలలో కూడా ఎరియర్సు కంప్లీట్ చేయడం జరిగింది. కరెంటు ఆడిట్ కూడా జరుగుతోంది. ఒక్క మున్సిపాలిటిసీలో 550 ఆడిట్ ఎరియర్సు మాత్రము పెండింగ్‌లో ఉన్నాయి. అది కూడా కంప్లీట్ చేయమని అన్నాము. సెక్రటరీస్ మీంటింగ్ పెట్టాము. నేను పర్శనల్‌గా చెప్పాను. సంబందించిన మినిష్టర్సుతో మీటింగ్ పెట్టడం జరిగింది ఏప్పుడో 1990లో ఇచ్చిన రూల్సు అన్నీ కూడా అమలు జరగకుండా పెండింగ్‌లో వుంటే అవి అన్నీ కూడా బయటకు తీయించి రూల్సు అన్నీ కూడా ఇప్పించాము.
రా. 8.50

ఆ రూల్స్‌లో సర్ ఛార్జీలు ఏ విధంగా ఇవ్వాలి, ఎవరికి ఇవ్వాలి, ఇవన్నీ చేసి అందరికి టార్గెట్ పెట్టడం జరిగింది. డిసెంబరు 31, కల్లా పూర్తి చేయమని చెపితే సిబ్బంది కొరత వల్ల అది సాధ్యంకాదని ఏప్రియల్ 31 వరకు సమయాన్ని అడిగారు. ఈ ఏప్రియల్ 31 కల్లా పూర్తి చేస్తారు. ఇప్పటికే చాలా వరకు కంప్లీటయ్యాయి. మునిసిపాలిటీల్లో, కార్పోరేషన్స్‌లో ఇంకా పెండిగ్ ఉన్నాయి. వీటి ఆడిట్ గురించి స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. రాబోయే శాసనసభలో కాంప్రెహెన్సివ్ లాస్ ని తీసుకువస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఇంకా ఎక్కడైనా లూప్‌హోల్స్ ఉంటే వాటిని చూడడానికి గాను ముగ్గురు పర్సన్స్‌ని పెట్టాము. ఒకరు అకౌంట్స్ చూస్తారు. రెండవ వారు అకౌంట్స్ సబ్మిట్ చేస్తారు. మూడవ వారు అకౌంట్స్‌ని ఆడిట్ చేస్తారు. ఈ ముగ్గురి పై రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయడం జరిగింది దీనికి సబంధించిన చట్టాన్ని రేపు రాబోయె శాసనసభలో తీసుకురాబోతున్నామని గౌరవ సభ్యులకు ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. మునిసిపాలిటీలను, కార్పోరేషన్స్‌ని రివ్యూ చేస్తే అకౌంట్స్ సరిగా లేవు. ఆడిట్ చేస్తామంటే అకౌంట్స్ సబ్మిట్ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. అందుచేత వారికి త్రెట్ ఇవ్వడం జరిగింది. అకౌంట్స్ సబ్మిట్ చేయకుండా, ఆడిట్ కంప్లీట్ చేయకపోతే అట్‌లీస్ట్ కరెంట్ ఆడిట్ అయినా సబ్మిట్ చేయకపోతే రాబోయే గ్రాంట్స్‌లో కోత పెడతామని ఇండైరెక్ట్‌గా వారికి త్రెట్ ఇవ్వడం జరిగింది. Audit is very important. This is public money. The people who are spending money from all sources should be accountable. అనేది క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. లోకల్ బాడీస్‌కానీ, గ్రంథాలయాలు గానీ మరొకటి మరొకటి గానీ వారికి ఇవ్వడమే కాకుండా, వారికి వచ్చే డ్యూస్ but at source మా దగ్గరే ఏదైనా ఉంటే వారికి బుక్ అడ్జస్ట్‌మెంట్ ఇవ్వాల్సింది ఉంటే, ఒకవేళ పవర్‌కి ఇవ్వాల్సినవి ఉంటే, మిగతా డిపార్ట్‌మెంట్‌లు ఇవ్వాల్సి ఉంటే, మా దగ్గరే, సోర్సు దగ్గరే కట్ చేసే పవర్ ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా ఇంటర్నల్ అరేంజ్‌మెంట్‌గా ఒక డిపార్ట్‌మెంట్ ఒక డిపార్ట్‌మెంట్‌కి కట్టడం లేదు. financial loss

ఉంది.  దీనిని కంట్రోల్ చేస్తున్నాము.  Audit is very important అని డైరెక్ట్‌గా చెప్పడం జరిగింది. ఒక్క మునిసిపాలిటీల్లో, కార్పోరేషన్స్‌లో తప్ప మిగతా డిపార్ట్‌మెంట్స్ అంతా చాలా ఫాస్ట్‌గా ఆడిట్ కంప్లీట్ చేస్తాము. ఈ విధంగా అందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఆడిట్ ఆఫీసర్లను పెట్టుకోని, అకౌంట్స్ మెయిన్‌టేన్ చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. రాబోయె రోజుల్లో చాలా కాంప్రెహెన్సీవ్‌గా లోకల్ ఫండ్ ఆడిట్ చట్టానికి అమెండ్‌మెంట్స్ తీసుకువస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీంట్లో ఒకలక్ష 18 వేల అబ్జక్షన్స్ ఉన్నాయి. వాటిని క్యాటగిరైజ్ చేశాము. ఎక్కడైతే మిసప్రాప్రియేషన్స్ జరిగాయో, అవి కానీ, ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ జరిగితే అవన్నీ స్క్రుటినైజ్ చేస్తాము. మిసప్రాప్రియేషన్ జరిగిన కేసుల్లో ఎవర్నీ వదలడం లేదు. దీని గురించి సర్‌ఛార్జీ ఇవ్వడానికి, పవర్స్ ఆడిట్ ఆఫీసర్స్‌కి ఇవ్వడం జరిగింది. దీనిని ఇంకా బలోపేతం చేయడానికి చట్టం తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. సి.ఎ.జి. రిపోర్టులో 151 ప్యారాలు ఉన్నాయి. మీము వెంటనే యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇక్కడ సబ్మిట్ చేయాలని అంటున్నారు. సి.ఎ.జి. రిపోర్టు శాసనసభలో పెట్టిన తరువాత అది పి.ఎ.సి.కి వెళుతుంది. వారు సంబంధిత శాఖాధికార్లను పిలిపించి ఎగ్జామిన్ చేస్తారు. తరువాత మళ్లీ వారు చేసిన కామెంట్స్‌తో రిపోర్టు ని ఇదే సభకి సమర్పిస్తారు. మళ్లీ గవర్నమెంట్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తుంది.

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:-  అది మాకు తెలుసు. నేనందుకే ఇందాకే స్పష్టముగా అడిగాను.

శ్రీ వై. రామకృష్ణుడు :-  పి.ఎ.సి., పి.యు.సి. కమిటీలు రిపోర్టులను గవర్నమెంట్ కి ఇచ్చి ఉంటే వాటిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇది లేటెస్ట్ రిపోర్టు. పి.ఎ.సి. కి వెళుతుంది. అక్కడ వారు అఫీషియల్స్‌ందర్ని పిలిచి ఎగ్జామిన్ చేస్తారు.తరువాత రిపోర్టుని పెడతారు. దానిని ప్రభుత్వం పరిశీలించి యాక్షన్ టేకెన్ రిపోర్టుని పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ ఏప్రియల్ ఫస్ట్ గురించి చెపుతారు. పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాలను నమ్ముకొంటే మనం ముందుకు వెళ్లలెము. మోడ్రన్ టెక్నాలజీ డెవలప్ ఔతోంది. ఏప్రియల్ ఫస్ట్, లేకపోతే ముహూర్తములు తదితరాలు పట్టించుకోకుండా మేము జీ.ఓ.ని జారీ చేయడం జరిగింది. అది రేపటి నుండి అమలులోకి వస్తుంది. ఇది క్రొత్త సిస్టమ్ అని తెలియజేస్తున్నాను. బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి అడిగారు. ఇదే విషయం జీరో అవర్‌లో వస్తే నేను స్పష్టముగా సమాధానము చెప్పాను. ఏవైనా బ్యాక్‌లాగ్ పోస్టులు ఉంటే వాటి గురించి టోటల్‌గా ఎగ్జామిన్ చేస్తాము. ఇప్పుడు రిక్రూట్‌మెంట్ లేదు. రిక్వయిర్డ్ బేసిస్‌పై జరుగుతోంది. ఎస్.సి. ఎస్. టి బ్యాక్‌లాగ్స్ ఏవైతే ఉన్నాయో వాటికి రూల్స్ కానీ, కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ కానీ ఉంటే గవర్నమెంట్ తప్పకుండా వాటిని ఎగ్జామిన్ చేస్తుంది. కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌కి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భముగా మరోసారి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :-  అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతు సిఎజి రిపోర్టు తరువాత పి.ఎ.సి. మరియు పి.యు.సి. లకు వెళుతుందని, ఆ తరువాత రిపోర్టు సభలో పెడతారని, దానిని ప్రభుత్వం పరిశీలించి యాక్షన్ టేకెన్ రిపోర్టు పెట్టడం జరుగుతుందని చెప్పారు. మరి ఈ రోజు హౌజ్‌లో సమర్పించిన నివేదికలో ఈ యాక్షన్ టేకెన్ రిపోర్టు లేదు. ఇది ఉంటే నేను ఆ ప్రశ్న వేసేవాడిని కాదు. మాక్కావల్సింది మీరేమి యాక్షన్ తీసుకొంటున్నారు. పబ్లిక్ ఫండ్స్ మిస్‌యూజ్ కాకుండా ఉండడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు. దాని గురించి చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు :-  అధ్యక్షా, రీసెంట్‌గా పెట్టిన సిఎజీ రిపోర్టులో ఏవైనా అయిటమ్స్ ఫైండ్ అవుట్ చేసి అందులో, అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి ఏవైనా ఛేంజస్ చేయమని చెప్పి ఉంటే, ప్రభుత్వం వీటన్నిటిని సూమోటో గా చేస్తుంది. Government wants to improve the system of administration. దాంట్లో వారి కాంట్రిబ్యూషన్ ఉంటే డెఫినెట్‌గా

ఎగ్జామిన్ చేస్తాము. మనకున్న పద్ధతి ప్రకారముగా పి.ఎ.సి. కి ఇవి వెళతాయి. అక్కడ నుండి వచ్చిన తరువాత we will try to take necessary action in this regard.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the book with regard to Financial Accounts for 1999-2000 is submitted to the august House. It clearly shows that there is a saving of Rs.4,467 crores. Will the Minister for Finance say that this amount of Rs.4,467 crores shown as saving is apparently because of the freeze in major Government Departments like Education, all Welfare Departments, Urban Development, Women and Child Welfare, Agriculture, Irrigation, Industries, R & B and Civil Supplies? Why did you have a freeze on this huge amount of Rs.4,467 crores? Thereby, you have deprived the departments concerned to take up developmental works. Is it fiscal prudence? Is it fiscal reforms undertaken? For three hours we were hearing. He made tall claims about the development that the Government has done. Is it proud to the record of the Finance Minister that last year because of the bad position of the ways and means for 291 days he has taken OD? We know about the CAG report. I want to read out a portion from the CAG Report because of the reason that I want to rebut the so-called tall claims of the Finance Minister. The CAG Report clearly says. It is rebutal also. Will the Minister for Finance be kind enough to say?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker,

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I am not yielding. Unfortunately, he is not the Finance Minister and still he has got hung of it. The CAG Report questions why the Government is raising high cost borrowings of 11 to 14%. This investment in Government Companies is bringing insignificant return and it is less than 1% during the five years during 1995-2000. These are the indicators of financial performance. The Hon'ble Finance Minister loudly talks about the performance of the State Government. There is a negative balance of current revenue in four out of five years suggesting that the Government has to depend only on borrowings to meet its plan expenditure except 1997-98. It is very important and I want to be clarified whether this is right or wrong. The CAG Report on Revenue Receipts says that at the end of March, 2000 the uncollected revenues in Sales Tax, State Excise Duties, Stamp Duty, Registration Fees and Electricity amounted to Rs.2,264.67 crores. Moreover, on power sector after reforms the CAG Report says that the excessive T & D losses of 18.9 to 33.1% went against the C.I norm of 55.1% which resulted in a loss of revenue of Rs.3,040 crores, adequate to set up a 860 M.W Thermal Power Plant.

MADAM SPEAKER: Please conclude.

SRI ASADUDDIN OWAISI: Madam, I am completing. Madam Speaker, what is the real difference between the TDP and the Congress Party? In his speech the Hon'ble Finance Minister has said that they inherited this, this Government has done and that they have not done. What is the real difference? Naxalite problem is there. Fake encounters are there. Custodial deaths are taking place. They had TADA and you have Andhra Pradesh Organised Crime Control Act. What is the real difference? Last year, for Minorities Welfare a budget allocation of Rs.32 crores was made but you have given only Rs.11 crores. Still you stand here with your heads held high and say that you are doing good for minorities. Out of Rs.32 crores you have given only Rs.11 crores but not single Pie has been given for development of Urdu. It is better that this Party is called not Telugu Desam but Telugu Desam Congress Party and it is right name for this Party.
రా.9.00

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇవన్నీ కూడా అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. ఫ్రీజ్ గురించి దాంట్లో వుంది, we are not denying it. మొత్తం ఇయరంతా కాదు, ఎప్పుడైనా లాస్ట్ క్వార్టర్‌లో ప్రాబ్లం వస్తే ముందు రెవెన్యూ ఇన్‌ఫ్లోస్ చెక్ చేసుకున్న తర్వాత అవుట్‌ఫ్లోస్‌ను పంపించడం జరుగుతుంది. This is only financial management. వేస్ అండ్ మీన్స్ గురించి చెప్పడం జరిగింది. లాస్ట్ ఇయర్ వేస్ అండ్ మీన్స్‌కు రూ.3వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. This House had

approved it. ఈ సంవత్సరం కొత్త బడ్జెటులో వేస్ అండ్ మీన్స్ క్రింద రూ. 3వేల కోట్లు పెడుతున్నాం . సోర్సెస్ క్రియేట్ చేయలేనపుడు వేస్ అండ్ మీన్స్ గాని, ఓ.డి. కుగాని వెళ్లే సాంప్రదాయం వుంది. ఓ.డి. గాని, వేస్ అండ్ మీన్స్ గాని beyond time limitకు వెళ్లినట్లయితే we will be defaulters. ఆ డిఫాల్టర్ స్టేజీకి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రాలేదు. We are going to improve entire system. ఈనాడు స్టేట్ ఫైనాన్స్ సిస్టం అంతా బాగా వుందని ఎక్కడా నేను చెప్పలేదు. మా స్ట్రేటజీ రిపోర్టులో కూడా క్లియర్‌గా వుంది. ఈరోజు వున్న పరిస్థితులో స్టేట్ గవర్నమెంట్ మీద ఫైనాన్షియల్ మేటర్స్‌కు సంబంధించి చాలా స్ట్రెస్ వుంది. ఒకవైపు సెంట్రల్ గవర్నమెంటు నుంచి డివొల్యూషన్స్ బాగా తగ్గిపోతున్నాయి, మన స్టేట్ సోర్సెస్ పెంచుకున్నప్పటికీ అవి తగ్గిపోవడం వల్ల, ఖర్చులు ఎక్కువ కావడం వల్ల , డిమాండ్ పెరగడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయి. రాబోయే రోజుల్లో దీన్ని సెటర్రైట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం . దానికి సంబంధించి అందరి రిపోర్ట్సు, సజెషన్స్ తీసుకుంటామని మనవి చేస్తున్నాను. కాగ్ రిపోర్టు గురించి చెప్పారు. దాని గురించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. పాయింట్స్ అన్నీ నోట్ చేసుకుంటున్నాం, పిఎసి లో ఎగ్జామిన్ చేస్తారు, కాగ్ రిపోర్టు డిఫర్ కావడం జరుగదు. ఇంతకు ముందు కూడా సమాధానం చెప్పడం జరిగింది. మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. అన్‌కలెక్టెడ్ టాక్సెస్ గురించి చెప్పారు. దాదాపు రూ.1200కోట్ల టాక్స్ వేరియస్ స్టేజెస్‌లో కోర్టుల్లో వున్నాయి. రూ.1200 కోట్లు ఎక్స్‌క్లూజివ్‌గా కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించి కోర్టులో కేసులున్నాయి. మిగతా డిపార్టుమెంట్లకు సంబంధించి అయిదు, పది కోట్లకు మేరకు కోర్టుల్లో కేసులున్నాయి, వీటిని అన్‌కలెక్టెడ్ రెవెన్యూస్ క్రింద వాళ్లు చూపిస్తున్నారు. సంబంధించిన వారందరికీ మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం, జి.పి. లకు కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం, క్వాసీ జుడీషియల్ పవర్స్ వున్న డిపార్టుమెంట్ల వాళ్లందరికీ కూడా ఈ విషయం గురించి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం . ఈ స్టే లను వెకేట్ చేయించడానికి గవర్నమెంటు చర్యలు తీసుకుంటోంది. ఆ రెవెన్యూ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం, ఎందుకుంటే Government is facing dearth of money. In all angles, we are trying very hard to get resources. మీరు ఇచ్చిన సజెషన్స్‌ను దృష్టిలో వుంచుకుని, Government will go ahead. మైనారిటీ వెల్ఫేర్ గురించి అడిగారు, మైనారిటీ వెల్ఫేర్‌కు లాస్ట్ బడ్జెట్‌లో రూ.32కోట్లు పెట్టాం . అందులో బహుశా రూ.15కోట్లు రిలీజ్ చేశారని అన్నారు, మిగతా విషయం నేను వెరిఫై చేసి గౌరవ సభ్యులకు సమాచారం పంపిస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ఇంతకుముందు ఆర్థిక శాఖా మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగాను. బి.సి. కార్పోరేషన్‌కు సంబంధించి 2000-2001లో తమరు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. 2001-2002లో రూ.1.75కోట్లు మాత్రమే పెట్టారు. ఏ రూపకంగా మీరు సుమారు నాలుగు కోట్ల మందిని ఉద్ధరిస్తారు? అప్‌లిఫ్ట్‌మెంటు గురించి చెబుతున్నారు, బెల్లం లేకుండానే బూరెలు చేస్తారా, వాస్తవాల గురించి వివరించవలసిందిగా కోరుతున్నాను. చాలా ఇంటెలిజెంట్‌గా ఫైనాన్స్ మినిస్టర్‌గారు కాంగ్రెస్ తప్పిదాలు చెప్పారు. చాలా మంచిది. రూ.13కోట్ల అప్పు నుంచి రూ.39కోట్ల అప్పు అయింది. ఆమేరకు పర్మనెంట్ ఉత్పత్తి చేసే వనరులు పెరిగాయా? చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా రిపోర్టు (సివిల్)లో పేజీ నెం .49 ఒకసారి చూస్తే, వికలాంగులకు సంబంధించి విజ్ఞాన విద్యా పథకానికి కేంద్ర ప్రభుత్వం పంపిన రూ.50కోట్లను విడుదల చేయకుండా మా దగ్గరనే వున్నాయని చెబుతున్నారు. ఆఖరుకు వికలాంగులను కూడా వదలి పెట్టలేదు. నిజమా, కాదా? ఒకసారి చూడండి. పేజీ నెం .3 లో విద్యుత్ సుంకాలు, పన్నులు, రెవెన్యూ రాబడుల గురించి చెప్పారు. 1997-98, 1998-99లో వచ్చిన రాబడులు 98-99 క్రింద సర్దుబాటు చేయడం వల్ల 44శాతం తగ్గుదల వున్నట్లు చెప్పారు. హెచ్.పి. రూ.50 నుంచి రూ.110 అయింది, రూ.110 నుంచి రూ. 220 అయింది. యూనిట్ వినియోగం ద్వారా రూ.600 పైన పెరగబోతోంది, ఇది నిజమా, కాదా? ఎవరికీ ఏవిధంగానూ ఖర్చు పెట్టడం లేదని స్పెసిఫిక్‌గా చెప్పారు. మేము పార్టీకి సంబంధించి ఏరకమైన ఖర్చు చేయడం లేదని స్పెసిఫిక్‌గా చెప్పారు. దీనికి సంబంధించి నా దగ్గర ఒక పేపర్ వుంది, మీకు పంపిస్తున్నాను. రాష్ట్ర పార్టీకి చెందినకంప్యూటర్ ఫోటో గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు తెచ్చే ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ గుర్తింపు కార్డు మీ నాయకత్వానికి సహకరించగలదని తెలియజేస్తున్నాము అని ఈ పేపర్ లో వుంది. ఇంతకంటే ఏమి కావాలి? అధికారుల కోసం ఈ గుర్తింపు

కార్డులేమిటి? you are totally misusing the amount. అవునా, కాదా? అధ్యక్షా, ఈ పేపర్‌ను మీకు పంపిస్తున్నాను, చూడండి(తన దగ్గరవున్న పేపర్ క్లిప్పింగును గౌరవ సభాపతికి పంపించారు). మేము ఏమీ చేయడం లేదని చెబుతున్నారు, ఈవిధంగా చేస్తున్నారు, వాస్తవమా? కాదా? గొర్రెల కాపలాదారులకు పోయిన సంవత్సరం రూ. 83కోట్లు ఇచ్చారు. ఖర్చు పెట్టింది మాత్రం నిల్ . ఈ సంవత్సరం బడ్జెట్ ఎలోకేషన్స్ ఏమిటో చూపించలేదు. చేనేత కార్మికులకు సంబంధించి రూ.15కోట్లు ఇచ్చారు, వాళ్లకు రూ.20కోట్ల వరకు బకాయిలున్నాయి. అడిషల్‌గా ఏమైనా బడ్జెట్ ఇస్తారా? చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఆల్‌రెడీ వెల్ఫేర్ స్కీమ్సు క్రింద 1999-2000 సంవత్సరంలో ఎంత ఖర్చు చేశాం, 2001 సంవత్సరంలో కంప్లీట్‌గా ఎంత ఖర్చుపెట్టబోతున్నాం, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగుల సంక్షేమం గురించి ఇంతకుముందే అంతా క్లియర్‌గా చెప్పాను. వారు ఇండివిడ్యువల్‌గా అడుగుతున్నారు, చెప్పిన విషయాలను మళ్లీ చెప్పడం మంచిది కాదు. ఎతెంత రిలీజ్ చేశామో సమాచారం కావాలంటే గౌరవ సభ్యులు నర్సింహయ్యగారికి పంపిస్తానని తెలియజేస్తున్నాను.

డా. ఎం .వి . మైసూరారెడ్డిః అధ్యక్షా, గ్రామీణాభివృద్ధి కోసం 2000-2001 సంవత్సరం క్రింద రూ. 420కోట్లు చూపించారు, కాని మళ్లీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఈ సంవత్సరం వచ్చేసరికి రూ.180 కోట్లు మాత్రమే వున్నాయి. యూనిట్ ఆఫీసర్స్‌ను పెట్టి, గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. కేటాయించిన డబ్బును డైవర్ట్ చేశారా? లేక మ్యాచింగ్ గ్రాంట్ లేక రూ.180 కోట్లకు కుదించారా? రెవెన్యూ రిసీట్స్ తదితర వాటి గురించి అడిగితే అన్నీ చెప్పాం కాబట్టి రిపిటిషన్ ఎందుకు అని అన్నారు. నేను మళ్లీ వాటిని అడగదలుచుకోలేదు.

రా.9.10

అధ్యక్షా, గ్రామీణాభివృద్ధిలో రూరల్ డెవలప్‌మెంట్ అవుట్ లేలో రు.424కోట్లు 2000-01 సంవత్సరంలో చూపించారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్ వచ్చేసరికి రు.180కోట్లు అయ్యాయి. అంటే ఆ అమౌంట్ డైవర్ట్ చేశారు. మ్యాచింగ్ గ్రాంట్ ఏమైనా ఉందా? రెవిన్యూ డెఫిసిట్ పెరిగిపోతుందని ఒప్పుకున్నారు. ఆర్‌బిఐ లో మూడవ స్థానంలో ఉందన్నారు. అవన్నీ నేను అడగదలచుకోలేదు. ఒక్క రెవిన్యూ విషయంలో కాంగ్రెసు గవర్నమెంట్సుతో కంపేర్ చేశారు. కాబట్టి ఒక క్లారిఫికేషన్ అడుగుతాను. మీరు మూడున్నర గంటలు చెప్పి అలసి పోయారు. చిన్న కథ చెప్పి ముగిస్తాను. రెవిన్యూ రిసీట్స్ కాంగ్రెసుతో పోల్చారు. పర్సెంటేజెస్‌తో చెప్పారు. బాగానే ఉంది. 1957-58 నుండి 1982-83 వరకు 25 సంవత్సరాలు ఉంది. రెవిన్యూ రిసీట్స్ కేంద్రప్రభుత్వం నుంచి వచ్చేవి, టాక్సు, ల్యాండ్ రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ఫీజు రు.12,357కోట్లు వాస్తవమా, కాదా? 1990-91 సంవత్సరం నుండి 1994-95 వరకు రు.35,730కోట్లు వాస్తవమా, కాదా? 1995-96 నుండి 1999-2000 వరకు అంటే ఐదు సంవత్సరాలలో రు.65,970కోట్లు అంటే రెవిన్యూ ఇన్‌కమ్ ఎంత పెరిగిపోయిందో చూడండి. ఒక్క సంవత్సరంలోనే రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రు.19,717కోట్లు అంటే ఎంత అభివృద్ధి చెందాలో చూడండి. ఎంత అభివృద్ధి చెంది ఉండాలో కాని మనకు అంత అభివృద్ధి కనిపించడం లేదు. నియోజక వర్గంలో ఎక్కడికి వెళ్లినా, వారు బోరు అడిగినా డబ్బు లేదు అంటున్నారు, ఇల్లు కట్టాలన్నా డబ్బు లేదంటున్నారు. రోడ్డు వేయాల న్నా డబ్బు లేదంటున్నారు. మీరు విజన్ 2020లో on the fiscal front Andhra Pradesh experienced severe crisis from the mid 1980 onwards mainly due to declining revenue, raising public expenditure on the subsidy, salaries, welfare programmes etc., అని చెప్పి చెప్పారు. మరల బడ్జెట్ స్పీచ్‌లో రెవిన్యూ ఆదాయం బ్రహ్మాండంగా వస్తుందని చెప్పారు. కావాలంటే బడ్జెట్ స్పీచ్‌లోని పేజ్-6లోని 13వ పేరాగ్రాఫ్ స్టేట్ ఓన్ రెవిన్యూ గురించి చెప్పారు. ఎక్కువ సమయం లేదు కాబట్టి నేను చెప్పడం లేదు. పాపం ఒక గ్రామంలో ఐదుగురు బావమరుదులు కలిసి బావను తంతున్నారు. ఏమిటి మీ బావను కొడుతున్నారని అడిగితే, నా పత్తి చేలో పడి మా బావ బర్రె మేసి పోయిందని చెప్పారట. పది మంది కలిసి మీకు పత్తి చేను లేదు, మీ బావకు బర్రె లేదు కదా, ఏమిటి విషయం అని అడిగితే, నిజమే నాకు పత్తి చేను లేదు, మా బావకు బర్రె లేదు అన్నారంట. ఏమిటి విషయమని అడిగితే, రాత్రి బావ ఇంటికి వచ్చి బర్రెను పట్టుకొని తెస్తాను, మా బావ

చేలో మేపుకొని వస్తాను, రాత్రి పాలు పిండి ఇవ్వు, మన ఇంటిలో పాలు పెరుగుకు సరిపోగా, మిగిలిన పాలు ఏమి చేస్తావని భార్యను అడిగాడంట. ఆమె పుట్టింటి మీద మమకారంతో మిగిలిన పాలు మా అన్నగారికి ఇస్తానన్నదంట. మీ అన్నగారికి ఇస్తావా? అని భార్యను కొట్టాడంట. అందుకని బావమరుదులు వచ్చి మా పత్తి చేలో బర్రెను మేపుతావా అని బావను కొడుతున్నారంట. అలా ఉంది మన అభివృద్ధి. పర్సెంటేజెస్‌లో బాగానే ఉన్నాయి. కాని రోడ్లు లేవు, బోర్లు లేవు. అందుకని ఈ కథ వల్ల మీకు ప్రేరణ వస్తుందని చెప్పాను.

శ్రీ పై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ మూడున్నర గంటలూ అదే చెప్పాను. నా సమాధానం అదే. 1956వ సంవత్సరం నుండి 1983 వరకు ఈ రాష్ట్రానికి బర్రెలు మిగల్చలేదు, ఆ గడ్డిని కూడా మిగల్చలేదు. ఇవి రెండూ రావడానికి చూస్తున్నాము. ఇప్పుడు పాలు వస్తున్నాయి. పాలు త్రాగి హ్యాపీగా ఉండండి. మీరు టీ త్రాగండి. అదే విధంగా మైసూరా రెడ్డిగారు రూరల్ డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. లాస్ట్‌టైమ్ కూడా చెప్పాను. ఇఎఫ్‌సి వారి గ్రాంట్సు రాలేదు. ఆ విధంగా ఇఎఫ్‌సి నుండి రావలసిన షార్టేజెస్‌లో రు.750కోట్లు వచ్చింది. అందువల్ల అక్కడక్కడ తగ్గించుకోవలసిన అవసరం వచ్చింది. రూరల్ డెవలప్‌మెంట్‌కు వచ్చే గ్రాంట్సు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చే గ్రాంట్సు, వేరే ఛానల్సు నుండి వచ్చే గ్రాంట్సు త గ్గిపోయాయి. ఆ విధంగా రెండు రకాలుగా రిసోర్సెస్ క్రంచ్ వచ్చింది. దాని వల్ల అన్ని డిపార్ట్‌మెంట్సుకు తగ్గిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి (మునుగోడ్) : అధ్యక్షా, మంత్రిగారు హైదరాబాదు సిటీని బ్రహ్మాండంగా డెవలప్ చేశామని చెప్పారు. దాని వల్ల వేరే కంట్రీస్ నుండి వచ్చిన వారు, వేరే రాష్ట్రం నుండి వచ్చిన వారు ఆంధ్రరాష్ట్రం బ్రహ్మాండంగా డెవలప్ అయిందని అనుకుంటున్నారని మన మంత్రిగారు చెబుతున్నారు. దాని గురించి చెబుతున్నాను. మా నిజామ్ సర్కారు కూడా డెమోక్రసీ లేకుండా రాజరికంలో ఉండి, ఆ కాలంలో హైదరాబాదు సిటీని నీట్‌గా అద్దంలాగా పెట్టి, డ్రెయినేజ్, వాటర్ సప్లై అంతా చేశారు. ఆరోజు హైదరాబాదు, వరంగల్, గుల్బర్గా, ఔరంగాబాద్ మాత్రమే డెవలప్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేవు, మంచినీరు లేవు. కాబట్టి హైదరాబాదు సిటీని డెవలప్ చేసి అది కూడా మెయిన్ రోడ్సు డెవలప్ చేసి, లోపల ఒట్టిగా, డెవలప్ చేయకుండా ఉంచారు. ఈ విధంగా ప్రభుత్వం చెప్పే దాని గురించి సోషల్ ఆబ్లిగేషన్ ఫుల్‌ఫిల్ చేయడానికి నిజాం సర్కారు చేసినట్టుగా కాకుండా మీరు గ్రామాలను కూడా డెవలప్ చేయాలి. కాంగ్రెసును వదిలిపెట్టండి. ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకాని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్సు, అప్పుడు కట్టిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఆల్విన్, ఆజంజాహి మిల్స్ , ట్రాన్స్‌పోర్టు నేషనలైజ్, రైల్వే స్టేషన్సు, బస్సెస్ పెట్టినట్లుగా ఈ గవర్నమెంట్ ఏదైనా కొత్త ప్రాజెక్టు చేసిందా? మా నిజాం సర్కారు పెట్టిన ఫ్యాక్టరీలను అమ్ముకొని గవర్నమెంట్ ఖజానాలో పెట్టుకుంటుంది. ఖిజ్జీ ఖౌజ్జీ జౌటరుఝఙ్జూ జ్చిట ఞ్చు ఛౌరుఝఇఙ్జూఞ్జూడఠిజోఙ్జూఞ్ఛీ. డెవలప్‌మెంట్ లేదు. ఇరిగేషన్ ప్రాజెక్ట్సు లేవు.

శ్రీ ఎన్. రాజలింగం (చేర్యాల) : మేడమ్ స్పీకర్, మీకు వందనాలు తెలియచేస్తున్నాను. సుమారు సంవత్సరంన్నర గడచి ఇప్పటివరకు కూడా మా నియోజకవర్గం గురించి చెప్పుకోవాలంటే సమయం దొరకలేదు. ఇప్పటికైనా అవకాశం దొరికినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. చేర్యాల ప్రాంతం గురించి జగమంతా తెలుసు. అతి ఎత్తైన ప్రాంతం . వర్షాభావ పరిస్థితులుండి కేంద్రప్రభుత్వం చేత శాశ్వత కరువు ప్రాంతంగా ఉన్న చేర్యాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వెనుకబడి ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం మా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని డార్క్ ఏరియాగా ప్రకటించారు. ప్రతి సంవత్సరం కరువుకాటకాలతో ఉండే మా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి తెచ్చి 84లో ప్రధానమంత్రిగారిని పిలిపించి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ మంజూరు చేయించడం జరిగింది. పూజ్యులు, అమరులైన అప్పటి ముఖ్యమంత్రిగారు రామారావుగారు, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీగారు కూడా లేరు. వారు వాగ్ధానం చేసిన తరువాత వరదలతో, కరువుతో దాదాపు 84 నుంచి 93 వరకు పోరాటాలు

చేసి పివి.నర్సింహరావుగారితో శంఖుస్థాపన చేయించడం జరిగింది. కాని అప్పటి నుండి ఇప్పటి వరకు మరుగున పడింది. రు.960కోట్లతో మంజూరై, శంఖుస్థాపన అయిన తరువాత కార్యక్రమం మరుగున పడింది. మాది సోమాలియాను మరిపించే కరువు ప్రాంతం . ఇంటి నుంచి ఫోన్సు వస్తున్నాయి. రెండు సంవత్సరాలనుండి అందరి ముఖాలు చూస్తున్నాము. నా ముఖం కనపడడం లేదని అంటున్నారు. దయచేసి అవకాశం ఇవ్వండి. మా ప్రాంతం గురించి చెప్పడానికి అవకాశం కల్పించండి.

మేడమ్ స్పీకర్ః స్పెషల్ మెన్షన్‌లో ఐ విల్ గివ్ యు ఆపర్చునిటీ.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, గోవర్థన రెడ్డిగారు నిజాం ప్రభుత్వం గురించి చెప్పారు. ఆ రోజున నేను కూడా లేను. గోవర్థన్‌రెడ్డిగారికి తెలుసేమో, వారి పరిపాలన గురించి చెప్పారు. గోవర్థన్‌రెడ్డిగారికి ఒక సలహా చెబుతున్నాను. ట్యాంక్‌బండ్ వైపు, నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లి ఐదు నిమిషాలుండి, అక్కడున్న ప్రజలను అడిగితే, ఎలా డెవలప్ అయిందో వారు చెబుతారు. సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి చెప్పారు. దానిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి గవర్నమెంట్ కమిటెడ్‌గా ఉంది. దానిలో ఏ విధంగా తేడాలు లేకుండా వంద శాతం ఇంప్లిమెంట్ చేస్తుంది. దానిలో ఉన్న స్పిరిట్‌ని తీసుకొని తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తూ ఉంది.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clauses 3, 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clauses 3, 2, Schedule, Clause 1, Enactiang Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clauses 3, 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clauses 3, 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Apporopriation (No.3) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Apporopriation (No.3) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Praeesh Appropriation (No.4) Bill, 2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Praeesh Appropriation (No.4) Bill, 2001 be passed"

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER:  The question is:

"That Andhra Pradesh Appropriation (No.5) Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER:  The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU:  Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriations (No.5) Bill,2001 be passed."

MADAM SPEAKER:  The question is:

"That the Andhra Pradesh Appropriations (No.5) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill,2001 be taken into consideration.

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU:  Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Andhra Pradesh Appropriation (No.7) Bill,2001 was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill,2001 be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill be taken into consideration."

**(Pause)**

The motion was adopted and the Bill was considered..

MADAM SPEAKER: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill,2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill,2001 be passed."

**(Pause)**

The motion was adopted and the Bill was passed.

# సమితుల నివేదికల సమర్పణ

## (1) విశేషాధికారముల సమితి

SRI K.CHANDRASEKHARA RAO: Madam Speaker, I beg to present:

"The First Report of the Committee on Privileges (2000-2001) on observance of protocol by the Government officials in dealing with the Legislators." be presented and that the recommendations contained in the Report be adopted."

MADAM SPEAKER: Report presented.

SRI K. CHANDRASEKHARA RAO: Madam Speaker, I beg to move:

"That the recommendations contained in the First Report of the Committee on Privileges (2000-2001) on observance of protocol by the Government officials in dealing with the Legislators be adopted."

MADAM SPEAKER: Motion moved. Now the question is:

"That the recommendations contained in the First Report of the Committee on Privileges (2000-2001) on observance of protocol by the Government officials in dealing with the Legislators be adopted."

(Pause)

The motion was adopted.

MADAM SPEAKER: The Reports of the Committee on Estimates and the House Committee on Power Tariff are deemed to have been presented.

## (2) అంచనాల సమితి

SRI SUDDALA DEVAIAH (Narella) : Madam Speaker, I beg to present:

"A copy in each of the following Reports of the Committee on Estimates (2000-2001):

i) Sixth Report of the Committee on Estimates on Neelam Sanjeeva Reddy Sagar Project (Srisailam Project),

ii) Seventh Report of the Committee on Estimates on implementation of ITDA Schemes in Srisailam Agency Areas and

iii) Eighth Report of the Committee on Estimates on Rayalaseema Thermal Power Project."

MADAM SPEAKER: Repot presented

## (3)విద్యుత్ ఛార్జీలపై సభా సంఘం

SRI R.PRAKASH REDDY (Narasampet) : Madam Speaker, I beg to preent:

"The Report of the House Comittee on Power Tariff."

MADAM SPEAKER: Report presented.

SRI N.INDRASENA REDDY: Madam, I am having an objection in respect of the report of House Committee on Power Tariff.

MADAM SPEAKER: What is your objection?

రా. 9.20

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, హౌసు కమిటి రిపోర్టు విషయంలో ఆబ్జెక్షన్ వుంది. మనం లాస్టు అసెంబ్లీలో – పవర్ టారిఫ్ విషయంలో హౌసు కమిటిని వేయడం జరిగింది. ఆ కమిటిలో మీరు సభ్యులుగా నన్ను వేశారు మా పార్టీ తరపున. అన్ని రాష్ట్రాలు తిరిగి వచ్చిన తరువాత ఈ రిపోర్టు తయారు చేసిటప్పుడు, అనేక పర్యాయాలు అసెంబ్లి బిల్డింగులో మీటింగు చేయడం జరిగింది. రిపోర్టు తయారు చేసేటప్పుడు అభిప్రాయాలు డిస్కస్ చేయడం జరిగింది. కాని, రిపోర్టులో మాత్రం ప్రత్యేకంగా మేము చెప్పిని విషయాలు క్యాప్టివ్ జనరేషన్‌కు సంబంధించిన విషయాలు, రికవరి ఆఫ్ ఎలక్ట్రిసిటి డ్యూస్, మిగతా స్టేట్సులో కంపారిజన్ స్టట్‌మెంట్సు, డ్రైలాండు ఏరియాయొక్క టారిఫ్ విషయంలో ఏవి కూడా రిపోర్టులో ఇన్‌కార్పొరేట్ చేయలేదు. డిస్కషన్‌లో, మినిట్స్‌లో మాత్రం చాలా క్లియర్‌గా స్పష్టంగా ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. కాని, వారు దీంట్లో ఇన్‌కార్పొరేట్ చేయకపోవడం చాలా దురదృష్టకరం. ఇది ఒక కమిటి కే కాకుండా సభ్యులకు కూడా అన్యాయం చేసినవారము అని చెప్పుతున్నాను. ఎందుకంటె, I have given a written letter to you.

MADAM SPEAKER: It is under examination.

SRI N.INDRASENA REDDY: It should be incorporated in the report as a dissent note.

MADAM SPEAKER: I will let you know. You have given me a letter. But there are no precedents or rules or any rulings with regard to incorporating the letter of the member of the House Committee for any further action.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఈ హౌసులో ఇంతకు ముందు వుంది. డిస్కస్ చేసిన తరువాత – డిస్సెంట్ నోట్ ఇచ్చాను. ఒకటి ఎస్యూరెన్సు ఇవ్వండి? ముందు మాట ఇవ్వండి?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : నేను అవకాశం ఇచ్చాను ......

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : ముందు మా మాట విన్న తరువాత , you can take a decision if you are not convinced.

మేడమ్ స్పీకర్ : మీరు చెప్పిన తరువాత నేను చెప్పడం జరిగింది .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : మేడమ్ స్పీకరుగారు, ఈరకమైన మీటింగులో కూర్చునవ్న తరువాత, ఛైర్మన్‌గారు ఇవన్నీ ఏక్సెప్టు చేస్తున్నామని చెప్పిన తరువాత మేము మా అభిప్రాయాలు కమిటి రిపోర్టులో పెడతాము అని అన్నారు . ఈరకమైన కంప్లయింట్సును ఇంతకు ముందు ఇన్‌కార్పొరేట్ చేశారు . మేము మిమ్మల్ని రెక్వెస్టు చేసేది ఏమిటంటె, ఇంతకు ముందు వున్న ప్రిసడెంట్సు చూసి, దీన్ని ఏక్సెప్టు చేస్తామని చెప్పండి? మేము ప్రిడెంట్సు చూపిస్తాము .

శ్రీ ఆర్ . ప్రకాష్‌రెడ్డి : సహచర శాససనభ్యులు, గౌరవనీయులు, బిజెపి. ఫ్లోర్ లీడరుగారు, శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు ఆ కమిటిలో మెంబరుగా వున్న విషయం మీకు తెలుసు . సీనియర్ లెజిస్లెటరు, హౌసు కమిటి గురించి పూర్తిగా అవిగాహన వుంది అనమకుంటున్నాను . అలాంటి వ్యక్తి, తన అభిప్రాయాలు దీంట్లో రాలేదు అని వ్యక్తిగతమైన అభిప్రాయాలు పెట్టలేదని చెప్పడం దురదృష్టకరమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఏవి అయితే స్టేట్సు తిరిగామో, ఏవి అయితే ఆబ్జర్వేషన్స్ చేశామో , మీటింగు కండక్టు చేశామో, ఆ ప్రొసీడింగ్సు పూర్తిగా హౌసు కమిటిలో చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది . హౌసు కమిటి రిపోర్టులో 144 పేజీలు వున్నాయి . 144 పేజెస్, వివిధ స్టేట్సుకు సంబంధించిన ప్రొసీడింగ్సు ఉన్నాయి . జనరల్ ఆబ్జర్‌వేషన్స్, మరియు మెంబర్సు యొక్క అభిప్రాయాలు తీసుకుని, మెజారిటి సభ్యుల యొక్క అభిప్రాయాన్ని తీసుకునిఇవ్వడం జరిగింది . 45 పేజీలున్నాయి . మేజారిటి అభిప్రాయాలు తీసుకుని, చాలా స్పష్టంగా అన్ని విధాలుగా డిస్కస్‌చేసి సమ్మరి ఆఫ్‌ది రెకమండేషన్స్ 3 పేజీలలో ఇచ్చాము . మీకు తెలుసు . ఇంతకు ముందు జరిగిందో లేదో తెలియదు కాని, హౌసు కమిటిలో మెజారిటి అభిప్రాయాన్ని గౌరవించడమే కాకుండా డిస్సెంటు నోటును సహజంగా ఏక్సెప్టు చేయడం జరిగేది .

(అంతరాయం )

ఈ హౌసు కమిటిలో స్పెషల్ ఇన్‌వైటిగా వేసిన గౌరవసభ్యులు శ్రీ అసదుద్దీన్ ఓవైసిగారు ఇచ్చిన డిస్సెంటు నోటును కూడా దీని ఇంపార్టెన్సును దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉద్దేశ్యంతో యాజ్ ఇట్ ఈజ్ గా ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది . అలాంటప్పుడు బిజెపి మిత్రులు అలాంటి డిస్సెంటు నోటు ఇచ్చినా కూడా ఇన్‌కార్పొరేట్ చేసేవారము . ఎలాంటి అభ్యంతరం లేదు . చాలా స్పష్టంగా కంపారెటివ్ స్టడిస్ చేసినవి, ఎనెక్షరు 67 నుంచి 144 పేజీలు ఇచ్చాము . మా కమిటి రెకమండేషన్ 3 పేజీలు ఇచ్చాము . ఆబ్జర్వేషన్స్ 3 పేజీలు ఇచ్చాము . మిగిలినవివేరే స్టేట్సులో మీటింగు జరిగాయి . మా దృష్టికి వచ్చినవి, యాజ్ ఇట్ ఈజ్‌గా ప్రొసీడింగ్సును దీంట్లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది . సభ్యుల హక్కులకు ఎలాంటి భంగం జరుగలేదు . వారి ఆలోచనలకు వ్యతిరేకంగా వ్యవహరించలేదు . ........

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : ఆయన అలిగేషన్స్ నామీద పెట్టారు .

మేడమ్ స్పీకరు : ఓవైసిగారు ఇచ్చినప్పుడు ఇన్‌కార్పొరేట్ చేశారని చెప్పారు . మీరు ఇవ్వలేదని చెప్పారు .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఆయన రెక్వెస్టు చేశాడు. నా డెస్సెంటు నోటును, నేను కూడా ఇచ్చాను. ఆరోజు ఆఫీసర్సు ఉన్నారు. నోటు చేసుకునే షార్టుహాండ్ రైటర్సు ఉన్నారు. డిస్కస్ చేసింది – క్యాప్టివ్ జనరేషన్‌ను ఇన్‌క్లూడ్ చేయాలన్నప్పుడు దీంట్లో అక్కర లేదు, క్యాబినెట్ డెసిషన్ తీసుకున్నారు. అవసరం లేదు అన్నారు. ఒకవేళ ఏక్సెప్టు చేయకపోతే నేను డెస్సెంటు నోటు ఇస్తాను అని చెప్పాను. కాబట్టి, రెక్వెస్టు చేసి, కాదు అంటె, ఏక్సెప్టు చేస్తామని చెప్పారు.

రా. 9.30

MADAM SPEAKER: I will not allow. Please resume your seat.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మీరు చెప్పంది, ఇంతకు ముందు ఈరకమైన డెసిషన్స్ వుంటె, దీనిని ఇన్‌క్లూడ్ చేస్తామని అన్నారు. ఎగ్జామిన్‌చేయడం కాదు. ఇటువంటిది లేదు మేము చేయము అన్నారు.

MADAM SPEAKER: No, I will not allow. Special mention by Papa Rao ...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మీరు ఇంతకు ముందు ఇచ్చిన మొత్తం మినిట్స్‌ను తీయమనండి? టేబుల్‌మీద పెట్టండి? He is misleading the House. ఇంతకు ముందు ప్రిడెంట్సు ఉన్నాయి. మేము చూపుతాము. చూపిన తరువాత దానిని ఏక్సెప్టు చేసి దీంట్లో ఇన్‌కార్పొరేట్ చేస్తామని – డెస్సెంటు నోటు అని చెప్పండి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నా అప్పీలు ఏమిటంటె, కొంత డిఫరెన్సు ఆఫ్ ఒపినియన్ వచ్చింది. రేపు ఎప్పుడు అయినా 5 నిముషాలు కూర్చుని సమస్యను రిసాల్వు చేసుకోవచ్చు. మీ చాంబరులో కూర్చుని రెండు నిముషాలలో రిసాల్వు చేయండి? This House is no way concerned with it.

SRI N.INDRASENA REDDY: I am a Member of this House Committee.

శ్రీ టి. దేవేందర్ గౌడు : స్పీకరుగారి దగ్గర సాల్వు చేసుకోవచ్చు కదా? ...

వేడమ్ స్పీకరు : హౌసు కమిటిపై నా దగ్గరకు వచ్చి డిస్కస్ చేయవచ్చు. Now, I will not allow it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మీరు రూలింగు ఇచ్చారు.

మేడమ్ స్పీకరు : ఏమి రూలింగు ఇచ్చాను. I will examine it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇటువంటిది లేదని చెప్పారు.

మేడమ్ స్పీకరు : అది కాదండి నేను చెప్పింది – ప్రిసిడెంట్సు లేవని చెప్పాను. మీరు ఉన్నాయని చెప్పారు. Let me look into it.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః ప్రిసిడెంట్సు వున్న తరువాత one cannot mislead the House. ప్రిసిడెంట్సు వుంటె ఇన్‌క్లూడ్ చేస్తామని చెప్పండి?

మేడమ్ స్పీకరు ః చెప్పానండి – లెట్‌మి ఎగ్జామిన్ ఇట్ ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః ఎగ్జామిన్ చేయడం కాదండి .... ఇన్‌కార్పొరేట్ చేస్తామని చెప్పండి?

మేడమ్ స్పీకరు ః లెట్‌మి ఎగ్జామిన్ ఇట్ ...

SRI N.INDRASENA REDDY: This is a prestigious issue for my party. He cannot mislead, he cannot write whatever he wants.

MADAM SPEAKER: Let me examine it.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః పేచీ ఛైర్‌తో కాదు .... ఇటువంటి ప్రిసిడెంటు వుంటె ....

మేడమ్ స్పీకరు ః నన్ను ఎగ్జామిన్ చేయనీయండి? అర్థం చేసుకోరండి? మీరు చెప్పింది అంతా ఏక్సెప్టు చేయాలండి? I will not allow it.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః ఇటువంటి ప్రిసిడెంటు లేదు అన్నారు . ఇటువంటి ప్రిసిడెంటు వుంటె ఎగ్జామిన్ చేస్తామని చెప్పండి?

మేడమ్ స్పీకరుః నేను ఏమి అంటున్నాను . ప్రిసిడెంట్సు ఉన్నాయి అంటున్నారు – లెట్‌మి ఎగ్జామిన్ ఇట్ .. ఏమి అర్థం చేసుకుంటున్నారు? ....

## సభా కార్యక్రమము

శ్రీ ఆర్ . పాపారావు ః సిరిసిల్ల పాత తాలుకాలోని మానేరు నదిపై ప్రాజెక్టును నిజాం కాలంలో నిర్మాణం చేయడం జరిగింది . దానికి ప్రధానమైన గూడవల్లి వాగు వుంది . దానిపై చెక్‌డామ్ నిర్మాణం ద్వారా చిన్న చిన్న చెరువుల నిర్మాణం చేయడం జరిగింది . నర్మాన్ ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది అధ్యక్షా . దీని కింద వున్న సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి సాగునీటి సమస్య తీర్చడానికి ప్రభుత్వం ఎస్‌ఆర్‌ఎస్‌పి నుంచి నర్మాన్ ప్రాజెక్టులోకి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా స్కీము చేపడితే ఈ ప్రాజెక్టు కింద సమస్యలు వుండవు . దీనికి సంబంధించి ఈ సమస్యను తీర్చడానికి సర్వేచేసి, మంజూరు కొరకు కృషిచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . బిసి .లకు సంబంధించిన ఒక పటిషన్‌ను మీకు పంపిస్తున్నాను . దానిని పరిశీలించి వారిని బిసిలో చేర్చాలని కోరుతున్నాను. కుప్పుస్వామి కమిటికి కూడా రెక్వెస్టు చేశారు . అట్లాగే, శాసనసభా సమావేశాలలో 3 కోట్ల 1 లక్షతో కూడిన నిర్మాణం ప్రొసీజర్సు తయారు చేయబడ్డాయి . చర్యలు తీసుకోవాలి . బి.సి . లకు సంబంధించి న పిటిషన్‌ను సంబంధిత మంత్రిగారికి పంపించాలని కోరుతున్నాను .

(పిటిషన్‌ను మేడమ్ స్పీకరుగారికి పంపించారు. )

రా. 9.40

శ్రీ అన్నె బాబూరావు (ఉయ్యూరు) : అధ్యక్షా, చాలా ధన్యవాదాలు. ఉయ్యూరులో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. అక్కడ వున్న భౌతిక పరిస్థితులు వేరు. ఉయ్యూరు నియోజకవర్గంలో ఒక పెద్ద షుగర్ ఫ్యాక్టరీ వుంది. 11 లక్షల టన్నులు క్రషింగు వుంటుంది. ప్రతి ఎకరాలో షుగర్‌కేన్ పండిస్తారు. కృష్ణానది తీరం చాలా దూరంగా వుండడం వల్ల – 9 కాలువలు వున్నాయి. కృష్ణా డెల్టా సాగునీరు ప్రధాన కాలువలు 4 వున్నాయి. – నా నియోజకవర్గంలో ప్రవహిస్తాయి. రోడ్లు తరచుగా పాడు అవుతున్నాయి. ప్రజలకు ఇబ్బంధి కలుగుతుంది. ముఖ్యంగా, ఉయ్యూరు ప్రజలు ఆందోళన పడుతున్నారు. దానికి కారణం ఏమిటంటె, కాలువ ప్రక్కన వున్న రోడ్లు కోతకు గురికావడం జరుగుతున్నది. రోడ్లు పాడు అవుతున్నాయి. 10 లక్షల టన్నుల చెరుకు క్రషింగు అవుత ఉంది. 4 – 5 మాసాలు లారీలు, బళ్లు, ట్రాక్టర్లు తిరగడం వల్ల రోడ్లు పాడు అవుతున్నాయి. దీనికోసం నిజం చెప్పాలంటె ఆరు శాఖలు సహకరిస్తేగాని అవి బాగుపడవు. పంచాయతిరాజ్ ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ఇలా చాలా శాఖలు కలిసి పనిచేయాలి. మార్కెట్ కమిటిలు సెస్సు మొత్తాన్ని, ఫండ్సును వాడుకుంటూ వీటిని రిపేర్ చేయడం లేదు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు షుగర్ ఫ్యాక్టరీస్ నుంచి ఒకకోటి 5 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం సెస్సు కింద కలక్టు చేస్తున్నారు. దాదాపుగా ప్రాజెక్ట్సు శాఖ నమంచి రోడ్డు డెవలప్‌మెంటు చేయడం జరుగుతుంది. 10 సంవత్సరాల నుంచి ఈ డబ్బు సరిగా ఎలాట్ చేయడం లేదు. 5 సంవత్సరాల నుండి పూర్తిగా రిలీజ్ కాలేదు. దాదాపుగా మా ఉయ్యూరులో 5 కోట్ల రూపాయలు కు పైగా వున్నాయి. షుగర్ ఇండస్ట్రీ మినిష్టరుగారు 5 కోట్లను వెంటనే రిలిజ్ చేసి రోడ్ల ను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరంలో ప్రయత్నం జరిగేటట్లు సహాయం చేస్తారా యని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయ్యాజి వేమ, మానెపల్లి (నగరం) : సుమారు 11 గ్రామాలు నదీ పరీవాహక ప్రాంతాలున్నాయి. ఈ గ్రామాలన్ని, గత 1996లోగాని, 1986లో వరదలు, తుఫానులు రావడం వల్ల భూమి కోతకు గురై వేలాది కొబ్బరి చెట్లు పడిపోయాయి. కొన్ని వేల ఇళ్లుకూడా కొట్టుకుపోవడం వ్ల వేలాది మందికి ఆర్థికపరమైన నష్టం జరిగింది. ఈ భూమిని నది కోత నుంచి కాపాడడానికి ప్రభుత్వ పరంగా నిధులు ఇచ్చిన ప్పటికి కూడా ఆ పనులు చేయడం లేదు.

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట) : ఈ రాష్ట్రంలోని లక్ష పైచిలుకు వు న్న సింగరేణి కార్మికులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. సింగరేణి బోర్డు యాజమాన్యం ఎనౌన్సు చేసింది. గత సంవత్సరం 400 పై చిలుకు కుటుంబాలు సింగరేణిలో వచ్చినప్పటికి సింగరేణి యాజమాన్యం వారికి రావలసిన ఎరియర్స్ ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారు. ఒక్కొక్క కార్మికునికి రు. 30 వేల నుంచి 1 లక్షా 20 వేల వరకు రావలసి వుంది. కాని యాజమాన్యం వారు పూర్తిగా కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్నది. గతంలో, 96 లో సింగరేణి సంస్థ దాదాపు 1200 కోట్లు నష్టంలో ఉన్నప్పు డు కూడా కేంద్రంలో వున్న ప్రభుత్వం 200 కోట్లను ఎన్‌టిపిసి నుంచి అప్పుగా తీసుకుని ఇచ్చిన సందర్భం గుర్తు చేస్తున్నాను. కాని, దాదాపుగా 300 కోట్లు లాభాలు వచ్చిన సందర్భంలో కూడా యాజమాన్యం ఏరకంగా ఆలోచిస్తుంది అంటె, యాజమాన్యంతో ఎలాంటి సంప్రదింపులు జరుపడం లేదు. సింగరేణి యాజమాన్యం రు. 500 కోట్లు బకాయి వుంది. నోటీసు కూడా ఇచ్చారు. బాకి సింగరేణి కడుతుందా? ప్రభుత్వం సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి ఇప్పిస్తుందా? లేదా? ......

మేడమ్ స్పీకరు: కన్‌క్లూడ్ చేయండి? .......

శ్రీ ఎన్ . దివాకరరావు : సింగరేణి కార్మికులకు గోదావరి నీరు అంధించాలి . 13 కోట్లతో కార్యక్రమం తీసుకున్నారు . ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలి . ఒకటిన్నర సంవత్సరాలు అయింది . 24 కి . మీ . పైపులైన్ వేయడం జరిగింది . అప్పుడు ప్రభుత్వం శాంక్షన్ చేసింది . సింగరేణి యాజమాన్యంను ఒప్పించి, మెప్పించి, సింగరేణి కార్మికులకు నీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు : ఎవరికి అభ్యంతరం లేదు. అందరు మాట్లాడడానికి ఇంటరెస్టింగుగా వున్నారు . గౌరవసభ్యులు వారి కాన్‌స్టిట్యుయెన్సికి సంబంధించిన సమస్యలను బ్రీఫ్‌గా చెప్పితే బాగుంటుంది . స్పీచెస్ ఇస్తే ఎట్లా? అప్రొప్రియేషన్ బిల్లు అయిపోయింది . డిమాండ్సు మీద మాట్లాడినట్లు దానిని కంటిన్యూ చేస్తే ఎట్లా? మంత్రులు ఎంతవరకు నోటు చేసుకుంటారు? కేవలం కాన్‌స్టిట్యూయెన్సి విషయరాలు మాత్రమే చెప్పండి?

డా. పి .వి . రత్నయ్య (సూళ్లూరుపేట) : ఇది , ఆంధ్ర రాష్ట్రంలోని ఒక లక్ష 60 వేల మంది కార్మికులకు సంబంధించిన విషయం . ఫారెస్టు వేయడం జరిగింది . ఇండస్ట్రీస్‌కు సంబంధించిన అధికారులు, పొల్యూషన్ వస్తుందని వీటిని లిఫ్టు చేయండని వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది . మీద్వారా ఫారెస్టు మినిష్టరుగారికి మనవిచేస్తున్నాను . ఆనాడు సర్వేచేసి ఫిక్సు చేశారు . అట్లా కాకుండా రి సర్వేచేసి బర్డ్సు సాంక్చరికి ఆటంకం కలుగకుండా, రి సర్వేచేసి, మిగతా లాండును వదిలేస్తే ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి అవకాశం వుంటుంది .

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (బూర్గుంపాడు) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో, బూర్గుంపాడులో పూర్తిగా గిరిజన ప్రాంతం వుంది . ఎక్కడ కూడా ఫైర్‌స్టేషన్ లేదు . పూర్తిగా, గిరిజనుల పూరి గుడిసెలు వున్న ప్రాంతం . గతంలో కుడా ఫైర్ స్టే షన్ కావాలనే విషయం మీద్వారా సంబంధిత మంత్రిగారిని అడగడం జరిగింది . కాబట్టి, హోంశాఖామాత్యులుగారు ఒక ఫైర్ స్టేషన్‌ను కంపల్‌సరిగా మంజూరు చేయాలని కోరుతున్నా ను .

శ్రీ ఎన్ . రాజలింగం : అధ్యక్షా, శాశ్వత కరువు ప్రాంతం అయిన చెర్యాల గత 20 సంవత్సరాల నుంచి కూడా ఈ తెలుగుదేశం ప్రభుత్వం వున్న రోజుల్లో కూడా, తెలుగుదేశం శాసనసభ్యున్ని – పార్థసారథిగారిని ఎన్నుకొని పంపించినా కూడా ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదు . అనేక రంగాల్లో, విద్య, వైద్యం, ఆరోగ్యం, రోడ్లు రవాణాలేక అన్నిటిలో కూడా వెనుకబడి వుంది . సాగునీరు, తాగునీరు అన్నిటికి వెనుకబడి వుంది . పోరాటం చేసి సాధించిన వరద కాలువ కార్యక్రమం పెద్దలు కడియం శ్రీహరిగారు –– హుజూరాబాదు నియోజకవర్గంలో మూడు,నాలుగు తాలుకాలుకు సంబంధించి వెయ్యికోట్లతో కుడిన కాలువ పనులు మరుగున పడ్డాయి . పోయిన సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు, రెవ్యూ చేస్తారని అధికారులను పిలిచి, సంబంధిత ఎంఎల్‌ఏల ద్వారా మీటింగు పెట్టారు . ప్రతి నెల రెవ్యూచేసి కార్యక్రమాన్ని స్టార్టు చేసి , హామీ ఇచ్చారు . ఆ శాసనసభ పోయి, ఈ శాసనసభ వచ్చికూడా అయిపోయింది . కాని దాని ఊసు ఎత్తలేదు . దానిని తొందరగా చేపట్టడానికి, చర్యలు తీసుకోవాలి . ఇంకొకటి, సిడబ్లుఎస్ . కార్యక్రమం కూడా వుంది . మా ప్రక్క నియోజకవర్గంలో, డిప్యూటీ స్పీకరుగారు అయిన శ్రీ కె . చంద్రశేఖరరావుగారి నియోజకవర్గంలో అదే స్కీము వుంది . ఇంప్లిమెంటు అయింది . మాది కాలేదు . మాది ఫ్లొరైడ్ ప్రాంతం కనుక వెంటనే అమలు చేయాలని కోరుతున్నాను .

రా.9.50

శ్రీ కె. దేవేందర్‌రావు (కరీంనగర్) : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి తెలియచేసేది, ఎపి-3 ప్రాజెక్టు క్రింద ఎస్‌ఆర్‌ఎస్‌పి ఆయకట్టు అభివృద్ధికి గాను కెనాల్స్‌ను డెవలప్ చేసేందుకు గాను 950 కోట్ల రూ.లు శాంక్షన్ చేశారు. అయితే కంట్రాక్టు తీసుకున్న గాయత్రీ కంపెనీ వాళ్లు కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన 70 శాతం పనులు చేయలేదు. దాని వల్ల రైతాంగానికి చాల ఇబ్బందిగా ఉంది. సమాజాభివృద్ధికి,మానవ మనుగడకు ముఖ్యమైనది ఇరిగేషన్,అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రిసిటీ ఎంతో అవసరం . అయితే అతి ప్రధానమైన ఇరిగేషన్ విషయంలో నేను చెప్పిన ఈ కాలువ లైనింగ్ వర్క్స్ కంప్లీట్ చేయవలసన అవసరం ఉంది. ఇంటిగ్రేటేడ్ మీడియం అండ్ స్మాల్ ప్రాజెక్ట్సు డెవలప్‌మెంట్ స్కీమ్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్ నుండి మనకు 6 కోట్ల రూ.లు మంజూరు చేయగా, దానికి మన షేర్ అమౌంట్‌ను కూడ ఇవ్వవలసిన అవసరం ఉంది . కాబట్టి గౌ. మంత్రిగారు ఈ విషయంలో వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

అట్లాగే మానుగోడు మండల హెడ్ క్వార్టర్స్‌లో ఒక జూనియర్ కాలేజ్ స్థాపన కోసం కార్పస్ ఫండ్ కట్టడం జరిగింది. దానిని వెంటనే శాంక్షన్ చేయవలసిందిగా కూడ మీ ద్నారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. హనుమంతురావు (నూజీవీడు) : అధ్యక్షా, నాగార్జునసాగర్ డ్యామ్ నీరు మూడవ జోన్‌లో ఉన్న నూజీవీడు ప్రాంతంలో 1983 సంవత్సరంలో ప్రవేశించింది. అయితే ఆ తరువాత వేంపాడు డీప్ కట్‌కు వచ్చిన రిపేర్స్ వల్ల ఈ సంవత్సరం కొంతవరకు మాత్రమే నీరు పారింది. దానికి రిపేర్స్ చేసినప్పటికీ, ఆ తరువాత ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ వచ్చింది. దానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. డబ్బు అలాట్‌మెంట్ అయితే అయింది కాని ల్యాండ్ అక్విజిషన్ కాకపోవడం వల్ల పనులు ఆగిపోయాయి. దానిని వెంటనే టేకప్ చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వేంపాడు డీప్‌కట్ విషయమై జి.ఎస్.ఐ వాళ్లు రిపోర్టు కూడ ఇచ్చారు.

శ్రీ జి.గడ్డన్న (ముధోలు) : ఇప్పటికి మా మీద దయ వచ్చినందుకు మీకు చాల థ్యాంక్స్ . స్పెషల్ మెన్షన్‌లో స్పెషల్ మాటలు చెపుతాను. మా జిల్లాలో 30 మండలాల్ని డ్రాట్ మండలాలుగా డిక్లేర్ చేశారు. అందులో నా నియోజకవర్గం లోని ఆరు మండలాల్ని కూడ కరవు మండలాలుగా డిక్లేర్ చేశారు. మా దగ్గర పత్తి, మిర్చి పంట పూర్తిగా ఫేయిల్ అయిపోయింది. అందుకని ఎకరానికి 1000 రూ.లు ఇవ్వమని అడిగాం . అయితే ఇంతవరకు మాకు డబ్బేమి ఇవ్వలేదు. క్రాప్ ఇన్స్యూరెన్స్ కూడ ఇంతవరకు ఇవ్వలేదు. మా జిల్లాలోని లేబర్ అంతా పనులు కోసం వేరే జిల్లాలకు పోతున్నారు. అంతేకాకుండా బోర్లు వేసుకున్న అగ్రికల్చరిస్ట్సుకు తొందరగా కరెంట్ ఇస్తే బాగుంటుంది. మీరు, మేము అన్ని పార్టీల వాళ్లం ఎక్కడ మాట్లాడినా నాలుగైదు పేర్లు తీసుకుంటాం . ఎస్. సి . ల పేర్లు తీసుకుంటాం , ఎస్.టి.ల పేర్లు తీసుకుంటాం బి.సి.ల పేర్లు తీసుకుంటాం , మైనార్టీల పేర్లు తీసుకుంటాం . యూత్‌ల పేర్లు తీసుకుంటాం . అవన్నీ తీసుకుంటాం కాని అమ్మా, ఈ సంవత్సరం ఎస్.సి.లకు ఏమైన జరిగిందా? లేదు . సున్నా. బి.సి.లకు దోబీఘాట్‌లు ఇంతవరకు ఇవ్వలేదు......

మేడమ్ స్పీకర్ : మీ కానిస్టిట్యూన్సీ వరకే చెప్పండి.

కుమారి అరుణతార (జుక్కల్) : మేడమ్ స్పీకర్, నేను మనవి చేయబోయే అంశం గౌ.హోమ్ మినిస్టర్‌గారికి సంబంధించినది. నా నియోజకవర్గంలోని మద్దునూరు మండలంలో ఇంతకు ముందు ఫైర్ స్టేషన్ ఏర్పాటు గురించి ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది. అది చాల కాలం నుండి పెండింగ్‌లో ఉండటం వల్ల తాత్కాలికంగా ఒక ఫైర్ ఇంజన్‌ను గత సంవత్సరం డెప్యూటేషన్ మీద పంపించడం జరిగింది. ఈ సంవత్సరం ఎండాకాలంలో కూడ ఆ విధంగానే ఒక ఫైర్ ఇంజన్‌ను డెప్యూటేషన్ మీద పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వనమాడి వేంకటేశ్వరరావు (కాకినాడ) : నా నియోజకవర్గంలోని ఉప్పుటేరుపైన సుమారు 100 సంవత్సరాల క్రిందట నిర్మించిన బ్రిడ్జి ఉంది. ఈ బ్రిడ్జి మీద నుండే అమలాపురం, యానాం, విజయవాడ వంటి పట్టణాలకు వెహికల్స్ వెళ్లుతూ ఉంటాయి. దాని మీద నుండి హెవీ వెహికల్స్ వెళ్లుతుండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతున్నది. దానితో ఈ ఉప్పుటేరుపైన రెండవ వంతెనను నిర్మించడం జరిగింది. అయితే దీనికి సరైన అప్రోచ్ రోడ్డు లేక నిరుపయోగంగా ఉంది. వెంటనే అప్రోచ్ రోడ్డును నిర్మించేందుకు ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గతంలో మినిస్టర్‌గారు స్వయంగా కాకినాడ పట్టణం వచ్చినపుడు చూశారు.

శ్రీ బి.నారాయణరెడ్డి (అనంతపురం) : మేడమ్ స్పీకర్, అనంతపురం జిల్లాలో సంవత్సరానికి 365రోజుల్లో 180 రోజులు మాత్రమే రైతులకు పని కలిగే అవకాశం ఉంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం మా జిల్లాలో నమోదు అవుతుంది. దాని వల్ల కేవలం గ్రౌండ్ నట్ వేసుకోవడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. దానితో మిగిలిన రోజుల్లో ఇతర వ్యాపకాల్లో పడుతుంటారు. క్రైమ్ రేటుపెరగడానికి కూడ అది ఒక కారణం అవుతున్నది. మా జిల్లాకు నీటి వసతి కల్పించేందుకుగాను ఒక ఫ్లడ్ ఫ్లో కెనాల్ త్రవ్వకానికి గాను కర్ణాటక ప్రభుత్వంతో నెగోషియేషన్స్ జరపండని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మన ప్రభుత్వం కర్ణాటకతో నెగోషియేషన్స్ చేస్తామనే మాట చెపుతున్నారు కాని ఇంతవరకు చేయలేదు. దయచేసి ఈ సంవత్సరం డిసెంబరు లోపల ఏదైన నెగోషియేషన్స్ చేయాలని కోరుతున్నాను.

మా అనంతపురం జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ శాంక్షన్ అయింది. అయితే దాని కోసం 28 ఎకరాల్లో నిర్మించిన బిల్డింగ్‌లో పెట్టక కాలేజ్ హాస్టల్ బిల్డింగ్‌లోనే పెట్టారు. కాలేజీ బిల్డింగ్ నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ప్రజలే దాదాపు 2 కోట్ల రూ.లు వసూలు చేసి ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ బిల్డింగ్ ఐడిల్‌గా ఉంది. దయచేసి వెంటనే కాలేజ్‌ను హాస్టల్ నుండి షిఫ్ట్ చేసి, కొత్త బిల్డింగ్‌లో స్టార్ట్ చేయించవలసిందిగా కోరుకొంటున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: అధ్యక్షా, భారీనీటిపారుదల శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం ఇది. మా మధిర నియోజకవర్గం నాగార్జునసాగర్ ఆయకట్టు లో బాగా చివరగా ఉన్నటువంటి ఆయకట్టు కల్గిన ప్రాంతం . సంవత్సరంలో దాదాపు రెండు మాసాలపాటు రైతాంగాం నీటికి బాగా కటకటలాడేటటువంటి దుర్భర పరిస్థితులు ఉండే ప్రాంతం . అక్కడ వేంపాడు రివర్ కట్ ఒకటి ఉంది. దానిమీద జాలిమూడి అనే గ్రామం వద్ద ఒకఆనకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం . అట్లాగే కన్సర్న్డ్ మినిస్టర్ గారికి కూడ ప్రతిపాదనలు ఇచ్చి ఉన్నాం . ఈ ఆనకట్టు నిర్మించినట్లయితే, ఇప్పుడున్న ఆయకట్టును స్థిరీకరించడమే కాకుండా, అదనంగా నాలుగైదు వేల ఎకరాల ఆయకట్టుకు నీటి వసతిని కల్పించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే జాలిమూడి ఆనకట్టును మంజూరు చేసి, నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

రా. 10.00

డా.డి.శివరామ్ ః- అధ్యక్షా, నేను షుగర్ ఫ్యాక్టరీ విషయం గురించి అడుగుతున్నాను. ఒంగోలు జిల్లాలో పొదిలి మండలంలో సింగరాయ షుగర్స్ అనే పేరు మీద ఒక ఫ్యాక్టరీ పెట్టడం జరిగింది. దానికి ఉద్యోగాల కోసం ఆహ్వానిస్తూ, రూ. 7 వేలు, 10 వేలు, 20 వేలు యిస్తామని అడ్వర్టైజ్‌మెంట్ రావటం జరిగింది. వాటికి ఇంటర్వ్యూలు జరుపుతూ, కొంత డబ్బు వసూలు చేస్తున్నట్లుగా మేము వింటున్నాము. షుగర్ ఇండస్ట్రీస్ వారిని ఈ విషయమై అడిగితే యింతవరకు అలాంటి ఫ్యాక్టరీ ఏదీ రిజిష్టర్ అయినట్లు లేదని చెబుతున్నారు. ఇక్కడ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్న అనుమానాలు వస్తున్నాయి . కనుక దీని మీద వెంటనే చర్య తీసుకుని ,ఇది నిజమైన ఫ్యాక్టరీ కాకపోతే ,వారిపై వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. లేకపోయినట్లయితే వందలాది మంది నిరుద్యోగులు బాధపడవలసిన అవకాశం వుంది. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి శోభా హైమవతీదేవి (శృంగవరపుకోట) :- అధ్యక్షా, ఈ అవకాశం యిచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా నియోజక వర్గంలో జాను మండలంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ వుంది. అందులో ప్రస్తుతం 10 పడకల హాస్పటల్ వుంది. అయితే అది మండల హెడ్ క్వార్టర్ కనుక చుట్టు ప్రక్కల నుంచి వచ్చే జనంతో కొంత యిబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే కావలసిన అకామిడేషన్ కూడా వుంది . ప్రస్తుతం ఉన్న 10 పడకల హాస్పటల్‌ను 30 పడకల హాస్పటల్‌గా అప్ గ్రేడ్ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) :- అధ్యక్షా,ఇది పంచాయతీ రాజ్ శాఖా మంత్రికి సంబంధించినది . నా నియోజక వర్గంలో వెలగటూరు మండల కేంద్రానికి వెళ్లాలంటే 22 కి.మీ దూరం వుంది . చెర్లపల్లి నుండి వెల్గటూరుకు ఆరున్నర కి.మీ రోడ్డు వేసినట్లయితే రైతులకు దూరభారం తగ్గి లాభం జరుగుతుంది. ఆ రోడ్డును పూర్తి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా కుడి చెరువు, చొప్పదండి గ్రామానికి మంచి నీళ్ల సమస్య ఉంది. అది పూర్తి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులు గారికి సిల్వకోడేరు గురించి తెలుసు. ఆర్నకొండ కాలువ ఎక్సటెన్షన్ చేసినట్లయితే ,రెండు గ్రామాల ప్రజలకే కాకుండా చుట్టు ప్రక్కల వున్నటువంటి దాదాపు 2000 ఎకరాల భూమి సాగయ్యే అవకాశం వుంటుంది. అదే విధంగా నుత్నూరు బ్రిడ్జ్ ప్రతిపాదన ప్రభుత్వం వద్ద పెండింగులో వుంది. ఆర్ అండ్ బి శాఖ వారు దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా కరీంనగర్ టు బల్కాపూర్ రోడ్‌ను కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస రావు (పోలవరం) :- అధ్యక్షా, పోలవరం నియోజక వర్గం చాలా వెనుకబడిన నియోజక వర్గము. బుట్టాయ్ గూడెం మండంలో _గన్నేరు రిజర్వాయర్ వుంది. దాని గట్టుకు క్రింది భాగం బాగా లీక్ అవడం మూలంగా పూర్తి స్థాయిలో వాటర్ స్టోరేజ్ చేయబడడం లేదు. సంబంధిత మంత్రి గారికి ఈ విషయమై గతంలో ఒక ప్రతిపాదన ఇచ్చాము. దానికి సంబంధించిన నిధులు కేటాయించవలసిందిగా మీ ద్వారా సంబంధిత మంత్రి గారికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) :- అధ్యక్షా, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 1998 లో బస్ డిపో గౌర వనీయులు పోచారం శ్రీనివాస రెడ్డి గారిచే శంకు స్థాపన చేయబడింది. ఇది ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన విషయం . మరి అక్కడ సివిల్ వర్క్సులో కాంపౌండ్ వాల్ పూర్తి చేయబడింది. బస్సు డిపో నిర్మాణాన్ని సత్వరంగా పూర్తి చేసి మరి అక్కడ నుంచి బస్సులను ఆపరేట్ చేయవలసిందిగా రవాణా శాఖా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.ఎస్.రావు (కొవ్వూరు) :- అధ్యక్షా, మా మునిసిపాలిటీలో డ్రైనేజ్ సిస్టం చాలా బ్యాడ్ కండిషన్‌లో వుంది. ప్రతి సంవత్సరం అక్కడ మునిసిపాలిటీ ఓపెన్ డ్రైన్స్ కోసం చాలా అమౌంటు ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఇదంతా టెంపరరీగానే జరుగుతోంది. అమౌంట్స్ వేస్ట్ అవుతున్నాయి. పర్మినెంట్ సొల్యూషన్ క్రింద అండర్ గ్రౌండ్ పైప్ లైన్ మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వారు అసెంబ్లీ బిల్డింగ్స్‌కు సంబంధించి ఒకటికి రెండు సార్లు రంగులు వేశామని డబ్బులు తినివేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి సమక్షంలో , మీ మంత్రుల సమక్షంలో, యింతమంది సమక్షంలో కూడా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వారు అసెంబ్లీకి సంబంధించిన ఖర్చులు అదనంగా చూపి దోచుకు తింటున్నారు. ఈ ఎస్టిమేట్స్ కమిటీ కూడా దీనిని తప్పు పట్టింది. ఒకటికి 2, 3 ఎస్టిమేట్స్ వేస్తున్నారు. ఇష్టానుసారం ఆర్ అండ్ బి వారు డబ్బులు తినేస్తున్నారు. దీనికి హౌస్ కమిటీ వేయాలని మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. లక్షలాది, కోట్లాది రూపాయలు తినేస్తున్నారు. ఓల్డ్ ఎమ్ఎల్ఏ హాస్టల్ లో ఫేజ్ -1, ఫేజ్-2 లో ఎస్టిమేట్స్ అంతకంతకు బూస్టప్ చేస్తున్నారు.

కోట్లాది రూపాయలు  మన యింత మంది సమక్షంలో తినేస్తున్నారంటే వెంటనే అరికట్టవలసిన బాధ్యత మన మీద ఉంది. వెంటనేఅధికారులపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.  హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ ః- నో హౌస్ కమిటీ.  ఆర్ అండ్ బి మినిస్టర్ గారు నోట్ చేసుకుంటారు. He will take necessary action.

శ్రీ బి.సత్యానంద రావు (కొత్తపేట) ః- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం వ్యవసాయ శాఖామాత్యులకు సంబంధించినది. కొబ్బరి చెట్లకు సంబంధించి వచ్చిన ఇరియాసిట్ నల్లి అనే ఎర్రనల్లి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.  దానిని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను.  కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటలు సుమారు 50 వేల హెక్టార్లలో విస్తరించి వున్నాయి.  1996లో సంభవించిన తుఫాను బారినుండి నేడు రైతు లందరూ కోలుకుంటున్న పరిస్థితిలో తిరిగి ఇరియాసిట్ నల్లి అనే ఎర్ర నల్లి వల్ల రైతులు దిగుబడి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.  కాయలు కాయడంలో కూడా దీని వల్ల నష్టం కలుగుతోంది. 1000 కాయలు కాసే చెట్టు 100 కాయలు కూడా కాయడం లేదు.  ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గానీ , కేంద్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం ద్వారా హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ లేదా కాయర్ బోర్డ్ ద్వారా  రైతులను ఆదుకోవడానికి  తగు చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.  సబ్సిడీ రూపంలో గానీ, ఇతరత్రా గానీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని ఈ తోటలను కాపాడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్  (బోధ్) ః- అధ్యక్షా, ఇది పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారికి సంబంధించినది.  మంత్రి శ్రీనివాస రెడ్డి గారు నేను మాట్లాడే విషయాన్ని అర్థం చేసుకుని పనులు పూర్తి చేయవలసిందిగా  మీ ద్వారా వారిని అభ్యర్థిస్తున్నాను.  మా ఆదిలాబాద్ జిల్లా దగ్గర ముఖ్యమంత్రి గారు రూ. 45 కోట్లని... (ఇతర భాషలో మాట్లాడేరు.)

రా. 10 . 10

సమస్య ఏమిటంటే, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రిగారు వచ్చారు . ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు . దీనిని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను .  నేను తరువాత మంత్రిగారికి పర్సనల్‌గా చెబుతాను .

శ్రీ బి రాజయ్య (పరకాల) ః అధ్యక్షా, వరంగల్ జిల్లాలో పరకాల రిజర్వుడు కానిస్టిట్యుయెన్సీ .  5 సంవత్సరాల క్రితం ఇక్కడ ఎస్ఆర్ ఎస్‌పి ద్వారా పనులు ప్రారంభించి కొంతవరకు చేయడం జరిగింది .  1998 లో ఆనాటి మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు  శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారు,  మా జిల్లా మంత్రిగారు శ్రీ కడియం శ్రీహరిగారు  అక్కడ సందర్శించడం జరిగింది .  1998 సంవత్సరంలోనే ఖరీఫ్‌కు నీళ్లు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగింది . కొంతవరకు పని జరిగి మధ్యలో ఆగిపోయింది .  దయచేసి దీనిపై మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుని  నీళ్లు ఇప్పించి అక్కడ ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోవాలని  కోరుతున్నాను .

శ్రీ బి దుర్గా ప్రసాద రావు (గూడూరు) ః అధ్యక్షా, మా నియోజకవర్గం  గూడూరు టౌన్ రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టరు .  అక్కడనుండి లెమన్ ఫ్రూట్స్ తిరుపతి వెళ్లాలన్నా ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా జంక్షన్ .  అకకడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కావాలని 6 సంవత్సరాలుగా పోరాటం చేసిన తరువాత  శాంక్షన్ అయింది .  అందులో రెల్వేషేర్ రు 1 కోటి 40 లక్షలు వెంటనే రిలీజ్ చేయించి బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే తగు చర్యలు చేపట్టవలసిందిగా  రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారని కోరుతున్నాను .

శ్రీ టి వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి) : అధ్యక్షా, మెట్‌పల్లి నియోజకవర్గంలో మేడిపల్లి మండల హెడ్‌క్వార్టరుగా వుంది . అక్కడ త్రాగునీటి, సాగునీటి సమస్య చాలా ఉంది . అక్కడ పెద్ద చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పూరచెరువుకు నీళ్లు అందించాలని మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ గుమ్మడి నరసయ్య : నా నియోజకవర్గంలో విద్యా, విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలు ప్రస్తావించదలచుకున్నాను . ఇల్లెందు డిగ్రీ కాలేజి బిల్డింగుకు డబ్బులు కావాలనీ, 133 కెవి సబ్ స్టేషన్ ఇల్లెందులో నిర్మించాలని కోరుతున్నాను .

శ్రీమతి ఆర్ శోభ (మదనపల్లె) : అధ్యక్షా, నా మదనపల్లె నియోజకవర్గంలో బి కొత్తకోట, కోరుట్లకోట మండలాలో ప్రైమరీ హెల్త్ సెంటర్ల అవసరం ఎంతైనా ఉంది . ఫైర్ స్టేషన్లకు సంబంధించి కూడా బి కొత్తకోట, నిమ్మనపల్లి మండలల్లో అడగడం జరిగింది . ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు . వెంటనే తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీమతి జి . మరియకుమారి (నిడుమోలు) : మేడమ్ స్పీకర్, కృష్ణాజిల్లా నిడుమోలు నియోజకవర్గంలో చల్లపల్లి మండలంలో యార్లగడ్డ అనే గ్రామం ఉంది . అందులో హోమియోపతి డిస్పెన్సరి గత 10, 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నది . ప్రభుత్వం వెంటనే దానికి కావలసిన నిధులు మంజూరు చేయించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీమతి జోహార్ మోచర్ల (ఆచంట) : అధ్యక్షా, నేను మాట్లాడేది డ్రింకింగ్ వాటర్ గురించి . గౌరవ మంత్రివర్యులు చేస్తారని కోరుతున్నాను . గోదావరి తీరప్రాంతంలో 12 గ్రామాలు నా నియోజకవర్గంలో వున్నాయి . అక్కడ త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు . వచ్చేది వేసవి కనుక దయచేసి వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను .

రా.10.20

శ్రీ కోళ్ల అప్పల నాయుడు (ఉత్తరపల్లి) : అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ కూడా ఈ నెల పదిహేను రోజుల సమావేశాలు ఎంతో వాడిగా, వేడిగా జరిగినప్పటికీ కూడా ఈ రోజు ఎంతో ఆనందంగా, సంతోషంతో సభను జరిపించడానికి మీరు కారకులయ్యారు. అన్ని పక్షాలూ సహకరించాయి. అందుచేత మనం ఇక్కడ తీసుకున్న నిర్ణయాలను బయట ప్రజలలోకి తీసుకెళ్లి, అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజా కార్యక్రమాలను చేపట్టి, ఎంతో సంతోషంతో, అభిమానంతో కార్యక్రమాలను చేసి, త్వరలోనే ఈ సభలో మన తాలూకు సంతోషాన్ని, ఉత్సాహాన్ని చూపాలని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, మా నియోజక వర్గంలో చిన్నగొల్లపాలెం అనే గ్రామం వుంది. అది ఒక ఐలండ్ గ్రామం. దానికి కావలసిన కమ్యూనికేషన్లను నెలకొల్పేందుకు, రోడ్డు వేయడానికి రు.40 లక్షలతో టెండర్లను పిలిచారు. ప్రస్తుతం ఆ టెండర్లు ఆగిపోయాయి. ఆ టెండర్లను ఫైనలైజ్ చేసి, రోడ్ వేయడానికి పర్మిషన్ ఇప్పించాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. దీని మీద విన్నపాలను చేయడం జరిగింది. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంత్రిగారు న్యాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ 45 రోజులు శాసనసభా సమావేశాలను చాలా హుందాగా జరిపించినందుకు నా తరపున, మా విప్స్ తరపున, మా పార్టీ తరపున, ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను.

శ్రీ ఎం.మారెప్ప (ఆలూరు) ః అధ్యక్షా, ఆలూరు నియోజక వర్గం చాలా వెనుకబడ్డ ప్రాంతం. అది కర్ణాటకకు అతి దగ్గరలో, ఆంధ్ర రాష్ట్రానికి చివర్లో వుంది. పేద విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలన్నా, రైతులు ప్రయాణించాలన్నా మాకు అక్కడ బస్సు డిపోల్‌దు. అందుచేత అక్కడ బస్సు డిపోను ఏరాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

## ప్రకటనలు

### 1. 4వ సమావేశపు గణాంక వివరముల గురించి

MADAM SPEAKER: I am to announce to the House regarding statistical information for 4th Session.

1) No. of days the Assembly sat = 30
2) No. of Hours the Assembly worked = Hrs. 212.18 Mts.
3) No. of Starred questions answered orally = 235
4) No. of Supplementaries answered = 726
5) No. of answers to Un-starred questions with answers included in the List and circulated to the Members = 80
6) Short Notice Questions answered = 31
7) No. of Call Attentions admitted and statements made by the Ministers = 10
8) No. of Notices under Rule 304 admitted and statements made by the Ministers = 21
9) No. of answers to Un-starred questions placed on the table of the House on 31-3-2001 = 50
10) No. of answers to Starred-questions placed on the table of the House on 31-3-2001 = 131
11) No. of speeches made by the Members =388
12) No. of statements made by the Ministers = 83
13) No. of bills pending at the commencement of the Session = 1
14) No. of bills introduced = 34
15) No. of bills referred to Select Committee = 2
16) No. of bills passed = 33
17) No. of Short discussions discussed = 2
18) No. of Reports presented including the House Committee Reports = 18

### 2. శాసన సభలో పార్టీల పరిస్థితి గురించి

T.D.P. 180
Indian National Congress 91
B.J.P. 12
M.I.M. 4
C.P.I. (Markists) 2
Independents 5
Nominated 1
Total 295

MADAM SPEAKER; Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned sine dieat 10-25 PM.)

---